*Issued—March* 1956.

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

## DEBATES

OFFICIAL REPORT

## WEDNESDAY, THE 27th APRIL 1955

## VOLUME I—No. 5

*CONTENTS*


| | | PAGES |
|---|---|---|
| I. | QUESTIONS AND ANSWERS | 181—200 |
| II. | DISCUSSION ON THE GOVERNOR'S ADDRESS :— MOTION OF THANKS | 201—311 |
| III. | ELECTION OF DEPUTY SPEAKER | 205—211 |
| IV. | ANNOUNCEMENT RE: FORMATION OF AD HOC COMMITTEE FOR FRAMING ASSEMBLY RULES | 212 |


THE ROYAL PRINTING WORKS,
MADRAS-2.

FOR THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS,
KURNOOL.
1956

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Wednesday the 27th April, 1955**

The House met in the Legislative Assembly Hall, Kurnool, at 10 of the clock, Mr. Speaker (The Hon. Sri R. Lakshminarasimham Dora) in the Chair.

## I. QUESTIONS AND ANSWERS

### Starred Questions

### RECOMMENDATION OF THE TEXTILE ENQUIRY COMMITTEE

*Q. No. 1. Sri Pragada Kotaiah:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state the views communicated by this Government to the Government of India on the main recommendations of the Textile Enquiry Committee (Kanungo Committee)?

The Hon. Sri K. Venkata Rao:—No, Sir.

The report of the committee is still under consideration of the State Government..

Sri Pragada Kotaiah:—అధ్యక్షా, ప్రభుత్వం తమ అభిప్రాయములను ఇండియా ప్రభుత్వమునకు తెలియపరచుటకు పూర్వం Andhra State Handloom Advisory Commitee ముందు పెట్టుటకు ప్రయత్నిస్తుందా?

The Hon. Sri K. Venkata Rao:—అవసరమైతే Standing Committee ముందు పెట్టగలము. గౌ. సభ్యుడు ఇదివరకే వారి సలహాలను ఇచ్చియున్నారు. వాటినికూడా ఇప్పుడు విచారిస్తున్నాము.

Sri S. Narayanappa:—కనుంగో కమిటీ విషయమై State Handloom Advisory Board వారు 4-12-55 న మద్రాసులో సమావేశమై చేసినటువంటి తీర్మానము ఈ ప్రభుత్వమునకు అందినదా? అంది ఉంటే ఆ తీర్మానము పైన ప్రభుత్వంవారు ఏ చర్య తీసుకున్నారు?

The Hon. Sri K. Venkata Rao:—విచారిస్తున్నాము. అని చెప్పితే ఆ తీర్మానము సహితముగా విచారణ చేస్తున్నాము అని అర్థముచేసుకో గోరుచున్నాను.

Sri Vavilala Gopalakrishnayya:—ఈ రిపోర్టుపైన మీ అభిప్రాయాలు చెప్పే ముందు ఈ శాసన సభయొక్క అభిప్రాయాలుకూడా తీసుకుంటారా?

The Hon. Sri K. Venkata Rao:—అప్పటికి పండుగ దాటి పోతుంది. అందుచేత త్వరగా పంపించవలసి ఉంటుంది.

Sri Pragada Kotaiah:—ఇప్పటికే ఇండియా ప్రభుత్వం ఈ సిఫారసులపైన కొన్ని నిర్ణయములు తీసికొనినట్లుగా తెలుస్తున్నది. అందువల్ల సాధ్యమైనంత త్వరలో ఈ ప్రభుత్వం తన అభిప్రాయములను ఇండియా ప్రభుత్వమునకు తెలియజేస్తుందా?

The Hon. Sri Kala Venkata Rao:—తప్పకుండా!

## CANDIDATES WORKING UNDER 9 (a) (i)

*Q. No. 2. Sri S. Vemayya:—Will the Hon'ble the Chief Minister be pleased to state the number of candidates working under 9 (a) (i) for the year ending 1954, whose services have been regularised and not regularised?

The Hon. Sri B. Gopala Reddi:—It is presumed that the hon. Member wants information regarding candidates appointed temporarily under the emergency provisions. The information is not readily available and the time and labour involved in collecting it will not also be commensurate with the public interest served thereby.

Sri S. Vemayya:—రూల్ 9 (a) (i) క్రింద appoint చేసి మధ్య మధ్య తీసి వేస్తూ వేసుకుంటూ ఉన్నటువంటి peons మొదలైనవారు అన్ని శాఖలలోను పని చేస్తున్నారు. తరువాత section writers, registration offices లో 10, 15 సంవత్సరములనుంచి పని చేస్తున్నప్పటికి వాళ్ళను permanent చేయడంగాని, regularise చేయడంగాని జరుగ లేదు. ఈ విషయమై ప్రభుత్వంవారు తగు చర్య తీసుకొని వారిని regularise చేయుటకుగాని permanent చేయుటకుగాని ఆలోచిస్తారా?

The Hon. Sri B. Gopala Reddi:—చాలాకాలము అమాదిరిగా ఉంచడం విచారకరమైన విషయమే అని మాకుకూడా తెలుసును. అయినప్పటికిని దీనికి కొన్ని సాధకబాధకాలున్నాయి. ఒక్కసారిగా permanentగా ఉండేవారిని recruit చేసి ఇదివరకటినుంచి ఉన్నవాళ్ళను తీసివేయడం కూడా కష్టంగానే ఉంటుంది. ఏమైనప్పటికిని ఈ విషయంలో త్వరగా చర్య తీసుకొని, యిప్పటివున్నవాళ్ళను regularise చేయడమో లేక కొత్తవాళ్ళను తీసుకోవడమో తప్పకుండా ఆలోచిస్తాము.

Sri Pillalamarri Venkateswarlu:—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానము చెబుతూ సమాచారము సేకరింపబడలేదని, సమాచారమును సేకరించుటకు చేయవలసిన [illegible]

తగిన ఫలితము ఉండదనే అభిప్రాయం వెల్లడించారు. ఇక్కడ మీరు question ను admit చేయడం జరిగింది. దానికి సరిఅయిన సమాధానం చెప్పకుండా ఈ విధంగా చెప్పవలసిన అవసరం లేదనే ధోరణిలో సమాధానం ఇవ్వడం మేము ప్రశ్నలను పంపించిన ఉద్దేశమును భగ్నం చేయడం అవుతుంది. (Interruption) మేము ప్రశ్నలు పంపించినపుడు వాటికి సరైన సమాధానాలు ఇప్పించవలసిన అవసరమున్నది. ఈ ప్రశ్న అవసరం లేదనే విధంగా సమాధానం ఇవ్వడం జరిగింది. ఇప్పుడు సరైనటువంటి విషయ సేకరణ జరుగలేదని అంటున్నారు కనుక next meeting కైనా ఈ ప్రశ్న తీసుకొనివచ్చి సరైన సమాధానము ఇప్పించాలని కోరుతున్నాను.

The Hon. Sri B. Gopala Reddi:—ప్రశ్న అనవసరమని చెప్పి ఇక్కడ ఎవరూ కూడా చెప్పలేదు. అది మా ఉద్దేశముకూడా కాదు. ఇది కేవలం ఒక్క Secretariat విషయంకాదు, Headquarters offices కు సంబంధించిన విషయం మాత్రమేకాదు, జిల్లాలలో ఉన్నటువంటి, Revenue, Co-operation, Registration, మొదలైన డిపార్టుమెంటులకు, ఎక్కడెక్కడో మారు మూల ప్రదేశములలో, కడపటకు ఫిర్కాలలో ఉన్నటువంటి ఆఫీసులనుంచికూడా ఈ సమాచారము సేకరించవలసి ఉంటుంది. కాబట్టి, ఇంతపెద్ద సమాచారము సేకరించుటకు ఎంతో కాలము ఖర్చు పెట్టవలసిన అవసరము లేదేమో అని మా కష్టమును చెప్పినామేకాని ఈ ప్రశ్నను అడుగరాదనే ఉద్దేశముతో చెప్పినదికాదు.

Sri B. Sankarayya:—ఇప్పుడు అవసరము లేదని మాట అనకపోయినప్పటికూడా ఎప్పుడైతే ప్రశ్న admit చేశారో అప్పుడు దానికి సమాచారము సేకరించి తగిన సమాధానం చెప్పడం అవసరం కనుక ఇకముందైనాకూడా ఆ విధముగా లేకుండా ప్రశ్నలకు సరైన సమాధానం చెబుతారా అని అడుగుతున్నాను.

(No reply)

Sri P. Sundarayya.— వారిని త్వరగా ప్రభుత్వం regularise చేస్తారని ముఖ్యమంత్రిగారు చెప్పడం బాగానే ఉన్నప్పటికిని, పాతవారిని 10, 15 సంవత్సరములు పని చేసిన తరువాత పంపించి కొత్తవాళ్ళను పెట్టుకొనేదానికన్న, 10, 15 సంవత్సరాలు లేకుండా, 4, 5 సంవత్సరాలు పనిచేసినటువంటి వారికి అర్హతలు ఉంటాయని చెప్పి వాళ్ళను permanent చేయుటకు అభ్యంతరములేమిటో తెలియజేయాలని కోరుతున్నాను.

The Hon. Sri B. Gopala Reddi:— ఎప్పుడైతే వాళ్ళను emergency provisions క్రింద appoint చేశారో అప్పుడు కొన్ని కొన్ని సమయములలో వాళ్ళకు సరైనటువంటి అర్హతలుకూడా లేకుండ పోవచ్చును. సరైన అర్హతలు గల candidates లేనప్పుడు emergency provisions క్రింద Public Services Commission కు refer చేయకుండానే వాళ్ళను నియమించి ఉండవచ్చును. అటువంటప్పుడు వాళ్ళను ఉంచడమా లేక అర్హతలు కలిగినటువంటి వాళ్ళు available గా ఉన్నప్పుడు Public Services Commission వారు recruit చేయగలిగిన స్థితిలో ఉన్నప్పుడు వాళ్ళను recruit చేయడమా అనేది చాలా క్లిష్టమైన సమస్య. ఒక్కొక్కసారి చూస్తే పాతవాళ్ళను ఉంచుకోవడమే మేలనిపిస్తుంది. ఒక్కొక్కసారి అర్హతలు కలిగినటువంటి యువకులు ఉన్నప్పుడు. వాళ్ళకు లేకుండా అర్హతలు [illegible] ఉంచడం

న్యాయమా అని కూడా అనిపిస్తుంటుంది. కొన్ని చిక్కైనటువంటి, గడ్డు అయినటువంటి సమస్యలు ఇందులో ఇమిడి ఉన్నాయి.

Sri P. Sundarayya.—అత్యవసర పరిస్థితులలో వారు ప్రభుత్వానికి ఉపయోగపడిన తరువాత 3, 4 సంవత్సరములకు పైగా వాళ్ళు ఆ కార్య నిర్వహణ బాధ్యత నిర్వహించిన తరువాత, వారిని తొలగించడం మంచిది కాదు. క్రొత్తవారికి క్రొత్త అవకాశాలు ఇవ్వాలి. ఉన్నవారిని తొలగించడం ఏరీతిగా సబబైనదో ప్రభుత్వంవారు చెప్పవలసి ఉంటుంది.

The Hon. Sri B. Gopala Reddi:—ఒక్కొక్కసారి B. A. ప్యాసు అయిన వాళ్ళు, B. A. కానివాళ్ళు L. T. ల places లో high schools లో 1,2, 3 సంవత్సరములుగా పనిచేస్తూ ఉండవచ్చును. వాళ్ళను శాశ్వతముగా 20, 25 సంవత్సరములు ఉంచడమా లేక M. A. L. T. లు B. A. L. T. లు first class లో pass అయినవాళ్ళు ఉంటే వాళ్ళను నియమించడమా అనే విషయం ఆలోచించవలసి ఉంటుంది. దానిలోని న్యాయాన్యాయాలను గమనించవలసి వుంటుంది. నా మట్టుకు నేను సుందరయ్యగారితో ఏకీభవించ లేక పోయినందులకు క్షమించవలెనని కోరుచున్నాను.

Sri S. Vemayya:—ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఇందులో ఎక్కువశ్రమ ఉన్నదన్న విషయంతో ఏకీభవించినప్పటికిని ప్రభుత్వంవారికి periodical returns వస్తూ ఉంటాయి కదా ఆ periodical returns ఈ విషయంలో ఎందుకు లేకుండాపోతాయి? ఉండి ఉండాలని నేను అనుకుంటున్నాను. ఈ విషయంలో periodical returns లేవా అని అడుగుతున్నాను.

The Hon. Sri B. Gopala Reddi:—అయ్యా, departments లో ఈ periodicals ఉండవచ్చును. కాని ఎన్నో, అసంఖ్యాకమైన offices నుండి మేము ఈ సమాచారమును కనుక్కొనవలసి ఉంటుంది. అందువల్ల చాలా కాలనష్టము అవుతుందేమోనని భయపడుతున్నాము.

Sri Pragada Kotaiah:—అధ్యక్షా, అన్ని అర్హతలువుండి 10 సంవత్సరాలుగా పని చేస్తున్న వారలు సర్వీసెస్ కమీషనుకు వెళ్ళాలని చెప్పడంలో ప్రభుత్వం అనుసరించినవిధానం యేమిటో స్పష్టంగా చెప్పగలరా?

The Hon. Sri B. Gopala Reddi:—ప్రభుత్వం నిర్ణయించిన qualifications ప్రకారం ప్రతిఉద్యోగి తగిన అర్హతలు కలిగిన సర్టిఫికేటు పొందవలసివున్నది. ఆ అర్హతలు ఉన్నవారిని, వారిపని, సామర్థ్యం మొదలైనటువంటి వాటిని గమనించి, Head of the department వారిని regularise చేయడం విషయం ఆలోచిస్తారు. ఇది న్యాయమైన విధానం.

Sri D. Kondaiah Chowdary:—ఈరకంగా 9 a(i) వుద్యోగులను regularise చేస్తే Public Service Commission కు ఏవుద్దేశంతో పెట్టారో ఆ ఉద్దేశం defeat అవుతున్నదని ప్రభుత్వానికి తెలుసునా అని అడుగుతున్నాను.

The Hon. Sri B. Gopala Reddi:—ప్రభుత్వానికి తెలుసును. ... అ

Sri P. Venkatasubbayya:—కొంత సర్వీసు వున్నటువంటి వుద్యోగస్తులకు Service Commission Examination పెట్టడంలో వయస్సు exemption చేస్తారా?

The Hon Sri B. Gopala Reddi:—వయస్సు విషయంలో కొన్ని నిబంధనలు ఉన్నాయి. వాటినిబట్టి selection జరుగుతుంది.

Sri S. Narayanappa:—ఈ సర్వీస్ కమీషనువారు regularise చేసే దానికి ముందుగా వారికి యిచ్చినటువంటి discretionary powers ప్రకారం marks వేయడంతో బాగా సమర్థులైన candidates రాకుండా వుంటారు కనుక యీ powers ను సవరించే దానికి ప్రభుత్వం యోచనచేస్తుందా?

The Hon. Sri B. Gopala Reddi:—I have to protest against the question. It is a reflection on the Public Service Commission

Mr. Speaker:—The question is disallowed.

## SEPARATION OF JUDICIARY FROM THE EXECUTIVE

*Q. 3. Sri S. Vemayya:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state:

(a) whether the separation of the Judiciary from the Executive has been introduced throughout the State during the year; and

(b) if not, how long the Government will take to complete it;

The Hon. Sri N. Sanjeeva Reddi:—(a) No, Sir.

(b) It is not possible to say with certainty when this can be done.

Sri S. Vemayya:—ప్రస్తుతం ఏ ఏ జిల్లాలలో separation జరిగింది? జరగ వలసిన జిల్లాలలో separation జరగడానికి ఎంతకాలం పడుతుందో షుమారుగా చెప్పడానికి సాధ్యమవుతుందా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో తప్ప మిగిలిన జిల్లాలలో జరిగింది. ఈ జిల్లాలలో separation అమలుచేయడానికి ఆలోచిస్తున్నాం. ఎంతకాలం పడుతుందో వెంటనే చెప్పలేము.

Sri R. B. Ramakrishna Raju:—మూడు జిల్లాలే గాబట్టి కష్టం కాదు కదా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—[illegible] కష్టం.

[27th April, 1955

Sri S. Vemayya:—ఈ మూడు జిల్లాలలో విలంబన జరగడానికి ఏ ఏ ప్రతిబంధకా లున్నవో చెప్పగలరా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—They are only administrative difficulties.

Sri P. Venkatasubbayya.—Judiciary separate అయినతరువాత యింతకు పూర్వం ఉన్న Magistrates కంటె యిప్పుడు Magistrates ఎక్కువమంది వున్నారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—Separate question వేయాలి.

## FORMATION OF A NEW DISTRICT

*No. 4. Sri S. Vemayya:—Will the Hon'ble the Minister for Land Revenue be pleased to state the stages at which the formation of a new district comprising of upland taluks of Nellore District and adjacent taluks of Guntur and Kurnool Districts stands now?.

The Hon. Sri K. Chandramouli:—The question of formation of a new district is under correspondence with the Board of Revenue.

నూతన జిల్లా ఏర్పాటు చేసేవిషయం రెవిన్యూబోర్డు పరిశీలనలో ఉన్నది.

Sri S. Vemayya:—ఎంతకాలం రెవిన్యూబోర్డు పరిశీలనకు పడుతుంది? ఒక నిర్ణయానికి రావడానికి ప్రభుత్వం యేమి ప్రయత్నం చేసినది తెలుసుకోవచ్చునా?

The Hon. Sri K. Chandramouli:—ఈ విషయంలో కొన్ని అంశాలు ఆలోచించాలి. ఆలస్యం జరగడానికి అవకాశం వుంది. అయినా సాధ్యమైనంత త్వరలో ప్రయత్నంచేస్తాము.

Sri P. Kodandaramayya:—ఏజెన్సీ భాగాలను కలిపి ఒక జిల్లాగా చేయడానికి ఆలోచన చేస్తారా?

The Hon. Sri K. Chandramouli:—ఆ విషయంకూడా ఆలోచనలోవున్నది.

Sri K. Brahmananda Reddi:—ఏ ఏ మండలాలు ఆలోచనలో వున్నవో చెప్పగలరా?

The Hon. Sri K. Chandramouli:—ఇంకా రిపోర్టులు రాలేదు.

Sri L. Laxmana Das:—అధ్యక్షా, ఇప్పుడు ఒక నెల్లూరుజిల్లా విషయమే కాకుండా మిగిలిన జిల్లాలన్నింటి విషయంకూడా ఆలోచిస్తున్నారా?

27th April, 1955]

The Hon. Sri K. Chandramouli:—రిపోర్టు వచ్చిన తరువాత ఆలోచించాలి.

## LOAN FROM GOVERNMENT OF INDIA FOR URBAN WATER-SUPPLY AND DRAINAGE SCHEMES IN THE STATE

*Q. No. 5. Sri S. Vemayya.—Will the Hon'ble the Minister for Planning and Industries be pleased to state:

(a) whether the Government have received one crore of rupees from the Government of India, as loan for Urban Water Supply and Drainage Schemes in the State in the year 1954-55; and

(b) if so, the places in which it has been spent?

The Hon. Sri K. Venkata Rao.—(a) Only an amount of Rs. 25 lakhs was received from the Government of India Ministry of Health, as a loan for Urban Water Supply and Drainage Schemes during 1954-55.

(b) The amount was distributed to the Municipalities mentioned below for their Water Supply and Drainage Schemes,

| | | Rs. |
|---|---|---|
| 1. | Guntur Municipality for its comprehensive Water Supply Scheme ... | 11,66,700 |
| 2. | Kakinada Municipality for Parts I, II and III of its Water Supply Scheme ... | 8,31,038 |
| 3. | Visakhapatnam Municipality for its Water Supply Improvements scheme costing Rs. 1.84 lakhs. (Gosthani Scheme) ... | 70,000 |
| | For its partial Drainage Scheme ... | 76,200 |
| 4. | Cuddapah Municipality for its comprehensive Water Supply Improvement Scheme ... | 50,000 |
| 5. | Chittoor Municipality for its Water Supply Scheme ... | 1,30,000 |
| 6. | Guntakal Municipality for its Water Supply Scheme ... | 1,72.000 |

Sri S. Vemayya:—[illegible] 25 లక్షల [illegible]
[illegible]?

The Hon. Sri K. Venkata Rao:—కొంత పని జరిగిన తరువాత, అవసరం ఉంటే వ్రాస్తాం.

Sri P. Suryanarayana:—అధ్యక్షా, శ్రీకాకుళం మునిసిపాలిటీ water supply, drainage scheme ల గురించి చెప్పలేదు. మంత్రిగారు దానిని గురించి ఏమిచేశారో తెలియ జేస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—ఆలోచించి యీ స్కీములలో చేర్చే ప్రయత్నం జరుగుతుంది.

Sri P. Venkatasubbayya:—ఈ స్కీములలో ప్రొద్దటూరు మ్యునిసిపాలిటీని చేర్చ లేదు. అంటే అక్కడ మంచినీటి సరఫరా బాగుందని మంత్రిగారి ఉద్దేశ్యమా?

The Hon. Sri K. Venkata Rao:—రాయలసీమలో ఏ మ్యునిసిపాలిటీకి త్రాగే నీరు లేదని నావుద్దేశ్యం. కడప అయితేనే వెంకటసుబ్బయ్యగారు సంతోషిస్తారనుకున్నాను.

## CO-OPERATIVE SOCIETIES OPENED FOR EX-SERVICEMEN IN THE STATE

*Q No. 6. Sri S. Vemayya:—Will the Hon'ble the Minister for Co-operation and Commercial Taxes be pleased to state:

> the number of Co-operative Societies opened for the ex-servicemen in the State now in the matter of (a) industry; and (b) cultivation?

The Hon. D. Sanjivayya:—The number of Co-operative Societies organised for resettling ex-servicemen in the State in agricultural and industrial fields is as follows:

| | | | |
|---|---|---|---|
| (i) | Land Colonisation Societies | ... | 7 |
| (ii) | Motor Transport Societies | ... | 3 |
| (iii) | Workshops | ... | 2 |

Sri S. Vemayya:—ఈ సొసైటీలు అన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయా? అందులో ఏవేవి మూయబడి ఉన్నాయో తెలుసుకోవచ్చునా?

The Hon. Sri D. Sanjivayya:—Land colonisation societies సక్రమంగా పని చేస్తున్నాయి కాని workers organisations సక్రమంగా పని చేయుటలేదు.

Sri Vavilala Gopalakrishnayya:—Motor transport societies ఉన్నారే అవి ex-servicemen కు మాత్రమేనా లేక motor workers కూడా co-operative societies గా organise అయితే permission ఇవ్వడానికి ఆలోచన ఉన్నదా?

The Hon. Sri D. Sanjivayya·—అసలు ఈ ప్రశ్న ex-servicemen గురించే ఉన్నది. Ex-servicemen కానివారు motor co-operative societies పెట్టుకొనే విషయమై వేరు ప్రశ్నవేస్తే దానిని గురించి సమాధానము చెబుతాను.

Sri Pragada Kotaiah —అధ్యక్షా, bus routes ఇచ్చే సందర్భంలో motor transport societies కు pieference ఇస్తున్నారా? అలాగ ఇవ్వడం లేదని సొసైటీలు ఫిర్యాదులు చేస్తున్నాయి; దానికి కారణం ఏమిటి?

The Hon. Sri D. Sanjivayya:—Bus routes ఇచ్చే సందర్భంలో కొన్ని నియమాలను అనుసరించి ఇవ్వాలి. ఆ నియమావళిని చూడమని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Sri Pragada Kotaiah:—వ్యక్తులకంటె co-operative societies కు ఏమైనా preference ఉన్నదా?

The Hon. Sri D. Sanjivayya:—నియమావళి ఉన్నది.

Sri P. Venkatasubbayya:—కడపలో కొందరు ex-servicemen ఒక motor transport co-operative society పెట్టాలని ప్రయత్నం చేశారు. Registrar గారు దానిని త్రోసివేశారు. ఇప్పుడు ఉన్నటువంటి policy దృష్ట్యా మళ్లీ ప్రయత్నం చేస్తే ఆ society ని rigister చేస్తారా?

The Hon. Sri D. Sanjivayya:—దరఖాస్తు పెట్టండి తప్పకుండా ఆలోచిస్తాము.

Sri G. Nageswara Rao:—అధ్యక్షా, land colonisation societies 7 ఉన్నాయని చెప్పారు. అవి ఎక్కడెక్కడ ఉన్నాయో, వాటి membership ఎంతో తెలవిస్తారా?

The Hon. Sri D. Saniivayya:—ఈ 7 సొసైటీలు

(1) కొమరగిరి పట్నం ... ... తూర్పు గోదావరి జిల్లా
(2) కలవపూడి ... ... పశ్చిమ గోదావరి జిల్లా
(3) కలిదిండి }
(4) భావదేవరపల్లి } ... ... కృష్ణా జిల్లా
(5) పిడుగురాళ్ళ }
(6) నిజాం పట్నం } ... ... గుంటూరు జిల్లా
(7) రుద్రవరం ... ... కర్నూలు జిల్లా

Sri A. Venkataramaraju:—ఈ 7 land colonisations కాక, ఇంకేమైనా applications వచ్చిఉండి register కాకుండా ఉన్నవి ఉన్నాయాండీ?

The Hon. Sri D. Sanjivayya:—నాకు తెలియదు. ప్రభుత్వం దృష్టికి రాలేదు. ఏమైనా ఉంటే ప్రభుత్వమునకు పంపిస్తే ఆలోచిస్తాము.

## COMMUNITY PROJECT CENTRES IN THE STATE.

Q. No. 7. Sri S. Vemayya:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) the number of Community Project centres in the State now;

(b) the area comprising in each project centre; and

(c) the amount of money spent for the year ending 1954 by each Project Centre?

The Hon. Sri K. Venkata Rao:—

(a) Two Project centres.

(b) (i) Kakinada-Peddapuram Project 592 sq. miles.
(ii) Kurnool-Cuddapah Canal Project 1022 sq. miles.

(c) (i) Kakinada Peddapuram Project Rs. 22,73,100/-
(ii) Kurnool-Cuddapah Canal Project Rs. 16,57,300/-

Sri R. B. Ramakrishna Raju:—అయ్యా, 1955–56 వ సంవత్సరంలో క్రొత్తగా centres ఏమైనా ఏర్పాటు చేస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—ఇప్పుడు పెట్టినటువంటి centres కు కాలపరిమితి ఉన్నది. ఇది మూడు సంవత్సరములు. అది వచ్చే September తో ఆఖరవుతుంది. ఇంకొక సంవత్సరం కాలపరిమితి పొడిగించారు. మొట్టమొదటినుంచీ పని తిన్నగా జరగకపోవడంవల్ల ఇంకా హెచ్చు మొత్తం ఖర్చు కావలసి ఉన్నది. ఇటుపైన community project centres కంటె national extension service schemes దేశమంతటా పెట్టాలని యత్నం. అందువల్ల ఈ community project centres క్రిందఉన్న భూభాగము national extension service scheme క్రిందకు వస్తుంది. వచ్చేటటువంటి 5 సంవత్సరములలో ఆంధ్రదేశములో ఉన్న ప్రతి భూభాగము ఈ national extension service scheme క్రిందకు తీసుకురావడానికి scheme లు తయారవుతున్నాయి, పని జరుగుతున్నది.

Sri R. B. Ramakrishna Raju:—చాలా సంతోషము. నేను అడిగిన ప్రశ్న 1955–56 వ సంవత్సరములో community project centres కాని national extension service centres గాని ఏమైనా పెట్టదలచుకున్నారా అని.

The Hon. Sri K. Venkata Rao:—Community project centres ఇంకా పెట్టదలచుకోలేదని చెప్పాను. రాజుగారు వినే ఉంటారు. ఈ సంవత్సరం ప్రస్తుతం

27th April, 1955]

3 సెంటర్లు, తుంగభద్ర ప్రాంతంలో మాత్రమే sanction అయినాయి. మిగిలినవి ఏమైనా వస్తే తరువాత పెడతాము.

Sri P. Ranga Reddi:—ఈ రెండు community projects centres లోను కూడ ప్రభుత్వం ఖర్చు పెట్టినటువంటి మొత్తము మాత్రమే తెలిపినారు. ప్రజల తరఫున వచ్చే సహకారము ఎంత విలువకలదో చెబుతారా ?

The Hon. Sri K. Venkata Rao:— వారు వేసినటువంటి ప్రశ్నకు సమాధానం చెప్పాను. సభ్యులు వేరే ప్రశ్నవేస్తే సమాధానం చెప్పగలను.

Sri Vavilala Gopalakrishnayya:—Community projecs క్రింద ఖర్చయిన డబ్బు ఎంతో చెప్పారు. దానిలో staff కు ఎంత అయినదో, అసలు projects కు ఎంత అయినదో మంత్రిగారు చెబుతారా?

The Hon. Sri K. Venkata Rao:—

K. C. CANAL PROJECT:

| | | | Rs. |
|---|---|---|---|
| State and Project Headquarters establishment | | | 3,56 వేలు. |
| Agriculture | . | ... | 3,350 వేలు |
| Irrigation | ... | ... | 7,140 వేలు |
| Reclamation | ... | ... | 12 వేలు |
| Health & rural sanitation | ... | ... | 1,21 వేలు |
| Education | ... | ... | 9,800 |
| Social Education | ... | ... | 10,400 |
| Communications | ... | ... | 97,800 |

KAKINADA—PITHAPURAM

| | | | |
|---|---|---|---|
| State and Project Headquarters establishment | | | 3,78,800 |
| Agriculture | ... | ... | 3,50,000 |
| Irrigation | ... | ... | 1,00,000 |
| Reclamation | ... | ... | 10,90,000 |
| Health and rural sanitation... | | ... | 88,000 |
| Education | ... | ... | 1,44,000 |
| Social Education | ... | ... | 37,900 |
| Communications | ... | ... | 68,700 |
| Rural arts and crafts | ... | ... | 5,400 |

[27th April, 1955

Sri Vavilala Gopalakrishnayya:— మంత్రిగారు చెప్పిన అంకె అంతా allotment మాత్రమేనా, లేక పనిచేసినదానికా? తరువాత, staff కు ఎంతవచ్చినది works కు ఎంత వచ్చినది percentage చెప్పగలరా?

The Hon. Sri K. Venkata Rao.— వారేమో అమాత్రం అంకెలు వేసు కుంటారని తెలుసు. అంకెలలో చాలా గొప్పవారని ప్రసిద్ధి. ఒకచోట 350 వేలు, ఇంకొకచోట 378 వేలు establishment క్రింద ఖర్చుఅయినది. మిగిలినదంతా projects క్రిందనే ఖర్చు అయినదని వారు గ్రహించి ఉంటారని అనుకుంటున్నాను.

Sri P. Ranga Reddi:—నంద్యాలలో రు. 16,57,300 ఖర్చు అయినదన్నారు. అందులో staff కు గాను ఎంతఖర్చు పెట్టారని, వివిధ పనులకు ఎంతఖర్చు పెట్టారని అడుగు తున్నాను.

The Hon. Sri K. Venkata Rao:—చెప్పినది వినిపించుకోలేదు. గౌరవ సభ్యులు చెప్పేది కొంచము వినిపించుకుంటే సంతోషము. రు. 3,56,600 ఖర్చయినదని ఇది మూడవసారి చెప్పడం.

Sri A. Venkatarama Raju:—ఇవి సరిగా పనిచేయనందువల్ల మరో సంవత్సరం పెంచామన్నారు. ఇవి పనిచేయకపోవడం ఎందువల్లనో వివరిస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—దీనికి కారణాలు వివరిస్తాను.

(1) late appointment of staff against sanctioned strength

(2) delays over sanction for schemes.

(3) late sanction of engineering staff and want of trained personnel especially in the category of village level workers.

(1) మొట్టమొదట ఉద్యోగస్తులను నియమించడంలో ఆలశ్యము.

(2) ఈ స్కీములో జరుగు పనులు sanction కావడం ఆలశ్యమవడం.

(3) Engineering staff మొట్టమొదట దొరకకపోవడం, గ్రామాలలో పనిచేసేటటు వంటి కార్యకర్తల training పూర్తికాకపోవడం.

ఇప్పుడు వాటన్నిటిని పూర్తిచేశాము. ఇప్పుడు పనులుజోరుగా నడుస్తున్నాయి.

Sri P. Parthasarathi:—Staff ను తగ్గించుటకు retrenchment proposals ప్రభుత్వంవారి ఆలోచనలలో ఉన్నవా?

The Hon. Sri K. Venkata Rao:— Staff ను తగ్గించడంకాదు. వచ్చే టటువంటి schemes కు 3,250 మంది కొత్త workers ను తయారుచేసుకోవాలి. లేకపోతే మనకు schemes రావు.

Sri R. B. Ramakrishna Raju:—ఆలశ్యము ఎవరివల్ల, ఎందుకు ?

The Hon. Sri K. Venkata Rao:—అప్పుడు ఉన్నటువంటి ప్రభుత్వాన్ని అడగాలి. ఇప్పుడు నేనేమి చెప్పను. కాగితాలమీద ఏమీలేదు.

Sri T. Lakshminarayana Reddi:—మంత్రిగారు ఈ మధ్య సామర్లకోట కమ్యూనిటీ ప్రాజెక్టు ప్రాంతంవచ్చి చూచారు. అది సక్రమంగా పనిచేస్తున్నదని వారు అనుకుంటున్నారా?

The Hon. Sri K. Venkata Rao:—ఈ విధంగా అభిప్రాయాన్ని అడగడం, దానికి సమాధానం శాసనసభలో చెప్పడం అలవాటులేదు.

## STATE TRIBES ADVISORY COUNCIL.

*Q. No. 8. Sri S. Vemayya:—Will the Hon'ble the Minister for Electricity and Social Welfare be pleased to state whether there are any proposals with the Government to reconstitute the State Tribes Advisory Committee now?

The Hon. Sri G. Latchanna:—Yes, Sir,

Sri S. Vemayya:—కేంద్ర ప్రభుత్వంనుంచి ఎలాంటి reference వచ్చింది; దానిమీద ఏమైనా reminder పంపినారా?

The Hon. Sri G. Latchanna:—ప్రత్యేకంగా reference ఇచ్చే subject కాదు. చట్టప్రకారంగా Advisory Committee ని వేయడానికి ప్రభుత్వం ఆలోచనచేస్తుంది.

## RESERVATION OF COLOURED SAREES AND DHOTIES FOR THE HAND-LOOM INDUSTRY

*Q. No. 9.. Sri S. Vemayya:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state whether the Government of India passed any orders regarding the reservation of coloured sarees and dhoties for the encouragement of unemployed weavers in this State?

The Hon. Sri K. Venkata Rao:—The Government of India reserved for the handloom industry the manufacture of coloured sarees exclusively, and the production of bordered dhoties partially.

Sri S. Vemayya:—కేంద్ర ప్రభుత్వంనుంచి specific గా ఇంతవరకు సహాయం జరుగలేదనిపిస్తోంది. ఇప్పటికైనా సరియైన సహకారం ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతాయా?

The Hon. Sri K. Venkata Rao:—ఇంతవరకు సహాయం జరుగకుండా వుండి వుండదు. అనుకున్నంతగా సహాయం జరిగిందా, లేదా అనే విషయంలో తేడాలువుండి వుండ వచ్చును. ఈ సందర్భంలో చేయవలసిన పని ప్రభుత్వం చేస్తుంది. ప్రభుత్వం ఈ రెండు విషయాలల్లో అంటే చీరెలు, ధోవతులు విషయంలో, పూర్తిగా చేనేత పరిశ్రమకు వదలాలనే నిర్ణయానికి ఇదివరకే వచ్చింది. ఈ విషయంలో Government of India వారికి నచ్చచెప్పడానికి చూస్తాము.

Sri S. Narayanappa:— చీరెలు, ధోవతులు ప్రత్యేకంగా చేనేత పరిశ్రమకు కేటాయించాలని ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో నమైక్యంగా తీర్మానరూపంతో పంపించారు. ఆ విధంగా పంపడానికి మన ఆంధ్ర ప్రభుత్వం ఏమైనా ప్రయత్నం చేస్తుందా?

The Hon. Sri K. Venkata Rao:—శాసన సభవారి చర్చ అక్కరలేకుండానే చెప్పినపని చేస్తుంటే తీర్మానం పై చర్చ రూపంలో అనవసరంగా కొంతకాలం ఖర్చుచేయడం ఎందుకు?

Sri P. Satyanarayana:— కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పించే లోపుగా మిల్లు ధోవతులు, చీరెలమీద sales-tax ఎక్కువగావేసి రక్షణ కల్పిస్తారా?

The Hon. Sri K. Venkata Rao:— ఆ పద్ధతి చేయదలచుకో లేదు. అసలు పని స్వయంగా చేయాలని ప్రభుత్వ ఉద్దేశం.

Sri Pragada Kotaiah:—రంగు చీరెలు చేనేత పరిశ్రమకు కేటాయించినా మిల్లుల వారు రంగుచీరెలు బాహాటంగా మార్కెట్టులో పెట్టి అమ్ముతున్నారనే విషయం ప్రభుత్వం గుర్తించిందా? ఆ అన్యాయం తొలగించటానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటారా?

The Hon. Sri K. Venkata Rao:—ఆ విషయం గురించి చర్య తీసుకుంటాను.

## TAKING OVER OF THE UNUSED BUILDINGS OF RAJAS AND ZAMINDARS

*Q. No. 10. Sri S. Vemayya:—Will the Hon. the Chief Minister be pleased to state:

Whether there are proposals with the Government to take over the unused buildings of Rajas and Zamindars now for the public purpose?

The Hon. Sri B. Gopala Reddi:—The answer is in the affirmative.

Sri S. Vemayya:—ఇప్పటి వరకు ఏమి దర్యాప్తు చేశారు? ఈ buildings ఎన్ని వున్నాయి? వాటిలో ఎంత వరకు institutions పెట్టవచ్చునో తెలుపుతారా?

27th April, 1955]

The Hon. Sri B. Gopala Reddi:— లెక్కలు సేకరిస్తున్నాము. కొందరు కలెక్టర్ల దగ్గరనుంచి సమాధానాలు వచ్చాయి. Final repoits ఇంకా రావాలి.

Sri Pillalamarri Venkateswarlu:—జమీందార్లు ఇట్టి భవనాల్లో ఎక్కడో ఒక మూల తమ సేవకులనుగాని మరెవరినోకాని పెట్టి భవనములో నివసిస్తున్నట్లు రిపోర్టు పంపినట్లు తెలుసు అటువంటి భవనాలు అవి ఎంతవరకు అవసరమో పరిశీలించి, అవసరమైనవి వారికి వదలి మిగిలినవి తీసుకోడం జరుగుతుందా?

The Hon. Sri B. Gopala Reddi:—వాళ్ళకు అవసరం లేకపోతే estates abolition అయిన తరువాత వాళ్ళు ఉపయోగించుకోలేక పోవచ్చును. అటువంటి వాటిలో కొన్ని శిథిలావస్థలో వున్నాయి. వాటి నన్నింటిని ప్రభుత్వం సంప్రదింపులద్వారా తీసుకొని మరామ్మత్తు చేయించి ప్రజోపయోగకరమైన పనులకు ఉపయోగించాలని సలహా వున్నది. ఆ విషయంలో ప్రయత్నాలు చేస్తున్నాము. మాజీ జమీందారుగారికి ఎంత స్థలం వుండాలి, ఎంత వుండకూడదని నిర్ణయించే అధికారం మాకు లేదు.

Sri G. Yellamanda Reddi:—వివరాలు సేకరిస్తున్నాం అన్నారు. Estates Abolition Act క్రింద కొన్ని buildings వచ్చాయి. ఇంకా వివరాలు సేకరించడానికి కారణం ఏమిటి?

The Hon. Sri B. Gopala Reddi:—Abolition Act క్రింద స్వాధీనం కావలసిన భవనాలు స్వాధీనం అయినాయి. స్వంత భవనాల విషయాలలోకూడా కొన్ని భవనాలు మరమ్మతులు లేకుండా వుంటున్నాయి. వాటిని తీసుకుని స్కూళ్ళు, ఆసుపత్రులు పెట్టడానికి వీలువుంటుందా అనేది మేము ఆలోచన చేస్తున్నాము. ఈ భవనాలన్నీ జమీందారుల భవనాలు; అవి వాళ్ళ చేతుల్లోనే వున్నాయి.

Sri S. Vemayya:—ఈ దర్యాప్తు చేసేముందు, వారి సమ్మతితో దయాదాక్షిణ్యాలతో తీసుకునే బదులు requisition, acquisition చట్టాలను ఉపయోగిస్తారా?

The Hon. Sri B. Gopala Reddi:—Requisition, acquisition అంటే కోర్టులకు పోవడం, కొన్నివేలు ఇవ్వాలని జడ్జిమెంటు చెప్పడం జరుగుతుంది. అందుచేత 'ఈ భవనాలను మీరు ఉపయోగించలేక పోతున్నారు' కాబట్టి ఏదో తక్కువధరకు మాకు ఇస్తారా ప్రజోపయోగమైన పనులకు ఉపయోగిస్తాము అని negotiate చేస్తే బాగుంటుంది. లేకపోతే కొన్నివేలు యివ్వవలసివుంటుంది.

Sri B. Sankaraiah:—Abolition Act క్రింద తీసుకోవలసినవి అన్నీ ప్రభుత్వం తీసుకున్నదా?

The Hon. Sri B. Gopala Reddi:—అన్నీ తీసుకున్నాము. ఇంకా ఎన్నో భవనాలు జమీందారుల చేతుల్లో వున్నాయి.

[27th April, 1955

Sri S. Kasi Reddi:—జమీందారులకు ఎన్నిఇండ్లు, ఎంతస్థలం వుండాలనేది నిర్ణయించడం కష్టం అన్నారు. అట్లా నిర్ణయించకపోతే ఇండ్లన్నీ బంధువుల పేర ఉంచే ప్రమాదం వున్నది. ఇమ్మంటే వారు ఇస్తారనుకోడం అంత సులభమైనదికాదు. ఈ విషయంలో పరిమితులు పెట్టడానికి ఏమైనా ఆలోచన చేస్తారా?

The Hon. Sri B. Gopala Reddi:—వాళ్ళకు ఉపయోగంగా లేని buildings వుంటే negotiate చేసి వారిదగ్గరనుంచి తీసుకోడం తప్ప వేరే చట్టంచేసి, మీకు అక్కరలేదు కాబట్టి మేము compulsory గా తీసుకుంటాము అనడం ఆచరణలో సాధ్యంకాదు.

Sri P. Sundarayya:—రాజ్యాంగం చట్ట ప్రకారం ప్రభుత్వం ప్రజోపయోగకరమైన పనులకు తీసుకునేటప్పుడు తక్కువమొత్తానికి ఆస్థిని స్వాధీనం చేసుకునే వీలువున్నది. ఆ రీతిగా చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా?

The Hon. Sri B. Gopala Reddi:—ఆ చట్టం ఇంకా President గారి ఆమోదం పొందలేదు. దానినిగురించి మేము ఆలోచించలేదు.

## TEXTILE INSTITUTE FOR TRAINING CANDIDATES IN WEAVING INSTRUCTOR'S COURSE

*Q. No. 11. Sri S. Vemayya:—Wil the Hon. the Minister for Planning and Industries be pleased to state:

(a) whether there is any Textile Institute for training candidates in Weaving Instructor's Course in the State now;

(b) If so, the number of candidates undergoing training in the year 1953-54?

The Hon. Sri K. Venkata Rao:—

(a) No, Sir.

(b) Does not arise.

Sri S. Vemayya:—Textile Institute ఆంధ్రరాష్ట్రంలో లేకపోవడంవల్ల, మద్రాసులో సీట్లులేక విద్యార్థులు చాలా బాధపడుతున్నారు. వెంటనే ఆంధ్రరాష్ట్రంలో ఇటువంటి దానిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—మద్రాసులో మనకు 36% సీట్లు ఇస్తారు. ఆ మాత్రం సీట్లకే దరఖాస్తులు రావడంలేదని ప్రభుత్వ అంచనా. ఎక్కువ దరఖాస్తులు వస్తే, అయిదు సంవత్సరాలు లోపుగా వేరే institute స్థాపిస్తాము.

27th April, 1955]

Sri Vavilala Gopalakrishnayya:—తెలుగు విద్యార్థులు దరఖాస్తు forms కావాలని అడిగితేనే జవాబు రావడంలేదు. దరఖాస్తు forms వచ్చేట్లు ప్రయత్నాలు చేస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—వచ్చే సంవత్సరం నాకు ఉత్తరంవ్రాస్తే దరఖాస్తు form పంపుతాను.

Sri S. Vemayya:—ఇప్పుడు మంత్రిగారు చెప్పిన దాన్నిబట్టి ఎవరికి దరఖాస్తు పెట్టుకోవాలో తెలియడంలేదు. ఎవరికి దరఖాస్తుపెట్టుకోవాలో తెలియజేస్తే వారికి ఉత్తరం వ్రాస్తాను.

The Hon. Sri K. Venkata Rao:—దరఖాస్తులకై College Principal కు వ్రాసుకోవాలి. వారు పంపకపోతే నాకు చెప్పుకోవాలి.

Sri P. Satyanarayana:—విద్యార్థులు చాలా వ్యయప్రయాసలకు ఓర్చి మద్రాసు వెళ్ళినప్పుడు, ఇచ్చే కొద్దిపాటి scholarship తో అక్కడ కాలక్షేపం చేయడం చాలా కష్టంగా ఉన్నది. ఆంధ్ర దేశంలో ఎక్కడైనా ఒక Institute పెట్టినట్లయితే, ఇప్పటికంటే ఎక్కువ దరఖాస్తులు రావడానికి సావకాశం ఉంటుంది. ప్రస్తుతం development plans చాలా ఉన్నాయి. కనుక ఒక textile school ను మన రాష్ట్రంలో పెట్టడం, చాలా సమంజసంగా ఉంటుంది. కనుక ఆ విషయమై ప్రభుత్వము ఆలోచిస్తారా?

The Hon. Sri K. Venkata Rao:— Second five year plan లో చేర్చవలసిన విషయాలను గురించి, శాసన సభ్యులందరు తమ తమ జిల్లా Planning Committees లో సలహాలు ఇవ్వవలసిందని ఇదివరకే కోరియున్నాము. కనుక వారు ఏ జిల్లాలో అటువంటి Institute పెట్టవలసి యుంటుందనుకొంటారో ఆ జిల్లానుంచి proposals పంపిస్తే, రాష్ట్రం మొత్తంమీద తయారుచేసే plan లో ఈ Institute ను గురించి కూడ ఆలోచించడానికి ఏవిధమైన అభ్యంతరంలేదు.

Sri Pragada Kotaiah:—ప్రత్యేకంగా నేత విషయంలోనే కాకుండా రంగు విషయంలోను, అద్దకం మొదలైన విషయాలలోనుకూడా ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడానికి, పరిశోధన శాఖతోకూడిన కళాశాలను ఏర్పాటు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారా?

The Hon. Sri K. Venkata Rao:— అసలు ఏదో ఒకటి మొదలు పెడితే, దానితోపాటు రెండవదికూడ ఏర్పాటు చేసుకోవచ్చు.

Sri G. Yellamanda Reddi:—అధ్యక్షా, ఇదివరకు వేమయ్యగారు వేసిన ప్రశ్నకు సమాధానంగా, "మనకు ఉన్నటువంటి 36% సీట్లను ఉపయోగించుకోడంలేదు, ఎక్కువ దరఖాస్తులు వస్తే వేరే ఒక పాఠశాల స్థాపిస్తాము" అని చెప్పారు. అనేకమందికి సీట్లు లేవని చెప్పుతున్నారని వేమయ్యగారు అడిగితే దానికి సరియైన సమాధానం రాలేదు. కనుక ఇప్పుడు

మరల ఆ ప్రశ్ననే అడుగుతున్నాను. చాలామంది పెట్టిన దరఖాస్తులను vacancies లేవని వెనుకకు పంపుతున్నారు. దాని విషయమై ఏమి చెబుతారు? లేక మంత్రిగారికి అది తెలియదా?

The Hon. Sri K. Venkata Rao:—Complaints ఉన్నట్లయితే కాగితము, కలము ఉన్నది. వేమయ్యగారు వాటిని గురించి నాకు ఉత్తరం వ్రాసుకుంటారు. ఆ వేమయ్యగారికి లేని complaint యల్లామందా రెడ్డిగారికి ఎందుచేత వచ్చిందో!

Sri P. Venkatasubbayya:—చేనేత పారిశ్రామికులు ఇప్పుడు నిలవఉన్న వస్త్రములే అమ్ముడు పోవడం లేదని చాలా తహతహ పడుతున్నారు. అటువంటప్పుడు, క్రొత్తగా తర్ఫీతుచేసే దానివల్ల వచ్చే ప్రయోజనమేమో సెలవిస్తారా?

The Hon. Sri K. Venkata Rao:—నేత బట్టను అందరు కోరుకునేటట్లు తయారు చేయవలెను. కనుక అందుకు ప్రయత్నం చేదాము.

Srimathi C. Ammanna Raja:—ప్రతి హైస్కూలులోను spinning and weaving విధిగా నేర్పబడుతున్నది. అటువంటప్పుడు applications లేవు, దరఖాస్తులు వస్తవో లేదో అనడంలో అర్థం లేదనుకొంటాము. తప్పని సరిగా మద్రాసులోవలె మన రాష్ట్రంలోను ఒక Institute ఉండాలి. మద్రాసులో అరవంలో చెప్పతారని భయపడి అక్కడికి విద్యార్థులు వెళ్ళక పోవచ్చును.

MR. Speaker:— ప్రశ్న వేయాలిగాని, ఉపన్యాసం చేయడానికి వీలులేదు.

Srimathi C. Ammanna Raja:—ఇది ప్రశ్నేనండి. విషయం explain చేసి, ప్రశ్నవేయాలనుకొన్నాను. Textile Institute ను మన రాష్ట్రంలో పెట్టుట అవసరమని అనుకొంటున్నారా! లేదా? ఇది ఆలోచనలో ఉన్నదా?

The Hon. Sri K. Venkata Rao:—మనము మద్రాసునుంచి వచ్చేటప్పుడు చాలా ఆస్తులలో మన భాగాలు అక్కడే వదలిపెట్టుకొని వచ్చాము. మనము మూడుకోట్లు deficit ను చేతిలో పెట్టుకొని, general hospital, chemical examiner's office మొదలైనటు వంటివన్నీ ఒకేసారి పెట్టుకొనుటకు వీలుండదు. ఇక్కడఉన్న సభ్యులందరి ఆస్తులన్నీ కలుపుకొనినప్పటికినీ సరిపోదు. అందువల్లనే reservation పద్ధతి పెట్టుకొంటున్నాము. మనకు డబ్బు చేకూరేకొలది ఒక్కొక్కటి ఏర్పాటు చేసుకోవచ్చు. ఇటువంటి Institute ను మన రాష్ట్రములో కూడా పెట్టుకోవలసిన అవసరమున్నది. తప్పకుండా పెట్టుకొంటాము. అయితే దీని విషయమై తొందరపడడంవల్ల ప్రయోజనం లేదు.

## LAND REFORMS COMMITTEE

*Q. No. 12. Sri S. Vemayya:—Will the Hon. the Minister for Revenue be pleased to state:

27th April, 1955]

(a) whether it is a fact that the Chairman along with some other members have resigned from the 'Land Reforms Committee'; and,

(b) if so, the reasons for their resignation?

The Hon. Sri K. Chandramouli:—

(a) The answer is in the negative.

(b) Does not arise.

Sri S. Vemayya:—Land Reforms Committee యొక్క Chairman రాజీనామా ఇచ్చినట్లు పత్రికలలో ప్రకటించబడినది. అది అబద్ధమని భావించవచ్చునా! ఈ మధ్య కొంచెము విలంబన జరిగింది. దానికి కారణాలు ఉండవలెనే, ఈ రాజీనామాలే కారణములేమో తెలియజేస్తారా!

The Hon. Sri K. Chandramouli:—లేదు అంటే దాని అర్థం తెలుసుకోవాలి గౌరవసభ్యులు.

Sri P. Sundarayya:—రాజీనామా పెట్టుటకై ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వానికి తెలుసునా?

The Hon. Sri K. Chandramouli:—సభ్యులే ఆలోచించుకొంటే మంచిది.

Sri V. Visweswara Rao:—వారి రిపోర్టు ఎంతకాలంలో వస్తుందండీ!

The Hon. Sri K. Chandramouli:—సుమారు 3,4 మాసములలో రావచ్చు.

Sri B. Sankariah:—ఈ రిపోర్టువచ్చి, దాన్ని పరిశీలించే లోపల, కనీసం రైతులను భూములనుంచి తొలగించకుండుటకు వెంటనే చర్యతీసుకొంటారా?

The Hon. Sri K. Chandramouli:—ఇప్పుడే ఆ విషయమై చెప్పలేమండి.

## MARKETING SERVICE ORGANISATION FOR THE SMALL SCALE INDUSTRIES

*Q. No. 13. Sri S. Vemayya:—Will the Hon. the Minister for Planning and Industries be pleased to state:—

(a) whether there are proposals with the Government to start marketing service organisation for the small scale industries in the State now to encourage the producers; and

(b) if so, what they are?

The Hon. Sri K. Venkata Rao:—(a) and (b):—

No Sir, The Government of India have established a small Industries Corporation at New Delhi and a Regional Institute at Madurai now temporarily located at Madras for the benefit of small industries. One of the functions of these institutions is to provide marketing facilities for small scale industries in the country as a whole including Andhra.

Sri S. Vemayya:—ముఖ్యంగా ఈ marketing facilities లేకుండా రైతులు ఇబ్బంది పడుతున్నారనేది ప్రభుత్వానికి తెలుసునా? మన రాష్ట్రంలో ఇందుకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవడానికి ప్రభుత్వాన కేదైనా పథకమున్నదా?

The Hon. Sri K. Venkata Rao:—రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ రకమైన industries పెట్టేటటువంటి సందర్భములో ఇలాంటివి ఆలోచించవచ్చు. మనకంటే ధనవంతములైనటువంటి, surplus గా ఉన్నటువంటి రాష్ట్రములే అటువంటి corporations పెట్టుకోలేదనేటటువంటి సంగతి నేను చెప్పినటువంటి సమాధానంలోనే ఉన్నది. మనము కొంచెము బీదవాళ్ళము. అయినా మనముకూడ పెట్టుకొంటాము. కనుక దీనిని రెండవ plan సందర్భంలో ఆలోచించవచ్చు.

Mr. Speaker:—Question hour over. Now we will continue the discussion on the Governor's address. Sri Vavilala Gopalakrishnayya will speak.

An hon. Member:—Sir, what about the Deputy Speaker's election?

Mr. Speaker:—It will be announced at 11 o' clock precisely.

Sri P. Sundarayya:—పార్లమెంటరీ సాంప్రదాయం ప్రకారం, question hour అనంతరం, agenda లో ఏ కార్యక్రమమున్నదో, అది తీసుకోవలసి ఉంటుంది. అందుచేత, ఇప్పుడు 10.40 గంటలు అయినప్పటికీ, agenda ప్రకారం Deputy Speaker's election జరుగవలసియున్నది. అది జరిగిన తరువాతనే, తరువాత కార్యక్రమము తీసుకోవలసియుంటుంది.

Mr. Speaker:—The election of the Deputy Speaker was posted to 11 o' clock.

## DISCUSSION ON THE GOVERNOR'S ADDRESS: MOTION OF THANKS (contd.)

*Sri Vavilala Gopalakrishnayya:—అధ్యక్షా, మనము గవర్నరుగారి ఉపన్యాసం పైన చర్చ చేస్తున్నాము. గవర్నరుగారు ఉపన్యాసం చేయుచున్నప్పుడు, వారు "my government" అని అన్నందుకు శ్రీరామకృష్ణరావుగారు ఒక point of order ను raise చేశారు; my government అనుటకు బదులు "our government" అని అంటే బాగుంటుందని

27th April, 1955] (Sri Vavilala Gopalakrishnayya)

వారు చెప్పారు. ఈ ప్రసంగం అర్ధనారీశ్వర ప్రసంగంగా వున్నదని నా అభిప్రాయం. దీంట్లో Article 356 ప్రకారం గవర్నరుగా కొంత, Article 163 ప్రకారంగవర్నరుగా కొంత వున్నది. Article 163 కు సంబంధించి 1½ para మాత్రం ఉంటుంది అయితే గవర్నరుగారు గవర్న మెంటు పాలిసీ ఏమో తెలుసుకోలేదు గనుక తరువాత చెప్పతానని చెప్పడం జరిగింది. అందువల్ల Article 356 క్రింద వచ్చిన speech గానే దీనిని లెక్క కట్టవలెనని నా అభిప్రాయము. Article 163 క్రింద లెక్క కట్టడానికి వీలులేదు గనుక అభినందన తీర్మానం అవసరమో కాదో బోధపడడం లేదు. వారుకూడ clear చెప్పలేదు. "మేము ఇంకా policies decide చేసుకో లేదు, శాసనసభ ఇప్పుడే ప్రారంభమైంది" అని అన్నారు. అయితే ఒకటి మాత్రం ఈ సందర్భంలో చెప్పవలసి యున్నది. గవర్నరు గారు నందికొండ ప్రాజెక్టు విషయంలో చాలా శ్రద్ధ వహించి, చాల పట్టుదలతో చేసిన కృషికి ప్రత్యేకంగా వారిని అభినందించవలసి యున్నది అయితే ఈ ప్రసంగంలో election వ్యవహారం చాలా ఉన్నది. అసలు ఈ election వ్యవహారము దీంట్లో లేకుండా చేసినట్లయితే బాగుండేది. కాని ఒక విషయం మనవి చేస్తున్నాను. ఎవరి భార్యపేరు వాళ్ళకు తెలుసు. కాని సిగ్గుచేత చెప్పరు. అయితే election లో ఎవరెవరు ఏమి చేశారో అందరికి తెలుసు. ఎట్లాగో elections అయిపోయాయి. కాబట్టి పాత తగాదాలు పెట్టుకొని వాదులాడకుండా ఈ election విషయమై చర్చించకుండా ఉండాలని చెప్పదలచుకొన్నాను.

రాజకీయ వాతావరణంతోబాటు ఆర్థిక వాతావరణము కూడా చాలా తీవ్రంగా ఉంటుంది. మనది వ్యవసాయ దేశము. పంట కొంత ఎక్కువగా పండినమాట నిజమే అయినప్పటికిని వ్యవసాయ జీవనంలో మాత్రము అసంతృప్తి జాస్తిగానే వున్నది. పంటలు పండినను సక్రమైన ధరలు రాలేదన్న ఆందోళన రైతులకు వున్నది. పంట పండినప్పుడు మిగులు ధాన్యము కనబడుతున్నదేగాని, పని దొరకక, యింకొకచోటికి పరిగెత్తవలసి వచ్చిందని కూలీలు బాధపడుతున్నారు. ఇందువల్ల మొత్తముమీద నిరుద్యోగము బాగా కంటి కగపడుతున్నది. ఈ నిరుద్యోగ నివారణకు మార్గము ఏదైనా ప్రభుత్వము చూపించిందా అంటే, యింతవరకు ప్రభుత్వము ఏమార్గము కూడా చూపించలేదు. నందికొండ ప్రాజెక్టు విషయం ఒకపెద్ద సమస్య. నందికొండ ప్రాజెక్టు కట్టితే, అక్కడవున్న నాగార్జునకొండ ప్రాంతం కాస్తా మునిగిపోతుందనే వుద్దేశ్యముతో అక్కడ excavations మొదలు పెట్టారు. అక్కడ excavate చేసి తీసే విగ్రహాలు వగైరా, ఎక్కడనో విడిగా జాగ్రత్తచేస్తారని తెలుస్తున్నది. ఇది ఎక్కడనో విడిగా పెట్టేబదులు యీ నాగార్జున సాగర్‌వద్దనే పెట్టవలెనంటిని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నందికొండ దామును పోపుటకు ప్రస్తుతం రోడ్డు వేస్తున్నారు. ఇందుకు అక్కడ workers చాలమంది పనిచేస్తున్నారు. నేనుగూడ అక్కడకు వెళ్ళి చూచివచ్చాను. అక్కడ పని కొద్దిగానే జరుగుచున్నది. కాని అక్కడ ఉన్న contractors కూలీలకు యివ్వవలసిన కూలీ సరిగా యివ్వకుండా డబ్బు pilfer చేసి ఎగగొట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వము నందికొండ ప్రాజెక్టుకుపని ప్రారంభించేటప్పుడు యీ విషయము దృష్టిలో పెట్టుకొని Labour officers ను వెంటనే వేయాలనిమనవి చేస్తున్నాను. ప్రభుత్వము ఎప్పుడైతే ఇతర officers ను వేస్తారో, అప్పుడే యీ లేబరు ఆఫీసర్లను గూడా వేసి, కూలీలకు యివ్వవలసిన డబ్బు సక్రమంగా వాళ్ళకు చేరేటట్లు చూడాలి. లేకపోతే ఈ విషయములో చాలా ప్రమాదం వస్తుంది.

ఈ రోజున వచ్చిన పరిణామాలలో ముఖ్యమైంది, ధరల తగ్గుదల విషయము. ధరలు తగ్గకుండా ఒక స్థిరీకరణకు ప్రయత్నము చేయవలసి ఉన్నది. బాండింగులో మొన్న జయప్రదంగా ముగిసిన Asia - Africa Conference లో వారు కూడా ఈ విషయమై ఒక నిర్ణయము తీసుకున్నారు. ఆ సభ ప్రపంచ శాంతికి మార్గమని మన మందరము సంతోషించవలసి వున్నది. మనము కూడ ధరల స్థిరీకరణకు తగు ప్రయత్నము చేయాలంటున్నాను. ఇప్పుడు ప్రథమ పంచవర్ష ప్రణాళిక అమలు జరుగుచున్నది. దీనిలో ఎన్ని లోపాలున్ననూ, దీన్ని పూర్తిగా అమలు జరపాలనే నా అభిప్రాయము. ఈనాడు గ్రామసీమలలో ఎన్ని తగాదాలు ఉన్నప్పటికిని, యీ పంచవర్ష ప్రణాళిక పూర్తిగా అమలు జరపాలన్నది అవసరమని నా అభిప్రాయము. ఈ ప్రణాళికను అమలు జరిపితే, మనము గ్రామాలకు వెళ్ళిచూస్తే, ప్రయోజనకరమైన పనులు నిర్మాణ రూపంలో అక్కడ కనపడటానికి అవకాశము వుంటుంది. ఆ విధంగా చేయకపోతే, యీ ప్రణాళికవల్ల ప్రయోజనములేదు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలు జరపటానికి ప్రభుత్వమువారు committees ను వేశారు. కాని ఇవి చాలా పాక్షికంగా వున్నవని నాకు తెలుసును. వారు ఏయే వూళ్ళలో ఏమేమి చేశారో నేను యిప్పుడు యిక్కడ చెప్పదలచుకోలేదు. జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎవరైతే పనిచేశారో, వారినే కమిటీలలో వుంచే పద్ధతికాకుండా, యీ ప్రణాళికను ఎవరైతే ఉదారస్వభావముతో constructive గా పనిచేయడానికి ముందుకు వస్తారో వాళ్ళందరిని కూడా కలిపి, పని జరిపేందుకు ప్రయత్నము చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పంచవర్ష ప్రణాళిక అమలు జరుపటానికి డబ్బు కొరత విషయము ఒకటి వస్తున్నది ప్రభుత్వమువారు దీనికి డబ్బు ఎక్కడినుంచి వస్తుందనే సంగతిని గురించి ఆలోచిస్తున్నారు. ఈ డబ్బు వూళ్ళలోనుంచి పన్నులు చేద్దామని ఆలోచిస్తున్నారు. ప్రజలు యిస్తారు; నిజమే. కాని యీ సందర్భములో నేను ఒక విషయము చెప్పదలచాను. గత శాసనసభ బంజర్లను వుచితముగా యివ్వాలని నిర్ణయించింది. ఇటువంటి విషయమును ప్రజాస్వామికంగా నిర్ణయించినప్పుడు, ఒక శాసనసభయొక్క నిర్ణయమును మరొక శాసనసభ మార్చాలని ప్రయత్నముచేస్తే, పరిపాలన సక్రమంగా జరగదు. ప్రభుత్వములోగూడా మార్పు ఏమిరాలేదు. క్రిందటిసారి, ఈసారి ఒకేరకమైన ప్రభుత్వములు వున్నాయి. అందులో మార్పేమీ రాలేదు. అందువల్ల ఈ బంజర్లను ఎవరు సాగు చేసుకుంటూఉంటే వాళ్ళకే యిస్తే మంచిది. అట్లాయిచ్చేటప్పుడుకూడా ప్రభుత్వము బజారు ధరలకు యిస్తామని చెప్పుతున్నారు. కాని యిది క్రిందటి ప్రభుత్వము చేసిన తీర్మానానికి వ్యతిరేకమని చెప్పుతున్నాను. కాబట్టి ఆ విధంగా ధరలుకట్టి పంపకము చెయ్యవద్దని, ఉచితంగానే యివ్వవలెనని, సాగు చేస్తున్నవారికే యివ్వాలని అంటున్నాను.

మరొక విషయంకూడ ప్రభుత్వానికి చెప్పదలచుకొన్నాను. క్రిందటి దఫా ప్రభుత్వము 10 రూపాయలవరకు శిస్తు పన్నులు ఆపివేస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వము వచ్చిన తరువాత, ఆ విధంగాచేస్తే లోటు ప్రభుత్వానికి రాబడి 150 లక్షల రూపాయలు తగ్గుతుందని అంటున్నారు. అయితే అది ఏలెక్కలనుబట్టి నిర్ణయించారో నాకు తెలియదు. 1950 వ సంవత్సరపు గవర్నమెంటువారి రివిన్యూ లెక్కలనుబట్టిచూస్తే 48 లక్షల రూపాయలకన్నా యీ పది రూపాయలలోపు శిస్తు తగ్గించినందువల్ల, ఎక్కువలోటు రాదు అని తెలుస్తున్నది. ఒకవేళ ప్రభుత్వము యిచ్చిన లెక్కలలో పొరపాటు ఏదైనా వుంటే అప్పుడు నాకేమి అభ్యంతరము లేదుకాని, నేను చెప్పే

అంకెలో పొరబాటు లేదని మాత్రం ఖచ్చితంగా చెప్పగలను. ఈ తగ్గింపువల్ల 150 లక్షల రూపాయలు రెవిన్యూలో తగ్గిపోతుందే, యిది ఎట్లా సర్దుకుందామా అని ఆలోచిస్తున్నారు. ఇది సర్దుబాటు చేసుకోటానికిగాను వుద్యోగస్థుల జీతాలు తగ్గించాలని, house rent allowance తీసివేయాలని ఆలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది. ఇదంతా వినడమువల్ల, ఈ ఉద్యోగస్థులకు చాలా ఆందోళనగా వున్నది. వారి జీవితావసర వస్తువుల ధరలుగూడా అలాగే వున్నవి. వాళ్ళ ఖర్చులుగూడా అలాగే వున్నవి. అందువల్ల వారికి యిటువంటి ఆందోళనలేకుండా చేయడానికి యిటువంటి ఆలోచనలు చేయవద్దని, వారి జీత, బత్తాలు తగ్గించవద్దని మనవిచేస్తున్నాను.

బంజరు భూములను ఇంతవరకు సాగు చేసుకుంటూ వున్నటువంటి వాళ్ళను వెళ్ళ గొట్టడము, చాలా ఎక్కువగా penalties వేసి వసూలు చేయడము జరుగుచున్నది. ఇదంతా అన్యాయమని నేను మంత్రిగారి దృష్టికి తెచ్చాను. వారుగూడా ఆలోచిస్తామని అన్నారు. అందువల్ల ఈ జమాబంది వచ్చేలోగా, penalties ను వసూలు చేయవక్కర లేదన్న అర్డర్లు ఇవ్వగోర్తాను.

The Hon. Sri B Gopala Reddi:—ఆర్డరు యిచ్చాము.

Sri Vavilala Gopalakrishnayya.—ఆర్డరు యిచ్చామని ముఖ్య మంత్రిగారు చెబుతున్నారు. కాని దాన్నిగురించిన సర్క్యులరు యింకను వూళ్ళలోకి రాలేదు. ఇక్కడ అర్డరు యిచ్చినను, వూళ్ళకు చేరకపోతే, చేరినదాకా దినదినము కూడా రెవిన్యూ శాఖ వాండ్లు బీదరైతులమీద పడుతునే వుంటారు. అందువల్ల అది ప్రయోజనములేదు. కాబట్టి యిప్పుడు ప్రభుత్వము వెంటనే పత్రికలలో public announcement యిచ్చి, దాన్ని రెవిన్యూ ఆఫీసర్సుకు పంపితే, ప్రజలకుగూడా యీ విషయము తెలుసుకోటానికి, చెప్పటానికి వీలవుతుంది. (Interruption) మంత్రిగారు అదిగూడా చేశామని అంటున్నారు గనుక, చాలా సంతోషమేగాని, యీ సంవత్సరానికి మాత్రము penalties ను పూర్తిగా అవుచేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. 'Stay' మాత్రమే కాకుండా, వాటిని cancel చేయమనే నేను కోరుతున్నాను.

బడ్జెటులో లోటు ఉన్నది; ఇది సర్దుకునేది ఎట్లా అని ప్రభుత్వము వారు అంటున్నారు. మనమంతా చాలా ఉదారంగా పనిచేయాలంటున్నారు, అయితే యీ సందర్భములో మంత్రుల జీతాలు నెలకు 500 రూపాయలకు తగ్గించుకోమని అంటున్నాను. మనమందరముకూడా జీతాలలోనుంచి కొంత తగ్గించుకుంటే మంచిదని అంటున్నాను. ఆ ప్రయత్నము ముందు చెయ్యాలంటున్నాను. అందులో మంత్రులకు చెప్పేలోగా, ముందు నా సంగతి నేను చెప్పకోవాలి గనుక, నా జీతంలో 10% నేను తగ్గించి తీసుకుంటానవిన్నీ, తరువాత రైలుప్రయాణపు ఖర్చులలో, మూడవ తరగతిలో ప్రయాణం చేసి ఆ మూడవ తరగతి చార్జీ ప్రయాణపు ఖర్చు క్రింద తీసుకుంటానని నేను మనవిచేస్తున్నాను. అందువల్ల మంత్రులుకూడా మూడవతరగతిలో ప్రయాణముచేసి, మూడవతరగతి ప్రయాణపు ఖర్చులే T.A. క్రింద తీసుకోమని కోరుతున్నాను. అదికాకుండా మంత్రుల జీతముగా ఐదువందలు మాత్రమే తీసుకోమని కోరుతున్నాను.

The Hon. Sri B. Gopala Reddi: మీరు యీ సంగతి స్పీకరుగారికి వ్రాశారా?

(Sri Vavilala Gopalakrishnayya) [27th April, 1955

Sri Vavilala Gopalakrishnayya :—వ్రాశానో లేదో, వారిని అడిగితే తెలుస్తుంది. నేను వ్రాశాను. వారికి ముట్టినట్లు జవాబు కూడా నాకు వచ్చింది. శెక్రటరీగారు యిక్కడనే వున్నారు (శాసనసభ కార్యదర్శిగారిని ఉద్దేశించి) ఏమండి! మీకు నా కాగితము వచ్చిందా లేదా? అధ్యక్షులవారి ద్వారా శెక్రటరీగారిని అడుగుతున్నాను. నా relinquishment కు సంబంధించిన వుత్తరం, వారికి చేరినట్లు రసీదు నా దగ్గర ఉన్నది. సాయంత్రం సభకు వచ్చినప్పుడు తెచ్చి చూపిస్తాను. అందుకు నాకు permission యివ్వమని అధ్యక్షులవారిని అడుగుతున్నాను.

తరువాత గవర్నరుగారి ఉపన్యాసములో కుప్పుస్వామి కమిటి రిపోర్టు విషయం గురించి, విద్యావిధానం గురించి చెప్పడం పూర్తిగా మరచిపోయారు. అది గవర్నమెంటువారి policy కాదు గనుక దానినిగురించి చెప్పలేదని నాకు తెలుసు. బహుశా వారు ఆలోచిస్తున్నారేమో; ఆలోచిస్తే చాలా సంతోషమే. కాని ఆలోచించకపోతే మాత్రం, ఆనాడు అంత శ్రమతీసుకొని వ్రాసిన unanimous report, అందరు విద్యావేత్తలు చూచి యిది బాగుగానే వుందని చెప్పిన రిపోర్టు, వృథా అవుతుందని నా అభిప్రాయము. ఆ నివేదికలోని సూచనలను అమలు జరిపితే పంచవర్ష ప్రణాళిక అమలుకు ఎంతో దోహద మిచ్చినట్లు అవుతుంది. అందువల్ల యీ సూచనలను తప్పకుండా అమలు జరిపితే బాగుంటుంది. ఆ సూచనల ప్రకారం ఉపాధ్యాయులకు కొంత ఎక్కువ జీతము యివ్వవలసి వస్తుందని, ఇవ్వవలెనని అంటున్నాను.

పన్నులు వేయడానికి మేము ఎన్నడూగూడా వ్యతిరేకులము కాము. కాని మొయ్యలేని వారిమీద యింకొకరాయి వేస్తామంటే అప్పుడు వ్యతిరేకులమే. వున్నవారిమీద పన్ను వేస్తామంటే, ఎవరికి, ఏమి అభ్యంతరము వుంటుంది? అందువల్ల మోయుగలిగిన వాళ్ళమీద తప్పకుండా పన్ను వెయ్యమని అంటున్నాను. ఇదిగాకుండా agricultural income-tax ను దమ్మిడీల లెక్కలతో వేద్దామని ఆలోచిస్తున్నారు. దానివల్ల వచ్చే ఆదాయము అట్టే వుండదు. పెద్ద మొత్తముగానే వెయ్యాలని అంటున్నాను. Agricultural Income-tax విధింపును వెంటనే అమలులోకి తీసుకొనిరావాలని కోరుతున్నాను. దీన్ని అమలులోకి తీసుకొని రావటానికి Land Reforms Committee వారి report కొరకు వేచియుండ నవసరములేదు. ఎవరి కెంత భూమి వుండవలెననే విషయంలోనే భూసంస్కరణాల కమిటీ ఆలోచిస్తున్నది. కాని సుబ్రహ్మణ్యం కమిటి నివేదికలో వలె భూపరిమితి మీనహాయిస్తూ విధింపు వీరి ఆలోచనలో లేదు. పన్నుల విషయంలో వీరికి సంబంధం లేనందున, Agricultural income-tax యొక్క levy కి కమిటీవారి నివేదికకు ఏలాంటి సంబంధము లేదు గనుక, దీనిని వెంటనే విధించవచ్చును. ఎక్కువ భూమివుండు వారికి, ఎక్కువ పన్నువేసే పద్ధతిమీద పది రూపాయల శిస్తురద్దువల్ల వచ్చేలోటును గూడా పూడ్చుకోవటానికి వీలుంటుంది గనుక, దీన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరుతున్నాను.

విద్యుచ్ఛక్తి అమ్మకం ధరలు పెంచారు. దీనికి కారణముగా ఖర్చు ఎక్కువ, ఆదాయము తక్కువ వస్తున్నది గనుక, ఈ లోటును పూడ్చటానికి ధరలు పెంచామని అంటున్నారు. దీనిని వ్యాపారస్థులు ఎవరు ఆమోదించరు. ధరల హెచ్చింపుకు కారణమేమిటని అడిగితే, ప్రభుత్వము వ్యాపార పద్ధతిలో ఒకసారి నడుస్తున్నది అని చెబుతారు, మరొకసారి Welfare State

27th April, 1955] (Sri Vavilala Gopalakrishnayya)

విధానానికి అనుగుణంగా నడుస్తున్నదని చెబుతారు. శ్రేయోరాజ్య స్థాపనకుగాను ప్రజలకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలి. ఈ రెండు పద్ధతులలో ఎటు చూచినప్పటికినీ, విద్యుచ్ఛక్తి ధర తగ్గించడము అవసర మంటున్నాను. అప్పుడు ఎక్కువ విద్యుచ్ఛక్తి వాడటానికి అవకాశమివ్వటానికి వీలుంటుంది. మాచ్‌ఖండునుంచి ఉత్పత్తి అయ్యే electricity ఎక్కువ గ్రామాలకు సప్లయి చేసి, ఎక్కువమంది ప్రజలు వాడుకోటానికి వీలు కలుగ జేయాలి అట్లా లేకపోతే ప్రభుత్వము ఆర్థికంగా నష్టపడవలసి వస్తుంది. ఇంతేకాక agricultural purposes కు విద్యుచ్ఛక్తి ఉపయోగించే వాళ్ళవద్ద 150 రూపాయలు installation fee క్రింద అడుగుతున్నారు. కాని యిదివరకు ఈ fee 50 రూపాయలే వుండేది. ఈ 150 రూపాయిలు చాలా ఎక్కువ కాబట్టి యిదివరకు వున్న 50 రూపాయలు తీసుకొనే electricity ని supply చేయమని చెబుతున్నాను.

ప్రభుత్వవిధానం గురించి ఈ సమావేశములో మాట్లాడవలసిందే కన్పించడం లేదు. కనుక గవర్నరుగారు యిచ్చిన ఉపన్యాసానికి నా సంతోషము తెలియపరచ జాలకున్నాను. ఈ తీర్మానాన్ని వ్యతిరేకించుచున్నాను.

## III ELECTION OF DEPUTY SPEAKER.

MR SPEAKER: Under Rule 14(4) of the Assembly Rules, I have to first read out to the House, the names of the Members who have been duly nominated for the office of Deputy Speaker together with those of their proposers and seconders. They are :

| S.No. | Members nominated. | Proposer | Seconder |
|---|---|---|---|
| 1. | Sri Kallur Subba Rao | Sri Kala Venkata Rao | Sri G. Latchanna |
| 2. | Sri Kallur Subba Rao | Sri A. Chitambara Reddy | Sri T. Ramachandra Reddy |
| 3. | Sri Kallur Subba Rao | Sri Raja Sagi Suryanarayana Raju | Sri D. Rama-brahman |
| 4. | Sri Kallur Subba Rao | Sri Ch. S. R. V. P. Murthy Raju | Sri N. Chenchurama Naidu |
| 5. | Sri Kallur Subba Rao | Sri P. Venkata-subbaiah | Sri Shaik Mahammad Rahamathullah |

As only one Member, namely, Sri Kallur Subba Rao has been nominated, under Rule 14 (4) of the Assembly Rules, I declare him duly elected. (Applause)

(Mr Speaker) [27th April, 1955

ఇక అభినందనలు గురించి ఒక అరగంట కాలంమాత్రం మనం తీసుకుని నాయకులుమాత్రం ఉపన్యసించి స్వల్పకాలంలో ముగిస్తే గవర్నరుగారి అభినందన తీర్మానంపై చర్చ కొనసాగించడానికి వీలవుతుంది. ఇంకా చాలమంది ఉపన్యాసకులు చర్చలో పాల్గొనడానికి ఉత్సాహపడుతున్నారు. కనుక స్వల్పకాలంలో ముగిస్తారని ఆశిస్తున్నాను.

ముందుగా శ్రీ కల్లూరు సుబ్బారావుగారిని నేను అభినందించుచున్నాను. డిప్యూటీ స్పీకరుగా నా సహచరులై నేను నిర్వహించవలసిన కార్యములలో పాల్గొన సమర్థులైనట్టి వారని, ఎన్నుకొనినందులకు సభవారికి నా ధన్యవాదాలు చెబుతున్నాను. వారివయస్సు, వారివిద్య, యోగ్యతలు, వారుచేసిన సేవ, దేశంకోసం వారు చేసినటువంటి త్యాగం అన్నీ యీ నాటికి సభవారు గుర్తించి వారిని ఈ బాధ్యతా యుతమైనటువంటి డిప్యూటీ స్పీకరు స్థానానికి ఏకగ్రీవంగా నిర్ణయించినందుకు అభినందనీయులని నేను తలస్తున్నాను. శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఈ కర్తవ్య భారాన్ని చక్కగా నిర్వహించి మనందరి మెప్పుకు పాత్రులు కాగలరని నా విశ్వాసము.

The Hon. Sri B Gopala Reddi —అధ్యక్షా, ఇప్పుడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఉపాధ్యక్షుని శాసనసభ అన్నిపక్షాల తరఫున, మా పక్షంవారి తరఫున నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. వారు మద్రాసు అసెంబ్లీలో 1946–1952 వరకు ఉండడం నాకు తెలుసును. వారు 21 సంవత్సరంనుంచి వారి జిల్లాలోనేకాకుండా, రాయలసీమలోనే కాకుండా, ఆంధ్రదేశంలోని అన్ని జిల్లాలుకూడా పర్యటించి అన్ని అభ్యుదయకరమైనటువంటి విషయాలలో పాల్గొంటూ వచ్చినారు. వారు ఈనాడు ఆంధ్రదేశంలో వున్నటువంటి పెద్ద వక్తలలో ఒకరు. వారి ఉపన్యాసములు అతి గంభీరంగా భావగర్భిత శైలిలో నడుస్తూఉంటాయి. వారి ఉపన్యాసాలతో అనేక మందిని ఉత్తేజితులాగించి గౌరవాన్ని పొందిన వ్యక్తి శ్రీ కల్లూరు సుబ్బారావుగారు. వారి జిల్లావారైన కీ. శే. శ్రీ కేశవ పిళ్లెగారు సుమారు 1923, 1924 సంవత్సరాలలో శాసనసభ ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకోబడ్డారు 30 సంవత్సరాల తరువాత ఆ స్థానానికి అనంతపురం జిల్లావారైన కల్లూరు సుబ్బారావుగారు ఎన్నికైనందుకు ఆ జిల్లా ప్రజలను అభినందించడమే కాకుండా ఈ నాడు, ఆ జిల్లావారై ఉండిన కేశవ పిళ్లెగారిని సంస్మరించడంకూడా అవసరం అనుకుంటాను. శ్రీ సుబ్బారావుగారి స్వస్థానం అయిన హిందూపురం మైసూరు రాష్ట్రానికి అతి దగ్గర. మీరు ప్రతినిధిగావచ్చిన టెక్కలి ప్రాంతం ఓఢ్రరాష్ట్రమునకు దగ్గర. రాయలసీమ జిల్లాలలోను, మీ విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలోను ప్రజలు మాట్లాడే భాష చూచినట్లయితే కొంత వ్యత్యాసం వున్నప్పటికీ కూడా మొత్తంమీద ఆంధ్రదేశం ఆద్యంతం మీ యిద్దరిలో మూర్తీభవిస్తున్న దనుకుంటాను. మద్రాసులో ఉపాధ్యక్ష పదవిని ఒక సోదరీమణికి వదలాలని ఒక సాంప్రదాయం వుంటూవచ్చింది. శ్రీమతులు ముత్తులక్ష్మి రెడ్డి, రుక్మిణి లక్ష్మిపతి, అమ్మన్నరాజాగా వరసగార్లు ఉపాధ్యక్ష పదవిని అలంకరించడంతో సోదరీమణిని ఎన్నుకోవడం ఒక సాంప్రదాయంగా వుంటూ వచ్చింది. కాని గతశాసన సభవారు శ్రీమతి కోటమ్మ రెడ్డిగారిని ఎన్నుకొనడం బదులు ఒక నటకాదతంసుని ఎన్నుకున్నారు. అలాకాకుండా యిప్పుడు కల్లూరి సుబ్బారావుగారిని ఎన్నుకున్నందుకు వారిని అభినందించవలసిన విషయం. ఏమయినప్పటికీ వారు ఆపదవికి ఎన్నుకోబడినందుకు చాల సంతోషిస్తూ వారు సోదరీమణులచేత అలంకరింపబడిన ఆ స్థానం ఆక్రమించగలరని ఆశిస్తున్నాను. ఇక ఢిల్లీలో ఉపాధ్యక్షులుగా కృష్ణమూర్తి రావుగారు, అనంతశయనం అయ్యంగారు ఉన్నారు. ఈ రీతిగా రాజ్యసభలో, లోకసభలోవున్న సాంప్రదాయానికి

అనుగుణంగా యిక్కడకూడా ఎన్నుకున్నందుకు సంతోషిస్తూ మిమ్ములను వారు ఉత్సాహపూరితంగా ఉంచెదరని ఆశిస్తూ వారికి మా అందరి సహాయ సానుభూతులుండగలవని చెబుతూ వారిని మరల హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

Sri P Sundarayya —అధ్యక్షా, ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకొనబడిన శ్రీ కల్లూరు సుబ్బారావుగారిని మా పార్టీ తరపున నేను అభినందిస్తున్నాను. వారు చాలాకాలంగా కాంగ్రెసులో వుండి పనిచేస్తూ కాంగ్రెసు అభిప్రాయాలు జీర్ణించుకున్న వారయినప్పటికి, ఉపాధ్యక్షస్థానానికి ఆంధ్రరాష్ట్ర శాసనసభ వారిని వరించినది కనుక వారు నిష్పక్షపాతంగా శాసనసభ హక్కులను, ముఖ్యంగా ప్రతిపక్షం హక్కులను, రక్షిస్తారని ఆశిస్తూ వారిని మరల అభినందిస్తున్నాను.

Sri P. V. R. Gajapathi Raju:—Mr. Speaker, Sir, it is indeed a pleasure to congratulate Sri Kallur Subba Rao for being elected as Deputy Speaker. Last time, in the previous Assembly, the Praja Socialist Party was able to have its candidate nominated as Deputy Speaker. Sri Pasala Suryachandra Rao was our candidate. In a measure, we felt this-I don't know how to put it—shall I put it as the centre of power; I don't think it is a seat of power; I shall put it as the goodwill of the House and it should have in effect belonged to the Opposition Party. The Congress Party might have made that gesture in this House and offered the Deputy Speakership to us. But somehow it was not done. Speaking for myself I felt that unless the offer was forthcoming we should not contest this seat. I know the Leader of the House has referred to the fact that a number of distinguished lady members in the Legislature had previously occupied the Chair in the Madras Assembly and that a lady member in this House did not take up the seat, and that Srimathi Kotamma Reddi ought to have contested in the last Assembly on behalf of the Congress Party; but she did not come, and so Sri Pasala Suryachandra Rao contested. I remember in his remarks in this House he referred to the convention that the Deputy Speakership ought to have gone to a lady, and added humourously if that be true he would have no objection to wear a sari. However that convention need not be there. But I believe a convention may be developed that in future the Speakership and the Deputy Speakership, these two—I do not get the proper word—these two seats of authority should be impartially shared between the Treasury Bench and the Opposition. Let us hope in future, in the nex Assembly the Opposition will get a chance of reasserting itself to the Deputy Speakership.

The Deputy Speaker has got a number of responsibilities to fulfil, chief of which is the chairmanship of the House Committee. The House Committee is a body constituted of members of this House for the purpose of looking after the comforts of the members mostly. In this matter, I may tell you, the Legislative Assembly Members here command very little comforts compared to those in other States. The Madras State has a beautiful hostel; in Orissa, in Bubaneshwar they are building one hostel, and in Hyderabad the M.L As each have a beautiful cottage provided with very fine comforts In Andhra, Kurnool being a new place, Government had not much time to devote to the M.LAs. As our strength from 142 has risen to 192 a definite congestion has arisen in the Hostel. The chief duty of the Deputy Speaker, apart from regulating the debate, on behalf of the Opposition, I can assure Sri Kallur Subba Rao, I don't think there will be much of Opposition. So if he wants to do real service and become beloved of all us here, he should decide to take up the duties of the Chairman of the House Committee most seriously and attack the Government on all occcasions if necessary, and fight for the comforts, which consists of things like water, electric light and fans, and if possible single rooms for individual members. I know a separate building has been taken up for housing of M.L.As. I think that is not sufficient. I hope Government will take the question seriously before the next meeting of the Assembly, and another building or two will be placed at the disposal of M.L.As. These and other things will come up and I am sure Sri Kallur Subba Rao will be able to tackle this issue on behalf of all. I congratulate him once again.

Sri R. B. Ramakrishna Raju:—శ్రీ సుబ్బారావుగారు ఈ సభకు Deputy Speaker అయినారంటే, కాంగ్రెసు సభ్యులుగా యిప్పుడున్న వారితోబాటు, వారి కంటె ఎక్కువగా గూడా నేను అభినందిస్తున్నాను అని చెప్పటానికి చాలా సంతోషిస్తున్నాను. శ్రీ సుబ్బారావుగారు ఆన జీవితమువంతయు గూడా దేశానికే ధారపోశారు. అటువంటి వారికి మనము చేయదగిన దంతా చేయుటకంటే మంచి పని వేరులేదు. వారికి యిదివరకే ఉత్తమమైన స్థానం అందవలసింది. అదేదో గ్రహదోషమువల్ల యీ ప్రకారము అయిందని అనుకొందాము. ఇప్పుడైనా, ఏదో ఈ చిన్న పదవిని వారు కోరగా కాంగ్రెసు పార్టీవారిలో పోటీ వచ్చిందని విన్నప్పుడు నేను చింతించాను. దేశానికి యింత సేవచేసినవారిని యింతమాత్రంగానైనా మనం గౌరవించక పోతే, యిక దేశసేవకు ఫలితమేమి? అన్న విషయం నన్ను చాలా ఆందోళన పరిచింది. నేను కాంగ్రెసు పార్టీలో లేకపోయినాగూడా (interruption)

Srimathi C. Ammanna Raja:—పార్టీ matters తీసుకురావద్దుండి.

27th April, 1955]

Sri R. B. Ramakrishna Raju:—Party matters కావు.

Srimathi C. Ammanna Raja —పార్టీ matters వుండనేవున్నవి. ఇప్పుడు ఇక్కడ వాటి సంగతి ఎందుకు?

Sri R. B Ramakrishna Raju.—Sir, I am not intimidated by a "dhoti" but I am certainly intimidated by a "saree"

Srimathi C. Ammanna Raja —What?

Sri R. B. Ramakrishna Raju —నా మనస్సులో వున్న సంగతి నేను చెబుతున్నాను. అది ఏదో విధంగా......

Sri P. Sundarayya.—On a point of order, Sir, ఈ రకమైన రిమార్కులు న్యాయమైనవా అని కోరుతున్నాను.

Sri R. B. Ramakrishna Raju—ఏ రిమార్కులండీ?

Sri P. Sundarayya:—On a point of order, Sir, ఈ రకమైన రిమార్కులు చెయ్యడం, సరియైన పార్లమెంటరీ సాంప్రదాయము కాదని అంటున్నాను.

Sri R. B. Ramakrishna Raju:—Saree అంటే నేను భయపడుతానని చెప్పాను.

Sri P. Sundarayya:—Saree అంటే భయపడతానని చెప్పడం గూడా పార్లమెంటరీ సాంప్రదాయం కాదు.

Srimathi C. Ammanna Raja.—నిర్భయంగా మాట్లాడండి.

Sri R. B. Ramakrishna Raju:—సరేనండి. Saree అంటే నేను భయపడతాను, భయపడను, రెండూ కద్దు. ఇప్పుడు శ్రీ సుబ్బారావుగారి విషయంలో, నేను మనవి చేసేది ఏమంటే: సభ్యులకందరికిగూడా ఇది చాలా సంతోషకరమైన విషయము. అందరితోబాటు నేను గూడా వారిని అభినందిస్తున్నాను. మన సభానాయకులయిన శ్రీ గోపాలరెడ్డిగారు ఉపన్యాసము చేస్తూ, ఉపాధ్యక్షపదవి సాంప్రదాయముగా ఆడవారికి చెంది వుండవలసి ఉంది, కాని యిది సుబ్బారావుగారికి చెందిందని చెప్పారు. శ్రీ సుబ్బారావుగారికి ఆడవారు కావడానికి ఏ విధమైన అపేక్ష లేదండి. నేను వారిని గురించి అనేక విషయాలు ఎరుగుదును. వారి హాస్యరస ప్రసంగం చాలా అద్భుతముగా వుంటుంది. రేపు ఉదయము వారు గనుక ఒక చీరెకట్టుకొని యిక్కడ ఈ స్థానానికి వచ్చి కూర్చుంటే

(laughter)

[27th April, 1955

Srimathi C. Ammanna Raja.—చీరెలను గురించి ఇంతగా యిక్కడ మాట్లాడడము న్యాయముకాదు. అదేమీ సబబుగాకనబడడము లేదు. ఆక్షేపణగా కనపడుతూ వుంది.

(laughter)

Sri R. B Ramakrishna Raju—మీసాలు పెద్దవిగా వున్నాగూడా మనం అంతా కేవలం వారిని ఒక పోదరీమణి అనియే అనుకోవచ్చునండి. అంత అత్యద్భుతముగా ప్రదర్శనము చేయగలరు.

(laughter)

కాబట్టి ఆ సాంప్రదాయంకూడా చెడిపోకుండా వారు వర్తించగిలరని నాకు నమ్మకము వుంది. ఈ విషయములో మా సోదరులైన కాంగ్రెసువారితోబాటు నేనూ వారిని అభినందిస్తున్నానంటే, నేను కాంగ్రెసులో లేననిగూడా నేను మరచిపోతున్నాను. అంత సంతోషముగా ఉన్నది నాకు. కాంగ్రెసులో నేను యిప్పుడు ఎందుకు లేనో, అది అంతా విశేషంగా మనము మాట్లాడవలసిన పని లేదని అనుకొంటున్నాను. అది వారి దుర్బుద్ధో నా దుర్బుద్ధో. ఏదో వారికి నాకు పడకపోయింది విడిపోయినాము. అయినా నేరుఅనే అభిప్రాయాలు ఇంకా రావడం లేదు. అయినవరకు అట్లనే వున్నది. ఇంక పోనుపోను ఎట్లగునో భగవంతునికే తెలియాలి. కాబట్టి వారు, మేము ఒక కుటుంబము వారము, ఏదో మేము బైటకు వచ్చాము. మేము బైటకు వచ్చినాగూడా వారు చెడిపోలేదు. బాగా లక్షణంగానే ఉన్నారు; మంచి పదవిలో వున్నారు. కాబట్టి మన మందరము ఒక్కటిగా చేరితే అందరము సంతోషిస్తాము. లేకపోతే పోను పోను ఎట్లా అవుతుందో? మన పెద్దలు

జ్ఞాతిచ్చేత్ అనమేవకేం అని చెప్పారు.

అంటే, ఒక జ్ఞాతి—ఒక దాయాది—వున్నాడంటే నిప్పే పనిలేదు, నిప్పు లేకుండా అంతా కాల్చివేస్తాడు అని. కాబట్టి వారు మమ్ములను కాలుస్తారో, మేము వారిని కాలుస్తామో, అది మనం చెప్పలేము. కాబట్టి అటువంటి దుర్దశ మన దేశానికి రాకుండావుంటే అందరము ఒకటైతే నేనుచాలా సంతోషిస్తాను.

ఇది మేము కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు పెట్టుకోవడం అనికాదు. ఉన్న సంగతి చెబుతున్నాను. నేను యింతగా ఎందుకు మాట్లాడుతున్నానంటే, నేను కాంగ్రెసువాణ్ణి అని నా మనస్సులో వుంది కాబట్టి. సుబ్బారావుగారిని నేను చాలా అభినందిస్తున్నాను. మన నాయకులు చెప్పినట్లు, వారు అనేక విషయములలో చాలా ప్రతిభ కలిగినవారు. వారివల్ల ఈ పదవికి మంచి కీర్తి, ప్రతిష్ఠ రాగలవని ఆశిస్తున్నాము. కనుక వారిని మరొకసారి నేను అభినందిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

Srimathi C. Ammanna Raja:—అధ్యక్షా, హక్కులు కావాలని మేము అడగడం లేదు. ఉన్నహక్కులే అన్నీ వదులుకున్నాం, ఈ చిన్న హక్కులకోసం తగవులు పెట్టడంలేదు. "Adding insult to injury" అన్నట్లు డిప్యూటి స్పీకరు స్త్రీలే వుండాలి. అనడం ఏమీ బాగాలేదనుకుంటాను. ఆ మాదిరిగా ఇకముందు మాట్లాడకుండా వుండాలని సభ్యులను కోరుతున్నాను.

Mr. Speaker :—ముందు అభినందనం కానివ్వండి.

Srimathi C. Ammanna Raja :—కల్లూరి సుబ్బారావుగారి వయస్సు నాకు తెలియదు. త్యాగరీత్యావారు వృద్ధులైనారు. వారిసేవ ఆంధ్రదేశం అనేకవిధాలుగా పొందింది. ఈ విధంగా వారిసేవను పొందే అవకాశం మనకు కలిగినందుకు మనం గర్వించాలి. ఆయన చాలా చక్కగా మాట్లాడ కలిగినవారు. ఎప్పుడైనా monotonous గా వుంటే humorous గా మాట్లాడి అందరిని మంచి humour లో పెట్టగలుగుతారనుకుంటాను. ఏవేషమువేసినా స్త్రీగా మట్టుకువుండరు; స్త్రీగా కనిపించరు. స్త్రీగా కనుపిస్తారు అనడం ఆయనకు అవమానం అనుకుంటాను. ఇటువంటి చక్కని ఎన్నిక పోటీలేకుండా జరిపినందుకు అన్నిపార్టీలవారు గర్వించాల్సివున్నది. శ్రీ సుబ్బారావుగారికి నా హృదయపూర్వకమైన అభివందనములు తెలుపుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నమస్కారములు తెలుపుతున్నాను.

*Sri S. Brahmayya :—అధ్యక్షా, శాసనసభ ఉపాధ్యక్ష పదవికి శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఏకగ్రీవంగా ఎన్నిక అయినందుకు పశ్చిమగోదావరి జిల్లా శాసనసభ్యుల తరఫున నా హృదయపూర్వక అభివందనములు తెలుపుతున్నాను. కల్లూరు సుబ్బారావుగారు కాకలు తీరిన కాంగ్రెసువాది, ఆంధ్రనాయకాగ్రగణ్యులలో ఒకరు. పూజ్య బాపూజీ నాయకత్వాన జరిగిన స్వతంత్ర సమరంలో పాల్గొని కారాగార క్లేశాన్ని సహితం అనుభవించినవారు. ఆయన గొప్పవక్తకూడాను. అధ్యక్షులకు తగిన ఉపాధ్యక్షులు లభించారు. తన వాక్చాతుర్యముచేత వాగ్మాధుర్యముచేత అందరిని ఆకర్షించే మేధావి. భర్తృహరి చెప్పిన "వాణ్యేకా సమలంకరోతి పురుషంయా సంస్కృతాధార్యతే। క్షియన్తేఽఖిలభూషణాని। సతతం వాగ్భూషణం భూషణం." అనేసూక్తి శ్రీ సుబ్బారావుగారికి వర్తిస్తుంది. అధ్యక్షులవారికి చేదోడు వాదోడుగావుండి అందరి ప్రశంసలకు పాత్రులవుతారని నా విశ్వాసం. వారికి భగవంతుడు ఆయురారోగ్యములు ప్రసాదించాలని కోరుచున్నాను.

Sri K. Subbarao :—అధ్యక్షా, నాయకులారా, శాసనసభ్యులారా, మీరందరు ఏకగ్రీవంగా ఉపాధ్యక్షపదవి నాకుఇచ్చి కొన్ని ప్రశంసా వాక్యాలు చెప్పినందుకు కృతజ్ఞతా పూర్వక వందనములు అర్పిస్తున్నాను. ఈ బాధ్యత నాకు బరువే అయినా, మీ మంచి చెడ్డలమీద ఆధారపడి వుంటుంది నేను నిర్వర్తించే వ్యవహారం. సభ్యులు గౌరవప్రదంగా ఈ సభను నడిపించెదరని అనుకుంటాను. మీ ఆదరాభిమానాలతో అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభను జయప్రదంగా నడపవచ్చును. ఒకటి రెండు వాక్యాలుమాత్రం విన్నవించుకుంటాను. ఆంధ్ర శాసనసభకు ప్రథమంగా ఎన్నికైన మీరందరూ ముందు రాబోయే యుగంవారికి శాసనసభా నడవడి విషయమై ఆదర్శప్రాయంగా వుండవలసిన ఆవశ్యకత, బాధ్యత ఎంతైనావున్నది. మనమందరం ప్రజల బాగోగులను గమనించడం మాత్రమే కాకుండా, శాసనసభ్యులు మాట్లాడే భాషనుగురించి ముందు యుగముల వారికి మార్గదర్శకంగా వుండవలసిన బాధ్యతవున్నది. దాన్ని గమనించి అవసరమైన పదజాలాన్ని ప్రతి సభ్యుడు ప్రతిదినం 10 నిముషాలు ఆలోచించి భాషను సంకరంచేయకుండా, చూస్తారని ఆశించుచున్నాను. నేను చేతనైనంతవరకు అధ్యక్షులవారికి చేదోడు వాదోడుగా వుండి నా నిష్పాక్షిక ధర్మాన్ని నిర్వర్తిస్తానని విజ్ఞప్తి చేయుచున్నాను.

## IV ANNOUNCEMENT RE: CONSTITUTION OF AD HOC COMMITTEE FOR FRAMING ASSEMBLY RULES

MR SPEAKER —Hon Members are aware that we are now following the Rules of Procedure of the Madras Legislative Assembly adopted under Section 25 of the Andhra State Act, 1953, and that we have not yet framed rules under clause (1) of Article 208 of the Constitution.

I may also inform the Hon. Members that an Ad Hoc Committee was constituted on 11th January 1954, by the previous Speaker for the purpose of suggesting amendments to the Rules of Procedure and Conduct of Business of the Andhra Legislative Assembly The said Committee sat for six days and they had scrutinised a part of the draft rules placed before them. Their work was cut short by the dissolution of the Assembly.

Under clause (1) of Article 208 of the Constitution it is necessary that this House should frame rules of procedure and conduct of business for the Andhra Legislative Assembly. I have decided, in consultation with the Leader of the House, to appoint an ad hoc committee consisting of the following Members of the Andhra Legislative Assembly for the purpose of suggesting amendments to the rules of Procedure now prevailing for this House.—

LIST OF MEMBERS

1. The Hon. Sri B. Gopala Reddi
2. The Hon Sri N. Sanjeeva Reddi
3. The Hon. Sri Kala Venkata Rao
4. Srimathi C Ammanna Raja
5. Sri Nallapati Venkatramaiya
6. Sri G. Parandamaiya
7. Sri Kasu Brahmananda Reddi
8. Sri M. R. Appa Rao
9. Sri P. Ranga Reddi
10. Sri L. Lakshmana Das
11. Sri P. Sundarayya
12. Sri Pillalamari Venkateswarlu
13. Sri P. V. R. Gajapathi Raju
14. Sri R. B. Ramakrishna Raju
15. Sri Vavilala Gopalakrishnayya

The Deputy Speaker will be ex-officio member and the Speaker ex-officio Chairman of the Committee.

The House will now resume discussion on the Governor's Address.

27th April, 1955]

# II DISCUSSION ON THE GOVERNOR'S ADDRESS MOTION OF THANKS

Sri K. Venkataratnam:—అధ్యక్ష మహాశయా, గవర్నరుగారి ప్రసంగముపై ప్రతిపాదింపబడిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో అన్ని విషయాలు తెలియజేయబడలేదు. కృష్ణాజిల్లాలో పంట భూములను ముంపుదులతో నాశనము చేస్తున్నటువంటి బుడమేరు వరద నివారణ స్కీము గురించి పత్రికలలో చూశాము. కాలూరు దగ్గర ఒక డైవర్షన్ పెట్టి బుడమేరు కృష్ణానదిలో కలుపబడుతుందనిన్నీ, ఈ విధముగా వరదనివారణ స్కీములకు తగిన ఏర్పాట్లు చేస్తామనిన్నీ పత్రికలో ప్రకటింపబడినది. కాని గవర్నరు ప్రసంగంలో ఈ సూచన ఎక్కడా లేనందుకు చాలా విచారిస్తున్నాను. ఇది ప్రత్యేకంగా కృష్ణాజిల్లాకు సంబంధించినది. అక్కడ కొన్ని వేల ఎకరాలలో పంటలు ముంపుదువల్ల సర్వనాశనం అవుతున్నాయి. దీనివల్ల గవర్నమెంటువారికి ఎంతో శిస్తునష్టం అవుతున్నది. కొన్ని భూములకు ఎల్లప్పుడు కూడ remission ఇవ్వవలసివస్తున్నది. ఈ వరద కృష్ణాజిల్లాలో నందిగామ బెజవాడ తాలూకాలలో ప్రారంభించి కైకలూరు దగ్గరకు వెళ్ళేవరకు పొడుగునా ఉండేటటువంటి పంట భూములను ముంచుకొనిపోతూ ఉన్నది. కనుక పంట భూములు వరదలవల్ల మునిగిపోకుండు నట్లు diversion scheme కాని, వరద నివారణ scheme గాని అమలుపరచి ముంపును నివారించవలెనని మీద్వారా ప్రభుత్వమునకు మనవి చేయుచున్నాను.

ఇక, ఎన్నికలు శాంతియుతంగా జరగలేదని అక్కడ కూడ భూస్వాములు దౌర్జన్యం చేశారని, న్యాయం జరగలేదని కమ్యూనిస్టుపార్టీ లీడరు సుందరయ్యగారు మొన్నటిరోజున మనవిచేశారు. అయితే నేను ఒకటి చెప్పుచున్నాను. కమ్యూనిస్టుపార్టీకి వోటు చేసినటువంటి బీదవారిపై ఏ భూస్వాములైనా దౌర్జన్యం చేసియుంటే నిజంగా వారిమీద తగిన చర్య తీసుకోవచ్చునని చెప్పటలో వారితో నేను ఏకీభవిస్తున్నాను, కాని కమ్యూనిస్టుపార్టీ లీడరుకు నేను ఒక విషయము మనవి చేస్తున్నాను. ఎన్నికల సందర్భంలో 'కమ్యూనిస్టు అభ్యర్థికి వోటు చేయకపోతే, నిన్ను చంపుతాము, నరుకుతాము,' అనే ఉత్తరాలు కమ్యూనిస్టులనుండి ఎన్నో వచ్చాయి. ఎన్నికలు జరిగే రోజులలో కూడ ప్రజలను నానా కష్టాలుపెట్టి వారి కుప్పలు తగలపెట్టడము పైరులు తగలపెట్టడం మొదలైన ఘోరకృత్యాలన్నీ చేశారు. దీనికి ఉదాహరణలు కూడ ఇస్తాను. Cycle rally వాలంటీర్లు వచ్చినప్పుడు, హనుమంతపురంలో వాలంటీరులకు ఫలహారము పెట్టాడనే కారణంచేత ఒక ఆసామి ఇంటి చావిడిని తగల పెట్టారు, దాంట్లో ఉండిన పంట వస్తువులు అన్నీ నాశనమైనాయి. దానివల్ల 4 వేల రూపాయల నష్టము వచ్చింది. అంతేకాదు ఇంకా చాలా గడ్డివాములు కూడా తగలబెట్టారు. కాంగ్రెసుపార్టీ పట్ల సానుభూతి గలవారి పంటకుప్పలు తగలబెట్టారు. ఒక గ్రామములో చెరుకుతోటలో చెరుకు పచ్చిగా ఉందని వరిగడ్డివేసి ఆ చెరుకును తగలబెట్టారు. ఇంతేకాక అనేక దౌర్జన్యాలు చేశారు. ఇదంతా కమ్యూనిస్టు లీడర్ అయినటువంటి సుందరయ్యగారికి తెలుసును. ఆయన బయట కూడ కమ్యూనిస్టుపార్టీ నాయకుడుగా ఉన్నారు. గన్నవరములో ఒక స్త్రీ అన్నపూర్ణమ్మ అను నామె వాలంటీరుగా రాత్రి అంతా పనిచేసి తెల్లవారు ఝామున ఇంటికివెళ్లి పండుకొన్నది. కండ్లకు గుడ్డలు కట్టుకొనివచ్చి ఆమెను చావమోదిరి, తెల్లవారి election జరుగుతుంది అనగా ఇది జరిగింది. ఇది సుందరయ్యగారికి తెలుసును.

Sri P. Sundarayya:—అదంతా పచ్చి అబద్ధము అని తెలియజేస్తున్నాను

Sri K Venkataratnam:—కేసరిపల్లె అనే గ్రామంలో elections జరుగు చున్నపుడు 4 గంటలవేళ దగ్గర ఉండి volunteers ను తెప్పించారు.

Mr. Deputy Speaker:—సభ్యులు ఒకరినొకరు విమర్శించుకొనకుండాను, ఎన్నికల గురించి ఎక్కువ ప్రస్తావన చేయకుండాను, దయచేసి ఈ అభినందన తీర్మానం గురించి మాట్లాడ వలెనని కోరుచున్నాను.

Sri K. Venkataratnam.—ఆయన కమ్యూనిస్టు పార్టీ లీడర్‌గా ఉన్నాడు కాబట్టి, ఆయనకు ఇదంతా స్వయంగా తెలుసును కాబట్టి చెప్పుచున్నాను. మూడు లారీలలో వాళ్ళు మనుష్యులను తీసుకువచ్చారు. ఆయన వెళ్లిన అయిదు నిమిషాలలోనే 15 మందిని కొట్టి పడేశారు.

Sri M Nagi Reddi:—ఉపాధ్యక్షా, నిన్నటిరోజున స్పీకరుగారు ఒక ruling ఇస్తూ వ్యక్తిగత విషయాలను గురించి ప్రస్తావించకూడదని చెప్పారు. కాని ఈ రోజున మళ్ళీ ఆ విషయం ప్రస్తావించడం జరుగుతున్నది. దానికి అనుమతించకూడదని నేను మిమ్మలను కోరుతున్నాను.

Mr. Deputy Speaker:—నిన్న అధ్యక్షులవారు ఇచ్చిన ruling ఈ రోజుకును నిలిచి ఉన్నది. దయచేసి ఎవరిని గురించి వ్యక్తిగతంగా మాట్లాడకూడదని నా అభిప్రాయము.

Sri K. Venkataratnam:—ఇక్కడ కమ్యూనిస్టు పార్టీ నాయకులు సుందరయ్య గారు ఉన్నారు గనుక కమ్యూనిస్టులు చేసిన కృత్యాలుగురించి చెప్పదలచుకొన్నాను గాని personal గా ఎవరిని విమర్శించడంలేదు. కాంగ్రెసువారు లారీలలో జనాన్ని తీసుకువచ్చారని అన్నారు. కాని కమ్యూనిస్టులు లారీలలో వాలంటీర్లను తీసుకువచ్చి కేసరపల్లెలో అనేకమందిని పట్టి కొట్టించారు. అది వారికి తెలుసును. అది వారి నియోజక వర్గంలో పట్టపగలు జరిగినటువంటి వ్యవహారం. అంతే కాక చల్లపల్లి నియోజక వర్గంలో పాటలువ్రాసే ఒక అభ్యుదయ కవిని ఎన్నికలలో పనికిరాకుండా కొట్టేశారు. గుడివాడ నియోజక వర్గంలో అయిదుగురు హరిజనులు కమ్యూనిష్టుల అభ్యర్థికి వోటు చేయలేదనే కారణంచేత వారిని చావ మోదారు. కోర్టులో కేసులున్నాయి. పబ్లిక్‌గా రికార్డుఉన్నది. ఇంకా చెప్పవలెనంటె time చాలదు. కనుక కొన్ని మాత్రము ఉదాహరణకు చెప్పుతున్నాను. వుయ్యూరు నియోజక వర్గంలో పెనుమత్స, అగ్నిపర్రు, హనుమంతపురం అనే గ్రామాలలో ఎన్నికలు జరిగే రోజులలో గడ్డివాములు తగులపెట్టి అనేక దురంతాలు చేశారు. 27 వ తారీఖున ఎన్నికలు జరుగుతూఉంటే పామర్రు అనే గ్రామంలో ఎన్నికలు ఆపుచేయాలనే ఉద్దేశ్యంతో నిప్పుపెట్టారు. ఎవరో పెట్టారని అన్నారు. ఎవరైనా ఎందుకు పెడతారు. వారే పెట్టారు. దేశంలో తమను ఎవరో బాధిస్తున్నారని కమ్యూనిస్టుపార్టీ లీడరు సుందరయ్యగారు చెప్పుతున్నారు. కాని వారు చేసిందాన్ని గురించి ఏమి చెబుతారని అడుగుచున్నాను. చెప్పాలంటె అనేకం చెప్పవచ్చు. కమ్యూనిస్టులు యీ విధంగా చేస్తున్నప్పుడు మాకు గవర్నమెంటు ఏవిధంగా రక్షణ ఇస్తుందని అడుగుతున్నాను. కమ్యూనిస్టు పార్టీ వారిని భూస్వాములు బాధపెడుతున్నారని చెప్పుచున్నారు. కాని కాంగ్రెసుపార్టీపై పెనుభూమి గలవారి ఆస్తులు తగలబెట్టడం, వారిని బెదరించడం, భయపెట్టడం జరుగుతున్నది.

పై

కనుక కాంగ్రెసుపై సానుభూతి కలవారికి ప్రభుత్వము ఏమి రక్షణ ఇస్తుందని అడుగుతున్నాను. అటువంటి వారిని బెదరిస్తూ ఉత్తరములు వ్రాస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంటుగా నాకు ఒక ఉత్తరము 'వ్రాస్తూ, పెనుమనూరులో కమ్యూనిస్టుపార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించినటువంటి నీ అనుచరులను రక్షించుకోగలవా?' అని వ్రాశారు. దాని కాపికూడ అక్కడి రైతులకు పంపించాను. కమ్యూనిస్టుపార్టీలీడరు అయినటువంటి సుందరయ్యగారికే ఒకే విషయము చెప్పుచున్నాను. ఈ బెదిరించడంతో, భయపెట్టడంతో వారి పార్టీని బలపరచలేరని చెప్పుచున్నాను. వారుకూడ వారి కార్యక్రమం గురించి ప్రజలకు నచ్చచెప్పకోవచ్చు. బెదరింపులతో ప్రజలు భయపడరని చెప్పుచున్నాను ఈ విధముగా ఆ పార్టీని వ్యతిరేకించిన వారి కుప్పలు తగలబెట్టడం, వాములు తగలబెట్టడం ఆస్తులు తగలబెట్టడం తరువాత ఇక్కడికివచ్చి శాసనసభలో బ్రహ్మాండంగా ఉపన్యాసాలు ఇవ్వడం ఇది ఏమి సబబుగా ఉందని అడుగుచున్నాను ఇంకా చెప్పాలంటె ఎన్నో ఉన్నాయి కాని వ్యవధిచాలదు.

*Sri G. Venkata Reddi Naidu:—గౌరవనీయులైన ఉపాధ్యక్షా; ఈ శాసన సభలో గవర్నరుగారు ఇచ్చిన సందేశముపైన శ్రీ రాజేశ్వర రావుగారు తెచ్చిన అభినందన తీర్మానమును నేను సంతోష పూర్వకముగా బలపరుస్తున్నాను. ప్రభుత్వమువారు ప్రజలకు యింతవరకు చేసిన సదుపాయాలను గురించి, ఇంకను ఏ ఏ పనులు చేయుచున్నారో, గవర్నరుగారు మనకు తెలియజేశారు. అందువల్ల వారికి మన శాసన సభయొక్క అభినందనలు తెలియజేయుట మన కర్తవ్యమై యున్నది. ప్రతిపక్షమువారు, గవర్నమెంటు అది చేయలేదు ఇది చేయలేదు అని ఎన్నో విషయాలు మాట్లాడారు. ప్రస్తుత మంత్రివర్గము ఏర్పడి సుమారు ఒక నెల రోజులైనా కాలేదు. ఇంతలోపుగానే మంత్రివర్గము అవనులు చేయలేదు, యీ పనులు చేయలేదు అని తగవు పెట్టుకోవడము ఇంత మంచిపనికాదని మనవి చేస్తున్నాను. ఈ గవర్నమెంటువారి పరిపాలన అయిదు సంవత్సరాల వరకు వున్నది. ఈ అయిదు సంవత్సరాలలో యీ మంత్రివర్గము వారు ఏ విధమైన సదుపాయాలు చేయలేకపోతే, అప్పుడు వారిని విమర్శించడమో, లేక, వారు ప్రజలకు సదుపాయాలు చేయగలిగితే, అప్పుడు వారిని అభినందించడమో చేయవచ్చునేగాని, యిప్పుడే వారిని విమర్శించడము అట్టే సవ్యమైన పనికాదు. ఈ సందర్భములో ప్రతిపక్షము వారికి నేను ఒక విషయము మనవి చేయదలచాను. గవర్నమెంటువారిని విమర్శించే బదులు, ఏమేమి పనులు ప్రజలకు చేయవలసియున్నవో అవన్నీ గూడా సభలో చెప్పి ప్రభుత్వం వారికి తగిన సహకారమిచ్చి, ఆ పనులు చేయించుకుంటే మంచిది గానీ, ఇప్పటినుంచే వారిని విమర్శించడం మంచిది కాదని అంటున్నాను. Opposition సభ్యులు కొంతమంది ప్రభుత్వమువారితో ఏకీభవించకుండా వారి నియోజక వర్గములోని ప్రజలకు ఏ ఏ పనులు కావలెనో చెప్పకపోతే, అక్కడ ప్రజలే నష్టపడుతారని హెచ్చరిస్తున్నాను. ఆ విధంగా ఏ ఏ నియోజక వర్గపు ప్రతినిధి ఆ యీ నియోజక వర్గములోని పనులు ప్రజల సౌకర్యము కొరకు చేయించు కొనుట, ప్రజా ప్రతినిధులమయిన మనయొక్క విధియై యున్నది. ప్రభుత్వమువారు యిప్పుడు చేయవలసిన పనులు కొన్ని అధ్యక్షుల ద్వారా మనవి చేస్తున్నాను. ప్రస్తుతము మన రాష్ట్రములో ధాన్యానికి, యితర ఆహార వస్తువులకు ధరలు పడిపోయినవి. అందువల్ల రాష్ట్రమంతటా కూడా రైతులు ఆందోళన చెందుతున్నారు, తరువాత దేశంలో నిరుద్యోగ సమస్య మరొకటి వున్నది. దీన్ని గూడ ప్రభుత్వమువారు పరిశీలించి ఏ విధంగా పరిష్కరించటానికి వీలగునో ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

(Sri G. Venkata Reddi Naidu) [27th April, 1955

మరొక విషయము. ఈ మధ్య ప్రభుత్వమువారు రాష్ట్రములోని కొన్ని High Schools మూసివేయవలసిందిగా circulars పంపించారు. కొంతమంది Special Officers ఈ పాఠశాలలను మూసివేస్తున్నట్లు నోటీసు ఇచ్చారు. స్కూళ్ళ మేనేజిమెంటువారు కొన్ని వాగ్దానాలుచేసి అవి ఇప్పటివరకు నెరవేర్చకపోయి యుండవచ్చును. వారా విధంగా నెరవేర్చని ఎడల వారికి కొంత వ్యవధినిచ్చి, వారికి ఒక సంవత్సరమో, యింకను కొంత కాలమో టైము యిచ్చి అవి నెరవేర్చటానికి వారికి సహాయము చేయాలేగాని, యిప్పుడే అవి మూసివేయమని అంటే, అక్కడ చదివే విద్యార్థులు చాలా నష్టపడుతారు. స్కూళ్ళలో IV Form, V Form, S.S.L.C. చదివే వారు అనేక వందల మంది వుంటారు. ఈ స్కూళ్ళు మూసివేస్తే, వారందరూ చదువు మాని వేయవలసి వస్తుంది. వాళ్ళు నష్టపడతారు. కాబట్టి ప్రభుత్వము వారు ఈ విషయములో కొంత సానుభూతిని చూపించి, సాధ్యమయినంత మటుకు ఈ స్కూళ్ళను మూసివేయకుండా చేస్తారని ఆశిస్తున్నాను.

ఇంకొక విషయము మనవి చేస్తాను. Elementary schools లోని teachers కు ఉన్న కష్టాలను మనం వింటూనే వున్నాము. ఈ మధ్య మద్రాసు రాష్ట్రమువారు వీరికి pension మొదలైన సౌకర్యాలుగూడా కలుగ జేశారు. అదే విధంగా కుప్పుస్వామి రిపోర్టు ఆధారముగా తీసుకొని, మద్రాసు స్టేటులో teachers కు చేసిన సౌకర్యాలన్నింటిని యిక్కడ మన State లో గూడా జేయవలసిందిగా మనవి చేస్తూ, విరమిస్తున్నాను.

The Hon. Sri K. Venkata Rao:— ఉపాధ్యక్షా, గవర్నరుగారి సందేశముమీద జరిగే ఈ చర్చ సందర్భములో ఇంతవరకూ సభ్యులు మాట్లాడిన అనేక విషయాలను గురించి, సమస్యలను గురించి చెప్పవలసిన సమాధానమంతయు ముఖ్యమంత్రిగారు చెప్పగలరు. కాని పలువురు సభ్యులు పంచవర్ష ప్రణాళికా విధానాన్ని గురించి, కొంతవరకు పరిశ్రమలను గురించి కూడా మాట్లాడివున్నారు గనుక, నాకు సంబంధించిన యీ సంగతులను గురించి అతిస్వల్పకాలములో కొద్ది విషయాలు తమకు మనవి చేయుటకోసమే నేను ఈ చర్చలో పాల్గొంటున్నాను.

గత శతాబ్దములో laissez faire అని ఒక సిద్ధాంతము వుండేది. అంటే, దేశంలో వున్న ఉత్పత్తి విధానం, దేశంలో పౌరుల శక్తిసామర్థ్యాలకు వదలిపెట్టేసి ప్రభుత్వం హెచ్చు జోక్యం కలుగ జేసుకొనని పద్ధతి.

Sri P. Ranga Reddi:—Point of order, Sir. గవర్నరుగారి ప్రసంగముమీద సభ్యులకిక మాట్లాడే అవకాశము లేదాండి ?

Mr. Deputy Speaker:—ఇది point of order కాదు అందరూ మాట్లాడవచ్చు. కాని యిప్పుడు ప్లానింగ్‌శాఖ మంత్రిగారు మాట్లాడుతున్నారు అడ్డు పెట్టకండి.

The Hon. Sri K. Venkata Rao:—కొంచెము అలవాటు అయిన కొద్దీ, సంగతులు వారికే తెలుస్తవి. (నవ్వు).

ఆ విధానం క్రింద వ్యక్తులయొక్క శక్తిసామర్థ్యాలకు ఉత్పత్తి విధానాన్ని అంతా అప్పజెప్పి ప్రభుత్వము అతి స్వల్పమైన జోక్యం పుచ్చుకునేది. ఈ శతాబ్దములో ఆ భావాలు అన్నీ మారిపోయి,

27th April, 1955] (Sri K. Venkata Rao)

ఉత్పత్తి విధానం ఏరకంగా ఉండాలనే విషయము రాజ్యాంగంలో నిర్వచింపబడినది. సాంఘిక సంక్షేమానికి ఆర్థికాభివృద్ధికి దోహదమిచ్చేటటువంటి పద్ధతిని అవలంబించే బాధ్యత ప్రభుత్వము తనమీద పెట్టుకొనే రోజులు వచ్చాయి. ఈ దృక్పథంతోనే ఏకచక్రాధిపత్యము కలిగినరాజ్యాలే కాకుండా ప్రజాస్వామిక సిద్ధాంతముమీద ఆధారపడివుండే రాజ్యాలుకూడా తమయొక్క ప్రణాళికలను తయారుచేసుకొని దేశంయొక్క ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికోసం కృషిచేస్తున్నవి. మనదేశానికి 1947 వ సంవత్సరములో స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, మన రాజ్యాంగ విధానాన్ని మనము సృష్టించుకున్న తరువాత, యీ దేశంలో మొదటి పంచవర్ష ప్రణాళికను కేంద్రప్రభుత్వంవారు ప్రవేశపెట్టారు. ఈ పంచవర్ష ప్రణాళికయొక్క పునాది ప్రజాస్వామిక సిద్ధాంతముమీద ఆధారపడియున్నది. ఎవరిని గూడా నొక్కిపట్టి యీపని చెయ్యి, లేకపోతే నేను దీనికి ప్రతీకారము చేస్తాను అనే నిర్బంధం లేకుండా, దేశంలోని పౌరులు, తమ దేశాభివృద్ధి కార్యక్రమాలలో ఐచ్ఛికంగా పాల్గొనేటట్టు చేసి, యీ దేశముయొక్క ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికోసము కృషిచేయడానికి కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు సంకల్పించాయి. అందుకు అనుగుణంగా 1950–51 వ సంవత్సరములో మొదటి పంచవర్ష ప్రణాళిక యీ దేశములో ప్రవేశపెట్టబడింది. దానిక్రింద మొత్తముమీద 2300 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడుతోంది. 2300 కోట్ల రూపాయలు వివిధ రంగాలలో పెట్టుబడిపెట్టి, దేశంలో వున్నటువంటి ఉత్పత్తిని అభివృద్ధిచేసే యత్నం జరిగింది. ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రథమస్థానం వ్యవసాయాభివృద్ధికిచ్చారు. వ్యవసాయాభివృద్ధికి తోడ్పడేటటువంటి నీటిపారుదల ప్రణాళికలకు, యింకా యితర ప్రణాళికలకు గూడా ప్రాధాన్యం యిచ్చారు. దాని ప్రకారం కార్యక్రమం జరిగింది. దానియొక్క ఫలితము గూడా ఈనాడు దేశములోని ప్రజలు అప్పుడే అనుభవిస్తున్నారు. ఈ సంగతి మనకందరకు తెలిసిన విషయమే. 1950–51 వ సంవత్సరములో పంచవర్ష ప్రణాళిక అమలు చేసినప్పుడు మన పరిస్థితి ఏవిధంగా ఉండినదో ఈనాడు మన పరిస్థితి ఏవిధంగా ఉన్నదో సభ్యులందరికి తెలిసినటువంటి విషయమే. ఆనాడు వున్న controls యీరోజున లేవు. Rationing లేదు. ఈరోజున అనేక విషయాలలో సమృద్ధి అనేది దేశంలోకి వచ్చింది. అంటే మనకు కావలసివున్నంత సమృద్ధి ఈనాడు దేశంలో వున్నదని చెప్పేటంత పొరబాటు నేను చేయను. కాని ఆ రోజులలో వున్నటువంటి పరిస్థితితో ఈనాటి పరిస్థితి పోల్చిచూచుకొని, గత నాలుగు సంవత్సరాలలో ఉత్పత్తిలో ఏమైన అభివృద్ధివున్నదా లేదా అని ప్రశ్నించినట్లయితే, అభివృద్ధిలేదని చెప్పే వ్యతిరేకభావము గల వారెవ్వరూ లేరని నేను అనుకుంటున్నాను. ఈ రోజున ముఖ్యంగా వ్యవసాయోత్పత్తిలో ఎక్కువ అభివృద్ధిని, విజయాన్ని మనము సాధించగలిగాము. ఆనాడు వున్నటువంటి పరిస్థితిలో, 'నీవు రెండు ఔన్సుల బియ్యమునే పుచ్చుకొని, నాలుగు ఔన్సుల యితర పదార్థాలు తినవలసింది' అని నిర్బంధించేటటువంటి పరిస్థితిపోయి, ఈరోజున పండిన ధాన్యపు పంట మనకు ఎక్కువై, విదేశాలకు గూడా ఎగుమతి చేయగలిగే పరిస్థితి ఏర్పడడము, ప్రథమ పంచవర్ష ప్రణాళికకు, దానికి అధినేత అయినటువంటి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు చాలా గర్వకారణమైన విషయమని నేను వేరుగా చెప్పవలసిన పనిలేదు. ఈయొక్క పురోభివృద్ధిని మనము యింకా ముందుకు తీసుకువెళ్ళాలనేటట్లయితే, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక గూడా అమలుపెట్టుకోవలసి వున్నది.

ఈ రెండవ పంచవర్ష ప్రణాళిక 1956 వ సంవత్సరమునుంచి 1961 వ సంవత్సరమువరకూ అమలులో వుంటుంది. దానియొక్క స్వరూపము ఎలా వుండాలి? అదీగూడా 2300 కోట్ల

(Sri K. Venkata Rao) [27th April, 1955

రూపాయలదేనా? లేక అంతకంటె ఎక్కువ పెట్టుకోవాలా అనే విషయము యిప్పుడు చర్చలో వుంది. మనకు లభ్యమైనటువంటి వార్తలనుబట్టి, సుమారు ఆరు, ఏడువేల కోట్ల రూపాయల పెట్టుబడితోటి, అంటే యిప్పటి పంచవర్ష ప్రణాళికకు సుమారు మూడురెట్ల పెట్టుబడితోటి యీ రెండవ పంచవర్ష ప్రణాళిక తయారుచేయాలనేటటువంటి యత్నం దేశం అంతటా జరుగుతునే వున్నది. దీనియొక్క ప్రధాన స్వరూపము మనము గుర్తించవలసి ఉంది. ఈ పంచవర్ష ప్రణాళికకు ముఖ్యోద్దేశం వ్యక్తియొక్క తోడ్పాటుతో సంఘముయొక్క ఆర్థిక, సాంఘిక వికాసాన్ని సాధించడం. ఈ ప్రణాళికయొక్క పునాది అది.

ఈ ఆశయసిద్ధికొరకు వివిధ రంగాలలో ప్రణాళికలు అమలు జరుగుతాయి. విద్యకు ఈనాడు నూరుకోట్ల రూపాయలు ఖర్చు పెట్టుతున్నాము. ఇది మూడువందల కోట్ల రూపాయలు చేసినప్పటి కీని, ఆ ఒక్క విషయమువల్ల దేశముయొక్క క్షేమము ముందుకువెళ్ళదు. అలాగే బాక్రానంగల్, దామోదర్, హీరాకుడ్, తుంగభద్రా వగైరా మహానదులమీద 500 కోట్ల రూపాయల ఖర్చుతో గొప్ప ఆనకట్టలుకట్టి, వాటివల్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసి దేశము నలువైపులా ఉత్పత్తి విధానానికి తోడ్పడే అంశముతోటి అది పూర్తికాదు. అన్ని రంగాలలోను అభివృద్ధికరమైన పథకములను యీ రెండవ పంచవర్ష ప్రణాళికలో పెట్టుకోవలసియున్నది. అంతేకాకుండా దేశంలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉన్నదనే విషయం అందరకు తెలుసు. Un-employment, under-employment అనే ఈ రెండు సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలను ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో మనం చేర్చవలసియున్నది. ఇప్పుడు వేసిన అంచనాల ప్రకారము 120 లక్షలమంది జనానికి దేశంలో నూతనంగా వృత్తికల్పించే కార్యక్రమం, ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చే విషయము కూడా వుందని తమకు నేను మనవిచేస్తున్నాను. దీనిలో మరొక విషయముకూడా వున్నది. రాబోయే ప్రణాళికక్రింద మనము ఏఏ పనులు చేయాలి? ఎప్పుడు వాటినిచేయాలి, అనే విషయాలుకూడా యీ పంచవర్ష ప్రణాళికలో వుండాలి. ఇవ్వాళ దేశము అంతటికి పది డాములు కట్టాలంటే, అన్నిగూడా ఒక్కమారుగా కట్టటావికి ఆస్కారమువుండదు. అందువల్ల మొట్టమొదట డాము "ఏ" అని. రెండవది "బి" అని ఒక క్రమాన్ని నిర్ణయించుకోవాలి. ఇది 1957వ సంవత్సరములో వస్తుంది; మరొకటి తరువాత సంవత్సరంలో వస్తుంది, అనే విధంగా, మనము ఏర్పాటు చేసుకోవలసిన అవసరము వున్నది. అందువల్ల మన రాష్ట్రంలో యీ విషయములో జరిగిన కృషినిగురించి గౌరవసభ్యులందరికి వ్యక్తిగతంగా నేను ఒక ఉత్తరము వ్రాశాను. అందులో ఏరకంగా ఈ పంచవర్ష ప్రణాళికను తయారు చేయాలనే విషయముగురించి సలహాలను కోరుతూ, దానితోబాటు ఈ జి. ఓ కాపీనిగూడా పంపినాను. చాలామంది సభ్యులు సహాయము చేస్తామనికూడా నాకు జవాబు వ్రాశారు. కొంతమంది సభ్యులు యింతవరకూ ఏజవాబుగూడా వ్రాయనేలేదు. అయితే ఈ సమయములో వారిపేర్లను చదువాలని నామనస్సులో ఉల్లాసము వుందికాని, యివ్వాళమటుకు నేను వూరుకుంటున్నాను.

**Sri S. Vemayya:**—సలహాలను, సమాధానాన్ని కోరారా?

**The Hon. Sri K. Venkata Rao:**—ఉత్తరము చదువుకుంటే తెలుస్తుంది. వేమయ్యగారు ఇంగ్లీషులో ప్రశ్నలు మాత్రం వేస్తారు గాని, ఉత్తరము చదువుకునే అలవాటు వారికి

లేదనుకుంటాను. అందులో last sentence చూస్తే, "a reply will highly oblige' అని వుంది. వారు పాపము! దానిని చూడనందులకు నేను చాలా విచార పడుతున్నాను.

సభ్యులలో కొంతమంది జవాబు పంపించకపోయినా, యిప్పుడు ఆలస్యము అయిపోయింది యేమీ లేదు. పనిలో మాత్రం పాల్గొని, యీ కార్యక్రమ నిర్వహణలో సభ్యులందరు తోడ్పడితే చాలు. అంతకన్నా సంతోషము నాకు వేరేమిలేదు. జవాబు మాత్రము తెచ్చుకుందామని కాదు. ఈ వ్యవహారము సాంగం చేసుకుందామనే నా ఉద్దేశ్యము.

Sri R. B Ramakrishna Raju:—అందువల్లనే ఉత్తరము వ్రాయలేదు.

The Hon. Sri K. Venkata Rao:—అందుచేత, రామ కృష్ణరాజుగారు కూడా యిందులో కలవటానికి యత్నము చేస్తున్నారు. (Laughter)

Sri R. B. Ramakrishna Raju:—అవునండి.

The Hon Sri K. Venkata Rao:—ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ప్రజల యొక్క సహకారము కావడమే కాకుండా, దానిలో వారందరు పాల్గొనేటట్లుగా చేయాలి. 'ఈ కార్యక్రమ మనేది నాది, నా గ్రామానికి వస్తున్నది, నా తాలూకాకు వస్తున్నది, నా జిల్లాకు వస్తున్నది, నేను ఇంతవరకు సహాయపడ్డాను' అనే భావమును ప్రచారము చేయడంవల్ల ప్రజలు పాల్గొనేటట్లు చేయవలసి ఉంది. తద్వారా మనయొక్క పంచవర్ష ప్రణాళికకు అఖండమైన విజయము కలుగుతుందని నేను మనవి చేస్తున్నాను.

మీకు చెప్పవలసిన వివరాలు మీకు పంపిన లేఖలోనే వున్నవి. ఒక గ్రామానికి సంబంధించినంత వరకు ఏయే విషయాలు గుర్తించవలసి వుంటుందో మీకు వ్రాసేయున్నాను. Village irrigation విషయాలలో యిదివరకు బంజరుగా వున్నభూమిని వ్యవసాయానికి తగినట్లుగా తీసికొని రావడము, ఎత్తు, మెరక పల్లములు వున్నచోట contour bunding పెట్టడము, వృక్షములను నాటడము, చిన్నచిన్న పొలములను సమీకరణము చేయడము, వగైరా పనులు అన్నిగూడ దీనిలోవున్నవి. ఒక గ్రామంలో ఒకచిన్న latrine కట్టించడం లేకపోతే ఇంకా ఒక గ్రంథాలయం ఏర్పాటు చేయడం లేక ఒక అరమైలు దూరము రోడ్డు వేయడం, యిటువంటి చిన్న చిన్న పనులు చేసినాగూడా, ఈ పంచవర్ష ప్రణాళిక యొక్క స్వభావమును మనము ఆచరణలోనికి తీసుకొని రావడములేదు. ఉత్పత్తియొక్క అభివృద్ధిని నిరూపించే భాగాలు గ్రామములకు సంబంధించిన పంచవర్ష ప్రణాళికలో లేకపోతే, మనము చేసే యత్నం అంతా గూడా వ్యర్థము అయిపోతుందని మనవి చేస్తున్నాను. అందువల్ల అధికోత్పత్తి కావలసిన యితర విధానాలు, అంటే మంచి విత్తనాలు ఎరువులు తయారు చేయడం, గొట్టపు బావులు, చిన్నపరిశ్రమలు ఏర్పాటుచేయడం మొదలైనవాటికి హెచ్చు ప్రాధాన్య మీయాలి. హరిజనాభ్యుదయము' బీదల అభివృద్ధి మొదలైనవాటి కన్నిటికి దోహదమీయాలి. మా గ్రామములో ఒక బావి త్రవ్వించాము అని సంతోషిస్తే, కాదు. మీ గ్రామములో యిదివరకు పనిలేని వారికి ఎంత మందికి పని కల్పించారు! ఏ చిన్న వృత్తి వారికి కల్పించారు! సుమారు రెండువేల గ్రామాలలో, అయిదువందల గ్రామాలకు electricity పంపించే యత్నం జరుగుచున్నది. Electricity తెచ్చుకుంటే—ఏదో మోటసామితగా

చెప్పుతున్నాను. – అబ్బాయి అమ్మాయి tube light పెట్టుకొని ముఖము చూచుకునేందుకు కాదు. 'గ్రామాలలో ఉత్పత్తి యెక్కువ చేయటానికే ఈ electricity ని తెచ్చుకునేది' అని అంటున్నాను. మీ గ్రామానికి electricity వస్తే, అక్కడ ఎన్ని గొట్టపుబావులు పెట్టించుకున్నారు? కొత్తరకమైన పంటలు ఎన్ని పండించుకున్నారు? అనే విషయం గమనించాలి.

An hon. Member:—ప్రభుత్వంవారు కూడా తగిన సౌకర్యాలు కలిగించాలి.

The Hon. Sri K. Venkata Rao:—వీలున్నంతవరకు మేము సౌకర్యాలు కలుగజేస్తున్నాము. నా మిత్రునియొక్క సహకారము గూడా అడుగుచున్నాను. Electricity ఎక్కువగా పెంచుకునేది ఉత్పత్తి యెక్కువ చేసుకోటానికేగాని, మరెందుకు గాదని అంటున్నాను.

ఇంకొక విషయము చెబుతాను. నా మిత్రుడు సంజీవరెడ్డిగారు electricity projects కోసం పెట్టుబడి పెట్టిన దానిపై, వడ్డీ క్రింద మాత్రమే 103 లక్షల రూపాయలు యిచ్చుకో వలసిన పరిస్థితి ఏర్పడింది. మొత్తము electricity సరాఫరావల్ల సంవత్సరానికి ఆదాయము 54 లక్షలు మాత్రమే వస్తున్నది. ఈ వడ్డీ క్రింద యాభైనాలుగు లక్షలు ఆదాయము వస్తుంటే 103 లక్షలు వడ్డీకొరకు ఖర్చు అవుతున్నది. ఈ సంవత్సరము 9 కోట్లు, వచ్చే సంవత్సరములో మరి కొన్ని కోట్లు పెట్టుబడి పెట్టవలసిన అవసరం ఉంది. అందుకు డబ్బుకావాలి కాబట్టి ఆదాయం పెరిగినవారి నుంచి ఎక్కువ అయినదానిలో వాటా అడుగుతున్నాము. Electricity ఎక్కువ చేస్తున్నాము. నీకు మిగిలినదంతా యివ్వనయ్యా electricity వస్తుందని చెప్పి పన్నువేయడములేదు. ఎవరికి అయితే electricity వల్ల ప్రత్యేకమైన ఉపకారము జరుగుతుందో, ఎవరియొక్క ఆదాయము ఒక అణానుంచి అణన్నరకు పెరిగిందో అతనికి పెరిగిన రెండు డబ్బులలో ఒక పైసా మాకిమ్మని అడుగు తున్నాము. ప్రతివాడుగూడా ఈ విషయాన్ని బాగా ఆలోచించి, దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళ గలుగుటకు సహకరించ వలసినదని కోరుతున్నాను.

మరొక విషయము వున్నది. గ్రామములోని పరిశ్రమలు, కుటీరపరిశ్రమలు మొదలైనవన్నీ మనము అభివృద్ధికి తీసుకొనిరావలసి యున్నది. మా తాలూకాలో కొబ్బరిచెట్లు గ్రామ గ్రామాలలోను వున్నవి. కొబ్బరిచెట్లనుంచి చిప్పలు వస్తవి. ఇవి పొయ్యిలో పారవేస్తారు. లేకపోతే కంసలిబత్తుడు పొయిలో పెట్టుకొని బొగ్గులు చేసుకుంటాడు. అట్లా చేయకుండా ఒక్క కొబ్బరి చిప్పను తీసుకొని బొత్తములు తయారుచేస్తే, అటువంటివి ఒక కొబ్బరి చిప్పకు పది బొత్తములు తయారుచేయవచ్చును. ఇవి కోటులకు ఉపయోగించుకోవచ్చును. ఒక్కొక బొత్తము 0–3–0 లు పెట్టి fashionable youngmen కొనుక్కుంటున్నారు. ఈ బొత్తాలు తయారుచేయటానికి పెట్టుబడి రు. 200-0-0 ల కంటే ఎక్కువ అక్కరలేదు. ఇలాంటి గ్రామ పరిశ్రమలు చిన్న చిన్నవి వున్నవి. గ్రామములలో పారలు, గునపాలు, నాగలికి పెట్టే కర్రులు మొదలైనవి ప్రతి వ్యవసాయదారునికి అవసరమే. వీటికి వేలు, లక్షలుపెట్టి ప్రతి సంవత్సరము వ్యవసాయదార్లు కొంటున్నారు. ఇవి ఎక్కడినుంచో

27th April, 1955] (Sri K. Venkata Rao)

England లో వున్న Sheffield నుంచి, తెప్పించుకోనవసరములేదు. ఇవన్నీ మనము తయారు చేసుకోవచ్చు. మనకు electricity వున్నచోట చాలా అందముగా welding చేసిన పారలు, గునపాలు మొదలయినవి తయారుచేసుకోవచ్చు. ఇవన్నీ చిన్న చిన్న కుటీరపరిశ్రమలు. ఈ పరిశ్రమలకు సంబంధించినంతవరకు గ్రామములకు ప్రణాళిక తయారుచేసే విషయములో, మీయొక్క సహకారాన్ని అర్థిస్తున్నాను. తప్పకుండా సభ్యులు సహాయపడతారని నేను ఆశిస్తున్నాను.

మరొక విషయం మాత్రము చెప్పదలచాను. ఈ వ్యవహారము అంతా అధికారులే చేస్తున్నారు, ప్రజలకు దీనిలో సంబంధము లేదని కొందరు భావిస్తున్నట్లుగా కనబడుతున్నది. అది చాలా తప్పు అభిప్రాయమని అంటున్నాను. గ్రామాలలో పంచాయితీబోర్డులు వున్నవి. వాటియొక్క మెంబర్లు గ్రామంలోని ప్రజలచే ఎన్నుకోబడిన సభ్యులు. గ్రామకమిటీలలో పంచాయితీబోర్డు మెంబర్లుగాని, లేక గ్రామములోని యితర పెద్దమనుష్యులుగాని ఉంటారు. 9 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసేటప్పుడు అందులో హరిజనులు గూడా తప్పకుండా మెంబర్లుగా వుండాలనే నిర్ణయించాము. తాలూకాలలో గూడా అంతే. జిల్లాలోవున్న అందరు శాసనసభ్యులు గూడా ex-officio members గా వున్నారు. District plan జూన్ మొదటివారములో జిల్లా కమిటీకి వస్తుంది. అది వచ్చినప్పుడు కలెక్టరు యీ ex-officio members ను, యింకను యీ కమిటీ మెంబర్లను అందరిని పిలిచి Vi plans విషయము అంతా చెబుతారు. ఆ సమయములో యీ ex-officio మెంబర్లుగావున్న శాసనసభ్యులు బుద్ధికుశలతను ఉపయోగించి గ్రామప్రణాళికలకు సంబంధించిన విషయాలన్నియు చక్కగా పరిశీలింపజేసుకొని, జయప్రదముగా నిర్వహింప జేయటానికి సహకరించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

Sri R. B. Ramakrishna Raju:—ఉపాధ్యక్షా, ఒక మనవి. శ్రీ కళా వెంకటావు గారు కేవలం సభ్యులుగా మాట్లాడడములేదు. మంత్రి హోదాలో మాట్లాడుతున్నారు. ఇప్పుడు వారు ముఖ్యమైన విషయము మాట్లాడుతున్నారు. నేను యీ planning విషయములో కొన్ని amendments యిచ్చాను. నా amendments లో ముఖ్యంగా జమీందారీ ప్రాంతాలకు యీ planning విషయములో ప్రత్యేకంగా కొంత priority యివ్వవలసిదింగా కోరియున్నాను. దాని విషయములో మంత్రిగారు సమాధానము చెబితే, ఆ జవాబునుబట్టి నా సవరణను press చేయడమో, withdraw చేసుకోవడమో, ఒక తీర్మానము చేసుకోవలసివున్నది కాబట్టి, మంత్రిగారికి యింకను కొంత వ్యవధిని యివ్వమని కోరుతున్నాను.

The Hon. Sri K. Venkata Rao:—అందుచేత, ప్రతి stage లోనూ గూడా ప్రజా సహకారము గ్రామములు మొదలుకొని, రాష్ట్రస్థాయి వరకు అవసరమని చెబుతువేయున్నాను. అంతే కాకుండా రాష్ట్రము మొత్తముమీద సలహాలకోసము ఒక చిన్న advisory committee ని గూడా వేయటానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని చెబుతున్నాను. అందుచేత యీ కార్యక్రమము యొక్క నిర్వహణ ప్రజాసహకారముతోటి, అనధికార సభ్యులయొక్క సలహాలతోటి, కొనసాగించటానికే యీ ప్రభుత్వముయొక్క సంకల్పముకాని, వేరు వుద్దేశ్యము ప్రభుత్వానికి లేదని మనవి చేస్తున్నాను.

(Sri K. Venkata Rao) [26th April, 1955

గ్రామ సంఘాలలో ప్రాతినిధ్యము యివ్వడము విషయములో నా మిత్రులు వెంకటేశ్వర్లుగారు ఒక చిన్న విషయము చెప్పారు. వీటిలో ఒక రాజకీయపక్షాన్ని చేర్చకుండా ఉన్నారనే విషయాన్ని గురించి వారు చెప్పారు. అది ఆ విధంగా జరుగలేదని నేను తెలియజేస్తున్నాను. ఇదివరకు దౌర్జన్య కారకులుగా ఉండి, శిక్షలు అనుభవించినవారిని గూడా యీ కమిటీలలో వేశారే, యిది న్యాయమేనా, అనే ప్రశ్న వచ్చిందికాని, వారిని ఎందుకు వేయలేదు అనే ప్రశ్న నాకు ఇంతవరకు రాలేదు. నాకు యిటు వంటి ప్రశ్న వచ్చినప్పటికి గూడా యీ కమిటీలలోనుంచి కమ్యూనిస్టులను తీసివేయటానికి నేను ఒప్పు కోలేదు. ఇదివరకే ఎందువల్లనో స్థానికముగావున్న అధికార్లు వారిని వేశారు. ఇప్పుడు అటువంటివారిని తీసివేయడానికి నేను యిష్టపడడములేదు. అయితే కమ్యూనిస్టులను, as a party గా తీసివేయాలని మాత్రము నా వుద్దేశ్యములేదు. అయితే కృష్ణాజిల్లానుంచి నాకు వచ్చిన reference లో communist సభ్యులు తప్ప యితరులు ఎవ్వరు గ్రామకమిటీలలో లేరు అని ఉంది. అందుచేత, కృష్ణాజిల్లా కానియ్యండి, మరొకజిల్లా కానియ్యండి, ఎక్కడైననుసరే, ఏ కమిటీలోగాని, కమ్యూనిస్టు సభ్యులే కానివ్వండి, కాంగ్రెసు వారు కానివ్వండి, ఎవరైనాసరే, వారు నిపుణులుగావుంటే, వారియొక్క సంపూర్ణమైన సహాయమును నేను తప్పకుండా తీసుకుంటానని చెబుతున్నాను. ఒక గ్రామంలో గొట్టపుబావి త్రవ్వితే, అది కాంగ్రెసు బావి, కమ్యూనిస్టు బావి అనికాదు అది గ్రామముయొక్క బావికాని, ఏ ఒక్క పార్టీకి చెందిన బావికాదు. వీరికి వారికిగల సామర్థ్యా సామర్థ్యాలు. పోటీలు వుంటూనే వున్నవి. అవి వీధిలోని బావులదాకా తేవడము ఎందుకు? ఈ పోటీల సామర్థ్యాలు ఎప్పుడో అప్పుడు చూసుకోవచ్చు, చూసుకుంటూనే వున్నాము.

రామకృష్ణరాజుగారు వెనుకబడియున్న జమీందారీ ఏరియాకు పత్యేకత చూపించమని కోరియున్నారు. ముఖ్యంగా నీటి వసతుల విషయాన్ని గురించి ప్రత్యేకత చూపించవలసిన అవసరము వుందని నాకు తెలుసును. అక్కడ పాడుబడ్డ చెరువులు వగైరాలు వున్నవి వాటి అన్నిటికొరకు తప్పకుండా కృషిచేస్తాం. నా మిత్రుడు సంజీవరెడ్డిగారు దీని విషయములో తప్పకుండా నాతో పూర్తిగా సహకరిస్తారని నాకు నమ్మకము వుంది. ఏవిషయములోనైనా సరే, విమర్శలకు దిగకుండాఫలానాచోట ఫలానాది జరగలేదని విమర్శించకుండా, ఫలానా పని జరగలేదు, మీరు సరిచేయండి అని కోరమని చెబుతున్నాను. సభ్యులు జాబు వ్రాస్తే, నేను చేయగలిగిందంతా తప్పకుండా చేస్తాము.

మరొకవిషయము పరిశ్రమల గురించి చెప్పదలచాను. ఈ రెండవ పంచవర్ష ప్రణాళికలో 1400 కోట్ల రూపాయలు ప్రత్యేకంగా పరిశ్రమలమీద పెట్టుబడి పెట్టటానికి యత్నము వున్నదని తెలుస్తున్నది. మన ఆంధ్రరాష్ట్రములో పరిశ్రమలు చాలా వెనుకబడియున్నవి. ప్రస్తుతము ఈ పరిశ్రమలలో ప్రభుత్వమువారే నిర్వహిస్తున్నవి రాజమండ్రిలో, పేపరుమిల్లు, గూడూరులో పింగాణీ ఫాక్టరీమాత్రమే. ఇందులో రాజమండి పేపరుమిల్లు ఎక్కువలాభములో నడవటానికి వీలైనదైనప్పటికి నష్టముతో నడుస్తున్నది. లాభము రానటానికి ఒక కారణము వున్నది. పాపికొండలనుంచి

27th April, 1955] (Sri K. Venkata Rao)

గోదావరినదీద్వారా 0–0–6 ఖర్చుతో పేపరుమిల్లు ప్రక్కకు వెదురుఅంతా దిగుతున్నది. దీన్ని గురించి విచారణ చేశాము. ఈ సంవత్సరము పేపరుమిల్లు అభివృద్ధికొరకు 16 లక్షల రూపాయలు ఖర్చుపెట్టుతున్నాము. వచ్చే 5 సంవత్సరములలో 80 లక్షల రూపాయలు ఖర్చుచేసే యత్నము వున్నది. అట్లాగే గూడూరులోని పింగాణి ఫ్యాక్టరీ, ఫ్యాక్టరీ కలిపివేయటానికి చాలా కృషి చేస్తున్నాము. అందువల్ల ఈ రెండింటికి నేను కోరేది మీ ప్రత్యేక సహకారము. మన రాష్ట్రములో సిమెంటు, పంచదార ఫ్యాక్టరీలు కొన్ని ఉన్నవి. సిమెంటు ఫ్యాక్టరీలు కట్టడానికి కొన్ని దరఖాస్తు లున్నవి. పంచదార ఫ్యాక్టరీలు కట్టడానికి కొన్ని ధరఖాస్తులున్నవి. విశాఖపట్టణము జిల్లాలో గరివిడి దగ్గర ferro manganese తయారుకొరకు ఒక దరఖాస్తు వచ్చింది. ముడిమేంగనీసు విదేశాలకు మనము పంపిస్తున్నాము. ఈ మట్టిని మనదేశములో తయారుచెస్తే చాలా లాభమువస్తుంది. దీనికి ఒక కోటిన్నర రూపాయలు పెట్టుబడి పెట్టాలి. దీనికి ఒక ధరఖాస్తుమాత్రం వచ్చింది. దానిలో తెలుగువారు ఎంతమంది వాటాదార్లు వున్నారో నాకు తెలియదు. ఈ పరిశ్రమ మనకు కావాలనే కోరిక ఆంధ్రులకు వున్నప్పుడు, దాన్ని కోరవలసిన ధర్మమువున్నది. మన ప్రాంతాలలో కొద్ది పెట్టుబడులతో అంటే 10 లక్షలతోగాని, 5 లక్షలతోగాని, యింకా చిన్న పెట్టుబడులతో, జరిగే చిన్నచిన్న పరిశ్రమలు నెలకొల్పడానికి స్థానిక పారిశ్రామికులు ముందుకు రావలసియున్నది. మనకువున్న ఖనిజములను పైకి తీసుకొచ్చి వృద్ధిచేయటానికి సంఘాలనుపెట్టి ప్రత్యేకంగా తోడ్పడవలసిందిగా మిమ్మలను కోరుతున్నాను. ఈ విషయములో యిప్పుడు విపులంగా మాట్లాడటానికి వీలు లేదు. బడ్జెటు చర్చలో మీ అభిప్రాయాలు గూడా తెలుస్తాయి. అప్పుడు వాటియొక్క స్వరూపాన్ని గురించి చర్చించుకోవచ్చు. కాని యీ రోజున మనము విమర్శించుకునే సమయంకాదు. ఈ వచ్చే జూలై ఆఖరుకు పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన స్కీములన్నీగూడా కేంద్ర ప్రభుత్వానికి పంపవలసియున్నది. మనము త్వరలో పనిపూర్తిచేసుకోవాలి. కాలహరణముచేస్తే ప్రయోజనము లేదు. మనకు వున్నకాలమును పొడిగించే శక్తి భగవంతునికి తప్ప మనకు లేదు కాబట్టి, మనకున్న కాలపరిమితిలోనే మనము చేయదగిన యత్నం అంతా చేయటానికి మీ రందరు సహరించవలసిందిగానున్నా, మీకు ఏమైనా అనుమానాలుంటే ఎప్పటికప్పుడు మాకువ్రాసి తెలుసుకోవలసిందిగానున్నా, మన పంచవర్ష ప్రణాళికయొక్క స్వరూపము భారతదేశములోవున్న యితర రాష్ట్రాలలో వలెనే ఉత్తమమైన మార్గములో నిర్మాణాత్మకంగా నిర్వహింపబడుటకు తోడ్పడవలసిందిగాను కోరుతున్నారు. అన్నిటికంటె ముఖ్యమైన అభ్యుదయ కార్యక్రమాలు అంటే projects ను గురించి ఇంకను నేను మాట్లాడలేదు. వాటి అన్నిటిలో మీరందరు తోడ్పడవలసిందని కోరుతున్నాము. వచ్చే ఈ అయిదు సంవత్సరాలలోగా, ఆంధ్ర రాష్ట్రములోవున్న 16 వేల గ్రామాలలోని ఒక్కగ్రామంకూడా వదలిపెట్టకుండా National Extension Service Schemes ప్రతిచోటపెట్టి తీరుదామని నావుద్దేశ్యము. దానిలో మీయొక్క సహకారము చాలాచోట్ల అవసరము వున్నది. కాబట్టి మీయొక్క సహకారము ప్రభుత్వానికి అందిస్తూ, ఈ రెండవ పంచవర్షప్రణాళిక అనేయత్నంలో, తమరందరుకూడా, కాంగ్రెసు సభ్యుల రెండుఎద్దులు కాడి ఎలామోస్తున్నాయో అదేమాదిరిగా మీరుగూడా ఒకప్రక్క కాడిని బుజముమీద వేసుకొని అధ్యక్షా, మీరుగూడా కలిసి దీన్ని సమన్వయం చేయవలసిందని కోరుతూ విరమిస్తున్నాను.

**Sri Y. Adinarayana Reddi:**—అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగములో చాల విషయాలను గురించి ప్రస్తావించారు. అందులో నందికొండ తుంగభద్ర high level canal వంశధార

(Sri Y. Adinarayana Reddi) 27th April, 1955]

ప్రాజెక్టులను గురించి కూడ చాల ఎక్కువగా చెప్పలేదు. వాటితోబాటు 10 రూపాయల లోపు శిస్తు రద్దుచేసే విషయాన్ని గురించి చెప్పలేదు. నందికొండ తుంగభద్ర వంశధార ప్రాజెక్టుల విషయాలు కూడ ప్లానింగ్ కమిషన్‌కు పంపబడినాయని నందికొండ approve అయిందని మిగతా విషయాలను గురించి ప్రయత్నము చేస్తున్నామని 10 రూపాయల లోపు శిస్తు రద్దును గురించి ముందు ప్రభుత్వము చేసిన తీర్మానాన్ని తాత్కాలికముగా రద్దు చేస్తామని చెప్పారు. తాత్కాలికముగా రద్దు చేస్తామని కనీసము రానున్న ఫస్లీనుంచి యీ 10 రూపాయల పన్ను రద్దును గురించి ప్రస్తావిస్తారని నేను ఆశిస్తున్నాను. దానిలో 1¼ కోటి రూపాయలు నష్టము వస్తుందని దానిని భర్తీచేయడానికి వీలులేదని ప్రభుత్వము అన్నట్టుగా తెలుస్తుంది. యీ పన్ను రద్దుచేస్తే దీనిని వసూలుచేసే staff చాల తగ్గిపోతుంది. మా గ్రామములో 5 వేల జనాభాలో దాదాపు వేయిమంది పన్నుకట్టే ఆసాములున్నారు. యీ 10 రూపాయలు పన్ను రద్దుచేస్తే 60–70 మంది మాత్రము పన్ను కట్టవలసి వుంటుంది. అటువంటప్పుడు ఆ పన్ను వసూలుచేసే సిబ్బందిని తగ్గించడానికి ఆస్కారము వుంటుంది. యీ తగ్గింపబడిన సిబ్బందికి క్రొత్తగా తయారుచేయబడే schemes లో ఉద్యోగాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నము చేయవచ్చు.

వ్యవసాయదారుల పరిస్థితి తీసుకుంటే, రాష్ట్రంలో పంటల ధరలు పడిపోవడంవల్ల చాలా అధ్వాన్నమైన పరిస్థితి ఏర్పడింది. ధరలు సగానికి సగం తగ్గిపోతున్నాయి. ధరలు పెంచడానికిగాని, కనీసం పంటల ధరల నిర్ణయానికిగాని– ప్రభుత్వం స్కీము తయారుచేసి అమలులో పెడితే బాగుంటుంది. కడపజిల్లా గురించి ఒక విషయం చెప్పదలుచుకున్నాను. రెవిన్యూ మంత్రిగారితో స్వయంగా చెప్పాను. ఆ జిల్లాలో 5, 6 సంవత్సరాలనుంచి కరువుబాధ పడుతూ వచ్చాము. లక్షలుకొలది కరువు అప్పులు ఇచ్చారు. ఇప్పుడు ఈ అప్పలు, తక్కావీ loans మొదలైనది ఈ సంవత్సరంనుంచి వసూలు చేయడం మొదలుపెట్టేసరికి రైతులకు చాలా బాధలు కలుగుతున్నాయి. కనీసం ఈ loans వసూలు వచ్చే సంవత్సరానికైనా వాయిదా వేయాలని మనవిచేస్తున్నాను. Major, minor, medium ఇరిగేషను పనులగురించి 10 కోట్లు ఖర్చు చేస్తాం అని చెప్పినారు. ఈ స్కీములు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తాము అని గవర్నరు ప్రసంగంలో వున్నది. రాయలసీమలో కరువు ఎందుకు వచ్చింది అని ఆలోచనచేస్తే తెగిపోయిన చెరువులవల్ల అని తెలియగలదు. కనీసం ఆట్టి చెరువులను కట్టిస్తే నీటి కరువు ఇకముందు లేకుండా వుండడానికి వీలుంటుంది. వెనుకబడిన ప్రాంతాల్లో తెగిపోయిన చెరువులను బాగుచేయించడానికి ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాము. నీరా స్కీము గురించి పెద్దగా తర్కించవలసిన అవసరం లేకపోయినా, ఆసెంబ్లీలో మిత్రుడు వెంకయ్యగారు ఒక స్కీము అందజేశారు. ఆ స్కీమువల్ల రాష్ట్రంలో వుండే గీత కార్మికులందరికీ పనిదొరకడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి నీరానుంచి చక్కెర తయారుచేసి ఆదాయం సంపాదించే అవకాశం వుంటుంది. ఈ స్కీమును ప్రభుత్వంవారు అమలుచేస్తారని ఆశిస్తున్నాను. రాయచోటి తాలూకాకు తుంగభద్ర, గండికోట మరి ఏ ఇతర ప్రాజెక్టువల్లగాని నీరు వచ్చే అవకాశంలేదు. ఆ తాలూకాలో 1100, 1200 బావులు వున్నాయి. ఆ తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా కూడా లేదు. ఈ విద్యుచ్ఛక్తి సరఫరాలో ఎటువంటి ఆలస్యం లేకుండా చేస్తే కరువుతో బాధపడే ప్రజలు ఎక్కువగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం వుంటుంది. దాన్ని అంగీకరించాలి అని కోరుతూ విరమిస్తున్నాను.

27th April, 1955]

*Sri C. Venkata Suryanarayana Raju :—గౌరవనీయులైన ఉపాధ్యక్షా, గవర్నరుగారు మనముందు వుంచిన నివేదికలో చేర్చవలసిన కొన్ని అంశములున్నవి. వారు పరిపాలనలో వున్న నాలుగునెలల్లో దేశానికి చేసిన పనులను తెలియజేశారు. ఇరిగేషను క్రింద కొన్ని major projects ను చేర్చారు. Minor projects క్రింద కొన్ని చేరుస్తాం అని చెప్పారు. కోస్తా జిల్లాల్లోని నదులన్నీ పైనపడి కోస్తాజిల్లాల్లో కలుస్తున్నాయి. ఏ నదికైనా రిజర్వాయరు కట్టడానికి పైన propose చేస్తున్నారు కాని క్రిందకాదు. వీటివల్ల క్రింది తాలూకా భూములకు నష్టం కలుగుతుందని భయంగా వున్నది. ఇదివరకు ప్రకాశం ప్రభుత్వంవారు రైతులకు రు. 10 ల శిస్తు మినహాయింపు చేస్తామని చెప్పివున్నారు. ఇప్పుడు ఆ విషయంలో వెనుక్కుపోయినారు. దీనితో ప్రజలలో ఆందోళన కలిగింది. 50 మంది అసెంబ్లీలో వుండి ఏమి సౌకర్యం ఇస్తాము అన్నారు. ఇప్పుడు 146 మంది వున్నారు. ఇప్పుడు కూడా ప్రజలు ఆందోళనపడుతున్నారు. ఒకమాటు commit అయివాము కాబట్టి దీన్ని ఏదో ఒకరూపంలో ఇస్తే బాగుంటుందని సలహా ఇస్తున్నాను.

విద్యుచ్ఛక్తిని ఉపయోగించి ఎక్కువ పంటలు పండించాలని వెంకట్రావుగారు చెప్పారు. విద్యుచ్ఛక్తి ప్రతి గ్రామానికి వస్తుందని మాతులు త్రవ్వించి సిద్ధంగా వున్నాము. ఈ రోజున విద్యుచ్ఛక్తి rates హెచ్చు చేశారు. అందరు engines పెట్టుకుంటే బాగుంటుంది అనుకుంటున్నారు. ఈ విషయాన్ని గవర్నమెంటువారు దృష్టిలో పెట్టుకుంటే బాగుంటుంది. రోడ్లగురించి ఉపన్యాసాలు చాలా చెప్పినారు. కరువు రోడ్లని కొన్ని రోడ్లను వేయించారు. ఈ రోడ్లను high ways వారు బాగా చేయిస్తారో బోర్డువారు బాగుచేయిస్తారో తెలియదు. Self factories వుంటే గవర్నమెంటువారు బాగుచేయించేవారు. ఇటువంటిది మొత్తము 25 మైళ్ళు వున్నది. దానికి మరమ్మత్తు చేసినవా రెవరూలేరు. మేముపోయి జిల్లాబోర్డువారిని అడిగితే ఆ రోడ్లు మాకు hand over చేయలేదు అంటున్నారు. Highways వారు మా పెత్తనం లేదంటున్నారు. రైతులు పండించే పంటల ధరలు పడిపోతున్నాయి. వేరుశెనగ, చెరుకు, నార మొదలైన commercial crops ధరలు పడిపోయాయి. మా జిల్లాలో 35 వేల ఎకరాల్లో చెరుకు పండిస్తున్నారు అయిదు ఫ్యాక్టరీలు పనిచేస్తున్నా co-operative basis మీద factory పెట్టాలని అంటున్నారు; ఈ విధంగా పెట్టడానికి కావలసిన డబ్బు రైతుల దగ్గరలేదు. దానిలో ప్రభుత్వము వారు 50% షేర్లు తీసుకుంటే ఈ ఫ్యాక్టరీ స్థాపించడానికి వీలుంటుందని నా మనవి. విద్య విషయంలో 1000 స్కూళ్ళు ఏర్పాటు చేసినాము అని చెప్పారు. ఏప్రెల్ ఒకటినుంచి జిల్లాబోర్డువారు 250 స్కూళ్ళు మూసివేశారు. క్రొత్తగా ఏర్పాటుచేసి training లేనివాళ్ళకు రు. 75 లు చొప్పున ఉద్యోగాలలో వేసివారు, Training అయి 5, 6 సంవత్సరములు పనిచేసినవాళ్ళను తీసివేశారు.

అంతేకాకుండా, జిల్లా బోర్డు ఒక special officer క్రింద ఉన్నప్పుడు, స్కూలు మూసివేశారు. జిల్లాబోర్డు ఎన్నికలు పెట్టి ప్రజాప్రతినిధులు వచ్చినతరువాత వారిముందు ఆ విషయాన్ని పెట్టి స్కూలు మూసివేసుంటే బాగుండేది. జిల్లా బోర్డులు స్థాపిస్తాం అని చెప్పారు. ఇప్పటికి మూడు సంవత్సరాలైంది, special officer క్రిందనే ఉన్నాయి. ఈలోగా చాలామార్పులు వచ్చాయి, ఎట్లయినాగాని జిల్లా బోర్డులు ప్రజాప్రభుత్వము వచ్చిన తరువాత వెనుకబడ్డాయి.

[27th April, 1955

Sri P. Parthasarathi:—ఉపాధ్యక్షా, గవర్నరుగారి సందేశం పట్ల నా సంపూర్ణమైన విశ్వాసాన్ని ప్రకటిస్తున్నాను. అభినందన తీర్మానానికికూడ నేను అనుకూలుడను. నిజంగా ఈ సందేశంలో భావిభారత దేశాన్ని ఏ ఆర్థిక వ్యవస్థలో నిర్మాణం చేయాలో, అది ప్రభుత్వం మూలకంగా వెల్లడించబడి, ఆ విధానంకూడ స్పష్టీకరింపబడినది. సామ్యవాద సమాజాన్ని నిర్మాణం చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసింది. అప్పటికప్పుడే పునాదులు వేస్తున్నదని తెలుస్తున్నది. నందికొండ ప్రాజెక్టు ఏమి, వంశధార ప్రాజెక్టుఏమి, తుంగభద్ర ఎగువకాల్వ ఏమి, ఇవన్నీకూడాను తీసుకొని దేశంయొక్క సంపత్తును అధికంగా ఉత్పత్తిచేసి సక్రమమైనటువంటి మార్గమున పంపిణీ చేయాలనే ఉద్దేశము ప్రభుత్వము ఈ సందేశం మూలకంగా ప్రజానీకానికి అందజేస్తున్నది కనుక దీనికి మనయొక్క సంతోషాన్ని, ఆమోదాన్ని తెలుపవలసియున్నది. ఇంకనూ మనం ఉత్పత్తిని అధికం చేయడానికి ఎన్నో మార్గాలున్నాయి. కొన్ని అంశాలుమాత్రము ప్రభుత్వమువారి దృష్టికి తీసుకు రావలెనని నాఉద్దేశ్యం. Irrigation విషయంలో నందికొండ, వంశధార, తుంగభద్ర ఎగువకాల్వ విషయమై ప్రస్తావించారు. కాని, రాయలసీమలో బాదనగడ్డ ప్రాజెక్టు చాలా గొప్పప్రాజెక్టు దాని విషయమై విషయసేకరణ కూడ జరిగింది. దానివల్ల 60 లక్షలు ఖర్చు అవుతుందని 12 వేల ఎకరాల సాగు అవుతుందని ప్రభుత్వానికి తెలుసును. దీన్నిగురించి 30 ఏళ్ళుగా ఒక చరిత్రఉన్నది. ఆవిధంగా ఉండినప్పటికినీ, దీని ప్రాధాన్యత ప్రభుత్వము గుర్తించి ఉన్నప్పటికి, దీని ప్రస్తావన ఎందుకు చేయలేదో తెలియడంలేదు. ఈ ప్రాజెక్టు చాలా ముఖ్యమైనది. కనుక దీని విషయం ప్రభుత్వము ఆలోచించి మొదటి పంచవర్ష ప్రణాళికలో దీనిని ప్రవేశపెట్టడానికి ప్రయత్నిస్తారని నాప్రార్థన.

రెండవది, major, medium, minor irrigation schemes అనే శీర్షిక క్రింద ఒక పెద్ద para వ్రాశారు. ఈ స్కీములు అమలు జరుపుటకు కొన్ని సూత్రాలు వ్రాసిఉంటే బాగుండేది. నందికొండ, వంశధార ఇటువంటి పెద్ద ప్రాజెక్టుల ప్రమేయములేకుండా ఉన్న ప్రాంతాలకే ఈ స్కీముల విషయంలో, ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుననే ఒక సూత్రమును అనుసరిస్తే, బాగుంటుందని నా అభిప్రాయము. కనుక ఈ medium, minor, irrigation schemes విషయంలో, పెద్ద ప్రాజెక్టులవల్ల మేలుకలగ నటువంటి ప్రాంతాలకే ప్రాధాన్యం ఇవ్వబడుతున్నదా అనే విషయాన్ని ప్రభుత్వము ఆలోచించితే మంచిదని నా అభిప్రాయం.

Electricity విషయంలో కూడ గ్రామాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వబడుతున్నదని చెప్పారు. కడపనుంచి రేణిగుంటవరకు అప్పడె line వేస్తున్నారు. కాని రాజంపేట తాలూకాలోని 4 ఫిర్కాలు మాత్రము దీనియొక్క మేలు అనుభవించడానికి వీలవుతుంది. చిటివేలు, ఓబిళ ఫిర్కాలకు కూడ దీనిని extend చేయవలెనని కోరుతున్నాను.

ఇక రోడ్లవిషయంలోను, రవాణా విషయంలోను కడప జిల్లాలో చెన్నూరు బ్రిడ్జి విషయం ప్రస్తావించారు. అందుకు నా అభినంధనలు, కృతజ్ఞతను తెలుపుచున్నాను. కడప, రేణిగుంట రోడ్డు విషయంలో, ఉమ్మడిరాష్ట్రంలో ప్రభుత్వంవారు దానియొక్క ప్రాధాన్యతను గుర్తించారు. దానికి కనీసం 22 లక్షలు ఖర్చవుతుంది. ఎన్నో వంతెనలు మోరీలు కట్టవలసియుంటుంది. దాని విషయం కూడా ఈ సందేశంలోనే ప్రస్తావించి ఉంటే చాలామంది కడప జిల్లావారు సంతోషించి ఉండేవారు. అయినా, వచ్చే సంవత్సరమైనా దాన్ని తీసుకోంటారని నేను నమ్ముచున్నాను.

27th April, 1955] (Sri P. Parthasarathi)

తరువాత Industries విషయంలో పండ్ల పరిశ్రమ అనేది మన ఆంధ్రరాష్ట్రంలో ఉన్నదనే విషయాన్ని ప్రభుత్వంవారు గ్రహించక పోవడం చాలా శోచనీయం. మా కడప జిల్లాలో పండ్ల పరిశ్రమ చాలా గొప్పది. 24 ఎకరాలకు పైగా, చీని, మామిడి పండ్ల పరిశ్రమ సాగుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వమువారు ఎటువంటి శ్రద్ధవహించినట్లు లేదు. ఆంధ్రరాష్ట్ర Horticultural Association వారు అన్నిచోట్ల పరిశోధనచేసి ప్రభుత్వంవారికి అందజేస్తున్నారు. Cold storage facilities రాజంపేట, కోడూరు, ఇతర కేంద్రాలలో స్థాపించవలసిందని. ఈ పండ్లపరిశ్రమకు దోహదమిచ్చి దీనిని అభివృద్ధిపరచవలెనని పదేపదే ప్రార్థించినాము. దాని విషయము ఈ ప్రసంగంలో ప్రస్తావించలేకపోవడం చాలా శోచనీయము. Wooden refrigerator wagons కావలెనని కోరాము. ఈ విషయం గురించి కూడా ప్రభుత్వము ఎటువంటి ప్రయత్నము గాని ఆలోచనగాని చేస్తున్నామని ఈ సందేశంలో తెలుపకపోవడం విచారకరంగా వున్నది. ఎగుమతి విషయంలోకూడ ఈ పండ్ల పరిశ్రమ అభివృద్ధికి కొంత సహాయపడి ఎగుమతి సౌకర్యాలు కలుగ చేయవలసిందని కోరుచున్నాను.

University education విషయంలోకూడ మనవి చేయాలని అనుకొన్నాను. తిరుపతిలో ఒక విశ్వకళాపరిషత్తు ఏర్పాటుచేశారు. చాలా మంచిది. అయితే ఈ developmental scheme విషయంలో ప్రభుత్వమువారు చాలా ambitious గా ఉండాలని మనవి చేస్తున్నాను. అమెరికాలో Prinston అనే యూనివర్సిటీ ఉన్నది. మన మేధావులందరు అక్కడ సమావేశమై, శాస్త్ర పరిశోధనలంతా తీరికగా చేసేటటువంటి అవకాశాలు ఉన్నవి. తిరుపతిలో కూడా అటువంటి ఏర్పాటు చేయవలెనని మనవి చేస్తున్నాను. ఇంక నేను చెప్పేది ఏమి లేదు. గవర్నరుగారికి, వారు చేసినటువంటి ప్రసంగమునకు తిరిగి వారికి నా కృతజ్ఞతాభి వందనము లర్పిస్తున్నాను.

An. hon. Member:—వెంకటేశ్వర్లు కాంగ్రెసులో ఎప్పుడు చేరారండి (While Sri. P. Venkateswarlu was sitting by the side of a Congress Member)

Mr. Deputy Speaker:—మీరు కోరినప్పుడు చేరుతారు.

*The Hon. Sri K. Chandramouli:—అధ్యక్ష మహాశయా! గవర్నరుగారు గావించినటువంటి ప్రసంగంమీద అభినందన తీర్మానములు ప్రతిపాదించడం, దానిమీద చాలమంది సభ్యులు తమకు ఉన్నటువంటి అభిప్రాయాలను వ్యక్తపరచడం కూడ ఇంతవరకు జరిగింది. అందరు చెప్పినటువంటి అభిప్రాయాలలో, కొన్ని general గా ఉన్నాయి. కొన్ని సమష్టి వ్యవహారంగా ఉన్నాయి. కొన్ని వ్యక్తిగతమైన విషయాలున్నాయి. ఇంకా అనేకమైనటువంటి పరస్పర వైరుధ్యమైనటువంటి అభిప్రాయాలతో ఇక్కడ ప్రకటనలు జరుగుతూ ఉన్నవి. అది సహజమైనటువంటి విషయమే. దాంట్లో తప్పుగాని ఆక్షేపణగాని ఏమిలేదు. అయితే బాధ్యత వహించినటువంటి ప్రభుత్వాలు, ఏవైనాసరే, ఈ విషయాలన్నిటిని సమగ్రంగా పరిశీలించి, ఎక్కువ మందికి సౌకర్యము కలుగజేసే విధంగా, ఎక్కువ మందికి లాభదాయకంగా ఉండేటట్లుగా శాసనాలు చేసినట్లయితే శాసనసభ సంతృప్తిపడుతుంది. ప్రజలు కూడ ఎక్కువ సంతోషిస్తారు. అందరిని ఎన్నోవిధాలుగా సంతృప్తి పరుస్తాము అని చెప్పడం ప్రతిపక్షానికి చాలా తేలిక. కాని ఎవరికైనాసరే, బాధ్యత వహించినటువంటి

వారికి, ఆ విధంగా చెప్పడం చాలా కష్టము, ముఖ్యంగా opposition వారికి అప్పుడప్పుడు ఉపన్యాసాలలో, వ్యవహారాలు ఉడుకుడుకుగా వస్తూ ఉంటాయి. అ ఉడుకులో కొంచెము కారముకూడ కలిస్తే ఇంకా ఎక్కువ అవుతావుంటుంది. అటువంటిది లేకుండా, చక్కగా విమర్శ చేయవద్దు అని నేను అనను. చక్కగా, సక్రమైనటువంటి విమర్శనలుచేసి, మనమందరం కూడ సహకరించుకొని సాధ్యమైవంతవరకు ప్రజాకళ్యాణానికి తోడ్పడుతాము అనే భావన ఉండేంతవరకు ఆయా కార్యాలలో పరస్పర సహకారం పుచ్చుకొని చేయడానికి మాత్రము ప్రభుత్వము ఎప్పుడూ సిద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఇప్పుడు రెండు మూడు సమస్యలున్నాయి. ఒకటి భూసంస్కరణల విధానము. దాన్నిగురించి మిత్రులు చాలామంది మాట్లాడారు.

ఇక భూసంస్కరణల విధానాన్ని గురించి మిత్రులు చాలామంది మాట్లాడారు. ఈ విధానాలన్నీ గూడ ప్రత్యేకంగా మన శాసనసభకు క్రొత్తగా పెట్టినవికాదు. ఈ వ్యవహారాలు చాలా కాలంనుంచి నలుగుతూ వున్నవి. వీటిలో చాలా చిక్కులు, సాధక బాధకాలు గూడా వున్నవి. అవి ఎన్ని వున్నప్పటికినీ గూడా కాంగ్రెసు ప్రభుత్వం వచ్చినప్పటినుంచి గూడా ఈ సంస్కరణల విషయంలో కొంత కొంత ప్రయత్నము మాత్రము జరిగింది. అందుకుగాను ఉమ్మడి మద్రాసు రాష్ట్రములో మనము వున్నప్పుడు జమీందారీలను రద్దుపరచడం జరిగింది. ఒక్కసారిగా అన్నిపనులు జరగాలని తలపెట్టపొయ్యేసరికి కొన్ని చిక్కులు, ఆటంకాలు రావడం జరుగుతుంది. ఎవరు అయినప్పటికినీ, నా అభిప్రాయం ప్రకారమే జరగాలనే మొండివాదవ చెయ్యడము అంత మంచిదికాదు. ఈ విషయంలో సమన్వయం చేయడములో కూడా కొంత దయచూపటం వుంటుంది. ఈ వ్యవహారాలలో పరస్పరంగా మనము కొంచెము కలిసిపోవాలంటే, తీవ్రత వున్నవారు కొంచెము తగ్గాలి, కొంచెము మందంగా వుండేవారు త్వరగా ముందుకు నడచిపోవడానికి ప్రయత్నము చేయాలి. ఈ భూసంస్కరణల విషయములో కొన్ని చిక్కులు వున్నవని ఉమ్మడి మద్రాసు ప్రభుత్వమువారు యిదివరకే ఆలోచించారు. తరువాత మన ఆంధ్ర ప్రభుత్వమువారు కూడా దీని విషయములో కొంచెము ఆలోచించి ఒక కమిటీని వేశారు. ఆ కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత, ప్రభుత్వమువారు సాధ్యమైనంత తొందరలో, అవసరమైతే దానికి ఒక సెలెక్టు కమిటీని గూడా వేస్తారు. కమిటీవారు చెప్పేది గూడా ఆలోచించి సాధ్యమైనంత త్వరలో యీ భూసంస్కరణలు తీసుకొనిరావటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని నేను మనవిచేస్తున్నాను.

పోతే ఈనాముల వ్యవహారము ఒకటి వున్నది. ఇది చాలామందికి గడ్డు సమస్యగా వున్నది. ఈ వ్యవహారము అప్పుడప్పుడు కొంచెము తలనొప్పినిగూడా కలుగజేస్తూ వుంటున్నది. దీనిలో కేవలం పరిపాలనా చిక్కులే కాకుండా, legal difficulties కూడా వున్నవి. అంటే ఆ కారణము చేత ఈ సంస్కరణలకు అది అడ్డుగావుంది కాబట్టి, యివి తీసుకొనకూడదనే వుద్దేశ్యముకాదు. అటువంటివి వచ్చినప్పుడు, ఏదో మనకువున్న ఆతురతవల్లనో, ఏదో కారణముచేత ఈ సంస్కరణలు వెనుకబడి పోతున్నవనో, ఏ వుద్దేశ్యములో నైతేనేమి, యింతకు పూర్వమే మన కళా వెంకటావుగారు ఈ సంస్కరణలు తేవాలని అనుకున్నారుగాని, అవి ఏ కారణముచేతనోగాని అప్పుడు వారు తీసుకొనిరాలేకపొయ్యారు. కాని ఏ కారణములచేతనైనా యివి శాశ్వతంగా వెనుకబడి పోతాయేమోనన్న అభిప్రాయం కలుగుతున్నది. కాబట్టి దీన్నిగురించి, చాలా తొందరగా, సాధ్యమైనంత తొందరలో ఈ సమస్యను పరిష్కరించాలని ప్రస్తుత ప్రభుత్వమువారు హృదయపూర్వకంగా తలపెట్టుతున్నారని మాత్రం నేను మీకు మనవిచేస్తున్నాను. అయితే దీనిలో అనేకమైన చిక్కులున్నాయనిమాత్రం నేను మనవిచేస్తున్నాను. అయితే

27th April, 1955] (Sri K. Chandramouli)

ఈ విషయములో తొందరపడిచేసి, తరువాత విచారపడే దానికన్న శాశ్వతమైన సంస్కరణలు చేసే టప్పుడు, కొంచెము ఆలస్యమైనను, చక్కగా ఆలోచించి, యుక్తాయుక్త యోచనలతో చేస్తే, అవి కొంత కాలము చక్కగా నడవటానికి, దానివల్ల ప్రజలు లాభము పొందటానికి అవకాశము వుంటుందిగాని, తొందరపడిచేసి, తరువాత ప్రతినిత్యము వాటికి సవరణలు ఆలోచిస్తూవుంటే, అవి అమలు జరగడము చాలా కష్టముగా వుంటుంది. ఉదహరణకు, జమీందారీల రద్దువిధానము తీసుకొనివచ్చాము. ఇది మీకందరకు తెలుసు. దీనికిగాను Speical Tribunals ను గూడా ప్రభుత్వమువారు వేశారు. ఇప్పటివరకు అందులోని చిక్కులు అడ్డము వస్తూనేవున్నవి. ఇంతవరకు ఆ చిక్కులలోనుంచి బైటపడి, ఈ సమస్య యింకా పరిష్కారము కానేలేదు. ఇంకా కొన్ని వ్యవహారాలు కోర్టులలోగూడా జరుగుతూనే వున్నవి. అవన్నీగూడా మీరు కొంచెము ప్రశాంతంగా ఆలోచిస్తే, దీని వ్యవహారము అంతా మీకు తెలుస్తుంది. అందులో యింకా సర్వేచేయడంలోగాని, మరే యితర విషయాలలోగాని, మనము ఎంత తొందరగా చెయ్యాలనుకొన్నను, ప్రభుత్వము తరపున జరిగే విషయాలు మనము అనుకున్నంత త్వరగా ఈ రథము నడవటానికి వీలుండదు. ఒక్కొక్కప్పుడు అనేక రకములైన చిక్కులు, అడ్డంకులు, brakes పడుతూ వుంటాయి. ఒక్కొక్కప్పుడు ఆ నియమాలు, నిగ్రహాలు అన్నీ అవసరమనికూడా నేను అనుకుంటున్నాను. అందువల్ల ఈ భూసంస్కరణల విషయంలో ఈ చిక్కులన్నియు దృష్టిలో పెట్టుకొని, మీరందరు ప్రభుత్వముతో సహకరిస్తే, సాధ్యమైనంత తొందరలో ప్రభుత్వము ఆతురతతో వుంది కాబట్టి, వీటిని తేవటానికి ప్రభుత్వము ప్రయత్నిస్తుందని మాత్రం నేను చెబుతున్నాను.

ఇక పోతే మైనరు యిరిగేషన్సు విషయము ఒకటి వున్నది. దీన్ని గురించి ముఖ్యంగా రామకృష్ణరాజా గారు, యింకా యితర సభ్యులు మాట్లాడారు. నిజంగా మైనరు యిరిగేషన్సు అవసరమే. Major Industries ఎంత అవసరమో Cottage Industries గూడ అంత అవసరము. నాఅభిప్రాయంలో Major Industries కన్న ముఖ్యంగా ఈ Cottage Industries, major irrigations కన్న minor irrigations అవసరము ప్రభుత్వము అభిప్రాయం గూడా అదేవిధంగా వున్నది. వీటి కొరకు మనము ఉమ్మడి మద్రాసురాష్ట్రములో వున్నప్పుడు ఆ ప్రభుత్వం ఎంతో డబ్బు ఖర్చుపెట్టారన్న సంగతి గూడా రామకృష్ణరాజాగారికి, యింకా ఇతర మిత్రులకు గూడా తెలుసును. ప్రభుత్వముయొక్క పాలసీలో నాకు తెలిసినంతవరకు ఏ విధమైన మార్పులేదు. అయితే యీ minor irrigations ముఖ్యంగా మెట్ట ప్రాంతాలలో చెరువులకు, బావులకు వాటికి subsidies యివ్వడము జరుగు తున్నది. ఇప్పుడు ఎంతో కాలంగా మరమ్మతులు లేక చెడిపోయిన చెరువులను వాటి నన్నింటిని ఒక్కసారిగా మరమ్మతు చెయ్యాలంటే అది ఎంత మంచి స్వభావము, వుదారత, ఎంత స్థిర సంకల్పము వున్నవారికైనా సాధ్యమయ్యే పనికాదు. వారికి చెప్పినట్లు క్రమేణా సాధ్యమైనంతవరకు కొంత డబ్బు వ్యయమవుతున్నప్పటికినీ, మునుపటికన్న దీని విషయములో కార్యకలాపాలు కొంచము తీవ్రంగానే జరుగుతూన్నవి. అయితే వీటికి estimates తయారు చేయడంలో గాని, మరమ్మతులు చేయడంలో గాని కొంచెము ఆలస్యము జరిగితే జరుగుతూ వుండవచ్చు. ఈ విధంగా ఆలస్యము అవుతున్నదే, దీనిలో ఏదో redtapism bureaucratic విధానం వున్నదన్న అనుమానము మీకు వుందేమో గాని, అలాంటిదేమీ లేకుండా, యిదివరకేమైనా వుండి వుంటే దాన్ని తగ్గించటానికి ప్రభుత్వము ప్రయత్నించటానికి సంసిద్ధంగానే వున్నది. యిప్పుడు యిదివరకు జమీందారీ ప్రాంతాలలో వున్న చెరువులు అన్ని చాలామటుకు మరమ్మతులు లేక చెడిపోయి వున్నవి. వాటికి ప్రత్యేకమైన సౌకర్యాలు

చూపించమని అంటున్నారు. ఒకవేళ ఈ నీటివసతులుకోసం ఎంత పెద్ద ఆనకట్టలు కట్టినప్పటికి కూడా, అందులో వున్న నీరులో కొంతభాగమే వుపయోగమునకు వస్తుంది. అయినను యీ చెరువులు బావులు కొంతవరకు నీటి సప్లయికి తోడ్పడుతాయని కొంతమంది మిత్రులు చెప్పారు. అవన్నీగూడా చేయటానికి ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకోటానికి సిద్ధంగానే వుంది. మరొక చిన్న విషయము చెప్పి నా ఉపన్యాసము ముగిస్తాను. చాలా మంది మిత్రులు తమ ఉపన్యాసాలలో పన్నులు తగ్గించాలి, డబ్బు ఏమీ వుండకూడదు, వ్యయము ఎక్కువగా చేయాలి, అన్నీ అభివృద్ధి చేయాలని రకరకాలుగా చెప్పారు. యింకా కొంతమంది పన్నులు ఏమీ వెయ్యనక్కరలేదు, వున్నది తీసి పారెయ్యండి, అవసరమైతే, యివన్నీగూడా తీసివెయ్యండి అని సలహాలిస్తున్నారు. కొంతమంది భాగ్యవంతుల మీద హెచ్చుగా పన్నులు వేయండి, పేదవాళ్ళందరిమీద తీసివేయండి అనిగూడ చెప్పారు. ఈ విషయంలో ఒక సంగతి బాగా ఆలోచించండి, మన ఆంధ్రదేశంలో భాగ్యవంతులు ఎంతమంది వున్నారు? వారి మీద వేసే పన్ను స్వరూపము ఎట్లా వుండాలి? యిదంతా కేవలం భూములకు సంబంధించిన పన్నులలోనేనా, యింకా అవి యేవేవి అని అడుగుతున్నాను. ఈ భూముల విషయంలో గూడా అనేక రకరకాల పన్నులు వేయవలసి వున్నదనిగూడా బాగా ఆలోచించాలి. అంతేగాని, భాగ్యవంతులమీద పన్నువెయ్యండి, పేదలమీద పన్ను తీసివేయండి, అంతా వుచితంగా పంచిపెట్టండి, అని చెప్పడము చాలా తెలియకయే. కాని దేశంలో అందరు అభివృద్ధి కావాలని కోరేటటువంటివారు ఈ రెండో దృక్పథంకూడా చూడాలని నా మనవి. మన దేశము చాలా బీద దేశమని మనకందరికి తెలును.

Sri P. Sundarayya.—అయిదువందల రూపాయలు ఆదాయము వచ్చేవారి ఆస్తి వుంచి మిగతా ఆస్తి అంతా తీసుకుని, దానిమీద ఆదాయము ఎంత వస్తుందో మీరు లెక్కవేసి చెబితే, దాన్నిబట్టి చెబుతాము.

The Hon Sri K. Chandramouli:—ప్రజల ఆస్తిని certificate చేయడము ఈ ప్రభుత్వ విధానము కాదని సుందరయ్యగారు ఇప్పటికైనా తెలుసుకుంటారనుకుంటాను (నవ్వు.) (Interruption.)

అంతే మీరు చెప్పేది. అయితే మీరు చెప్పే విధానముతో యీ ప్రభుత్వము ఏకీభవించదు.

అధ్యక్షులవారు దయచేసి రెండు నిమిషాలు టైము యివ్వాలని కోరుతున్నాను.

అందువల్ల మనదేశము చాలా పేద దేశము. మన గ్రామాలన్నీ గూడా చాలా వెనుకబడి వున్నవి. మనము వాటిని తొందరగా అభివృద్ధి చేసుకోవాలి. మన ప్రజలందరు ముందుకు రావాలి. జీవిత విధానంలో వారందరు ఆర్థికంగా, సాంఘికంగా పైకిరావాలి, ఆ వచ్చేది గూడా చాలా తొందరగా రావాలని కోరుతున్నాము. అందువల్ల మన మందరము ఏదో విధంగా శక్తికొలది, కృషిరూపకంగా అనండి, ధనరూపకంగా అనండి, ప్రతివారు గూడా ఏకీభవించి కృషిచేయాలి. అంతేగాని ఒక్క దమ్మిడీ అయినా గూడా contribute చేయకుండా మనము కోరుకునే సౌకర్యాలన్నీ కావాలంటే అవన్నీగూడా జరుగుతాయని మాత్రం నేను అనుకోను. ఇది కేవలం నోటిమాటలలోను, ఉపన్యాసాలలోనూ వుంటుందేకాని, కార్యరూపం దాల్చదని మాత్రం నా పరిపూర్ణమైన విశ్వాసం. అందువల్ల నేను

మనవిచేసేది ఏమిటంటే, శక్తికొద్దీ పెద్దవాళ్ళమీద ఎక్కువగా భూమివుంటే, ఎక్కువగానే పన్ను వేయండి, తక్కువగా వున్నవారిమీద తగ్గించివేయండి అంటే మంచిదిగాని, అసలు పన్నునే తీసి వేయండి, భూములన్నీ పంచిపెట్టండి, యీ పనులన్నీ గూడా పూర్కేనే చేసివేయండి అంటే, మనకు అభివృద్ధి అక్కరలేదనుకుంటే, అవన్నీ చేయవచ్చు. భూములన్నీ పంచిపెట్టినప్పటికినీ, మళ్లీ వ్యవసాయము చేయవలసి వచ్చినప్పుడు దానికి పెట్టుబడి కావలసి వుంటుంది గదా. దానికైనా డబ్బు కావాలి గదా. అందువల్ల నేను మనవిచేసేది, యీ రాబోయే బడ్జెటులో ఆ విషయాలన్నీ గూడా రాబోతున్నవి, పరిస్థితులన్నీ మీరందరు సాకల్యంగా పరిశీలించి, కేవలం ఉపన్యాసాల్లో కాకుండా, ఆచరణయోగ్యముగా వుండేటట్లు, వీటినన్నిటినీ కార్యరూపం దాల్చేటట్లు, చేయటానికి అభివృద్ధిని వికాసవంతముగా చేకూర్చటానికి, మన మందరము తోడ్పడి పనిచేయటానికి practical suggestions మీరు చేస్తే, అన్ని విధాల అభివృద్ధిపరచుకొని ముందుకు రావటానికి అవకాశముంటుంది. ప్రస్తుత మంత్రివర్గములోని వారందరు చిన్న చిన్న గ్రామాలలోనుంచి రైతు సంబంధం కలిగివున్నటువంటి వాళ్ళమే గనుక, మీరందరు మే మేదో భాగ్యవంతులను బలపరచటానికి, పేదవాళ్ళను వెనుకబడవేయటానికి ప్రయత్నిస్తున్నామని అంటే, దానికి అర్థము ఏమిటో తెలియడములేదు. ఈ విధంగా నోటిమాటలు చెబితే, అది కాంగ్రెసు విధానము, లక్ష్యముకాదని నా మనవి. కాంగ్రెసు జన్మించినప్పటినుంచి ఈ రోజులవరకు, కాంగ్రెసు సామాన్య ప్రజలకొరకు, పేద ప్రజలకొరకు వుంటున్న సంస్థయే కాబట్టి, కాంగ్రెసు యింతవరకూ ఆ లక్ష్యంతోనే పనిచేస్తున్నది. ఇకముందు కూడా అదే లక్ష్యంతో పని చేయబోతున్నది కాబట్టి, మీరందరు కాంగ్రెసుయొక్క ప్రధాన దృక్పథము, లక్ష్యము ఏమిటో బాగుగా గ్రహించి, సంపూర్ణ హృదయములతో సహకరించవలసిందనిన్నీ, విమర్శించవలసి వచ్చినప్పుడు సక్రమమైన విమర్శలు చేయవలసిందని మనవిచేస్తూ నేను విరమిస్తున్నాను.

Sri R. B Ramakrishna Raju:—మంత్రిగారు కొన్ని యిర్రిగేషను స్కీములు సెలవిచ్చారు. సంతోషము. ఐతే వారు 10 చోట్ల చెప్పివున్నారు. దానిని కొంచెం పెంచి ప్రతి జిల్లాకు ఒకస్కీము వేసి పనిచేస్తే బాగుంటుందని సవరణ యిచ్చినాను. ఇప్పుడు సమాధానం కోరడం లేదు. వారు దీనిని గమనించి బడ్జెటులో వేయడానికి పూనుకొంటారా అని అడుగుతున్నాను.

The Hon. Sri K. Chandramouli:—సోదరసభ్యులు చెప్పినది ఆలోచించి ఒక సమగ్ర పథకం వేస్తామని మనవిచేస్తున్నాను.

Sri P. Sreeramulu:—అధ్యక్ష మహాశయా, గవర్నరుగారి ప్రసంగాన్ని అభినందిస్తూ రాజేశ్వర రావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరచడానికి సంతోషిస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంలో ఎలక్షనులకు సంబంధించినంతవరకు సుందరయ్యగారు చేసినటువంటి ఆరోపణలతో నేను ఏమాత్రం అంగీకరించను. ఇందులో ఎన్నికలకు సంబంధించినంతవరకు వారు ఒక విషయాన్ని మరచిపోయినారు. ఈ ఎన్నికలు ఏ రాజకీయపార్టీ ప్రభుత్వ అధికారంలోవుండి జరిపించిన ఎన్నికలు కావనిచెప్పి వారికిగుర్తు చేయడం చాల అవసరం. ప్రత్యేకంగా ఏ పక్షానికి చెందనటువంటి గవర్నరు పరిపాలనలో ఎన్నికలు జరిగినవనీ అవి నిష్పాక్షికంగా స్వేచ్ఛగా స్వతంత్రంగా జరిగినవనీ నిజంగా ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యులు శ్రీ రామకృష్ణరాజుగారి ప్రసంగంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. గత జనరల్ ఎలెక్షన్సు జరిగినప్పుడు వారు అత్యధికంగా శాసనసభకు ఎన్నికయినపుడు ముఖ్యంగా

(Sri P. Sreerumulu) [27th April, 1955

కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలనలోవున్నది. అప్పుడు ప్రజలపైన నిర్బంధంచేస్తే, భూస్వాములు, పెత్తందారులు అధికారులు చెలాయిస్తే, కాంగ్రెసుకు అధిక స్థానాలు రావలసివుంది. కాని ఆవిధంగా రాలేదని గుర్తుంచుకోవలసినదిగా కోరుతున్నాను. నిజంగా ఎన్నికలు స్వేచ్ఛగా జరిగినవి. చాల సందర్భాల్లో కమ్యూనిస్టులు దౌర్జన్యాలు చేసినా, వారి పత్రికయిన విశాలాంధ్ర భూస్వాములు పెత్తందార్లుచేసిన దౌర్జన్యాలంటు వాటిని చిత్రించింది. తరువాత విజయోన్మాదం అన్నారు. గత ఎన్నికలలో కమ్యూనిస్టులు గెలిచిన తరువాత వారి ధోరణి సభ్యుల ప్రసంగాలు విన్న అనుభవాన్నిబట్టి వారి సలహాకు నా ధన్యవాదాలు వెనుకబడిన ప్రాంతాలనుగురించి చాలామంది మాట్లాడారు. నేను ప్రభుత్వ దృష్టికి తెచ్చేది యేమిటంటే దేశాభివృద్ధికి రైతు వెన్నెముక అని అంగీకరించినప్పుడు రైతు పండించే పంటల ధరలు సక్రమంగా లేక అన్నివిధాలా రైతుల పరిస్థితి ఆందోళనకరంగా వున్నది. దీనిగురించి ఆంధ్ర ప్రభుత్వం తగినచర్య తీసుకుంటుందని ఆశిస్తున్నాను. రెండోవిషయం. పరిశ్రమల విషయంలో మా నియోజకవర్గ ప్రాంతాలను ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్చవలసినదిగా పరిశ్రమల మంత్రి గారిని కోరుతూ విరమిస్తున్నాను.

Sri Ch. Sriranganayakulu:—అధ్యక్ష మహాశయా! గవర్నరు గారి ప్రసంగం గురించి రాజేశ్వర రావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ఇందు విషయమై ముఖ్యముగా నేను చెప్పదలచుకున్న దేమిటంటే — గవర్నరుగారి ప్రసంగం రాజ్యాంగ చట్ట ప్రకారం చేయబడినదని అందరికీ తెలుసును. ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని గవర్నరు గారి ప్రసంగంలో ఉన్నంత మాత్రాన, ఎన్నికల గురించి విశేషంగా మాట్లాడి మనం కాలహరణం చేయడం తగదు. మన రాజ్యాంగ చట్టం, ముఖ్యంగా బ్రిటిషు పార్లమెంటరీ సాంప్రదాయాల్ని అనుసరించి ఏర్పడింది. తొలుత, సెషనుకు ముందు గవర్నరుగారు ప్రసంగం చేస్తారు. ఈ సందర్భములో ప్రభుత్వము, తాము అవలంభించ దలచిన కార్యక్రమం, అది అమలు పరచడానికి అనుసరించే విధానాలు ఆ ప్రసంగంలో సూత్రప్రాయంగా పొందు పరుస్తారు. వాటిని గురించి మాత్రం శాసన సభ్యులు ఈ సందర్భంలో చర్చించవలసి యుంటుంది గాని గవర్నరుగారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి అన్నంత మాత్రాన దానిని గురించి చర్చించి కాలహరణం చేయడం సత్సాంప్రదాయం కాదు.

రెండో విషయం. "My Government" అన్నదానికి శ్రీ రామకృష్ణరాజు గారు "Our Government" అని ఉండాలని సవరణ తెచ్చారు. అది సరికాదని నా అభిప్రాయం. "My Government" అని ఉండడమే సరియైనదని నా అభిప్రాయం. శాసన సభ్యులు మంత్రులు అంతా కలిసి Legislature అవుతుంది. రాజ్యాంగ చట్టం రీత్యా గవర్నరుగారు Head of the state అయివున్నారు. The Council of Ministry is appointed by him and is in office during his pleasure కనుక "My Government" అన్న మాట సరియైనది.

"ద్వితీయ పంచవర్ష ప్రణాళికను గురించి మనవి చేసే దేమిటంటే—ఈ ప్రణాళికయొక్క విజయం ప్రజల సహకారం పైన ఆధారపడియున్నది. ఈ సహకారం ఏ విధంగా లభించాలంటే—ధనరూపం గానూ, అది అవకాశం లేకపోతే, శ్రమదానం చేయడం మూలముగాను — శ్రమదానం కూడ

చేయలేని కొన్ని వెనుకబడిన ప్రాంతాలున్నాయి. వాటినిగూడా, అభివృద్ధిచేసే భాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది. శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలు ఇటువంటి వెనుకబడిన ప్రాంతాలు. ఇచ్ఛాపురంలో community project పని సరిగా జరుగలేదంటే కారణం అచ్చట శ్రమదానం కూడా చేయ డానికి అవకాశం తక్కువగా ఉన్నది. ముందుకు సాగుతూవున్న ప్రాంతాలు ఈ ప్రణాళికవల్ల ముందుకు సాగుతూ ఉంటే, వెనుకబడిన ప్రాంతాలు వెనుకకు ఉండవలసి వస్తుంది. అందుచేతను, ట్టి ప్రాంతాలకు ఒక development board ను స్థాపించి దాని ఆధ్వర్యాన్న ఈ ప్రాంతాల అభివృద్ధికి మార్గాలు చూచి చర్యలు తీసుకోవలసి యుంటుంది."

Minor, major and medum irrigation works కొరకు గవర్నరు గారి పసంగం ప్రకారం 10 కోట్ల రూపాయలు మాత్రం కేటాయించినట్లు తెలుస్తుంది. ఇది చాలా తక్కువ యని నా అభిప్రాయం.

Sri P. Gopalakrishna Reddi.—అధ్యక్ష మహాశయా రాజేశ్వరరావుగారు ప్రతి పాదించిన అభినందన తీర్మానాన్ని నేను బలపరుస్తూ వున్నాను. ఆంధ్రరాష్ట్ర అవతరణ అయిన తర్వాత ఆంధ్రలో ప్రథమ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ఐక్యసంఘటన సభ్యులకు జయము చేకూర్చిన ఆంధ్ర ప్రజానీకానికి నేను హృదయపూర్వకమైన అభినందనాలు అర్పిస్తున్నాను. నెల్లూరుజిల్లాలో వెనుకబడిన తాలూకాలకు ముఖ్యమైన ప్రాజెక్టు సోమశిలా ప్రాజెక్టు. ఇది గవర్నర్‌గారి ప్రసంగములో లేదు. నేను ప్రభుత్వ దృష్టికి యీ ప్రాజెక్టు ప్రాముఖ్యత విషయమును తీసుకరాదలచాను. సోమశిల వద్ద రిజర్వాయర్ కట్టించి యీ రిజర్వాయరు రాపూరు వెంకటగిరి towns మధ్యగాను త్రవ్వించిన సూళూరుపేట, గూడూరు, వెంకటగిరి, రాపూరు తాలూకాలలో దాదాపు 4 లక్షల ఎకరాలు సాగు అవుతూంది. ఇటువంటి వెనుకబడిన తాలూకాలను అభివృద్ధికి తెచ్చుటకు వీలువున్నదని ప్రభుత్వము వారికి నేను మనవిచేస్తున్నాను. సోమశిల ప్రాజెక్టు విషయము ఆ మూలాగ్రముగా ముఖ్యమంత్రిగారికి తెలుసును కాబట్టి, నేను వేరే ఎక్కువగా చెప్పనక్కరలేదు. ప్రభుత్వమువారు దీని విషయమై త్వరలో కృషిచేస్తారని నేను ఆశిస్తున్నాను. ఇదికాకుండా గూడూరు తాలూకాలలో మైకా industry చాల ముఖ్యమైన industry. దాదాపు 80–90 లక్షల విలువగల మైకా విదేశాలతో అమ్మకము లేకుండా నిలిచిపోయింది. కేవలము విదేశాల ఆదర అభిమానాలమీద ఆధారపడి ఉండవలసియువ్నది. కాని స్వేచ్ఛగా ఏ ధరకైన అమ్ముకోడానికి వీలులేకుండా వున్నందున mica miners న్నూ, mica experts న్నూ చాలా నష్టపడుచున్నారు. గూడూరులోనే మైకా articles తయారుచేసే కర్మాగారా లను నిర్మిస్తే త్వరలో యీ మైకా industry చాల develop అవుతుందని ఆశిస్తూ మీకు నా హృదయపూర్వకమైన నమస్కారాలు.

Sri K. Punnayya:—అధ్యక్షా గవర్నర్‌గారి ప్రసంగానికి రాజేశ్వరరావుగారి అభినందన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. గవర్నర్‌గారి ప్రసంగములో మనరాష్ట్రానికి సంబంధించిన భవిష్యత్తు కార్యక్రమము ఆదర్శప్రాయముగా చేయడము చాల సంతోషదాయకము. ఇంక కొన్ని విషయాలు చెప్ప దలచుకున్నాను. పంచవర్ష ప్రణాళిక మనముందున్నది. దానికి సంబంధించిన కార్యక్రమాలలో contribution విషయమై వుంది. 50 % ప్రజలు యివ్వాలని శ్రీకాకుళంలాంటి వెనుకబడిన జిల్లాల ప్రజలు 50 % యివ్వడము చాల కష్టముగా వుంటుంది. యీ విషయమై ప్రభుత్వము

పరిశీలనచేసి 25% contribution చేస్తే బాగుంటుంది. ప్రజల సహకారము కూడ వస్తుంది. తప్పకుండా పరిశీలన చేయాలి. వంశధార విషయమై గవర్నర్‌గారి ప్రసంగములో రావడము చాల సంతోషముగా వుంది. Minor irrigation విషయమై ప్రభుత్వము ప్రత్యేకమైన శ్రద్ధచూప నున్నందుకు చాల సంతోషము. 10 కోట్ల రూపాయలు చాలవు. ఇంక ఎక్కువ ఖర్చు పెట్టాలి. ప్రతి తాలూకాకు ఒక overseer వుండడము చాల శోచనీయము. హరిజనులకుగాను ప్రభుత్వము ఎక్కువ డబ్బు ఖర్చు చేశామంటున్నారు. అందుకు హృదయపూర్వకమైన కృతజ్ఞత తెలియజేస్తున్నాను. అయితే యీ డబ్బు సద్వినియోగము కావడములేదని చెప్పుతున్నారు. యీ డబ్బు హరిజనులకు ఉపయోగ పడేటట్టు చూడాలని కోరుతున్నాను. హరిజన హాస్టల్స్ management చాల విచిత్రముగా వుంది. యీ హాస్టల్స్‌ను గవర్నమెంటే ప్రత్యేకంగా నడపాలని కోరుతున్నాను.

Sri P. Suryanarayana.—అధ్యక్షా, శ్రీ గవర్నర్‌గారి ఉపన్యాసానికి నేను అభివంద నాలు తెలుపుతున్నాను. 1950 సంవత్సరములో విశాఖనుంచి శ్రీకాకుళం జిల్లాను వేరుపరచి వున్నారు. 1951 సంవత్సరములో జిల్లా కలెక్టర్ ఆఫీసు శ్రీకాకుళంలోని sub-collector office లో తెచ్చిపెట్టారు. దీనితోబాటు జిల్లా ఆఫీసులు కూడ వచ్చివున్నవి. వాటికి నేటివరకు ప్రభుత్వ భవనాలు కట్టించలేదు. శ్రీకాకుళం జిల్లా అని పేరేగాని జిల్లాకోర్టు వైజాగ్ పట్టణములోనే వుంది. పోలీసు సూపరింటెండెంటు ఆఫీసు విజయనగరములో వున్నది. T. D. C. Office విశాఖపట్టములో వున్నది. కాని నేటివరకు వానిని గురించిన చర్యలు గవర్నమెంటు ఏమి తీసికొనలేదు.

శ్రీకాకుళంలోని గవర్నమెంటు గరల్స్ హైస్కూలు మూడు ఇండ్లలో వున్నది. టీచర్సుకు, విద్యార్థినులకు చాలా ఇబ్బందిగా వున్నది. ఈ విషయం ఇంతవరకు ప్రభుత్వం గమనించనేలేదు. బందరు, కాకినాడ రేవులు అభివృద్ధిచేసే విషయం గవర్నరుగారి ఉపన్యాసంలో వున్నది. కళింగపట్నం కూడా చాలా పురాతనమైన రేవుపట్నం. ఆ రేవును కూడా బాగుచేయించాలని కోరుతున్నాను. శ్రీకాకుళంలో లక్ష 50 వేల రూపాయల మొత్తాన్ని కాలేజీ నిమిత్తం పౌరులు ఇచ్చివున్నారు. హాస్టలుగాని కాలేజీ భవనంగాని ఇంతవరకు కట్టించలేదు. ఈ కాలేజీకి ఈ సంవత్సరంనుంచి Mathematics, Science, Chemistry నేర్పించే ప్రయత్నం చేయాలని ప్రార్థిస్తున్నాను. శ్రీకాకుళం తాలూకాలో గోగునార వగైరా పంటలు పండుచున్నవి. వీటికి ధరలు తగ్గినవి. రైతులు ఆందోళన పడుతున్నారు. వీటి ధరలు ఒకేరీతిగా వుండేట్లా చేయాలని కోరుతున్నాను.

Sri T. Lakshminarayana Reddi:—గవర్నరుగారిని అభినందిస్తూ శ్రీ రాజేశ్వర రావుగారు తెచ్చిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. కొంతమంది గవర్నరుగారి ప్రసంగమునకు అభి వందనలు తెలుపలేనందుకు విచారిస్తున్నాను. కొంతమంది సభ్యులు ఎన్నికలు న్యాయంగా జరుగలేదని, అసలు ప్రజాస్వామిక పద్ధతుల్లోనే జరుగలేదని విమర్శలు చేశారు. కొన్ని ఎన్నికలు స్వేచ్ఛగాను న్యాయం గాను జరిగాయి. ఎన్నికలలో లభించిన స్వేచ్ఛను కొన్ని రాజకీయపక్షాలవారు గడ్డివాములు తగలవేయుట మొదలైన పనులకు ఉపయోగిస్తున్నారు. ఇటువంటి స్వేచ్ఛను administration వారు అరికట్టా లని మనవిచేస్తున్నాము. మరొక విషయం ధరల స్థిరీకరణ గురించి ప్రభుత్వంవారు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలని కోరుచున్నాను. ఎందుచేతనంటే మనదేశంలో ప్రధానమైన వృత్తి వ్యవసాయం; వ్యవ సాయదారులు పండించే పంటల ధరలకు స్థిరీకరణ లేకపోతే రైతులకు చాలా ఇబ్బందిగా వుంటుంది.

27th April, 1955] (Sri T Lakshminarayana Reddi)

ఈ విషయంలో ఎక్కువ శ్రద్ధవహించాలని మనవిచేస్తున్నాను కేంద్ర ప్రభుత్వంవారు ధరల స్థిరీకరణ కమిటీ నొకదానిని శ్రీ V T. కృష్ణమాచారిగారి ఆధ్వర్యాన వేశారు. వారి రిపోర్టులో విపరీతంగా ధరలు పడిపోయే సమయంలో మార్కెటులోనికి వచ్చే సరుకును ప్రభుత్వంవారే కొంటే ధరలు విపరీతంగా పడిపోకుండా అరికట్టవచ్చునని సలహా ఇచ్చారు. ఈ సలహాను పాటించవలసిందిగా ఆంధ్ర ప్రభుత్వంవారికి మనవిచేసుకుంటున్నాను. రు. 10 ల శిస్తుమాఫీ పెద్ద చిక్కుగా ఏర్పడింది. As a student of economics నేను ఇప్పుడే దీనిని అమలుచేయాలని అడగడంలేదు. వీలైనంత త్వరలో అమలుచేయాలని కోరుచున్నాను. ఈనాముల విషయం, land reforms విషయం మనం తొందరలో ఆలోచించవలసియున్నది. కాంగ్రెసువారు కూడా ఆవడికాంగ్రెసు సోషలిజం పద్ధతిలో సమాజ నిర్మాణానికి ఒప్పుకున్నారు కాబట్టి మేము ప్రతిపక్షంలో వున్నవాళ్ళు ఒకే line లో వున్నాం అని చెప్పవలసియున్నది. ఈనాములు బిల్లు land reforms ఆలస్యం అయితే కౌలుదారీ బిల్లు నొకదానిని అమలుచేయాలని కోరుతున్నాను. Thank you.

Sri T. Papa Rao:—అధ్యక్ష మహాశయా, ఈ సమావేశం చాలా ముఖ్యమైనది. రెండవ పంచవర్ష ప్రణాళిక తయారయ్యే రోజుల్లో క్రొత్తగా ఎన్నుకోబడిన శాసనసభ్యులకు క్రొత్త రాష్ట్రాన్ని అభివృద్ధిపరచుకునే గౌరవం దక్కినందుకు అభినందిస్తున్నాను. అయితే గవర్నరుగారి ఉపన్యాసంలోని పాలసీని శ్రీ రామకృష్ణమరాజుగారు నిర్మాణాత్మకంగా సూచనలు ఇచ్చినందులకు వారిని అభినందిస్తున్నాను. కాని వంశధార రిజర్వాయరు గురించి నందికొండవలె త్వరలోనే పని ప్రారంభిస్తున్నాం అని చెప్పక ఒరిస్సా ప్రభుత్వంతో correspondence నడిపిస్తున్నాం అని చెప్పుతున్నారు. ఇది శోచనీయమైన విషయం. గత 50 సంవత్సరాలనుంచి వంశధార problem నడుస్తూనే వున్నది. శ్రీకాకుళంవంటి వెనుకబడిన జిల్లాలో 3½ లక్షల ఎకరాలకు నీరు లభించే స్కీమును ఆలస్యం చేయడం చాలా శోచనీయమైన విషయం. బడ్జెటు సమావేశం నాటికైనా వంశధారకు ఒక ముఖ్యస్థానం ఇచ్చి అమలుచేస్తారని ఆశిస్తున్నాను. తరువాత రైల్వే లైనుల గురించి కాకినాడ విషయం మరికొన్ని గవర్నరుగారి address లో చెప్పారు. పార్వతీపురం, కళింగపట్నం, వంశధార స్థలానికి రైల్వేలైను వేస్తే సామానులు నడపడానికి ఎంతో ఉపయోగిస్తుంది. అందుచేత ప్రభుత్వంవారు సాధ్యమైనంత త్వరలో ఈ రైల్వేలైను వేయిస్తారని ఆశిస్తున్నాను. రైతులు పండించే పంటకు ధరలు పడిపోవడంవల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ధరల విషయంలో ఒక నిర్ణయం చేస్తారని ఆశిస్తున్నాను. జమీందారీ ఏరియాల్లో ఇదివరకు జమీందారులు కొన్ని పనులు చేసేవారు. గవర్నమెంటు వచ్చిన తరువాత రైతులకు ఏమాత్రం సంతోషంలేకుండా వున్నది. జమీందారులు ఇదివరకువలె ఏ పనిచేయడంలేదు. గవర్నమెంటులో అడిగితే Food Production శాఖవారిని అడగమంటారు. Food Production వారి నడిగితే రెవిన్యూవారిని అడగమంటారు. చివరకు ఎవరూ ఏ పనిచేయకపోవడంవల్ల ప్రజలు బాధపడుదున్నారు. పాత జమీందారులే నయం అనుకుంటున్నారు. కాబట్టి ప్రభుత్వం జమీందారీ ఏరియాలను గురించి తగిన శ్రద్ధతీసుకోవాలి.

కుటీరపరిశ్రమల విషయంలో, శ్రీకాకుళంలో అతి ముఖ్యమైనటువంటి ఖాదీ పరిశ్రమ ఉన్నది. అయితే, గవర్నరుగారి ప్రసంగములో దీని విషయమై సూచించకపోవడం శోచనీయం. తరువాత

co-operative societies గురించిగూడా గవర్నరుగారు సూచించారు. అయితే ఎస్టేటు గ్రామాలలోగాని ఇనాందారీ గ్రామాలలోగాని రైతులకు ఈ సహకారపద్ధతి ఏమాత్రము సహకరించలేదు. కనుక వచ్చే బడ్జెటులో అయినాసరే, ఇనాందారీ గ్రామాలలో, రైతులకు సరియైన సహకారము ఉండేటట్లు co-operative societies ను ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను.

*Sri S. Brahmayya.—మాననీయ అధ్యక్షా, గౌరవనీయులైన గవర్నరుగారి అభిభాషణపై హర్షామోదాలను ప్రకటిస్తూ మాకందరికి అందజేయబడిన ఈ అభినందన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరస్తున్నాను. గవర్నరుగారు కేవలం స్వాభిప్రాయాలు స్వవిషయాలనే మనస్సులో ఉంచుకొని ఈ ప్రసంగపథకాన్ని తయారుచేయలేదని నాఉద్దేశ్యము "సర్వేజనా స్సుఖినోభవన్తు" అను ఆర్యోక్తి ననుసరించి భారత ప్రధాని పండిత నెహ్రూ నేతృత్వమున అఖిలభారత కాంగ్రెస్ సంస్థద్వారా శ్రేయోరాజ్యస్థాపన సమతా రాజ్యస్థాపనకై అవిరళ కృషి జరుగుచున్న విషయాన్ని పురస్కరించుకొని, ఆంధ్రరాష్ట్రావతరణాది పూజ్యులైన ప్రకాశంగారి నాయకత్వమున ఏర్పడిన మంత్రిమండలి వారి సూచనలను దృష్టిలో ఉంచుకొని గవర్నరుగారు ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికై ఈ పథకాల నన్నిటిని తయారుచేసి తమ ప్రసంగముతో తెలియజేశారని అనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదని నాఉద్దేశ్యము. అయితే అభినందనలకు అలవడని కమ్యూనిస్టు సోదరులు ఆక్రోశాన్ని వెలిబుచ్చడమే కాకుండా, విమర్శలతో విసురులు విసరేశారు. వారికి మీద్వారా ఒక మనవిచేస్తున్నాను. తొలిపలుకులలో కమ్యూనిస్టు నాయకుడైన సుందరయ్యగారు, ప్రజానీకానికి మేలుచేకూర్చే విషయాలతో ఏకీభవిస్తామనీ అన్నారు. కాని ఇప్పుడు వారు కేవలం పాక్షికంగా విమర్శలుచేశారు. వారు ముందుచెప్పిన ఉద్దేశ్యమే దృష్టిలో ఉంచుకొని, గవర్నరుగారి ప్రసంగాన్ని తిరిగి పఠనంచేసి, వారి సవరణలన్నీ ఉపసంహరించుకొంటే మంచిదని నా అభిప్రాయము. వారు కేవలం సహాయనిరాకరణానికే పూనుకోకుండా మంచి పనులకు సహాయపడుతూ ఉండడం అవసరమని వారికి మీద్వారా తెలియజేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగములో ఎన్నికల నిర్వహణ, ప్రథమ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రదేశానికి అందజేసిన విషయాలన్నీ జేరిఉన్నవి. కమ్యూనిటీ ప్రాజెక్టులు, Development Blocks, National Extension Service Blocks నందికొండ, వంశధార, తుంగభద్ర ఎగువకాలువ తదుపరి medium and minor irrigation schemes, భూసంస్కరణ విధానము, ఓడరేవుల పునర్నిర్మాణము, విద్యుచ్ఛక్తి సరఫరా, రోడ్లునిర్మాణం, కొన్ని జిల్లాలలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలనిర్ణయం, తరువాత State Employees Insurance Act, పారిశ్రామికపు మిల్లులు, చేనేత, హరిజనులు ఇతర వెనుకబడిన జాతుల అభివృద్ధికి సంబంధించిన విషయాలు, విద్య, సహకారము మంచినీటి వసతులు మొదలగు విషయాలన్నీకూడ అందులో పేర్కొన్నారు. ఇన్నివిషయాలు అందులో ఉండగా, కమ్యూనిస్టు సోదరులకు ప్రభుత్వమును అభినందించడానికి ఎందుకు మనసురాలేదో నాకు అర్థంకాలేదు. పోతే, విద్యావిషయాన్నిగురించి ఒక విషయము చెప్పదలచుకొన్నాను. నేడు మన ఆంధ్రదేశంలో నిర్బంధ ప్రాథమిక విద్యావిధానం అమలులో ఉన్నప్పటికికూడ నూటికి 15 గురు కంటె ఎక్కువమంది చదువుకొన్నవారులేరు. రెండుకోట్ల, మూడులక్షల జనాభాలో 30,14,000 మంది మాత్రమే అక్షరజ్ఞానము కలవారు ఉన్నారని మీద్వారా ప్రభుత్వానికి నేను మనవి చేస్తున్నాను. మలబారు ప్రాంతములో 42 లక్షల జనాభా ఉండగా, అందులో 28 లక్షల మంది చదువుకొన్నవారున్నారు. అనగా నూటికి 63 గురు అక్షరాస్యులు అన్నమాట.

27th April, 1955] (Sri S. Brahmayya)

అటువంటి ప్రాంతము మనప్రక్కనే ఉండగా, ఆంధ్రదేశంలో నూటికి 15 మందిమాత్రమే చదువుకొన్నటువంటివారు ఉన్నారనే విషయం చాలా శోచనీయం. ఈ విషయాన్ని విద్యామంత్రి అనగా ముఖ్యమంత్రిగారు దృష్టిలో ఉంచుకోవలసిందిగా వారికి నేను మీద్వారా మనవిచేస్తున్నాను. పోతే, ఈ విద్యావిధానములోకూడ గత 10 సంవత్సరములుగా, ఎన్నోమార్పులు వస్తున్నాయి. ఎన్నో G.O. లు సృష్టింపబడుతున్నాయి. ముఖ్యంగా ఉన్నతవిద్య (Secondary Education) లో ఎన్నెన్ని మార్పులు వస్తున్నాయో గమనించవలెను. మన రాజ్యాంగచట్టము ఏర్పడి, ఇప్పటికి ఆరు సంవత్సరములైనది. రాజ్యాంగచట్టంలోని 343 వ సూత్రములో భారతదేశంయొక్క రాజ్యభాష హిందీ కాబోతున్నదని ఉన్నది. ఇది కేంద్రప్రభుత్వముయొక్క ఆమోదం పొందడంకూడ జరిగింది. 1963 సంవత్సరంనుంచి హిందీ రాజ్యభాషగా పరిగణింపబడుతుంది. అటువంటప్పుడు, ఆంధ్రప్రభుత్వము హిందీగురించిఎంతశ్రద్ధ తీసుకొంటున్నదో కూడ ఆలోచించవలసి యున్నది. నిన్న ఒక G.O పాస్ అయితే, ఈవేళ ఇంకొకటి రేపు మరొక G.O. ఈ విధంగా విధానాలు మారిపోతున్నాయి. హిందీని గురించి స్కూళ్లలో ఏమిజరుగుతున్నది ఇదమిద్ధంగా తెలియడంలేదనే విషయాన్ని విద్యామంత్రిగారైన ముఖ్యమంత్రిగారికి మీద్వారా మనవిచేస్తున్నాను. తరువాత అల్పసంఖ్యాకులైన మహమ్మదీయులకు స్కూళ్లలో ఉరుదు నేర్చుకొనే సౌకర్యములేకుండా ఉన్నది. కొన్ని స్కూళ్లలో ఉరుదు తరగతులు మూసివేయబడినవి. ఇది చాలా అన్యాయం. రాజ్యాంగచట్టరీత్యా అల్పసంఖ్యాకులకు సంరక్షించవలసిన బాధ్యత మనపై ఉన్నది. కనుక మహమ్మదీయులకుగాను స్కూళ్లలో ఉరుదు తరగతులు తప్పని సరిగా ఉంచవలెనని మనవిచేస్తున్నాను.

ఇక దేవాలయాల పునర్నిర్మాణ విషయ మొకటి ఉన్నది. ఈ మధ్యన నేను చాలావరకు Religions Endowments Commissioner తో పర్యటన చేయడం జరిగింది. అనేక దేవాలయాలు శిథిలావస్థలో వున్నాయి. వాటిని గురించి చర్య తీసుకొని, ఆ దేవాలయాలలో దైవభాష అయినటువంటి సంస్కృతానికి స్థానము ఇచ్చి అనగా దేవాలయములయొక్క డబ్బుతో సంస్కృత పాఠశాలలను స్థాపించి సంస్కృత భాషను అమరభాషగా చేయవలసిందిగా వారికి మనవి చేస్తున్నాను.

తరువాత మనకు భిక్షుకుల సమస్యకూడ ఉన్నది. ఇది మన దేశానికి చాలా అరిష్టమైనటువంటిది.

"మాంగన మరణ సమాన్ హై
మత్ మాంగో కోయీ భీఖ్
మాంగనసే మరనాభలా
యహ్ సద్గురుకా సేఖ్" ॥

అని హిందీలో చెప్పబడింది. అంటే యాచన అనేది మృత్యువుతో సమానమైంది. ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యంగా ఈ భిక్షుక సమస్య పెద్దదిగా ఉన్నది. కనుక ఈ సమస్యను సంస్కరించుటకు, ముఖ్యంగా పట్టణాలలో భిక్షుక ఆలయాలను స్థాపించ వలసిందిగా మనవి చేస్తున్నాను.

వ్యాయామ కళాశాలను గురించి కూడ నేను చెప్పదలచుకొన్నాను. ఆరోగ్య విషయం గురించి వైద్య సౌకర్యాలగురించి ఆస్పత్రులు నిర్మించాలని, మందులు లేవని, మాకులు లేవని తగినటువంటి

equipment లేదని ఈ విధంగా సభ్యులు చెప్పతూ వచ్చారు; కాని "శరీర మాధ్యంకలు ధర్మ సాధనం" అను ఆర్యోక్తిని దృష్టిలో ఉంచుకొని ఆ విధంగా ప్రవర్తించినట్లయితే ఆరోగ్యం బాగు పడుతుంది. గోపాలకృష్ణయ్యగారు వారికి వచ్చేటటువంటి జీతభత్యాలలోకూడ తగ్గించుకొని, ఈ పది రూపాయల పన్నును తీసివేయాలని చెప్పారు. వారు చెప్పింది అంగీకరించినా, ముఖ్యంగా ఆరోగ్య వంతంగా జీవించగలుగుటకు కావలసినటువంటి విషయాలు మనస్సులో ఉంచుకొని శరీర ధారుఢ్యంతో నలుగురికి సరియైన సమాధానం చెప్పేటటువంటి శక్తిపరుడుగా ఉండవలెననే ఉద్దేశ్యంతో ఈ వ్యాయామ కళాశాలను అభివృద్ధిచేయవలెనని మనవి చేస్తున్నాను.

Sri T. Jiyyar Das:—మాననీయ, శాసన సభాధ్యక్షా! గౌరవనీయులైన గవర్నరు గారి ప్రసంగంలోని ప్రత్యంశము ప్రశంసా పాత్రమే. అందులకు వా రభివందనీయులు. దానిలో కొన్ని లుప్త భాగములున్నవి. వాటిని గురించిమాత్రము ప్రతికక్షీయులు పదేపదే పృచ్ఛ చేస్తున్నారు. దానిలో ముఖ్యంగా ప్రజారోగ్యాన్ని గురించి ప్రశంసించలేదు. అయితే ప్రజా రోగ్యము మీద యీ ఆంధ్ర ప్రభుత్వానికి అలసత్వమున్నదని వారు భావించరాదు. ప్రజారోగ్యము విషయములో ప్రకాశంగారి మంత్రివర్గ మున్నప్పుడు ఆయుర్వేద వైద్యమును గురించి ఒక క్రమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక గూడా దాదాపు పూర్తిగానే అచ్చు అయింది. అయితే ఈ వుపన్యాసములో దాని విషయము చెప్పబడక పోయినను యీ ప్రభుత్వానికి ఆయుర్వేద వైద్యము మీద దురభిప్రాయ మున్నదని ప్రతి కక్షీయులు ఎంచరాదు. ఆయితే ఇందులో ఒక లోపము జరిగింది. ఆయుర్వేదాన్ని మాత్రం మన ఆంధ్ర ప్రభుత్వం మన ప్రదేశానికి తీసుకొని రాకుండా పరాయి ప్రభు త్వంవారి చేతులలో వదిలివచ్చారు. సరే, ఆపద్ధర్మం క్రిందనైనా, ఈ సంవత్సరం ఆ నివేదిక కొరకు వేచియుండకుండా మన ప్రభుత్వమువారు వెంటనే Andhra Medical Council కు ఏ ప్రతిపత్తిలో ఇప్పుడు ఎన్నిక హక్కులిచ్చారో, అదే ప్రతిపత్తిలో Central Board of Indian Medicine కూడా ఎన్నిక పద్ధతిమీద ఏర్పాటు చేయుటకు ఆంధ్ర ప్రభుత్వమువారు ఆలోచిస్తారని నేను ఆశిస్తున్నాను. అంతేకాదు. మన రాష్ట్రంలో గుంటూరులో మనకు రెండవ Medical కళాశాల వున్నది. అది వున్నచోటనే వున్న Rama Mohan Ayurveda Medical కళా శాలతో ఆపద్ధర్మ క్రియ యీ సంవత్సరం జూన్ మాసం నుంచి G. C I. M Course ను ఏర్పాటుచేసి ఆయుర్వేదానికి ప్రోత్సాహమీయాలని మీ ద్వారా ఆంధ్ర ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. సందర్భములో ఎన్నికలు స్వేచ్ఛగాను, న్యాయంగాను జరుగలేదని ప్రతి కక్షీయులు ఆరోపించారు. అవి ధర్మంగా జరిగినవని చెప్పటానికి నేను, ఇక్కడ కూర్చొనివున్న ఆంధ్రకేసరిగారున్నూ, సజీవంగా వుండడమే మీకు తార్కాణము. మా నియోజక వర్గములో ప్రతి కక్షీయులైన కమ్యూనిస్టువారు ఎన్ని కలలో ఓట్లనుగురించి వారు ఎప్పుడూగూడ canvas చేయలేదు. వారు చేసిన వన్నాగాలన్నీ అభ్యర్థుల ప్రాణాపహరణమునకే చేసినారు. ఆటువంటి వన్నాగాలు ప్రహ్లాదుని చరిత్రలో వున్న జాబితాకు అనుబంధము చేసిన మీకు తేటతెల్లమగును.

తరువాత గవర్నరుగారి వుపన్యాసములోని 2, 8, 9 పుటలందు అస్పృశ్యతా నివారణను గురించి గవర్నరుగారు చాలా స్పష్టంగా వివేదించారు. అందుకు వారిని నేను ప్రత్యేకంగా అభివం

దిస్తున్నాను. అయితే మన అదృష్టం కొద్దీ దేశానికంతా వసుధైక గురుకులం అయిన విశ్వభారతిలో గురుదేవుని పాదములవద్ద విద్య నభ్యసించిన మన గోపాల రెడ్డిగారు ముఖ్యమంత్రి కావడము గూడా చాలా గొప్ప విషయము. ఈ అస్పృశ్యత గురుకులం ద్వారా పోవాలిగాని, హరిజన హాస్టల్సు వలన పోదు. నేను వాటిని ''హోటళ్ళు'' అనే అంటాను; హాస్టల్సు అని పిలవడము నాకు ఇష్టం లేదు. కాబట్టి వాటిని రద్దుచేసి, మచ్చుకైనా ఒక గురుకులం స్థాపించి విద్యాదానం చేయించమని ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ఇంతే కాకుండా, దాని ద్వారా తప్ప యీ అస్పృశ్యతా నివారణోద్యమం కొనసాగదని నేను మనవి చేస్తున్నాను. ఆర్థికంగా హరిజనుల నందరిని అభివృద్ధి పరచాలంటే రెండే సూత్రాలున్నవి. అనుశృతంగా ఆనుపూర్వికంగా వస్తున్నటువంటి ప్రధాన వృత్తులైన చేనేత. చర్మకా రకము అనేవి రెండు ఉన్నవి. ఈ రెండు వృత్తులను మళ్ళీ మాకు పునఃప్రదానం చేస్తే చాలు ఇవి చేస్తే ఆర్థికంగా మేము బాగుపడతామని నేను మనవి చేస్తున్నాను. చర్మకారక వస్తువుల దిగుమతులవల్ల ఏటేట ఇతర దేశాలకు 25 కోట్ల రూపాయలు పోతున్నవి. చర్మకారకవృత్తి యితర దేశాలనుండి డబ్బు తీసుకొని వచ్చే వస్తువుల స్థానాలలో నాల్గవస్థానం occupy చేస్తున్న ప్రధాన వృత్తి అని మనవి చేస్తున్నాను. నా నియోజక వర్గములో చీమకుర్తి అనే గ్రామంఉన్నది. ఈ చర్మకారకమునకు కావలసిన పరికరములు, ఓషధులు ఆ ప్రాంతమునందు దొరకుతాయి. ఆ ప్రదేశములో ఈ చర్మకారక వృత్తిని స్థాపించేటట్టు చేయవచ్చునని నేను మనవి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగములో ఓడరేవులను గురించి ప్రస్తావించారు. కాకినాడ, మచిలీపట్నం రేవులను గురించి కూడా చెప్పారు. ఈ మధ్య మా గుంటూరు జిల్లాలోని కొత్తపట్నంనుంచి యిప్పుడు రాజధానిగావున్న కర్నూలుకు రైలుమార్గము వేయాలని కేంద్ర ప్రభుత్వంవారు ఆలోచన చేస్తున్నారు. అందువల్ల చరిత్ర ప్రసిద్ధమైన కొత్త పట్టణపు రేవును గూడా అభివృద్ధిపరచడానికి మార్గాన్వేషణ చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తరువాత రహదార్లను గురించి గవర్నరుగారు ప్రస్తావించారు. ఇందు విషయములో నేనొక ముఖ్యమైన సంగతి చెప్పదలచాను. 1933 వ సంవత్సరములో పూజ్య బాపుజీ మన ఆంధ్ర దేశములో సంచారం చేసేటప్పుడు రెండు మైళ్ళు మాత్రము పాదాచారి అయ్యాడు. ఆ రెండు మైళ్ళ ప్రదేశానికి చుట్టుప్రక్కల గల గ్రామాలలో రస్తాలు వేయడంచేత స్వర్గధామా అయ్యాయి. దీనికి కారణభూతులైన, గౌరవనీయులైన చంద్రమౌళిగారి పుణ్యమో అంటూ అవి స్వర్గధామాలయ్యాయి. అయితే యీ రెండుమైళ్ళ రోడ్డు—అభాగ్య చ్ఛత్ర సంపన్నే। మయినా యాంతి ఖిందవః ॥

1933 నుంచి యీ నాటివరకూ గూడా అట్లాగే వుంది. ఈ రెండుమైళ్ళు మాత్రము పూజ్యబాపూజీచేత త్రొక్కబడింది గనుక ఈ రెండుమైళ్ళు గూడ బాగుపడేటట్లు చేయడానికి ఏదైనా మార్గమును అన్వేషిస్తారేమోనని అధ్యక్షుల ద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

*Sri Sheik Mowla Saheb:—అధ్యక్షా, శ్రీ గవర్నరుగారు ఆంధ్రరాష్ట్రానికి చేసిన సేవనుగురించిన్నీ, వారు ఇచ్చిన ఉపన్యాసమును గురించిన్నీ రాజేశ్వరరావుగారు ప్రతిపాదించిన తీర్మానమును బలపరుస్తూ నేను హృదయపూర్వకంగా నా అభివందనములను సమర్పించుచున్నాను.

(Sri Sheik Mowla Saheb) [27th April, 1955

ముఖ్యంగా నందికొండ ప్రాజెక్టు కాల్వ ప్రవహించి నీటిపారుదల అయ్యే దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కందుకూరు తాలూకాల, ప్రజలకున్న లోటులను ప్రభుత్వమువారు తీర్చెదరని ఆశించుచున్నాను. మరియు పంచవర్ష ప్రణాళికలో నుదహరించిన సూత్రాలనుబట్టి చూస్తే షెడ్యూల్డ్ జాతులకే ఎక్కువ ప్రాధాన్యత యిస్తున్నట్లుగా తెలుస్తున్నది. అదేమాదిరిగా అన్నిజాతుల లోని బీదవారికి యితర అన్ని schedule తరగతులవారికి, అంటే కుమ్మరి, చాకలి, మంగలి, ముస్లిం, క్రిష్టియన్ మొదలగు బీదప్రజలకు గూడా ఈ సూత్రాలను అన్వయింపజేయాలని వేడుచున్నాను.

Socialism పద్ధతిని ప్రభుత్వంవారు దేశములో ఆచరణలోనికి తీసుకొనిరాబోతున్నారు. అయితే ముఖ్యంగా దీనికి ఉదహరణగా, ప్రభుత్వములోవున్న సిబ్బందిలో ముందు అమలుజరుపుతారని నేను భావిస్తున్నాను. ఈనాడు ప్రభుత్వ సిబ్బందిలోవున్న చిన్నచిన్న నౌకరులు చాలా కష్టాలపాలవుతున్నారు కాబట్టి ప్రభుత్వ సిబ్బందిలోవున్న వెట్టి తలమారి మొదలు జమాను పనిచేసేవారివరకు 60 రూపాయల జీతముకు తక్కువ వుండకూడదనిన్నీ, 100 రూపాయలకు తక్కువ జీతము గుమాస్తాలకు వుండ కూడదనిన్నీ, నా అభిప్రాయము. ఈ అదనపు జీతము ప్రభుత్వ సిబ్బందిలోవున్న 800 రూపాయల పైబడిన వుద్యోగస్థుల జీతములలోనుంచి 100 కి 25% వంతున మినహాయించి వీరికి సరిపెట్టుదురని కోరుతున్నాను. ఈ విధంగా చేస్తే, socialism పద్ధతికి అనుగుణంగానూ పునాదిగాను వుంటుందని నేను భావిస్తున్నాను.

మరియు ఎస్టేటు గ్రామాలవిషయములో ప్రభుత్వమువారు స్వాధీనము చేసుకొన్న తరువాత అక్కడి పేదరైతులు అడవుల విషయములో చాలా కష్టాలపాలవుతున్నారు. ఈ ఎస్టేటు గ్రామాలలో వున్న రైతులు, జమీందారీల రద్దుకు పూర్వము ఎట్టి సౌకర్యాలు అనుభవిస్తున్నారో ఆ సౌకర్యాలకు భంగముకాకుండా reserve forests నిర్మించుదురని ప్రభుత్వమువారిని కోరుచున్నాను. ఈ విధంగా చేసేటప్పుడు ప్రతిచోటను 500 జనాభాగల గ్రామానికి చుట్టు ఒక మైలు వైశాల్యముగల ఒక unreserve forest ను ఏర్పాటు చేస్తూ 500 జనాభాకు మించిన గ్రామాలకు చుట్టూ రెండుమైళ్ల వైశాల్యముగల unreserve forest ను వదిలిపెట్టమని కోరుతున్నాను. తరువాత ఈ forests లో గైడ్‌లైన్స్‌ను గూడా ఏర్పాటుచేసి, గ్రామములలోని వారు forest నుంచి కావలసిన వస్తువులు తెచ్చుకొనే సౌకర్యము కలుగజేయవలెనని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

మనకు స్వాతంత్ర్యము వచ్చిన కొద్దిరోజులకే దేశములోవున్న ముస్లింలకు అనేక కష్టాలు కలిగినవి. కష్టాలకు కారణములు ముస్లింలలోవుండే లోపాలనే అనుకుంటున్నాను. అలాంటి కష్టాలు వచ్చినప్పటికిన్నీ, రాష్ట్రకాంగ్రెసుఅధ్యక్షులు ఎలెక్షను ప్రచారములో చెప్పిన మాటలనుబట్టి వారికి ధైర్యము వచ్చి గోషాలోవుండే స్త్రీలుగూడా ఎలెక్షనులో poling stations కు వచ్చి ఓటుచేసేటప్పుడు కాంగ్రెసునే బలపరుస్తూ ఓటుచేశారు. ఇంకను ముస్లిం ఆడవారికి భీతిపొయ్యేటట్లు మన ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు యీ కర్నూలు టౌనులో గత రెండవ తేదీనగూడా ఒక బహిరంగ సభలో ముస్లింలకు ఏవిధమైన అన్యాయము జరుగదు, వారందరు ప్రశాంతముగా జీవించవచ్చునని అందరికి న్యాయము జరుగుతుందని హామీయిచ్చారు. నా రావిధంగా హామీయిస్తూ మాట్లాడి నందులకు, దేశంలోని అన్ని జాతులవారుగూడ ప్రశాంతంగా జీవించవచ్చునని ధైర్యము వచ్చినది.

27th April, 1955] (Sri Sheik Mowla Saheb)

ముఖ్యమంత్రిగారు యీ విధంగా హామీయిచ్చినందులకు వారికి నా హృదయపూర్వకమైన వందనములు అర్పిస్తూ, అధ్యక్షులవారు నేను మాట్లాడటానికి అవకాశమిచ్చినందులకు నేను వారికిగూడ వందనముల నర్పిస్తూ, విరమిస్తున్నాను.

Mr. Speaker:—The House will now rise and meet again at 2-30 p.m.

## AFTER LUNCH—2-30 p.m.

*Sri P Basi Reddi:—అధ్యక్షా, నేను శ్రీ రాజేశ్వరరావుగారు ప్రతిపాదించిన తీర్మానాన్ని బలపరుస్తూ ఒకటి రెండు విషయాలపైన కొన్ని సూచనలు ప్రభుత్వానికి చేయదలచుకొన్నాను. గవర్నరుగారి ప్రసంగంలో 10 రూపాయల శిస్తు గురించి, గత ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రస్తుతం అమలులో పెట్టబోమని యీ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియజేసినారు. కాని ఆ నిర్ణయాన్ని ఎప్పటికైనా అమలులోపెట్టే అవకాశాలున్నాయా అని సందేహం ఏర్పడుతున్నది. నందికొండ ప్రాజెక్టు నిర్మించే సందర్భంలో మామూలు land revenue మేము వసూలు చేయగలమని ప్రభుత్వంవారు ఒక షరతు ఒప్పుకున్నారు. ఆ షరతు అమలులో వున్నంతకాలం గత ప్రభుత్వ నిర్ణయాన్ని అమలుపరచడానికి వీలుండదని నా అభిప్రాయం. గత ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని అమలులో పెట్టడానికి అనేక చిక్కులు వున్నాయి. ఈ చిక్కులన్నీ యీ పరిస్థితులన్నీ సమగ్రంగా ఆలోచించి సబబైన నిర్ణయాన్ని చేసేదానికి యీ ప్రభుత్వానికి తగినంత వ్యవధిలేదు. కాబట్టే గవర్నరు ప్రసంగంలో కనపరచిన యీ ప్రభుత్వ తీర్మానం తాత్కాలిక స్వభావము కలదిగానే వున్నది. అక్కడ వుపయోగించిన భాషనుబట్టి యీ నిర్ణయం ఎప్పుడో ఒకసారి అమలులో పెడతాం అనే భావన వస్తున్నప్పటికీ అటువంటి నిర్ణయాన్ని ప్రభుత్వం చేసినట్లు సందర్భాలనుబట్టి చూస్తే కనపడడంలేదు. ఈ పరిస్థితులు యిట్లా వుండగా బీదప్రజల ఇబ్బందుల దృష్ట్యా గత ప్రభుత్వం యీ నిర్ణయంచేసి వారికి ఏదో ఆశను కల్పించింది. ఈ నిర్ణయం ఎన్నికలకు ముందు చేసిన నిర్ణయం కూడా. అది యీ ప్రభుత్వంవారు దృష్టిలో పెట్టుకుని కడసారిగా దీని పైన నిర్ణయం చేసినప్పుడు ఆలోచించుకోవలసిందని నా మనవి. ఈ నిర్ణయం ఎన్నికల ముందు చేయబడింది, ఆ నిర్ణయ ఫలితాన్ని మనం కొంతవరకు అనుభవించినాం కాబట్టి దానిని సులభంగా త్రోసివేయుట అంత వాంఛనీయమైన విషయం కాదని నేను మనవిచేస్తున్నాను. అదేవిధంగా మరొక నిర్ణయాన్ని గత ప్రభుత్వం చేసింది. అది ఏటికాలువల క్రింద ఊటకాలువల క్రింద సాగయ్యే భూములకు నీటిపన్నులు తీసివేయడానికి చేసిన నిర్ణయం. ఎన్నికల ముందు పోయిన సంవత్సరం మార్చినెలలో యీ నిర్ణయాన్ని ప్రభుత్వం చేసింది. అయినప్పటికీ యీ సంవత్సరం కూడా యథాప్రకారంగా పన్నులు వసూలు చేస్తున్నారు. ఈ నిర్ణయం అమలును గురించి గవర్నరు ప్రసంగంలోగాని మరి ఏవిధంగాగాని ప్రభుత్వంవారు యింతవరకు ప్రజలకు తెలియ జేసి వుండలేదు. యీ విషయంపై ప్రభుత్వంవారు సందిగ్ధ పరిస్థితులు ఏర్పడటానికి అవకాశం యివ్వడం వాంఛనీయం కాదని నేను భావిస్తున్నాను. కాబట్టి ప్రభుత్వంవారు త్వరలో యీ విషయాలకు సంబంధించిన పరిస్థితులను సమగ్రంగా ఆలోచించి ఒక విస్పష్ట ప్రకటన చేస్తారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

[27th April, 1955

Sri T. G. K. Gupta:—అధ్యక్ష మహాశయా, గవర్నరు ప్రసంగంపై రాజేశ్వరరావు గారు పెట్టిన ప్రతిపాదనను నేను బలపరుస్తున్నాను. ముఖ్యంగా వారి ప్రసంగంలో చాల అమూల్యమైనటువంటి విషయాలు మన రాష్ట్రానికేకాక మనదేశానికి సంబంధించినవి కూడా వుండినాయి. ఒకవేళ కొన్ని విషయాలు పేర్కొనడం మరచిపోయి వుండవచ్చు. అంతమాత్రాన విచారించనవసరంలేదు. ముఖ్యంగా వారు చేనేత పరిశ్రమలు, చేతిపనులు, కుటీరపరిశ్రమలు విద్యార్థులకు బోధిస్తామనడం ప్రశంసనీయం. మహాత్మాగాంధీగారు కూడా దేశంలో వున్నటువంటి సమస్యలన్నింటికంటే నిరుద్యోగ సమస్య పరిష్కారం చేయడం చాల కష్టమైన విషయమని వారి వుపన్యాసాలలో చెప్పివున్నారు. కుటీర పరిశ్రమలవల్ల నిరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారమవుతుంది. ఎలక్ట్రిసిటీని కుటీరపరిశ్రమలకు వినియోగిస్తే మంచి ఫలితాలు వచ్చును. తరువాత ఎలక్ట్రిసిటీ రేట్లు తక్కువగా వున్నాయి. వాటిని హెచ్చుచేయాలని ప్రార్థిస్తున్నాను. పదిరూపాయల శిస్తుమాఫీని రద్దుచేస్తే బీదరైతులకు కష్టంగా వుంటుంది. దీనినిగురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. తరువాత రిజర్వు ఫారెస్టు ఎక్కువగా వున్నాయి. చాలవరకు నామమాత్రావశిష్టమైనటువంటి రిజర్వు ఫారెస్టు లున్నాయి. వాటిని సాగు చేసుకునేందుకు రైతులను permit చేయవలసినదిగా నేను ప్రభుత్వం వారిని ప్రార్థిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

* Sri T. Ramachandra Reddi:— అధ్యక్షా, గౌరవనీయులగు గవర్నరుగారి ప్రసంగం మీద రాజేశ్వర రావుగారు ప్రతిపాదించిన అభినందన తీర్మానమును నేను బలపరుస్తున్నాను. ఆయితే కొన్ని సూచనలు చేయదలచాను. ముఖ్యంగా ఎన్నికలను గురించి, కమ్యూనిస్టు నాయకుడు, శ్రీ సుందరయ్యగారు తొలుదొల్తనే, ఇవి సక్రమంగా జరగలేదని కొన్ని కొన్ని నేరారోపణలు చేశారు. కాని ఈ ఎన్నికలు గవర్నరుగారి ఆదిపత్యం క్రిందనే నిష్పక్షపాతంగా జరిగాయనే విషయం వారు మరిచిపోయారేమో అని అనుకొంటాను. అంతేకాదు, అనేకమంది ఇతర దేశస్థులుకూడ మన దేశమునకు వచ్చి ఇక్కడ ఎన్నికలు చూచి, చాలా నిష్పక్షపాతంగా జరిగాయని, వారి వారియొక్క వ్యక్తిగతాభిప్రాయాలను కూడ తెలిపారు. ఈ విషయాలన్నీ వారికి తెలిసికూడ ఈ విధంగా వారు విమర్శించడం చాలా శోచనీయము. అందులో ముఖ్యంగా మా ప్రాంతంలో ఎన్నికలు చాలా సౌమ్యంగా జరిగాయి. కాని కొన్ని కొన్ని ప్రదేశాలలో కమ్యూనిస్టు మిత్రులే ఎన్నికల సమయంలో పోలింగు బూతులకు లాఠీలు తీసుకొని వచ్చారనే విషయం బహుశా వారు మరిచారేమో! కనుక కొంతవరకు అటువంటి దౌర్జన్యాలు జరిగివుంటే, అవి కమ్యూనిస్టు మిత్రులే చేశారుగాని కాంగ్రెసువారు మాత్రము మా ప్రాంతాలలో ఎక్కడ జరుపలేదని ఘంటాపథంగా ఈనాడు చెప్పుచున్నాను.

ఇక ఈ విషయం గురించి కాలము దుర్వినియోగం చేయడం అంత సముచితం కాదనుకొంటాను. చెప్పవలసిన విషయాలు కొన్ని ఉన్నాయి. కాని మాకు ఇచ్చిన time చాలదు కాబట్టి అవన్నీ చెప్పటకు వీలులేదు.

27th April 1955] (Sri Ramachandra Reddi)

ఇక పూజ్యులైన ప్రకాశం పంతులుగారి మంత్రివర్గం చేసినటువంటి పదిరూపాయలు శిస్తు మినహాయింపును ఈ ప్రభుత్వము ఆచరణలో పెట్టకుండా ఉండడం చాలా శోచనీయం ఆంధ్ర దేశంలో యావత్తు బీద రైతాంగం నూతన మంత్రివర్గం, నూతన సభ్యులందరు తప్పకుండా ఈ పదిరూపాయల మినహాయింపు చేస్తారని ఎక్కువ ఆశలు పెట్టుకొన్నారనే విషయం మరువకూడదు. దేశంలోని ప్రతి బీద రైతుకూడ మన నూత్న మంత్రివర్గము ఏదో చేస్తుందని ఆశ పెట్టుకున్నప్పుడు, ఈ బీదవారికి ప్రభుత్వము పదిరూపాయల శిస్తు మినహాయింపు చేయకపోవడమువలన చాలా అసంతృప్తి కలుగ చేస్తున్నదనే విషయం మరువకూడదు. తరువాత ప్రభుత్వమువారు నందికొండ విషయంలో తీసుకొన్నప్పుడు, ఈ తుంగభద్ర ఎగువ కాలువను కూడ తీసుకొని ఉంటే బాగుండేది తుంగభద్ర ఎగువకాలువ విషయంలో, "The Government of India has been requested to arrange a conference of the representatives of both the Governments under the aigis of Planning Commission and we hope that it may be possible to begin the work" అని అన్నారు. ఈ వైఖం చూస్తే ఏడ్చే పిల్లవాడికి పప్పులు పెట్టి పోరు మాన్పినట్లున్నది. ఆ విధముగా ఏవో కొన్ని మాటలు చెప్పి రాయలసీమ వాళ్లను తృప్తి పరుస్తామనే అభిప్రాయాలతో ఉన్నట్లు అగుపిస్తున్నది. అటువంటి విధానం అనుసరించ కూడదని మనవి చేస్తున్నాను.

భూములులేని హరిజనులు, బీదవారు చాలామంది ఉన్నారు. అటువంటి వాళ్ళకు మనం ఇస్తూ ఉండే బంజరు భూములకు వెల తీసుకోవడం చాలా శోచనీయంగా ఉన్నదనే విషయం మనం మరువకూడదు.

ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు నేను మరొకసారి అభినందనలు అర్పిస్తున్నాను.

Sri Pillalamarri Venkateswarlu:—అధ్యక్షా! గవర్నరుగారి ప్రసంగంగురించి అభినందిస్తూ ఉపన్యసించిన వాళ్ళుగాని, విమర్శిస్తూ ఉపన్యసించిన వాళ్ళుగాని అందరు, 1, 2 విషయాలలో మాత్రం ఏకీభవిస్తున్నారు. మొదటిది ఎన్నికలు అన్యాయంగా జరిగాయి అనేది. దాన్నిగురించి, మేము చెప్పాము, వాళ్ళుచెప్పారు. రెండవది ప్రభుత్వము చేసిన పనులేవీ తృప్తి కరంగా లేవు అనేది మనం ముఖ్యంగా గమనించవలసి యున్నది. ఇక్కడ వారి వారి అభిప్రాయాల ప్రకారం ఉపన్యాసాలు ఇచ్చినతరువాత, దేనిపైననైనా వోటుచేయవలసి వచ్చినప్పుడు, ప్రభుత్వ పక్షంవారికి ఇబ్బంది ఉంటుంది. వాళ్ళు మాట్లాడిన ప్రకారం, వాళ్ళ అభిప్రాయాల ప్రకారం వాళ్ళు వోటు చేసుకోలేరు. కాని, తమతమ నియోజకవర్గములకువెళ్ళిన తరువాత, అక్కడ మేము బంజరుభూములను వ్యవసాయకూలీలకు పంచాలని చెప్పమంటే, అది "మేమూ చెప్పాము" అంటారు. పదిరూపాయల శిస్తు మినహాయింపు చేయాలంటే, అదికూడ మేముచెప్పాము అంటారు. పది రూపాయల శిస్తు remission ఇస్తామని పూర్వము చెప్పింది కొనసాగించాలని చెప్పాము అంటే అది మేముకూడ చెప్పాము, కాని ప్రభుత్వము వినలేదు అని చెప్పతారు. అందువల్ల ఈనాడు ఏదో ఇష్టంవచ్చినట్లు మాట్లాడండి, అని వారి పార్టీనాయకులు చెప్పతున్నారంటే, ఇది ప్రజలను ఒకరకంగా మోసపుచ్చడానికి ఈ విధానం ఉపయోగించు కొంటున్నారేమో అనే అనుమానం కలుగుతున్నది. ఎన్నికలవిషయంలోనికి ఎక్కువగాపోను. మానాయకులు మొదటలోనే చెప్పారు. ఈ విషయంలోనికి

(Sri. Pillalamari Venkateswarlu) [2?th April, 1955

ఎక్కువగా పోకుండా ప్రధానంగా జరిగినటువంటి 1,2 విషయాలు తీసుకొని చెబుతాను. అదేపద్ధతిని ఇతరులుకూడ అనుసరించి ఉంటే బాగుండేది. అదిగాక, ఎన్నికలలో చేసినటువంటి ప్రచారము ఇక్కడకూడ చేయడానికి పూనుకొన్నారు. 'కమ్యూనిస్టులు అబద్ధములు చెప్పారు' అనికూడ కొంత మంది అన్నారు. అవి ఎంత unparliamentary అయినప్పటికీకూడ ఎవరు అబద్ధాలు ఆడు తున్నారనేది రుజువు చేసుకోడానికికూడ కష్టమేనని నేను చెప్పగలను. మనమంతాకూడ elections లో పాల్గొన్నాము. నేను మాట్లాడిన దాదాపు ప్రతిమీటింగులోను రాళ్ళువేశారు. పోలీసువాళ్ళకు రిపోర్టుఇచ్చాము, ఒకరనికూడ arrest చేయరు, case పెట్టరు, action తీసుకోరు. కాని ఏమిలేక పోయినా కమ్యూనిస్టులు కొట్టటానికి వచ్చారని, బెదిరించారని చెప్పినంతమాత్రాన security proceedings క్రింద కేసులు పెట్టినటువంటి ఘట్టాలు అనేకం ఉన్నాయి. రుజువుచేయగలను. మేముచెప్పితే అబద్ధాలు అంటున్నారు. కాని వారు నమ్మినటువంటి papers లోనే ఆ విషయాలు ప్రచురింపబడ్డాయి. దీనివల్లనైనా తెలుసుకోండి మేము అబద్ధాలు చెప్పతున్నామో, లేదో. వారు నమ్మినటువంటి పత్రికలలో ప్రచురించినటువంటి ఒక విషయాన్నిమాత్రం మీదృష్టికి తీసుకు వస్తున్నాను. హరిశ్చంద్ర ప్రసాదుగారి నియోజకవర్గములో ఒకరోజు ఒకవార్త బయటపడింది. కమ్యూనిస్టులు తుపాకులు తీసుకొని కాల్చడానికి ప్రయత్నం చేశారని, అదృష్టవశాత్తు వేపచెట్లవల్ల చేప్పించుకొని బయటపడ్డారని, ఈవార్త ఆ నియోజకవర్గంలో రాబోతుందని మేము ముందే ఆలోచన తసుకొన్నాము. కాని ఆ జిల్లా కలెక్టరుకూడ ఒక ప్రకటనచేశారు. ఒక కుక్క తపాకాయతిని చచ్చి పోయిందని ఆ మరునాడే మరల పత్రికలలో, "మేము ఇదివరకు ప్రకటించినవార్త అబద్ధము, ఆవిధంగా ప్రకటించినందుకు విచారిస్తున్నాము" అని ప్రకటింబడింది.

An. hon Member:—కలెక్టరుగారు కమ్యూనిస్టా అని అడుగుతున్నాను.

Sri Pillalamarii Venkateswarlu:— దీనినిబట్టి ఎలెక్షనులో ఒక ప్రచారము చేశారు. ఏవిధంగా ఆ ప్రచారమంతా సాగిందో సంజీవరెడ్డిగారికి బాగా తెలుసును. Public platforms లో ఎదేదో చెప్పారు. అయిదు ఎకరాలభూమి, ఒక ఆవు, ఒక దున్నపోతు మరేవేవో కలిపి చెప్పారు. బందరు నియోజకవర్గం ప్రతినిధి దానికి సమాధానంగా, "మేముచెప్పింది అదికాదు" అని అన్నారు. మీరు చెప్పినమాటలే ఇవి అంటున్నాను. రేపు మన అదృష్టవశాత్తు రివిన్యూశాఖ మంత్రిగారు Land Reforms Bill అంటూ తీసుకురావడం జరిగితే, అయిదు సంవత్సరాలలో మా విధానమేమిటో మేము చెప్పింది నిజమో అబద్ధమో తెలుస్తుంది. నిజాన్ని అంకరించే విషయంలో గాంధీగారి సిద్ధాంతాలు మీలో ఏమైనా మిగిలిఉంటే నమ్మించగలుగుతామనే విశ్వాసముతో ఉన్నాము. ఆ నియోజకర్గంలో జరిగిన విషయములగురించి ఎక్కువ చెప్పడానికి time చాలదు. అనేకము చెప్పగలను. ఎన్నికలలో గెలవడానికి ఇదంతా చేశారంటే ఒకమాటలో తీరిపోతుంది.

తరువాత land reforms గురించి మన రెవిన్యూశాఖా మంత్రిగారు చెప్పారు. 'కమిటీ వేశాము, కమిటీ రిపోర్టు రావాలి, వచ్చిన తరువాతగాని మా విధానమేమో చెప్పలేము అని అన్నారు. వారి ఎలెక్షను ప్రణాళికల్లో భూ కమతాలకు ఒక ceiling fix చేస్తామని అన్నారు. కాని ఎంతకో చెప్పలేదు. మేము చెప్పాము—20 ఎకరాలు 60 ఎకరాల మాగాణి,

మెట్ట అని చెప్పాము. మీ రెంతవరకు ceiling పెట్టబోతున్నారు? అద్దేపల్లి సత్యనారాయణగారికి ఉన్నటువంటి భూమివరకు అట్టేపెట్టి మిగిలింది ceiling పెడతారా? లేకపోతే, ఎవరి భూమి అట్టేపెట్టి ceiling పెడతామని చెప్పారు? రాజేశ్వరరావుగారికి ఉన్నటువంటి భూమి మిగిలి ఉన్నదనే అనుమానం మీకు ఉంటే, అదికూడ అమ్మిస్తాము. కనుక ఏదో ఒక statement తో ముందుకు రండి మీ ఎన్నికల ప్రణాళికలో అదేమి చెప్పలేదు. కాని మేము చెప్పాము—" 20 ఎకరాల మాగాణి, 60 ఎకరాల మెట్ట అని" దాన్నిగురించి మీరు చేసినటువంటి వాగ్దానం ఏమిటి? ప్రణాళికలో వ్రాసిన దానికి వ్యతిరేకంగా ఎవరు చెప్పారనేది మీకు తెలిసే ఉంటుంది. రైతులు అడ్డుచెప్పారని ఒక ఆయన దీనిని తప్పిస్తున్నాడు. ఆ రకమైన దానిని తీసుకువచ్చి ఈ విధంగా చెప్పడం వింత వ్యాఖ్యానంకాక మరేమవుతుంది? ఈనాటికిని మన రెవిన్యూశాఖామంత్రిగారిని అడుగుతున్నాను. గవర్నరుగారి అడ్రసు గురించి అభినందన తీర్మానాన్ని బలపరచడానికి, ఎన్నికల ప్రణాళికలో చెప్పిందాన్ని substantiate చేసేటటువంటి సూచన అందులో ఏమి ఉన్నది? ఎందువల్ల చేయలేక పోయినారు? మీరు రాష్ట్రికాంగ్రెసు కమిటీలో కూర్చొని ఈ విషయాన్ని విచారించుకొనేందుకు మీకు అవకాశం లేకపోయిందా? రాష్ట్రికాంగ్రెసు కమిటీ నిర్ణయాల ప్రకారం ఈ ఐక్యకాంగ్రెసుకు ప్రాతిపదిక లేమైనా ఉన్నాయేమో ఆలోచించారా? లేకపోతే ఈనాడు మీలో ఉన్నటువంటి పెద పెద్ద భూస్వాములు, జమీందార్లు ఏమైనా ఆటంకంగా ఉంటున్నారా! నిన్న గోపాలరెడ్డిగారు "మాలో భూస్వాములు, జమీందార్లు ఉంటే ఏమి" అని ప్రశ్నించారు. కాని మాకు అనుమానమున్నది. ఈనాడున్న మంత్రివర్గాన్నిబట్టి, మీరు భూసంస్కరణలు లేకుండా చేస్తారేమోననే భయం ఉన్నది. మీలో ఒకరిద్దరు మంచివాళ్ళే, భూసంస్కరణలు తీసుకురావలె ననేటటువంటివాళ్లు ఉంటే ఉండవచ్చు. అయినా మాకు అనుమానం ఉన్నది. వారిచేతనే భూమిని తేలికగా ఇప్పిస్తామని చెప్పతారాంటే, సంతోషమే. ఇప్పటికైనాసరే, వేదికపైన ఎవరిచేతనైనా ఉపన్యాసం ఇచ్చేటట్లుచేసి ఉండవలసింది గోపాలరెడ్డిగారు. కాని దురదృష్టవశాత్తు అది జరుగలేదు. ఈనాడు మీ ceiling ఎంత అన్ని తేల్చబోతున్నారనేదే మేము కోరుతున్నది. వాగ్దానం చేసినంతమాత్రం కాదు. వారు ఈనాడు తీసుకొన్నటువంటి అభ్యర్థుల జాబితానుబట్టి మాకు అనుమానంగా ఉన్నది. వారికి అవసరమైనపుడు గాంధీ పూజనీయులవుతారు; లేనప్పుడు గాంధీగారి బొమ్మను గూట్లో పెడతారు.

ఎన్నిసార్లు మీరు అధికారంలోకి వచ్చారు? భూ సంస్కరణల విషయం వచ్చినపుడల్లా ఏవో కమిటీలు వేశామంటారు. గాలిలో మాటలు తప్ప మరేమి కాదని అంటాను. ప్లానింగ్‌కు గాను పన్నులు వేయకపోతే డబ్బు ఎక్కడనుంచి వస్తుందంటారు? ప్రజల purchasing power పెరిగిందా? రైతులు పండించే ఆహార ధాన్యాలకు ధరపడిపోయిందని గోల పెట్టుతున్నారు. పన్నులు ఎవరి మీద వేస్తారు? రైతులు వ్యవసాయకూలీలమీదనే పన్నులు వేస్తారు. ఆర్థికశాఖా మంత్రిగా వచ్చినవారికి sales tax వేయడము పన్నులు ఎక్కువ చేయడము పరిపాటి అయింది. వ్యాపారము స్తంభించి పోయినది. ప్రజల కొనుగోలు శక్తి పెంచాలంటే వెంటనే భూ సంస్కరణలు తీసుకు రావాలి. గవర్నర్ గారి ఉపన్యాసములో యీ విషయం ఎత్తుకోకుండా ఏదో ఒక కమిటీ వేస్తామంటే ఏమవుతుంది? ఈనాడు గోపాలరెడ్డి సంజీవరెడ్డి గారలు ఏమి చేయబోతున్నారో నాకు సమాధానం కావాలి. తర్వాత బంజర్ lands విషయము చెప్పారు. బంజరు lands అమ్మకపోతే డబ్బు ఎక్కడ వస్తుందంటారు? ప్రాజెక్టులు కావాలి. నందికొండ ప్రాజెక్టుకావాలి. గోపాలరెడ్డిగారు మద్రాసులో

(Sri Pillalamarri Venkateswarlu) [27th April, 1955

ఆర్థికమంత్రిగా వున్నపుడు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టుకు డబ్బు మంజూరు చేసినపుడు పెద్ద ఆందోళన వచ్చింది.

The Hon. Sri B Gopala Reddi.—నేను ఆర్థికశాఖా మంత్రిగా వుండగా నందికొండ పేరే వినలేదు.

Sri Pillalamarri Venkateswarulu:—మీరు పేరు వినకపోతే తప్పు నాదికాదు. Records చూస్తే విషయం మీకే బోధపడుతుంది. ఈ రోజున కావాలసింది డబ్బు. ఈ డబ్బుకు గాను బంజరు భూముల వేలము వేస్తామంటారు. 10, 12, 20 సంవత్సరాలుగా సాగుచేసుకొనే వ్యవసాయ కూలీలున్నారు ఈ రోజున వాండ్లను బైటికి నెట్టడము జరుగుతుంది వాండు నిరాకరిస్తే penalties వేయడము జరుగుతుంది. వచ్చే సంవత్సరము హెచ్చు పెనాల్టీలు వేయడము జరుగుతుంది. Rajas కు ప్రాధాన్యము యివ్వడము వ్యవసాయ కూలీలను ద్రోహము చేయడము తప్ప మరేమీకాదు. పన్నులు వేయాలి. ఏ విధంగా వేయాలి? భరించడానికి శక్తివుండేవారి పైనవేయండి. డబ్బుకోసము చిన్న చిన్న వ్యవసాయ కూలీలపైన వేస్తామంటే నందికొండ ప్రాజెక్టుకుగాను యీవాడు అనేక రకములైన బాధలకు గురిఅవుతారని మీ దృష్టికి నేను తీసుకొస్తున్నాను. లంకల విషయములో భూస్వాములు రైతులను చాల బాధలు పెట్టుతున్నారు. ఈ లంకల విషయములో మీ పాలసీ యేమిటి? దీనికి సమాధానము కావాలని అడుగుతున్నాను. తర్వాత తిరుపతి విశ్వవిద్యాలయము పెట్టామన్నారు. మేము oppose చేసింది తిరుపతి university ని కాదు. తిరుపతి యూనివర్సిటీని ఆదర్శప్రాయముగా రెసిడెన్షియల్ అంటూ పెట్టుదామని కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఆందోళనచేస్తూ వచ్చారు. ససేమిరా వవికిరాదన్నారు. ఏదో పెట్టినారు కాని దానిని అభివృద్ధి చేయవలసిం దెంతైనా ఉంది. ఎంతమంది విద్యార్థులో, వాండ్లకు teaching సౌకర్యాలేవో ఏవికూడ గవర్నర్‌గారి ప్రసంగములో కనబడవు. ఎందుకు గవర్నర్‌గారిని అభినందించవలసివుందో నాకు తెలియదు. అనేక high schools మూసి వేస్తున్నారు. డబ్బు లేదంటారు. విద్య నేర్చుకోవాలంటూ schoolsకి మూసివేయడము జరుగుతోంది. తొందరపాటుగా schools మూసివేయడమువల్ల సమ్మెలు జరిగితే వాటిని మా నెత్తిమీద రుద్దితే లాభములేదు.

నిన్న electricity విషయం చెప్పారు. కాంగ్రెసువాళ్లుకూడా చెప్పారు. 50% రేట్లు ఎక్కువచేశారు. సంజీవరెడ్డిగారికి ఒకవిషయం జ్ఞాపకం చేయాలి. గత ఎసంబ్లీలో ప్రభుత్వంవారు ప్రతిసారి ఒక వాగ్దానంచేయడం దాన్ని భంగపరచడం చేస్తూవచ్చారు. అన్నిజిల్లాలలోను ప్రతివ్యక్తికి ఒక్కొక్క వాగ్దానంచొప్పున చేస్తూవచ్చారు. వారిని వీరిని కట్టుకోడానికి ఏదో వాగ్దానం చేస్తూవచ్చారు. శాసనసభలో Electricity Amendment Bill వచ్చినపుడు రేట్లుపెంచము అని సంజీవరెడ్డిగారు చెప్పారు. రేట్లు పెంచే ఏబిల్లూ మీరుచేసేస్థితిలో లేదుకదా. పెంచముఅని చెప్పారు; మంత్రిగారు చెబుతుంటే నమ్మెదాం అనుకున్నాము. చివరకు పెంచారు. మీలోవుండే కాంగ్రెసువారికికూడా అసంతృప్తి ప్రారంభం అయినది. దీనిమీదనైనా మీరు వ్యతిరేకంగా వోటుచేయండి. Electricity మీద పన్ను వేయించారు. వ్యయం రోజారోజుకు తగ్గిపోతుంది. మచ్‌ఖండ్‌వస్తే తగ్గిస్తాము అని చెబుతున్నారు. రెండునెలల్లోనే వస్తుంది అనుకుందాం. ప్రధానమైన లోటు మరొకటివుంది.

27th April, 1955] (Sri Pillalamarri Venkateswarlu)

3 H.P. pumpsets కు minimum charges ఎక్కువచేశారు. చిన్నచిన్న వ్యాపారస్థులకు నష్టంకలిగింది. కనీసం minimum charges నైనా సవరిస్తే చిన్న వ్యాపారస్థులకు ఉపయోగపడుతుంది. ఇక జిల్లాబోర్డుల విషయం, చాలా రోజులనుంచి చర్చ జరుగుతున్న అంశము ఇది. గోపాలరెడ్డిగారి గురువు రాజగోపాలాచార్యులుగారు స్పెషల్ ఆఫీసర్లను వేశారు. ప్రకాశంగారి మంత్రివర్గమో, సంజీవరెడ్డిగారి మంత్రివర్గమో వచ్చింది. జిల్లాబోర్డు ఎన్నికలువస్తే తమపార్టీవారు రాలేదని భయపడవచ్చు, ఈనాడు మీకు అభయంలేదు. ఎన్నికలలో మీరే గెలిచారుకదా. వెంటనే జిల్లాబోర్డులకు ఎన్నికలు జరపడానికి ఎందుకు ప్రయత్నంచేయరు? ఎన్నికలలో ఎవరువస్తారనేది సమస్యకాదు. కాంగ్రెసు పార్టీకి ఏవిధంగా ఉపయోగపడుతుంది అనే దృష్టిలో చూస్తున్నారు కాని ప్రజాస్వామిక సూత్రాలను అమలు చేయడానికికాదు. జిల్లాబోర్డు ఎన్నికలు alternative ageney ద్వారా జరుపుతాం అంటున్నారు.

The Hon. Sri A.B. Nageswara Rao:—Alternative agency కూడా ప్రజాస్వామికమే.

Sri Pillalamarri Venkateswarlu:—ఈనాడు అస్సెంబ్లి ఎన్నికలు మాదిరిగానే జిల్లాబోర్డు ఎన్నికలు జరగాలని మేము అనేది. మీలో మీకు తగవులు వస్తే మాకు సంబంధించిన విషయం కాదది. 7, 8 సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెసు ఏమి చేసింది అంటే ఏమి చేయలేదనే చెప్పాలి. N. G. Os. విషయం చెబుతున్నాను. ఇది చెప్పినపుడు ప్రభుత్వ ఉద్యోగస్థులను గురించి ప్రత్యేకంగా మరొక కారణంగా support చేస్తున్నాము అని కాదు. House rent లేకుండా చేసినారు. Logical గా correct అవునా కాదా అన్నది కాదు సమస్య. వారికి ఇచ్చే జీతాలు సరిపోవు అనే ఆందోళన ఉన్నది. ఇదివరలో గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా వున్నపుడే వారు సమ్మె చేశారు. Logic కాదు చూడవలసింది; వారి total emoluments తగ్గుతాయా అనేది చూడాలి. కేంద్ర ప్రభుత్వం వారు ఇచ్చే జీతాలు అమలు చేయాలని అనేకసార్లు విజ్ఞప్తులు పంపారు. మద్రాసు రాష్ట్రంలో కూడా ఇంత తక్కువ జీతాలు లేవు, హైదరాబాదు స్టేటులో కూడా ఇంత తక్కువ జీతాలు లేవు. మన ఉద్యోగులకు తక్కువ జీతాలు యిస్తున్నాం అనే సంగతి గుర్తించాలి. గోపాల రెడ్డిగారు ఆర్థిక మంత్రిగ వస్తున్నారంటేనే N. G. Os. భయపడ్డారు. కరువు బత్యం కూడా తగ్గించడానికి సూచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరొక విషయం ఒకరోజు చర్చకుపెట్టి చర్చించాల్సి వున్నది. ఏదోవిధంగా మీరు ప్లానింగ్ అమలుజరిపి, నిందకమ్యునిస్టులపై వేసిన లాభంలేదు. ఈ విషయంలో fundamental గా mischief జరిగిందని గుర్తించాలి. తాలూకా, జిల్లా ప్లానింగు కమిటీలు వేసేటప్పుడు అందులో కమ్యూనిస్టుల నెవరినైన వేశారా? ఎంత మందిని వేశారు? మిగిలిన వాళ్ళను ఎంత మందిని వేశారు? ప్రజలకోసం మీరు పరిపాలన సాగించి, ప్రజలకు ఉపయోగించే కార్యక్రమం మీరు అనుసరించిన నాడు కమ్యూనిస్టుపార్టి మీకు సహకారం ఇస్తుంది. దేశంలో 40% వోట్లు కమ్యూనిస్టు పార్టీకి పడినాయని గుర్తించుకోవాలి. రోజులు మారాయి. ఈ విధంగా కమిటీలలో లేకుండా చేసినంతమాత్రాన కమ్యూనిస్టు పార్టీని ప్రజలనుంచి దూరం చేయలేరు. రాజీనామా యివ్వవలసి వస్తే అందరూ ఇవ్వవచ్చు. గోపాలరెడ్డిగారు నిష్పాక్షిక విచారణ సంఘాన్ని వేస్తే మేముకూడా రుజువు చేస్తాము. గ్రామాలకుపోయి చూడండి. మీ slogans మీ ప్రచార విధానాలు ఎంత బాగా

వున్నాయో. మీరు ఈ రోజున 150 మంది ఉన్నారుకదా అని 150 రాళ్ళు వేస్తే ప్రతి రాయి ప్రతి నియోజకవర్గంలోపడి సత్యాన్ని బైటకు తెస్తుందని చెప్పుతున్నాను. ఈ విషయం గురించి ఎక్కువ చెప్పటకు time చాలదు. కనుక ఇంతటితో విరమిస్తున్నాను.

Sri G. Narasimha Murthi:—అధ్యక్షా, శ్రీ గవర్నరుగారి ప్రసంగానికి ధన్యవాదాలు సమర్పించే సందర్భంలో మాట్లాడడానికి నాకు అవకాశ మిచ్చినందుకు ప్రప్రథమముగా తమకు నా నమస్కృతులు. ఈ సందర్భంలో ఆయా నియోజకవర్గంలో ఉన్నటువంటి అవసరాలనుగురించి సోదర సభ్యులందరు మనవిచేశారు. నేనుకూడ నా నియోజకవర్గంలోని అవసరాలనుగురించి, ముఖ్యంగా రామపాద సాగర్ ప్రాజెక్టు మొదలైన పనులనుగురించి మనవిచేయదలచాను. రామపాద సాగర్ నా నియోజకవర్గమునకు చెందినదే బొబ్బరలంకదగ్గరనుండి వస్తున్న కాలవనుంచి గోదావరి నీరు మా ప్రాంతమునకు వస్తుంది. అది చాలా ముఖ్యమైనటువంటిది. అటువంటి విషయములగురించి మనవిచేస్తాను. ముఖ్యంగా మన ముఖ్యమంత్రిగారికి ఒక విషయము మనవిచేస్తున్నాను. 1949 వ సంవత్సరములో తుపాను వచ్చినప్పుడు, తుపానువల్ల రైతులకు నష్టము వచ్చినందుకు, గోదావరి లంకలలో రైతులకు remission ఇవ్వవలసిందని కోరినప్పుడు ''మీ అమలాపురం రాజోలు తాలుకాలు నందనోద్యానవనములని మేమంతా అనుకొంటూ ఉంటామని'' ఆ సందర్భంలో సెలవిచ్చారు. అది నిజమేగాని అక్కడకూడ రాష్ట్రములో అన్ని ప్రాంతములలో ఉన్నట్లే దారిద్ర్యం, నిరక్షరాస్యత ఎక్కువగా ఉంటున్నవి. జలాధారాలయొక్క అవసరము, రోడ్ల నిర్మాణము, మొదలైన అన్ని విషయాలలోను, మా ప్రాంతము చాలా వెనుకబడియున్నది. ఈ విషయాన్నికూడ మరల మరల, అవకాశాలు, కలిగినప్పుడు, మనవిచేస్తాను. ఇంకా మనకు అనంతమైన కాలము ముంతుఉన్నది. ఇప్పుడు అధ్యక్షులవారు ఇచ్చినటువంటి అయిదు నిమిషములలో ఈ విషయాలన్నీ చెప్పటకు వీలులేదు. కనుక ఇప్పుడు ముఖ్యమైన విషయాలుమాత్రము మనవిచేస్తున్నాను.

ముఖ్యంగా హరిజనుల విషయంలో ప్రభుత్వము చేస్తున్నటువంటి సహాయం చాలా ప్రశంసాపాత్రమైనది. దాన్నిగురించి అన్ని పార్టీలవారుకూడ హర్షిస్తున్నారు. వారికి ఎంత సహాయం చేసినప్పటికీ, ఇంకా తప్పకుండా వారికి సహాయం చేయవలసిందే. కాని ఇదే సందర్భములో మిగతా అగ్రజాతులు, హరిజనులు కానివారు సవర్ణులనబడేవారు, హరిజనులకంటె చాలా హీనావస్థలోను, దీనావస్థలోను, దారి తెన్నులేకుండా బాధపడుతున్నారు. ఈ రోజున నిజంగా ఎవరినైనా భూస్వాములని సంబోధించినట్లయితే, వారి బాధతెలుస్తుంది. భూస్వామిగా పుట్టడమే పాపమైపోయిందా, భూస్వామి మట్టుకు పరోపకారం చేయడంలేదా, అని బాధపడుతున్నారు. అదేవిధముగా అగ్రజాతులు పుట్టడమే పాపమైపోయింది. మిగతావారికి ఉన్న అవకాశాలు లేనేలేవు. కనుక కనీసము విద్యావిధానంలోనైనా, ఏజాతికి చెందిన వారైనప్పటికినీ, బీదవారికందరికి ఉచిత విద్యాసౌకర్యము కలుగజేసి సహాయం చేయులాగున ప్రయత్నం చేయవలసిందని ప్రభుత్వానికి తమద్వారా మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri G. Rami Reddi:—అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగమునకు అభినందనలు తెలిపే విషయంలో రాజేశ్వరరావుగారి తీర్మానంపై ప్రతిపాదింపబడిన సవరణను బలపరుస్తూ కొన్ని ముఖ్యమైన విషయములు మనవి చేస్తున్నాను.

27th April, 1955] (Sri G. Rami Reddi)

మే మున్నటువంటి రాయలసీమ ప్రదేశము ప్రతి సంవత్సరం కరువుకాటకాలకు గురి అవుతున్నటువంటి విషయము ప్రతి సభ్యునికి తెలుసును. ఇప్పుడు నిజముగా నందికొండ ప్రాజెక్టు రావడం గురించి మేము సంతోషిస్తున్నాము కాని దానితోపాటు, రాయలసీమ ప్రదేశమును కరువునుంచి రక్షించుటకు సంగమేశ్వర ప్రాజెక్టును కూడ నిర్మించాలని చాలాకాలంగా ఆందోళనచేస్తూ వచ్చాము. నందికొండ ప్రాజెక్టుకుగాను ఆందోళన చేసేదానికంటె ముందునుంచి కూడ, అనేక సంవత్సరాలనుంచి, ఈ సంగమేశ్వర ప్రాజెక్టుకు ఆందోళన చేస్తూన్నప్పటికి అది ఈనాటికినీ ఫలప్రదం కాకపోవడం, దాని గురించి ఒక్క ముక్కైనా గవర్నరుగారి ప్రసంగంలో తెలుపకపోవడం చాలా వింతగా ఉన్నది. పోతే, K. C. Canal ఉన్నది కదా అనే సంతోషమున్నది. కాని కొంతమంది సభ్యులు మాట్లాడుతూ ఈనాడు K C. Canal అభివృద్ధికి దాదాపు నాలుగుకోట్ల రూపాయలు, నిష్ప్రయోజనకరమవుతుందేమోనని అన్నారు. కాని ఖోస్లాకమిటీ రిపోర్టునుబట్టి చూస్తే కృష్ణా ప్రాజెక్టు వెంటనే రానియెడల, సిద్ధేశ్వరం ప్రాజెక్టు వచ్చులోపల, అందులో ఒకభాగమైనటువంటి తూర్పు canal ను, త్రవ్వించినట్లైతే K. C. Canal గుండా ప్రవహింప చేస్తున్నటువంటి మూడువేల క్యూసెక్కులకంటే ఎక్కువగా, ఆరువేల క్యూసెక్కుల వరకు ప్రవహింప చేయడానికి వీలున్నదని నీటిపారుదల, వనరుల శాఖామాత్యులు చెప్పారు. ఇప్పుడు తుంగభద్ర reservoir లో వాడకుండా నిలచి ఉన్నటువంటి నీరును సుంకేశుల ఆనకట్టద్వారా K. C. కెనాల్ గుండా ప్రవహింపజేసే ఖోస్లాకమిటీవారు చెప్పినటువంటి సిద్ధేశ్వరం ప్రాజెక్టులో ఒకభాగమైనటువంటి తూర్పు canal ద్వారా నీరు సరఫరా చేయిస్తే అచ్చటి ప్రాంతాలకు చాలా అభివృద్ధి దాయకంగా ఉంటుందని విన్నవించుకొంటున్నాను.

వెనుకబడిన ప్రాంతాల గురించి అట్టే చెప్పవలసిన పనిలేదు. కాని, అమ్మన్నరాజాగారు మాట్లాడుతూ, ఇక్కడ ముఖ్యపట్టణం స్థాపించారు కదా! ఇంకా ఈ ప్రాంతములో మీకు ప్రాజెక్టులు కావాలంటున్నారు, అసలు తుంగభద్ర నీటినే సరియైన మార్గంలో వినియోగించలేకుండా వృథాచేస్తున్నారని చెప్పారు. కాని ఒక విషయం మాత్రం వారికి ఈ సందర్భంలో మనవిచేస్తాను. అనారోగ్యానికి, అవిద్యకు ఆలవాలమైనటువంటి ఈ ప్రాంతాలలో వుండే ప్రజలను నిజంగా ఆరోగ్యవంతులుగా, విద్యావంతులుగా చేసిననాడే వారికి ఇచ్చినటువంటి ప్రయోజనాలను, సక్రమంగా వినియోగించుకోడానికి వీలుంటుందనే విషయాన్ని వారు గ్రహించకపోవడం చాలా శోచనీయంగా కనిపిస్తున్నది. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు కూడ సమానమైనటువంటి ప్రతిపత్తిలో అభివృద్ధి చెందినప్పుడే, రాష్ట్రము అలంకారంగాను, శోభదాయకంగాను ఉంటుంది. కాని అందులో ఒకభాగము చెడినప్పుడు, మనుష్యశరీరంలో ఒక అంగము విహీనమైనపుడు ఏ విధంగా సౌష్ఠవము తప్పి వికలాంగులుగా కనిపిస్తారో, అదేవిధంగా రాష్ట్రంయొక్క అభ్యుదయ, అలంకారము చెడుతుంది. కనుక రాష్ట్రంలో అన్నిప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండాలి. కళా వెంకటరావుగారు మాట్లాడుతూ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో అభివృద్ధి సాధించడానికిగాను సభ్యులు అనేక అవకాశాలు కలిగి ఉన్నారని, ఆ అవకాశాలను ఏ విధంగా వినియోగించవలసింది ఆనేదాన్ని గురించి ఒక మనవిచేసి ఉన్నానని, అందరు సభ్యులు ప్రభుత్వముతో సహకరించి, తమ తమ ప్రాంతాలలో పర్యటించి, ప్రజలయొక్క అభిప్రాయాలను కనుక్కొని ఆయా ప్రాంతాల అభివృద్ధికి పాటుపడవలెనని కోరారు. కాని ఇప్పుడు K. C. Canal ప్రాంతములో ఉన్నటువంటి community

(Sri G. Rami Reddi) [27th April, 1955

project area లో 60 లక్షలు దాదాపు మూడు సంవత్సరములలో ఖర్చు పెట్టబడునని చెప్పబడి నప్పటికినీ ఈనాడు, అది ప్రారంభించి మూడు సంవత్సరములు కావచ్చినప్పటికినీ, ఇప్పటికి 16 లక్షలు మాత్రమే ఖర్చు అయినట్లున్నా మిగతా 44 లక్షలు ఇంకా అట్లనే ఉన్నదంటే, దానిలో ఉన్న అర్థమేమో బోధపడడంలేదు. ప్రాంతము కేవలము దారిద్ర్యానికి, అజ్ఞానికి, అనారోగ్యానికి ఆలవాలమై ఉంటున్నది. గనుక ఇక్కడి ప్రజలు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కార్యక్రమంలో అట్టి సహాయం చేయడానికి వెనుకబడి ఉన్నారు. సహాయము కష్టముగా ఉండును. కనుక శ్రమదానంలో నూటికి 50 వంతులైనా ప్రజలనుంచి సహకారము విధివిహితంగా లభిస్తేనేగాని ఈ అభివృద్ధి సాగించ లేము అనేది కాకుండా, ఈప్రాంతము చాలా వెనుకబడినది, దారిద్ర్యమునకు ఆలవాలమైనటువంటిది గనుక, ప్రజలనుంచి అట్టి సహకారము ఉండదనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని మన ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వముతో సంప్రతించి, ఆ శ్రమదానమును $\frac{1}{4}$ వంతును తగ్గించి, రూపాయకు పావలా భాగము మాత్రమే ప్రజలనుండి ఆశించి ఆ విధంగా అభివృద్ధి సాధించాలని కోరుతున్నాను.

The Hon. Sri N Sanjeeva Reddi:—అధ్యక్షా, గడచిన శాసనసభలో మీరు గూడా శాసన సభ్యులుగా వుండినవారే. అప్పుడు శ్రీ వెంకటేశ్వర్లుగారు చేస్తూవుండిన ఉపన్యాసాలు ఎంత వుత్సాహపూరితముగా వుంటూవచ్చినవో, ఎంత ఉత్సాహపూరితమైన చప్పట్లు వెనుకనుంచి వచ్చేవో, ఎన్ని పర్యాయాలు "Hear, Hear" అనే మాటలు వినవచ్చేవో మీరు గమనించే వున్నారు. కాని ఇప్పుడుకూడ వారు చేసిన వుపన్యాసం అప్పటిమాదిరిగానే ఉత్సాహపూరితంగా వుందేగాని, reception మాత్రం అంత ఉత్సాహపూరితంగా లేక, చప్పగావుంది. కాని వారి ఉపన్యాసాలు ఆవిధమైన ఉత్సాహపూరితముగా ఎందుకు వున్నాయి అంటే, ప్రజలు ఈ పర్యాయము ఆ రకంగా తీర్పుయిచ్చారు అని చెప్పవచ్చు. గడచిన శాసనసభలో వారు మాటకు ముందు "ప్రజాభిప్రాయము" "ప్రజాభిప్రాయము" అంటూ వారి ఉపన్యాసములో సాధారణంగా కనీసము డజనుసార్లు అయినా వర్ణిస్తూ వుండేవారు. అది ఒకసారిఅయిననూ వర్ణించి ప్రజాభి ప్రాయం ఈ విధంగావుంది, అని చెపితే ఆనందిస్తూ ఉండేవాళ్ళము. యూనివర్సిటీలు, యింకా యితర విషయాలనుగురించి నేను చెబుతూంటే, నేను ప్రజలను ఈ రకంగానే మభ్యపెట్టు తున్నానని వారు అన్నారు. ప్రజలను నేను మభ్యపెట్టవలసిన అవసరంలేదు. ప్రజలు మన చరిత్రమంతా చూస్తూనేవున్నారు. మనము చేసిన ప్రతి కార్యక్రమమూ మనము మాట్లాడిన ప్రతిమాటనుకూడా గమనిస్తూనే వున్నారు. ప్రజలు అంత పిచ్చివాళ్ళుకారు. వెంకటేశ్వర్లుగారు ఏ ప్రజాభిప్రాయమయితే కోరినారో, మేముగూడా అదే అభిప్రాయము కోరాము. ప్రజలే తీర్మానము యిచ్చారు. తిరుపతి యూనివర్సిటీ విషయము వుండనేవుంది. తుంగభద్ర ఎగువకాలువ విషయములో ఈనాడు వారు ప్రేమ అంతా ఒలకబోస్తూవున్నారు. వారి నాయకుడు ప్రజాసీకంలో క్షామ ప్రాంతమైన ఈ రాయలసీమనుంచి వచ్చినవారే. వారు ఆ రోజున చెప్పిన్నమాటలు ఏమిటో గుర్తుంచుకో వాలి. మద్యపాన నిషేధం రద్దుచేసి, ప్రజలచేత కల్లుత్రాగించే దావివల్ల వచ్చేడబ్బుతో తుంగభద్ర ఎగువకాలువ కట్టించమని వారు, వారినాయకులు ఆనాడు ఈ వేదికపైననే ఉపన్యాసంచేశారు. ఆ విషయమునే నేను వారి నియోజకవర్గములో ప్రజాసీకానికి తెలియపరచినప్పుడు, "అదికాదు, సంజీవరెడ్డి గారు అబద్ధము చెబుతున్నారని" చెప్పారు. పైగా యిక్కడ ఎసెంబ్లీ సమావేశానికి వచ్చినప్పుడు, వారుచేసిన వుపన్యాసాన్ని తీసుకొనిపోయి ప్రజాసీకానికి చదివి వినిపించవలసి వచ్చింది. అందుమీదట

ఎవరిది అబద్ధప్రచారమో తెలుసుకొని ఎన్నికలు వచ్చినప్పుడు రాయలసీమలో మందుకైనాగాని విత్తనాని కైనాగాని ఒక కమ్యూనిస్టుగూడా లేకుండా తుడిచిపెట్టారు. (Hear, Hear) ఇదే వారిచ్చినతీర్పు కాబట్టి ప్రజాభిప్రాయాన్నిగురించి ఇకమీదట మాట్లాడడం మానివేస్తాను, ప్రజాభిప్రాయం రెండు పక్షాలుగా వుంటుంది. నందికొండ విషయములో దానికి నేను వ్యతిరేకిని అనే ప్రచారం సాగించారు. "కాదు, కాదు" అని నిరూపించటానికి సాదృశ్యాలు వున్నాయి. గోపాలరెడ్డిగారు మద్రాసులో మంత్రిగా వున్నప్పుడు ఈ నందికొండ పేరు లేనేలేదు. ప్రభుత్వము ఆ విషయము తలపెట్టనేలేదు. ఆ విషయము వారుగూడా చెప్పారు ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డ తరువాతనే దీనికి ఒక ప్రాముఖ్యతవచ్చిందని, ఆంధ్రరాష్ట్రము వచ్చిన కొద్దినెలలో అంటే ఆరునెలల లోపలనే, యిది ఒక్క రాష్ట్రానికి సంబంధించిందికాదు కాబట్టి, ఒక Joint report ను తయారుచేయించి నేను, ఇర్రిగేషను చీఫ్ యింజనీరు, యిద్దరము కలసి ఢిల్లీకివెళ్ళి అక్కడ Planning Commission వద్దకుపోయి, 8–4–54 తేదీన సర్. వి. టి. కృష్ణమాచారిగారిని కలుసుకొని, వారితో మాట్లాడి, ఈ Joint report ను యివ్వగలిగాము. ఆంధ్రరాష్ట్రమువచ్చి ఆరునెలలు పూర్తికాక ముందే ఈ Joint report ను ప్లానింగు కమీషను వారికి యిచ్చాము. దాన్నిగురించి ఈ ప్రభుత్వాన్ని అభినందించకపోగా, ప్లానింగు కమిషనువారు టెక్నికల్ కమిటీ రిపోర్టును మన ప్రభుత్వానికి పంపితే దాన్నిగురించి, ఈ ప్రభుత్వము నిరాదరణచేసింది, దాన్ని చూడనేలేదు, నందికొండ విషయములో వీరికి ఆదరములేదు అని ప్రచారము పత్రికలద్వారా సాగించారు. పత్రికలలో, మిత్రులలో, అన్నిచోట్ల ఎన్నికలలోగూడా బాగా ప్రచారంలోకి వచ్చింది. ఆ టెక్నికల్ కమిటీ రిపోర్టు ఆంధ్రరాష్ట్రానికి ఎప్పుడు వచ్చిందో చెబుతాను. నేను ఈనాడు మరల పబ్లికువర్క్సు శాఖామంత్రిగా వచ్చాను గనుక దానికి సంబంధించిన విషయాలు తేదీలతోసహా అధికారరీత్యా సేకరించ గలిగాను.

13–10–54 తేదీన యీ టెక్నికల్ కమిటీ రిపోర్టు ముఖ్యమంత్రిగారికి ముట్టింది. ఈ రిపోర్టును చదవడము అంత సులభమైన పని కాదు. పది దినములపాటు వారివద్ద పెట్టుకొని, తరువాతే 3–11–54 తేదీన వారు Secretariat కు పంపారు. అంటే మరుదినము తెల్లవారితే మంత్రులమీద విశ్వాస రాహిత్య తీర్మానము యీ సభ ముందుకు వచ్చివుంది. ఆ నాడు మాత్రమే నేను యీ రిపోర్టును చూడగలిగాను. అది అక్కడ ఇంజనీర్లందరు పరిశీలించి తయారు చేసి పంపిన రిపోర్టు. దీన్ని నేను సరిగా చదువటానికి గూడా టైము లేకపోయింది. ఈ రిపోర్టు నా చేతికి అందిన తరువాత మూడురోజులు మాత్రమే నేను మంత్రిగా వుండడము తటస్థించింది. అంటే ఈ రిపోర్టు 3 వ తేదీన వచ్చింది 6 వ తేదీనాడు రాజీనామాలు యివ్వడము తటస్థించింది. దాన్ని నేను సమగ్రంగా చదువుదామన్నా గూడా నాకు టైము లేకపోయింది. కాని రాజీనామాను యిచ్చిన తరువాతగూడా మేము యీ నందికొండ విషయము మరచిపోలేదు. చిత్తూరు జిల్లాలో మేము ప్రచారము చేస్తూండగా, ప్లానింగు కమిషనువారి యొక్కయు, ప్రధాన మంత్రిగారి యొక్కయు ఆహ్వానం పైన నేనున్నూ, శ్రీ గోపాల రెడ్డిగారు యిద్దరము కలసి ఢిల్లీకి వెళ్ళాము. గవర్నరుగారు కూడా అక్కడనే అదే సమయంలో వున్నారు. దానిమీద ఈ నందికొండ విషయంలో మీరు పెట్టేషరతులకు మేము ఒప్పుకుంటాము అని చెప్పి మేము ఆంధ్ర ప్రజానీకము తరఫున సాహసము చేసి, యీ నంది కొండను చేర్చండి అని చెప్పి మేము హామీ యిచ్చాము గనుకనే, యీ నాడు నందికొండ రావటానికి కారణమయిందని అంటున్నాను. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీయొక్క కృషి ఫలితముగానే నాటికి

(Sri N. Sanjeeva Reddi) [27th April, 1955

నూరు పాళ్ళు యీనాడు నందికొండ రావటము జరిగింది. అందులో అంతో ఇంతో భాధ్యత, సంతోషము నేనుగూడా చూపించడము ఏమి తప్పలేదు. ప్రస్తుతము నందికొండ విషయంలో పని ఎంత చురుకుగా జరుగుచున్నదో ఆలోచించండి. ఆంధ్రరాష్ట్రము వచ్చి కొద్ది రోజులు గూడా జరగకముందే, కేంద్ర ప్రభుత్వంవారు కోరిన షరతులన్నీ అంగీకరించాము దానికి కావలసిన ఏర్పాటులన్నీ చేశాము. ఢిల్లీప్రభుత్వానికి, హైదరాబాదు ప్రభుత్వానికి యీ షరతులకు మా అంగీకారము తెలియజేశాము. ఇప్పుడు దీనికి ఒక కమిటీని వేసుకోవాలి. Administrator ను appoint చేసుకోవాలి. చీఫ్ ఇంజనీరునుగూడ వేసుకోవాలి. ఇలాంటి పనులన్నీ చేసుకోటానికి అతి త్వరగా కార్యక్రమాన్ని సాగిస్తున్నాము. రోడ్లువేయడానికి గూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. విద్యుచ్ఛక్తి యంత్రాన్ని మాచర్లవద్ద స్థాపించటానికి ఏర్పాట్లుగూడా అప్పుడే జరుగుతున్నాయి. అతి త్వరగానే, అంటే నెలలోనే యీ కార్యక్రమాన్ని అంతా పూర్తిచేసి, మేము యీ ప్రభుత్వములో వుండామనుకొన్న యీ అయిదేళ్ళ లోపలనే నందికొండ ప్రాజెక్టును కట్టడము పూర్తిచేసి ఆనందించాలనే ఆశతో వున్నామనిగూడా మీకు తెలుపుతున్నాను. ఒక్క ఈ నందికొండ విషయమేకాదు. నందికొండతోబాటు తుంగభద్ర ఎగువకాలవ గూడా కావాలని యిన్నాళ్ళుగా కోరుతూ వచ్చాను. నందికొండకు పోటీపెట్టి నందికొండ రాకుండ తుంగభద్ర ఎగువకాలవ ముందు సాధించాలనుకుంటే యీ తుంగభద్ర ఎగువకాలవను గడిచిన సంవత్సరమే సాధించి వుండేవాడిని. కేంద్ర ప్రభుత్వము వారుగూడ ముందు తుంగభద్ర ఎగువకాలవ కావాలంటే, తీసుకోమని అన్నారు. కాని నేను ఒకటే విషయము వారితో చెప్పాను. నందికొండ రాకుండా తుంగభద్ర ఎగువకాలవ ఒకటే యిస్తే ఆంధ్ర రాష్ట్రము అంతా సంతోషించదు. ఏ పరిస్థితులలో నైనా సరే మాకు రెండూ కావాలి. నేను ఆంధ్రుడను. ఈ రెండూ యిస్తేనే ఆంధ్రరాష్ట్రం అంతా సంతోషపడుతుంది కాని, యిందులో ఏ ఒక్కటీ యివ్వకపోయినా, మా ఆంధ్ర రాష్ట్రం అంతా సంతోషించదు. మాకు రెండూ కావాలి, ఒక్కటే తీసుకోను, అని నేను గట్టిగా వారితో చెప్పాను. కాబట్టే తుంగభద్ర ఎగువ కాలవకు నందికొండకు ఒకదానితో నొకటి ముడిపెట్టి రెండింటిని సాధించాలనుకొని రెండింటిని గూడా కావాలని పట్టుబట్టాను. అయితే నందికొండ ఒకటే వచ్చింది, సంతోషమే. కాని నందికొండతోబాటు తుంగభద్ర ఎగువకాలవ గూడా సాధించుకోలేక పోయానని విచారపడుతున్నాను. కాని గవర్నరుగారు నివేదించినట్లు యీ సంవత్సరములోనే ఆ కార్యక్రమముగూడా సాధించగలిగితే నేను ధన్యుడ నైవానని సంతోషిస్తాను. అయితే ఆ కాలువ రావటానికి కొన్ని యిబ్బందు లున్నాయి. అది అంత సులభంగా సాధించాటానికి వీలుండదు, అదేమిటంటే, దీని విషయములో యితర రాష్ట్రాలతో సంప్రదింపులు జరపవలసి వున్నది. వారి అభిప్రాయాలతో మనముగూడ ఏకీభవించడము, మన అభిప్రాయాల కనుగుణంగా వారు ఒప్పుకోవడం జరిగితే, యీ సంవత్సరములో ఆ పని ప్రారంభించడానికి సులువు అవుతుంది. మిత్రులు చల్లా సుబ్బారాయుడుగారు, రామచంద్రా రెడ్డిగారు మొదలయిన వారందరు తుంగభద్ర ఎగువకాలవను ప్రారంభించలేక పోయినందుకు వారి విచారము వెలిబుచ్చారు. నేను గూడా వారితోబాటు విచారపడుతున్నాను. కాని యీ కాలువ విషయములో ప్రయత్నలోపము మాత్రము లేదని నేను ఆ జిల్లావారికి హామీ యిస్తున్నాను. ప్రయత్నలోపము మాత్రము ఎక్కడను లేదు. కాని కొన్నింటికి ప్రయత్నము చేసినను ఫలితము వెంటనే చేకూరక పోవచ్చును. కాబట్టి మన ప్రయ

త్నములో లోపము లేకుండా తుంగభద్ర ఎగువకాలువను గూడా సాధించటానికి తప్పకుండా ప్రయత్నము చేస్తాను.

ఇక మన మిత్రుడు సుందరయ్యగారు నందికొండను గురించి, తుంగభద్ర ఎగువకాలవను గురించి, మాట్లాడారు. ఇంతేకాదు, విశాలాంధ్రను గురించి గూడా వారు మాట్లాడారు తరువాత పోలీసు పటాటోపాన్ని గురించి మాట్లాడారు. కాని వారు పోలీసు పటాటోపాన్ని గురించి మాట్లాడితే, అది నాకు సంబంధించినప్పటికినీ, దాన్నిగురించి నేను సమాధానము చెప్పడము అంత మంచిది కాదనుకుంటాను. పోలీసు పటాటోపమంటే, నేను యిక్కడ వున్నాను కాబట్టి యిక్కడ కొద్ది పోలీసు పటాటోపమే ఉంది కాని ఒక విషయము చెబుతాను. ఏనాటికైనను వారు యిక్కడకు వస్తే, యింతకు అది ఎన్నిరెట్లవుతుందో, ప్రజానీకము బజార్లలో ఎక్కడైనా అసలు తిరగగలగటానికి వీలవుతుందా అని మాత్రము నేను ఆశ్చర్యపడుతున్నాను. అలాంటి అవకాశము దొరుకుతుందా? అది మాత్రము దొరకదు. దాని విషయము నేను చూచుకుంటాను. వారు ప్రేమించి గౌరవించే దేశాల్లోవున్న parades, ఆ పటాటోపాలు మేము చదువుతునే వున్నాము. కాబట్టి ఆలాంటి సిద్ధాంతాలతోనే మనము గూడా వుంటాము అనుకోవచ్చు. అయినా నేను ఒక విషయము చెబుతాను. ఇది పోలీసు పటాటోపము కాదు. గవర్నరుగారు వస్తున్నారు కాబట్టి, వారి రాకకు ఒక గౌరవసూచకంగా పోలీసువారు బజార్లలో నిలవబడడము, ప్రజలను ఒక ప్రక్కగా పొమ్మనడం జరిగింది. ఇదేదో సంవత్సరానికి ఒక పర్యాయము, ఒక దినము వారి గౌరవార్థం జరిగేది. ఇది దినదినము రాదు. మనకు యిక్కడ శాసనసభకు ప్రతితడవ, ప్రతిరోజు వారు రారు. మన సభను గౌరవించి ఉపన్యాసము చేయటానికి వచ్చినప్పుడు వారిని గౌరవింపవలసి యుంటుంది. మనము వారిని మర్యాద చేయవలసి యుంటుంది. ఇది పటాటోపము కాదంటాను ఆనాడు గవర్నరుగారు అసెంబ్లీ హాలుకు వస్తున్నారట, ఈనాడు ఏదో ఉపన్యాసము చేయబోతున్నారట, ఏదో ప్రత్యేకత వుందని ప్రజానీకం తెలుసుకోగలుగుతారు. ఆనాడు గవర్నరుగారు వస్తూన్నప్పుడు ప్రజలు ఏదో హద్దుపద్దులలో వుండి, ఒక ప్రక్కగా నడచిరావటము వుంటుంది. అంతేగాని అది పటాటోపము కాదు. అది మనము, అంటే ప్రజాప్రతిథులమైన మనము ఏర్పాటు చేసుకున్నదే. అది సుందరయ్యగారు ఒక్కరే అంగీకరించకపోవచ్చు. మనము అంటే, అది వారి ఒక్కరి అంగీకారముపైన కాకపోవచ్చు. మనము అంటే, యీ రాష్ట్రములో వున్న ప్రతినిధులు అందరి అంగీకారముపైన చేసుకున్న ఏర్పాటేగాని, వారి ఒక్కరి అంగీకారముపైనగాని, యింకా వారి పదిమంది అంగీకారముపైనగాని కాకపోవచ్చు. కాబట్టి అది గవర్నరుగారి గౌరవార్థము ఆ ఏర్పాటు మనము అందరము కలిసి చేసుకున్నాము. ఎవరైనా ఏ ఉద్యోగస్థుడు అయినా నిజంగా దుర్మార్గముగా, దౌర్జన్యముగా వారిని అవమర్యాదపరచి వుంటే, దానికి నిజంగా ప్రభుత్వము సహించదు, హర్షించదు కూడాను. అలాంటిది ఏదైనా వుంటే ప్రత్యేకంగా విచారణ చేయమంటే, తప్పకుండా దాన్నిగురించి విచారణ చేస్తామేకాని, సిద్ధాంతము, పద్ధతి, అనేది తప్పు అని మాత్రం నిందించకండి అని నేను వారిని కోరుతున్నాను.

ఇక తుంగభద్ర ప్రాజక్టు పూర్తిఅయి రెండేండ్లయినది, దానిలోని నీరు భూస్వాములు వాడడం లేదని సుందరయ్యగారు చెప్పారు. అయితే ప్రతిదానికి భూస్వాములే కారణం అని సిద్ధాంతీకరించడం భూస్వాములను దుమ్మెత్తిపోయడం మంచిదికాదని నేను చెబుతున్నాను. అక్టోబరులో మొదటిసారి తుంగభద్ర నీళ్ళు వదలారు. పంటలు అక్టోబరునెలలో పెట్టరు. జూన్ నెలలో పెడతారు. వారు

(Sri N. Sanjeeva Reddi) [27th April, 1955

రైతునాయకులేగాని రైతులు కారు. అందుచేత వారికి తెలియదు. అక్టోబరులో మొదటిసారిగా కాలువనీళ్ళు వదలినపుడు రైతులు సాగుచేయలేకపోయారు. దానికి శిస్తులేకుండా చేశాము. వాటరు టాక్సులేకుండా అక్టోబరు నెలలో నీరుయిచ్చాము. భూస్వాములు సాగుచేశారనడం పొరబాటు. తరువాత రాళ్ళమూలంగా కాలువ చివరవరకు నీరు పారడంలేదు. దీన్నిగురించి ఆలోచిస్తున్నాం. తరువాత Planning Commission ఒక కమిటీ వేశారు. ఆ కమిటీకి వివరాలు వ్రాసి పంపించినాము. బుడమేరు స్కీముకూడా పంపించాము. వారి సహకారం వస్తుందనీ అది రెండో పంచవర్ష ప్రణాళికలో చేర్చబడుతుందనీ ఆశిస్తున్నాను.

ఇక K.C కాలువగురించి చాలమంది మిత్రులు మాట్లాడారు. అమ్మన్నరాజాగారు గూడా మాట్లాడారు. నీరువినియోగం కావడంలేదు అన్నది పొరపాటుకాదు. కాని కాలువ ఈ రోజున 3 వేల క్యూసెక్కు నీటిపారుదల కలిగివుండగా ఒకవేయికంటే ఎక్కువ తీసుకువెళ్ళడంలేదు. ఎందుచేతనంటే perculation ఎక్కువగావున్నది. పల్లంనుండి రాళ్లగుండా మరల తుంగభద్రలోనికి చేరిపోతుంది. సరిగా నీరు కడకు చేరడంలేదు. అందుచేత ఆ కాలువలో కట్లు సిమెంటు కాంక్రీటు ఏర్పాటుచేయడానికి 4 కోట్ల రూపాయల కార్యక్రమం వున్నది. ఆ కార్యక్రమము పూర్తయితే సంపూర్ణంగా నీటిని వినియోగించగలమని నా విశ్వాసం. రైతులు పసుపువంటి పంటలు పండిస్తున్నారు. రైతులు యింకా పంటలు పండించాలని కుతూహల పడుతున్నారు. ఇక చల్లా సుబ్బారాయుడుగారు తుంగభద్ర ఎగువ కాలువద్వారా 4 లక్షల ఎకరాల భూమి అనంతపురం జిల్లాలో సాగు కావాలంటున్నారు. తుంగభద్ర ఎగువకాలువ క్రింద మొత్తం 14 లక్షల ఎకరాల భూమికి నీరు వస్తుంది. ఇంకా అంచనాలు పూర్తి కాలేదు. కడప, ఉరవకొండలకు అసలు నీరులేకుండా వున్నది. వాటిని గురించికూడా ఆలోచించ వలెను గాని అన్ని లక్షలూ అనంతపురం జిల్లావారికే కావలెననడం బాగాలేదు.

Sri C. Subbarayudu:—కడపజిల్లా వారికికూడా నీరుయిస్తూ అనంతపురం జిల్లాకు నీరు యిప్పించమని కోరుతున్నాను.

The Hon. Sri N. Sanjeeva Reddi:—అంగీకరిస్తున్నాను. తుంగభద్రనీటిని రాయలసీమ వారందరికి ఉపయోగకరంగా చేయడమే ప్రభుత్వంయొక్క వుద్దేశం. అనంతపురంలో మెట్టపంటలలో 4 లక్షల ఎకరాలు సాగవుతున్నది. తుంగభద్ర నీటిని సమానంగా కడప, కర్నూలు, బళ్ళారి, అనంతపురం జిల్లాలకు పంచుతాము. తరువాత అన్నిపక్షాలవారు ఆమోదించిన ప్రాజెక్టు నందికొండప్రాజెక్టు, దీనివల్ల ఏఏ గ్రామాలకు నీరుపోతుంది, ఏఏ జిల్లాలకు లాభం చేకూరుతుంది అనే వివరాలకు పోవలసిన అవసరంలేదు. ఈ ప్రాజెక్టు అతిత్వరలో ముగిస్తే తుంగభద్రనీటిని వృధా పోనివ్వకుండా దేశంలోని పంటలను వృద్ధిచేయడానికి వుపయోగించుకోవచ్చు.

అధ్యక్షా, మిమ్మలను అభినందిస్తూ శాసన సభ్యులు కొందరు అసెంబ్లీ హాలును గురించి Hostel ను గురించి విమర్శ చేశారు. అమ్మన్న రాజాగారు స్త్రీలకు ప్రత్యేకంగా గది లేదన్నారు. వాండ్ల విషయము ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. హాస్టల్ కుగాను సుందరమైన భవనము అన్ని వసతులతోను కట్టుతు న్నాము. ఈ జూలై Sessions కుయివ్వలేక పోయినాము. ఈ Assembly Hall క్రిక్కిరిసియున్నది. ప్రస్తుతములోవలె Speaker's gallery, official gallery, distinguished guests

27th April, 1955] (Sri N. Sanjeeva Reddi)

gallery మొదలైన సౌకర్యాలు లేవు. Assembly Hall కు foundation వేశాము. ప్రకాశం గారి పేరిట ప్రకాశం Hall అని పునాది రాయి వేయబడినది. దాదాపు 11 లక్షల రూ. sanction చేయబడినది Assembly Hall శృంగారముగా లేకపోతే బాగుండదు. అందుకు ఒక Architect కొరకు మూడు నెలలు ప్రయత్నించాము. Secretariat, Service Commission ద్వారా ప్రయత్నించాము. వేలకొలది రూపాయలు కావాలన్నారు. మేము యివ్వదలచుకొన్నది వేయి రూపాయలు మాత్రమే. వేయి రూపాయలకు మంత్రులు వస్తారేమో గాని Architects దొరకడము కష్టము. గవర్నర్ గారు ప్రభుత్వాన్ని స్వీకరించిన తర్వాత హైదరాబాదు ప్రభుత్వానికి వ్రాసి temporary గా ఒకటి రెండు సంవత్సరాలపాటు ఒక యోగ్యమైన Architect ను తెచ్చారు. కొద్దిరోజుల క్రిందటనే ఆయన ఇక్కడికి వచ్చి అధికారము స్వీకరించారు. పది రోజుల లోపలనే ప్లాన్ కావాలని చెప్పాను. ఇప్పటికి స్వరూపాలు మార్చడానికి 1,50,000 రూపాయలు 4 రోజుల క్రితమే యిచ్చాము. Assembly Hall ను అతి త్వరలో ప్రారంభించడానికి ఏర్పాటులు జరుగుతున్నాయి. కనీసము వచ్చే సంవత్సరము 1956 Budget Session కు తయారుచేసి శాసన సభా కార్యక్రమము జరపడానికి ఏర్పాట్లు ప్రభుత్వము తప్పకుండా చేస్తుంది. అందులో మన డెప్యూటీ స్పీకరుగారు అతి శ్రద్ధగా చూస్తూ వుంటారు. మేము జైల్లో వున్నపుడు వారు మాకు వంటలుచేసి మా ఆరోగ్యం చూచుకొనే వారు. He was the gaurdian of all of us. Mr. Speaker, Sir, వారు శాసన సభ్యుల ఆరోగ్యము బాగా చూచుకొంటారు. మిగిలిన కార్యక్రమము మేము చేస్తామని మనవి చేస్తున్నాను. మిగిలిన subjects ను గురించి ముఖ్యమంత్రిగారు చెపుతారు. నాకు వెంకటేశ్వర్లుగారికి ఒక agreement వున్నది. వాండ్లు ఎంతకాలము మాట్లాడుతారో అంతకాలం మాట్లాడాలని వుంది. మీకు యింత ఓపికగా విన్నందులకు నమస్కారాలు అర్పిస్తున్నాను.

Sri P.V.R. Gajapathi Raju:—Mr. Speaker, Sir, we have had an interesting three days' session and I believe to a large extent the form of the debate has been one which dealt essentially with administrative problems. The debate on the Governor's Address should essentially deal with matters of policy, because administrative matters are normally taken up during the budget debate. I think many of our members being new to the Assembly tried to treat this as a sort of administrative debate without anticipating anything; I am afraid that many of our members would find themselves out of talking points when the budget debate begins in the month of July. However, I would like essentially to limit my remarks this afternoon to policy questions in this Assembly.

The Governor's Address normally is supposed to express or describe the legislative enactments that the State proposes and generally describe the line of administration and the policy that the Government would pursue during the coming year. As you

(Sri P.V.R. Gajapathi Raju) [27th April, 1955

know, the Governor will not address us for a whole year to come But by and large, the custom being that he addresses us once a year, the major important legislative enactments that the Government proposes to undertake should be in the Governor's Address. But that is not mentioned in this Address However, I am not blaming the Government for this one omission I know the Cabinet took over the administration only on the 28th March and there was some amount of reluctance to call this House on the date on which it was called. I personally wrote to the Chief Minister—I know of course that the Government did not have any fixed formulations or idea of legislation. But I wrote to him saying that it would not be correct for a Ministry to function by virtue of appointment by the President of India and by virtue of the fact that funds are available to Government for the coming six months—I did not put the words 'six months' in my letter, but certainly they had unlimited funds for six months, not to call this House as soon as possible, and that it would be undemocratic The Ministry should function by virtue of the sanction of this House, not by the charity of the President of India. I expressed it in that form and I am glad that the Chief Minister has called this House now.

Further, merely because the Governor's Address does not contain any specific points for legislation, I don't believe that it lacks a lot of interesting features. Much has been expressed in it which has to be carefully looked into to understand its implications This has been missed by many of the Members. I know I may be presumptuous when I say this, but I would like to remind many of the Members that the composition of the Andhra Legislative Assembly has changed, the whole atmosphere has changed. During the last 15 months we were in this House, the politics of our State was one opposition. I am afraid that politics of opposition has been changed to politics of adjustment. That is the role the opposition has to play. But in the process, from a stage of day-to-day arrogance and day-to-day challenging, we unfortunately have now come to the stage, not myself but some of my friends, of being apologetic and compromising. During the last Assembly, we have never challenged the Government in a physical sense; Language can have a physical appearance. Many people when they talk very loudly begin to call it physical language. My party never utilized physical language in the last Assembly and my party is not going to use the same type of subservience in this Assembly. I hope our opposition is going to be violent, vollent on ideas and

27th April, 1955] (Sri P. V. R. Gajapathi Raju)

not on men or in language From that standpoint, I am afraid I have to criticise this Governor's Address It contains the mortgage of the Andhra Government and the people of Andhra to the Planning Commission and the Government of India. That is the main feature I find in this address Further what I discovered from this one document is that one can quite easily in the future wind up this Assembly; Members need not come here for five years, practically all administrative decisions in the future will be taken by the Planning Commission and the Government of India. Members in this House apart from writing applications to the Ministry, I think the Telugu word is 'Arjee' .

The Hon. Sri B. Gopala Reddi.—It is Urdu word.

Sri P.V.R. Gajapathi Raju:—But that was what practically was done in the debate, "why was this not done in my taluk: a well was not dug in my village, or a well in my neighbouring taluk not dug; etc." All that sort of thing need not be expressed in this House. One thing has become apparant. The sovereignty of this House has been fully liquidated so coolly and so simply and without a murmur that I am surprised that those colleagues of mine in this Opposition who claim to be custodians of the rights of people, have failed even to understand this fact, leaving alone the Congress friends who have come in such large numbers. Let me examine this document in its entirety. What is the sovereignty of a Provincial Legislature? Many of our friends may realize that a Government can only function when it can alter or regulate property relationships, and alter and regulate the means of production within a State. That is the sovereign right and duty of a Government and that must be understood by all of us here. So far as the Constitution of India is concerned, every State has got a right of legislating on a number of fixed subjects. The Central Government has got a Central List, the State Government has got a State List and there is the Concurrent List and on the subjects in the Concurrent List the rights of the Centre and the State overlap one another. So far as the State List is concerned, what is the main thing that the Government of Andhra can do? What is the greatest harm that Mr. Gopala Reddi or Mr. Sanjeeva Reddi or Mr. Venkata Rao or Mr. Chandramouli can do to the people of Andhra? Because I won't say, 'what is the greatest good they can do?' From the opposition standpoint if I put it, "What is the greatest good they can do?" they may take it that

(Sri P. V. R. Gajapathi Raju) [27th April, 1955

I am supporting them. Therefore, I ask: "What is the greatest harm they can do?" They can change the relationship of property between landlord and tenant and the structure of ownership, in this State of Andhra. There is no doubt in my mind that more than 95 per cent of the wealth of Andhra is concentrated in land and land holdings. We can see it in the ethos of Members of this House who were concerned about water in relation possibly to the neighbouring field, but mostly for his own field (Interruption) I stand corrected, Sir I am merely discussing the ethos of the Andhra people. Such property relationships no longer come under the sovereignty of this Assembly. You have gone back on everything that the previous Assembly did Property relationships are no longer in your hand You have mortgaged this single right to the Planning Commission in the Nandikonda Scheme. In the conditions of the Nandikonda project, this is what the Andhra State has done. I need not read it in full. The Governor says .

"The Government of India and the Planning Commission laid down certain conditions before they could extend their full co-operation and desired that the Andhra Government should agree to implement by legislation and other action the financial basis of the project as submitted by the Government of Andhra and Hyderabad, or of such other modifed form of the project as may be decided upon by the Government of India."

So, it is not a complete thing. The Government of India may change its mind. That means you have in advance accepted certain conditions which you do not know. The Government of India may change its mind tomorrow. Just now a pamphet on the Nandikonda project has been circulated and in it are shown the first stage, second stage, etc. It does not follow that the second stage must be implemented. It merely means that the first stage may be implemented. At any stage it may be modified. Apart from the mechanics of the project which one could take up when the P.W.D. demand is taken up, it must be understood that you have handed over every right: Betterment levy, water rates, sale proceeds of waste lands and normal realisation of land revenue. As far as this State is concerned, let us examine these three points one by one First I will take betterment levy and water rates. Now what does this mean? In other words you are going to be told to what extent you should tax and how you should tax. Land is your preserve. You have accepted to levy a tax in

27th April, 1955] (Sri P V. R. Gajapathi Raju)

Andhra because the Planning Commission has asked you to do so. I want you to note this very carefully. Because I know the opposition has no strength to enforce its view. So I want at least the bulk of the Congressmen must realize that your Government have accepted this right, against the sovereignty of this Assembly—the one right the legislature has legitimately to tax, to be given to the Planning Commission.

The second point is with respect to the sale proceeds of waste lands Let us take this instance. In the Nandikonda area, you are to sell the waste lands. It is not a simple matter By that one point you accept the right to land-owning and when you assume you can sell, you accept that those who buy are entitled to the ownership of the soil irrespective of the holding. Then what is the use of your Land Reform Commission? Where is the question any longer of your limiting land holding? Once you are prepared to sell land through public auction, the question no longer arises as one of justice. The previous Assembly asked for the distribution of banjar lands to the poor people. The basic idea of the opposition and the Government in that move was that poor people may get lands in small plots, say, half an acre, one acre. Poor poeple and Harijans would benefit by it. Even now what is the position? You sell land in the Nandikonda Project area. A person like me may go and purchase 50 acres or even 100 acres. I can buy land in five lots of fifty acres or so under different names if I want. In that way I can have concentration of land. Land hoarding will take place in that way. And mind you, this process will take place in all project areas. When you say banjar lands in Nandikonda project area alone should be sold, you may take it from me a logical corollary will follow that throughout Andhra banjar lands will be sold in all irrigation project areas. The irrigational ethos in Andhra mind is such that it will be extended to the Hundri canal area, the Sidheswaram canal area, the Pulichintala area and the Somasila area. Thus banjar lands will be sold, and this goes completely against the previous decision of this House.

Take the question of land revenue. When I spoke here on the question of Kist remission for those uneconomic holdings below Rs. 10 land revenue last time in this House, I mentioned—though I did not say it in that form and I want to remind my friends here what I said then that—it would be incorrect merely to limit or abolish land revenue below Rs. 10. It should be given to

(Sri P. V. R. Gajapathi Raju) [27th April, 1955

all types of land holding. I also said that from the time of the Taxation Inquiry Commission of 1927, the question whether the incidence of land tax was progressive or regressive has been gone into and whether the burden was equitably distributed over the peasantry has been a burning problem. I said let us abolish it completely and let us have a progressive agricultural income-tax. You have gone back on everything; and now we are having the land revenue system. Now, over the land revenue tax it is also possible to have also an agricultural income-tax Thus it is possible that the land revenue system constituting the direct link between the villagers and the Government can be maintained, and along with that a token agricultural income-tax also can be levied. All these possibilities are there, even if land revenue is totally abolished. But what has happened? You have accepted before the Planning Commission-mind you, even before our Land Reforms Committee has given its opinion in regard to taxation, you have accepted the old system. This, to say the least, affects our future, the possible changes that may be envisaged in the administrative structure of our State. So it is a very sorry commentary that the Government of Andhra should have accepted this so easily without a murmur-at least a debate could have been held. And here, I would like to say, through you, Sir, and through this House, to those higher up in Delhi and the Planning Commission that the Government of Andhra has already a deficit of three crores that is, even when you are collecting this Rs.10 cess. Therefore if the peasantry is given this gesture of being exempted from this Rs.10 cess, possibly there may be a deficit of 1½ crores. So by giving effect to this proposal the deficit does not increase by any appreciable measure. What is the difference between 3 crores deficit and 4½ crores deficit? It is very slight. (Interruption) It is very small when you consider that in any case the Government of India is going to give you stipend necessary for covering this 3 crore deficit. They are already doing it. Otherwise you could not be functioning all these days; you could not pay the salary of your staff. Therefore, Sir, the whole thing has been very carefully planned by the Central Government. So, I say a definite protest must be made. No longer should provincial States be bartering themselves to the Centre. A new idea has been introduced by the Planning Commission. As long as the Planning Commission is there, I know we will have the First Five Year Plan, the Second Five Year Plan, the Third Five Year Plan and so on, and after all, a man like me and my party who are

27th April, 1955] (Sri P V.R. Gajapathi Raju)

Leftists and my friends the Communists are all believers in planned economy, the first Five Year Plan, the Third Five Year Plan and so on. So the idea of a super-Planning Commission is acceptable in our sub-conscience. All the same I cannot but say this here, that we in Andhra are going to suffer most over this change. The Planning Commission will slowly take over the functions of this House. It has already begun it. I believe that it is only by an effort of will on our part that we can rectify the situation So, how best can we do it is the matter. Here, I would like the Government, especially Mr. Gopala Reddi, Chief Minister and other Ministers and Congressmen to do what I would call a roaming commission in the sabotage of the Congress party. I would expect them to rebel and make a move against the Central hegemony. The people of Andhra have been looking forward to the formation of Andhra State for a long time. The agitation for it had been going on for the last thirty or forty years. I know that many of you even to-day feel that this is the first Assembly; people should talk in Telugu; much has been said about it; I apologise for talking in English; I crave your indulgence because I believe that what they are telling would also apply to myself. Therefore unless the people of Andhra are prepared to understand the position that is now developing in our State, viz, the Central Government and our own capacity to govern ourselves, nothing can be done. The people of Andhra by virtue of our State formation and by virtue of the fact that we have accepted the Planning Commission as our superior leader changed our master possibly from Fort St. George to the Planning Commission in New Delhi. (Interruption by Sri Kala Venkata Rao) It may be so in all provinccs; I do not know Congressmen in all provinces accept that situation. But I can tell you Praja Socialists in other states do not accept that situation. (Interruption by Sri Kala Venkata Rao) Therefore I feel if Mr. Venkata Rao says the Congress accepted the position, then I am afraid the people of Andhra should have voted the Congress out of office. (Interruption) It is all right. It may be done on a future date (Interruption) Sir, I don't think this sort of discussion across the table is helpful.

Mr. Speaker:—Please carry on.

Sri P. V. R. Gajapathi Raju:—I know Mr. Venkata Rao may feel what he likes. But I am just stating facts. So I feel that it must be by an effort of will that we must change the

(Sri P. V. R. Gajapathi Raju) [27th April, 1955

situation. A progressive Planning Commission will take over totally the authority of this State and of all States, for Mr. Venkata Rao has accepted that all States have accepted it.

The Hon Sri Kala Venkata Rao:—I did not accept your proposition, but only about your statement that Andhra alone is going the wrong way, as if nothing has happened in India I only stated that all States have accepted the relationship with the Planning Commission, not as stated by you, but on an equal basis.

Sri P. V. R Gajapathi Raju:—I accept 'all States'. I said earlier that by a will Andhra must get out of it, and asked Congressmen here to revolt against Panditji. I asked them here and now, for the sake of Andhra, to do it. Of course, let them hear my scheme and I know some of them may be cowards enough to feel that I am asking them to do something which is very wrong. But I would ask you to do it and in this form There is very little that the Opposition has to do, I have told you that from politics of opposition, we have become opposition of adjustment and therefore I would like you to do certain things for us It is possible. The moment you begin to think about it, it is possible. When you consider that you have mortgaged lock, stock and barrel, what are you going to do about it? There is a methodology by which you can change the situation. That situation can best be changed if the people of Andhra can expand, if the people of Andhra have got resources sufficient to forestal the dictation of the Planning Commission. Utter Pradesh, Bombay do not allow themselves to be dictated to by the Planning Commission. Of course, they have revenue. Uttar Pradesh has over Rs. 80 to 85 crores revenue. Bombay has about Rs. 85 crores of revenue. In regard to Madras State, Mr. Gopala Reddi was Finance Minister previously and he could tell you how much revenue Madras State had; it was over Rs. 60 crores of revenue. Today, I think many Andhras are under the impression that ours is a richer State than Tamil Nad. I may frankly state here and now that the income of Tamil Nad for the first year after partition was Rs. 36 crores; it has already reached Rs. 49 crores in this year's budget Therefore, by a method of process of will, the people of Andhra should try and expand, and try and force the situation where we can carve out a successful type of life for ourselves. It is no longer a question of oppositional politics to the Congress Party; it is no longer a question of oppositional

politics to the unity or the strength of the Indian Union I know the conditions of politics in Andhra developing in such a manner that, because of my Communist friends here, in a way the whole approach has been defensive to a large measure. A sign of relief is given to Andhra because the Communist Party has lost for one reason. The reason is that the landlords here feel that they have security for the next five years. I grant that. There is a further sign of relief in Delhi to Sri Jawaharlal Nehru and the Congress Party, not because they are afraid of the Communist Party as it is well known that there are Communists in the Kashmir Government, but because the Communist Party in Andhra was contesting under its own label and labels affect you internationally. That apart, what is the position as far as the people of Andhra are concerned? Congressmen and Communists have quarelled and in the process you have practically no control and this Government has practically no control over the destinies of Andhra people. You have mortgaged yourself to the Planning Commission. Therefore I would request the Congressmen here and now in the coming meeting to revolt, irrespective of the Avadi resolution. I would like to read portions of it dealing with the subject. (Interruption) I don't think many Congressmen read your own resolutions. I would just like to read this resolution on Unity and Integration which is what I am now discussing.

> "This Congress is of the opinion that the progress and well-being of the people of India necessitate not only political and economic advance, but also social reform, so as to remove the barriers which come in the way of individual and social growth. The unity of India requires that every separatist tendency that comes in the way of such unity should be actively discouraged. While preserving the great variety of India and the richness of her cultural life, it is essential that India should be integrated culturally and psychologically. Caste which is not only separatist but is opposed to democratic idea of India should be put an end to and communalism which degrades both religion and politics should be sternly repressed. Provincialism which is narrowing and disruptive, checking the development of united and integrated India should be also opposed."

By this, all Congressmen are being choked regarding provinciaism. You cannot agitate for Visala Andhra any longer. You can

not come forward and pass resolutions here which are not accepted. What is the use of my friend Mr. Sundarayya or myself sponsoring a resolution in advance? After all Fazul Ali Committee Report is coming in June or July. Today events are such that such a resolution will be talked off this House. We would therefore request the Ministry to take it up if they can. If not, let the Members of this House take it up; let the bulk of the Congress Members fight it out. I can assure you that there will be no question of this Government being defeated and your going and fighting in the election if that is the type of barrier. Therefore, you can come forward, force the pace, have an official resolutioe of this House. Let it be known that in the best interests of the people of these 11 districts, it is very necessary that we join with Telangana. I have given you only the financial implications. Telengana and ourselves would together become about 20 districts. We will have a total income of over Rs. 34.0 crores according to the present budgetary situation. Again, the utilization of the waters of Siddeswaram Project has already been a bone of contention between Hyderabad and Andhra because of submersion of land in Telangana. Such problems will be easily solved between us. It must also not be forgotten that the people of this area have been entirely through history depending on the waters of Krishna and Godavari. As far back as 300 B. C. the Emperor Pulikesan ruled at Nasik and Nasik was the original home of Telugus. In other words, our historical progress was dependent on the river valley. Our life blood is dependent upon them. The whole prosperity of the people is dependent upon these two river valleys. Maharattas and Kannadigas have developed a new culture because of the impact of invaders. We have settled here. Therefore, by a method, by a process of will, this House can pass a resolution to the effect that we want Visala Andhra irrespective of the recommendations of the Fazul Ali Committee. Let it be done. Unless it is done, I am afraid that things cannot be improved.

I am afraid I have taken quite a long time on these two matters. I wanted essentially to talk on policy matters today. Many of the Members have spoken about the day-to-day matters in this debate. When the main budget is taken up in the month of June or July, I can devote a little more time to those matters. But I would like to say a word in regard to the fall in agricultural prices in this State. As you are aware, Sir, Members are feeling so badly that agricultural operations have become, to say the least,

ruinous to many people who have borrowed money for cultivation purposes for the last 3 or 4 years The price of paddy in Andhra was quoting at Rs. 33/- or Rs. 34/- whereas the Government price was Rs 18 /- Much money has been borrowed by the peasants and I believe that a Debt Relief Act is very necessary if conditions are to improve in Andhra, as far as agriculture is concerned

I am just giving this in advance so that the legislation may be brought forward in the next meeting of the Assembly in the month of July. A definite Debt Relief Act should be envisaged by this Government, as it is very necessary. As far as food stock in our State is concerned, I understand about 13,000 or 14,000 tons are to be released. If it has not been released till now I would request Government not to release it. I know foodgrains, if stored unduly, would deteriorate. But still I would plead with Government not to release the foodstock at present as it would depress agricultural market and effect agricultural operations in the State. I know there is a plan in the First Five Year Plan to build granaries and collect foodgrains and store them. So far as our State is concerned that would be a very good thing. But the release of these stocks at an in opportune moment would cause untold repercussion in the market. With these words, Sir, I submit, I am afraid we cannot accept the motion congratulating the Governor on his speech and the policy contained in it

The Hon Sri B. Gopala Reddi:—అధ్యక్షా, మూడు దినములనుంచి జరుగుచున్నటువంటి ఈ చర్చలో చాలామంది పాల్గొన్నారు. బహూశా, నాకు తెలిసినంతవరకు ఎప్పుడు ఏ చర్చలో గూడ ఇంతమంది పాల్గొనలేదు. 81 మంది సభ్యులు, నలుగురు మంత్రులు ఈ చర్చలో పాల్గొన్నారు. ఎన్నికలు తరువాత ప్రథమంగా, శాసనసభ సమావేశమగుచున్నప్పుడు, సహజంగా సభ్యులు తమ తమ జిల్లాలలోను, నియోజకవర్గంలోను ఉన్నటువంటి అనేక విషయాల గురించి చెప్పవలె ననేటటువంటి ఆతురత ఆవేశము వారి హృదయములలో ఉండబట్టి, ఇంతమంది ముందుకు వచ్చి, ఈ చర్చలో పాల్గొన్నారేమోనని అనిపిస్తున్నది. మీరు ఈ మూడు దినములలో ఇంతమందికి అవకాశం కలిగించినందుకు, మిమ్ములను నేను ప్రప్రథమంగా అభినందిస్తున్నాను. మొట్టమొదట కొంతమందికి 20 నిమిషాలు, 25 నిమిషాలు ఇచ్చి, తరువాత క్రమంగా 10 నిమిషాలు, 5 నిమిషాలు, 3 నిమిషాలని ఈ విధంగా వ్యవధి తగ్గించకుండా, మొదటనుండీ rationing పద్ధతి అవలంబిస్తూ ఉండినందువల్లనే, ఇంతమంది మాట్లాడడానికి అవకాశము ఏర్పడిందని అనుకొంటున్నాను.

ఇక ఎన్నికల విషయం చర్చకు వచ్చినప్పుడు ప్రభుత్వ పక్షమువారుగాని, మిగతా వారుగాని, ఏలాటి ఆవేశము లేకుండానే మాట్లాడినారు. దీనివల్ల ఒక విషయం స్థిరపడుతున్నది. జిల్లాలోని విషయములుగాని, ప్రజల విషయములుగాని మాట్లాడుచున్నప్పుడు, రాజకీయ విభేధాలు

లేకుండానే మాట్లాడుకోవచ్చునేమోనని అనిపిస్తున్నది. చాలామంది elections విషయం గురించి చర్చించలేదు కాబట్టి వాళ్ళలో ఏలాటి ఆవేశము లేకుండా ఉండినది. అందువల్ల శాసనసభలో గూడ ఆవేశము లేకుండా ఉండినది. కాని ఎవరైనా ఎన్నికల విషయం గురించి, గవర్నరుగారి ఉపన్యాసంలో ఉన్నదాన్ని విమర్శించడానికిగాని లేక opposition వారిని విమర్శించడానికిగాని పూనుకొన్నప్పుడు వారిలో కొంత ఆవేశము ఏర్పడింది ఆ విధంగా శాసనసభలో కూడా కొంత ఆవేశాన్ని కల్పించడానికి వారు ప్రయత్నం చేశారేమో అనిపిస్తున్నది. కాని, నూతనముగా ఎన్నికైన ఈ తరుణములో సభ్యులు తమ తమ నియోజకవర్గముల గురించి మాట్లాడుటకు చాలా కుతూహలంగా ఉండడం సమంజసమే. దానికి అందరికిని నా జోహార్లు అర్పిస్తున్నాను. ముఖ్యంగా ప్రజలయొక్క కష్టాలను తీర్చడానికి మన మందరము ప్రయత్నించవలసి ఉంటుంది. అందువలన, మనము కొంతవరకు మన రాజకీయ విభేదాలను పరిమితం చేసుకొని ప్రజలయొక్క సౌకర్యంకోసంగా మనము కాలాన్ని వినియోగించడం న్యాయంగా ఉంటుంది. కేవలం ఒక పాక్షికదృష్టితో చూసి, ప్రజలకు కావలసిన సౌకర్యాలను కలుగ జేయకపోతే ప్రజలకు ద్రోహము చేసినవారవుతాము. కనుక అన్నిపక్షాలవారున్నూ, ఇదే ఉత్సాహంతో, ప్రజలతో ఉన్నటువంటి సన్నిహిత సంబంధాలను వదలుకోకుండా, ప్రజలకు కావలసిన విషయాలను పదే పదే చెప్పుతూ, ప్రభుత్వముయొక్క కష్టసుఖాలనుగూడ కొంత సానుభూతితో చూడవలసిందని చెప్పు చున్నాను. ఒకవేళ ఆయా నియోజకవర్గములలో జరుగవలసిన కార్యాలు జరుగకపోవచ్చు. అది కాంగ్రెసు పార్టీ సభ్యుని constituency గాని, సోషలిస్టుపార్టీ సభ్యుని constituency గాని, కమ్యూనిస్టుపార్టీ సభ్యుని constituency గాని, కావచ్చును. ఏదైనప్పటికినీ, వారి కోర్కెలు వెంటనే జరుగకపోవచ్చు. అన్ని ఒకేతూరి జరుగుటకు వీలులేదు. కనుక మన మందరము ఈ విషయంలో అప్రమత్తతతో వ్యవహరించవలసిందని కోరుతున్నాను. ఎన్నికల విషయం బహుశా గవర్నరుగారు చెప్పకుండా ఉంటే, బాగుండేదేమోనని వావిలాల గోపాలకృష్ణయ్యగారు అన్నారు. కాని విదేశాలలో కొన్ని లక్షలమంది ఈ ఎన్నికలలో పాల్గొనేది మనం చూస్తూ ఉంటాము. లేకపోతే Middle East లో చిన్న చిన్న ఎన్నికలు జరుగుతూ ఉంటాయి. అక్కడ ఒకరి నొకరు చంపుకోవడం polling stop కావడం, ఇదంతా చూస్తూ ఉంటాము. అటువంటి రక్తపాతము ఇతర దేశాలలో చూస్తున్నప్పుడు, మన ఆంధ్ర దేశంలో, రెండుకోట్లమంది ప్రజలు గల ఈ ఆంధ్రదేశంలో 88 లక్షలమంది పోలింగుకు వచ్చి నప్పుడు ప్రతి నియోజకవర్గములో కూడ తీవ్రమైన పోటీ ఉండినప్పటికినీ, ఏలాటి పోట్లాటలు లేకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగినాయనేటటువంటి ముఖ్యమైన విషయాన్ని గవర్నరు గారు చెప్పకపోతే, ఈ గవర్నరుగారు ఇక్కడ పరిపాలనచేస్తూ, ఇంతపెద్ద విషయాన్ని గూర్చి ఒక వాక్యమైనా చెప్పలేకపోయినందుకు మా సంతాపాన్ని తెలుపుతున్నామంటారు. కాబట్టి గవర్నరుగారు అనవసరపు విషయాలు లేకుండా, సూక్ష్మంగా, క్లుప్తంగా ఈ ఎలెక్షన్ విషయం చెప్పారు. అయితే, ఈ ఎలెక్షన్స్ సక్రమంగా జరిగినాయా లేదా అనే విషయంలో అవి సక్రమంగా జరిగినాయని చెప్పవచ్చును. ఏలాటి రక్తపాతము లేకుండా, polling stop కాకుండా, నిర్ణ యించిన schedule ప్రకారం, ఎలెక్షన్స్ జరిగినాయి. కనుక సక్రమంగా జరిగినాయని చెప్పడానికి అవకాశం ఉన్నది. ఇతర దేశాల వారుకూడ వచ్చిచూచి, ఇంత తీవ్రమైన పోటీ ఉన్నప్పటికి కూడ, ఎలెక్షన్లు సక్రమంగా జరిగినాయని చెప్పడానికి వీలున్నది. కాని ఎన్నికలు సక్రమంగా జరగ లేదని చెప్పడానికి కూడ అవకాశమున్నది. నాకు తెలుసును. అనేకమంది ఎలెక్షన్సులో పెద్ద పెద్ద మొత్తాలు ఖర్చు పెట్టారు, చాలా జీపులు, కార్లు పెట్టారు. చాలా pamphlets ప్రచురించారు.

వార్తా పత్రికలకు చాలా చందాలిచ్చారు. ఈ విధంగా prescribed limit, 8 వేలుకంటే, ఎక్కువ ఖర్చు పెట్టినారు. కాబట్టి ఎలెక్షన్లు సక్రమంగా జరుగలేదని, బీద అభ్యర్థులకు న్యాయం జరుగలేదని, మహరాజులను, ధనవంతులను గెలిపించినారని చెప్పడానికి కూడ అవకాశమున్నది. అయితే, ఎలెక్షన్ ఖర్చులకు 8 వేలు చాలదని ఎలెక్షన్ కమీషన్‌వారే ఒప్పుకొంటున్నారు. Eelection Commissioner అయిన సేన్‌గారే, పార్లమెంటుకు ఇచ్చిన రిపోర్టులో, 8 వేల రూపాయలు చాలవని, ఇది తక్కువగా ఉన్నదని చెపుతున్నారు. ఏమైనప్పటికినీ, ఈనాడు rule ప్రకారం ఏ constituency లోగాని, 8 వేలకు మించగూడదని ఉన్నది. కాని ఆ rule ప్రకారం ఎన్ని constituencies లో 8 వేలకు మించకుండా జరిగిందో అభ్యర్థులకు తెలిసే ఉంటుంది. ఈ విషయంలో అనేక statements ఇవ్వడం జరిగింది ఆ దృష్ట్యా చూచినప్పుడు, ఎలెక్షన్లు న్యాయంగా జరుగలేదని చెప్పవచ్చును. ఈ విషయంలో శ్రీ సుందరయ్యగారు ఆవేశరహితంగా మాట్లాడినందుకు వారిని అభినందిస్తున్నాను. ఎలెక్షనుల విషయంలో నాగిరెడ్డిగారు మాట్లాడినప్పుడు House అంతా కొంచెము చకితమైంది. ఒక విధమైన ఆవేశం వచ్చింది. కాని సుందరయ్యగారు ఈ విషయాన్ని ఏలాటి ఆవేశము లేకుండా చెప్పినారు. అందుకు వారిని నేను అభినందిస్తున్నాను, వారు చెప్పినటువంటి విషయములు కూడ మనం గమనించవలసియున్నది. ఎలెక్షన్స్‌లో పోలీసు ఉద్యోగస్థులుగాని, డిప్యూటీ కలెక్టర్లుగాని, తాశీల్దార్లుగాని, ఇతర గవర్నమెంటు ఉద్యోస్థులు ఎవరుగూడ ఏలాటి అక్రమాలు చేయలేదు. ఆలాటి నింద ఎవరు చేయలేదు. గవర్నమెంట్ ఉద్యోగులకు, ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, invalid nominations ను valid చేశారనిగాని లేక ఇతర అక్రమాలేవైనా చేశారనిగాని, ఎవరు నిందించలేదు. వారు చెప్పింది ఒకే విషయము. అక్కడక్కడ భూస్వాములు, ధనికవర్గమువారు, వోటర్లు వారి అంతర్‌సాక్షికి అనుకూలంగా వోటు చేయడానికి వీలు లేనటువంటి పరిస్థితులు కలిగించినారనీ దీనిని ప్రభుత్వంవారు నిరోధించ లేకపోయినారనీ అన్నారు. అంతేకాని, గవర్నమెంటు ఉద్యోగస్థులు పొరబాటు చేశారని వారు అనలేదు. చాలా సంతోషం. ప్రభుత్వము ఫలానా పని చేయలేకపోయింది అంటే, ప్రభుత్వము చాలా పనులు చేయలేకపోయింది. మీరు చెప్పతూనే ఉంటారు. Prohibition సరిగా అమలు జరగడంలేదని, ఎక్కడ పడితే అక్కడ దొంగకల్లు తయారుచేయడం cottage industry మాదిరిగా జరుగుతూ ఉన్నదని, దాన్ని నిరోధించాలని సభ్యులు చెపుతునే ఉంటారు. కాని అక్కడక్కడ సముద్రతీరాలలో, కొండవాగులలో జరుగుతూ ఉంటే, గవర్నమెంటువారికి తెలియకపోవచ్చు, ఏ మారుమూలల్లోనో దొంగతనాలు రహస్యంగా జరుగుతూ ఉంటే, అటువంటి వాటిని ప్రభుత్వము నిరోధించలేకపోవచ్చు. అంతమాత్రాన, ఇది ప్రభుత్వము చేయలేకపోయింది కనుక మేము గవర్నమెంటును అభినందించలేకుండా పోతున్నాము అని చెప్పవలసి నటువంటి అవసరంలేదు.

ఎక్కడెక్కడ ఏమేమి జరుగుతూఉండేది తెలుసుకొనుట సాధ్యంకాదు. ఒకొక్కసారి ఈ విషయాలు ఎవరూ చూడలేకపోవచ్చు, మా విషయాలు మేమే చూడలేకపోవచ్చు, మాకు తెలిసినటువంటి విషయాలు వారికి తెలియకపోవచ్చును. ఈ విధంగా ఎదుటవారియొక్క విషయాలుమాత్రం తెలియక పోవచ్చు. అందువల్ల ఈ వాడు ఎక్కడెక్కడ మాకు ప్రతికూల పరిస్థితులు ఏర్పడినవో మాకువోట్లు ఇవ్వదలచుకొన్నవాళ్ళు ఎక్కడెక్కడ మాకు వోటు చేయలేక పోయివారో అది వారికితెలియదు. వారి వోటర్లు, ఎక్కడెక్కడ నిరోధింపబడినారో అదిమాత్రమే వారికి తెలుస్తుంది, గాని తక్కినవిషయాలు

తెలియకుండా పోతుంది. కనుక ఈ ఎన్నికల విషయంలో అట్టే ఆవేశము కలుగజేసుకోకుండా ఉండడం మంచిదేమో అనుకొంటాను. అందువల్ల, ఈ విషయంలో ప్రభుత్వము అటువంటి చర్యలను నిరోధించ లేకపోయినది. ధనికవర్గం ఏమో చేసింది అని అనుకోవడం సరికాదు. నిరసించడానికి పూనుకొంటె, ఎవరైనాసరే, ధనికవర్గం గావచ్చును, భూమిలేనటువంటివారు గావచ్చును, ఎవరైనాగాని తమ దౌర్జన్యంచేత, బలవంతంచేత వోటర్లయొక్క అంతర్‌సాక్షికి వ్యతిరేకంగా వోటుచేయవలెనని నిర్బంధన చేసినారంటే, వారు ఏ పార్టీవారైనాసరే, అటువంటి వాళ్ళందరిని నిరసించడానికి నాకేమి ఆక్షేపణలేదు. ఎవరైనాగాని, వాళ్ళ ఇష్టప్రకారం వోటుచేయడానికి అధికారం ఉండాలి. కాని ఈనాడు అటువంటి పరిస్థితులులేవు. నాకు తెలుసును. కొన్నికొన్ని గూడెములలో ''అయ్యా మేము మీకు సానుభూతిగా ఉన్నాముకాని మా గూడెములో మీకు వోటు చేయడానికిగాని, canvass చేయడానికిగాని వీలులేకుండా ఉన్నది. ఆ విధంగా చేసినట్లయితే, మా కుప్పలు ఏమవుతాయో తెలియదు,'' అని అక్కడి ప్రజలు చెప్పడం జరిగింది. Secret ballot ఉన్నదిగనుక, వోటర్లందరికి వాళ్ళకు ఇష్టంవచ్చినట్లుగా వోటు చేయడానికి అనుకూలమైన వాతవరణం ఉండాలి. అది కేవలం ఒక పక్షంవారు చేసినారని, ఇంకొక పక్షంవారు చేయలేదనే మాట నేను ఒప్పుకోలేకుండా ఉన్నాను. అనేకమంది ఆడవాళ్ళువచ్చి ఈ విషయం చెప్పినారు. నేను అనేక నియోజకవర్గాలలో తిరుగుతున్నప్పుడు చెప్పారు. ''అయ్యా మేమంతా కాంగ్రెస్‌పార్టీకే, నెహ్రూపార్టీకే, గాంధీపార్టీకే వోటుచేయ దలచుకొన్నాము. కాని మా మగవాళ్ళుమాత్రం మేము ఆవిధంగా వోటుచేయడానికి అనుకూలంగా లేరు. వాళ్ళంతా కమ్యూనిస్టు సిద్ధాంతాలమీద, సోషలిస్టు తత్వాలమీద ఉన్నారు. మాకుమాత్రం మీకే వోటుచేయవలెనని ఉన్నది'' అని చెప్పినారు. కనుక ఆ విధంగా భర్తలు చేసేటటువంటి బలవంతాన్ని ఎవరు నిరోధించగలరు, కాబట్టి ఇదంతా గవర్నమెంటువారు నిరోధించలేక పోయినారని చెప్పడం న్యాయంకాదు. భర్తలు ఎట్లా వోటు చేసినారో భార్యలుకూడ అట్లే వోటు చేయవలసివచ్చింది. ఆ విధంగా చేసినారు. అదేవిధంగా కొనిన విషయాలలో భర్తలు లేకపోతే, కుమారులు ఎట్ల వోటు చేసినారో తల్లులుకూడ అట్లే వోటు చేశారు. వాళ్ళు ఆ విధంగా చేసినారంటె, ఒక పార్టీయొక్క సిద్ధాంతాలను తెలుసుకొని చేయడంకాదు. కాని సహజంగా వాళ్ళభర్తలు, కుమారులు ఎట్లా నడచుకొంటారో అదేవిధంగా చేయవలసియుంటుంది. కనుక అదంతా ప్రభుత్వము నిరోధించ లేకపోయిందని చెప్పడంలో న్యాయంలేదేమో అనుకొంటాను. మొత్తంమీద స్థూలంగా చూస్తే ఎన్నికలు సక్రమంగానే జరిగినాయనే చెప్పవలసియుంటుంది. ఒక్కొక్క చోట ఎంత ఉద్రిక్తమైన వాతావరణం ఉండినప్పటికీకూడ, ఏ పోలింగు స్టేషన్‌వద్దగాని, ఏలాటి roudyism లేకుండా ఎన్నికలు శాంతంగా జరిగినాయి. కొన్నికొన్నిచోట్ల 80%, 90%కూడ పోలింగు జరిగిందంటే ఆశ్చర్యపడవలసిన విషయము. ఎన్నికలలో ప్రజలు ఇంత ఉత్సాహం చూపినందుకు నిజంగా వారిని మనం అభినందించవలసి యున్నది.

ఇక జగ్గయపేట మెంబరు 'ఏదో రష్యా మీద అభిమానం చూపిస్తూయుంటే, అక్కడ ఆదర్శమైన వాతావరణం కల్పించి, కర్షకులకు, కార్మికులకు న్యాయమైన మార్గాలలో పరిపాలన చేస్తూయుంటే, దాన్ని అభినందించినందుకు లేకపోతే అనుసరించాలని ప్రయత్నం చేసినందుకు అది మా తప్పిదమా'! అన్నారు. అంతేకాదు, ఇంకా అనేక విషయాలు చెప్పవచ్చు. ఈనాడు Planning Commission వారికి మేము

అడుమానంఅయిపోయినామని, ఈ రాష్ట్రాన్ని Planning Commission వారికి mortgage చేసినారని రాజుగారు అంటూ ఉండినప్పుడు, రష్యామీద ఇంత అభిమానం చూపిస్తూ, అక్కడ ఏది జరిగితే, ఆ మాదిరిగానే హిందూదేశములో కూడా చేయవలెనని ఉండినప్పుడు హిందూదేశములో ప్రజల ఉత్సాహాలను రష్యాకు mortgage చేస్తారనుకొంటే, అదిమాత్రం మాతప్పా? మేము అట్లా అనుకోడానికి మాకు మాత్రం అధికారంలేదా? రాజకీయ సిద్ధాంతాలలో వ్యతిరేకత వస్తూ ఉంటుంది వారికి ఒకచోట అభిమానం ఉంటే, మాకు ఇంకొకచోట అభిమానం ఉన్నది. వారు చేసినటువంటిది న్యాయంకాదని మేము అనుకొంటున్నాము. మేము చేసేపని న్యాయంకాదని వారు అనుకొంటున్నారు. కాబట్టి రాజకీయ పార్టీలు విభేదాలు ఉత్పన్నంకావడానికి అవకాశమున్నది. ఏ అభిప్రాయం సరిఅయినదో ప్రజలు నిర్ణయిస్తూ ఉంటారు. వారు ఎట్లా నిర్ణయించినప్పటికి మన మందరముకూడ శిరసావహించవలసిన వాళ్ళమే. ఒకసారి అది మాకు న్యాయం కావచ్చును. ఇంకొకసారి అన్యాయం కావచ్చును. ఈ మాదిరిగా ఆ ఉయ్యాలలో ఊగుతూ ప్రజాస్వామికము జరుగుతూ ఉండవలెనని మా ఉద్దేశ్యము. ఇప్పుడు కమ్యూనిస్టులు elections లో జయంపొందితే మళ్ళీ elections జరుగవేమోనని నేనుకూడ చెప్పినది వాస్తవమే బహుశా జవహర్లాల్ నెహ్రూ చెప్పినారో లేకపోతే కాంగ్రెస్ ప్రెసిడెంటు తప్పకుండా చెప్పినారనుకొంటాను. మాకు నిజంగా అటువంటి అనుమానం ఉన్నది. కమ్యూనిస్టుపార్టీ elections లో పాల్గొని Central Government నుకూడ స్వాధీనం చేసుకొనినప్పుడు, ఈనాడు ఎలెక్షన్లు ఏ విధంగా జరుగుతున్నాయో, అదే విధంగానే జరుగుతాయని మాకు నమ్మకంలేదు. ఆ విశ్వాసాన్ని మాకు కలిగించండి. అప్పుడు ఆ విశ్వాసం ప్రకారం చెప్పతామేగాని, మాకు విశ్వాసం లేనంతకాలము అవిశ్వాసాన్ని ప్రకటించడానికి మాకు అధికారంలేదా? ఈ విధంగా మూలసిద్ధాంతాలలో వ్యతిరేక భావాలు ఉన్నాయి కాబట్టి మాకు కొన్ని అనుమానాలు ఉన్నాయి. ఈ దేశమంతాకూడ అమ్మడు (mortgage) చేస్తారేమోననే అనుమానం మాకు ఉన్నది.

An. hon. Member:—అధ్యక్షా! కేంద్ర ప్రభుత్వము నెహ్రూగారి అధ్వర్యమున కాంగ్రెసు యజమాన్యం క్రింద ఉన్నపుడు, ఒక రాష్ట్రములో కమ్యూనిస్టుపార్టీ అధికారానికి వచ్చినపుడు elections లేకుండా ఎలా ఉంటాయో ముఖ్యమంత్రిగారు వివరించగలరా?

The Hon. Sri B. Gopala Reddi:—ఒకరాష్ట్రములో మీరు ప్రభుత్వమునకు వస్తే అంతటితో మీరు ఊరుకుంటారా! ఇంకో రాష్ట్రానికి పోకుండా ఊరుకుంటారా? ఈనాడు కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రదేశములో ప్రభుత్వానికి వచ్చిందంటే, రేపు హైదరాబాదు పట్టుకొంటారు, తిరువాన్కూరు పట్టుకొంటారు, కేంద్ర ప్రభుత్వాన్నికూడ పట్టుకోడానికి ఆశిస్తారు. సహజంగా ఏ రాజకీయపార్టీ అయినా చేసేటటువంటి పనే అది. అందువల్ల దీనిని ప్రాతిపదికగా, ఒక శంఖుస్థాపన క్రింద తీసుకొని ఇంకా పైకి ఎగ్రబాకి కేంద్రప్రభుత్వాన్నికూడా పట్టుకొని Constitution అంతా మార్చి ఒక్కసారిగా రష్యాలో జరిగినట్లుగానో, లేక చైనాలో జరిగినట్లుగానో చేస్తారని మేము అనుకోవడంలో తప్పేమీలేదు. కొన్ని భయాలు మాకు ఉన్నాయి, కొన్ని భయాలు మీకూ ఉన్నాయి. ఏమైనప్పటికి, కొంతవరకు ప్రజాస్వామిక విధానానికి అనుకూలంగా, సాంప్రదాయసిద్ధంగా పరిపాలన చేయవలెనని మేము ప్రయత్నం చేస్తున్నాము. ప్రజాస్వామిక సిద్ధాంతాలతో ఎంతవరకు మీకు విశ్వాసమున్నదో నామటుకు నాకు తెలియదు. మీ పూర్వచరిత్రబట్టిగాని మీయొక్క ఆప్తబంధువుల వైఖరినిబట్టిగాని,

(Sri B. Gopala Reddi) [27th April, 1955

ఒక్కొక్కసారి నాకు ఈ విధంగా అనుమానం వస్తూ ఉంటుంది. కాబట్టి, ఈ విషయములో ఆవేశపడనక్కరలేదు. మీ సిద్ధాంతాలను మీరు పూర్తిగా నమ్మండి; మా విశ్వాసాలను మమ్మలను గట్టిగా నమ్మనీయండి. ఎవరైనప్పటికి ఏ పార్టీ అయినా వాళ్ళ విశ్వాసాలమీద పూర్తిగా నమ్మకం ఉన్నప్పడే అందరికి సంతోషంగా ఉంటుందని నా ఉద్దేశ్యము. ఏమైనప్పటికి elections విషయంలో అట్టే ఆవేశంలేకుండా మన కార్యక్రమం సాగించుకొంటే మంచిదని అనుకొంటాను. మొత్తంమీద ఈ విషయంలో కొంత ఆవేశము ఉండినప్పటికినీ సుందరయ్యగారు, నాగిరెడ్డిగారు, ఇంకా ఇతర కమ్యూనిస్టు సోదరులు లేనిపోనివి ఏమి చెప్పలేదు. ఏవో కొన్ని చెప్పదలచుకొన్న విషయాలు చెప్పి సభామర్యాదను కాపాడినందుకు వారిని అభినందిస్తున్నాను.

తరువాత సుందరయ్యగారు, ప్రతిపక్ష నాయకులుగా, విశాలాంధ్ర విషయం చెప్పినారు. ఈ విషయాన్ని గురించి ఫజ్‌లాలీ కమీషను విచారణ చేస్తున్నది. Supreme Court Judge గా ఉండినటువంటివారు Chairman గాను, కుంజ్రూ, ఫణికర్ మొదలైనటువంటివారు మెంబర్లుగాను ఆ కమీషనులో ఉంటున్నారు. వారు మన ఆంధ్రదేశమునకు వచ్చి, విచారణ చేసినారు. ఈనాడు పంజాబులో వారు పర్యటనచేస్తూ ఉన్నారు. ఇంకా, అస్సాము, U. P. మాత్రము పర్యటన చేయవలసియున్నది. వారు పర్యటన ముగించిన తరువాత, report ఇస్తారు. బహుశా, జూన్‌లో కాకపోయినా, ఆగస్టులోనైనా రిపోర్టు ఇస్తారని ఆశిస్తున్నాను. వారు మన ఆంధ్ర దేశమునకు వచ్చినప్పుడు, అన్ని ప్రాంతాలలోను విచారణ చేసినారు. అప్పుడు ఆంధ్రదేశములో అన్ని పార్టీలవారు కూడ వారికి మెమోరాండాలు ఇచ్చుకొన్నారు. గవర్నమెంటు కూడ చెప్పవలసింది చెప్పింది. అటువంటి పరిస్థితులలో మేము మార్చి 28 వ తేదినాడు ప్రభుత్వమునకు వస్తే, ఈ నెలరోజులలో విశాలాంధ్రకోసం మీరు ఏమి చేశారని, గవర్నరుగారి అడ్రసులో దీని విషయం ఏమి కనపడదని అంటే ఈ నెలరోజులలో మేము ఏమి చేయవలెనని ప్రతిపక్షంవారి ఉద్దేశమో నాకు అర్థం కావడంలేదు. అందులో ఒక సునితమైనటువంటి విషయం కూడ ఉన్నది. మనం అట్టే అధికారాన్ని చలాయించే విషయం కాదు అది. నాకు తెలిసినంతవరకు, హైదరాబాదులో దీనికి కొంత వ్యతిరేకత ఉన్నది కనుక ఈ విషయంలో మనం కొంత చాకచక్యంగా పనిచేసుకోవాలి. మనం ఇక్కడ విశాలాంధ్ర! విశాలాంధ్ర! అని ఎలుగెత్తుతూ ఉంటే, అక్కడ హైదరాబాదులో "మాకు తెలంగాణా కావాలి, విశాలాంధ్ర అక్కరలేదు" అని అంటారు. ఈ గుంటూరు, అదులాపురం వాళ్ళంతా ఆధిపత్యం చెలాయించాలని ప్రయత్నం చేస్తున్నారేమోననే అనుమానం అక్కడ వాళ్ళకు ఎక్కువగా కలుగుతూ ఉన్నది. హైదరాబాదులో కొంతమంది మిత్రులు ఈ విషయమే నాకు తెలియజేశారు. కాశేశ్వరరావుగారిని ఈ విశాలాంధ్ర గురించి మాట్లాడకుండా చేయండి అని చెప్పారు. మనం హైదరాబాదు విషయంలో మాట్లాడే కొద్ది హైదరాబాదులో దీనికి వ్యతిరేకత ఎక్కువవుతున్నది అని కొంతమంది మిత్రులు హైదరాబాదులో చెప్పినారు. కనుక మనం ఈ కార్యాన్ని చాలా సునిశితంగా చేయవలసిన అవసరము ఎంతైనా ఉన్నది. ఈ విషయంలో ప్రతిపక్షంవారికి, అందరికి నేను హామీ ఇస్తున్నాను. దీనిని చేయవలసిన విధంగా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాము. రేపు మేము ఢిల్లీకి పోయినప్పుడుగాని, లేక హైదరాబాదుకు పోయినప్పుడుగాని ఈ విషయమై, రహస్యంగాగాని, బహిరంగంగాగాని, ఎట్లా ప్రచారం చేయడానికి వీలు అవుతుందో, ఎదేది మాట్లాడవలెనో, వారికి ఎటువంటి అనుమానా

యున్నాయో అదంతా తెలుసుకొని, అటువంటివి తీర్చడానికి ప్రయత్నం చేయవలసియున్నది. వారికి కొన్ని అనుమానాలున్నాయి. "రేపు విశాలాంధ్ర వస్తే మా services అంతా ఏమవుతాయో, మీరంతా చదువుకొన్న వాళ్ళు, Graduates, Medical graduates, Engineering graduates మొదలగు డిగ్రీలు పొందినవారు చాలామంది ఉన్నారు, ఇక్కడ మేమంతా ఉర్దూ చదువుకుంటూ వచ్చినాము. రేపు Public Services Commission లో మా వాళ్ళు మీతో compete చేయలేకపోవచ్చు. కనుక services లో ఏమి అవుతుందో" అనే అనుమానం వాళ్ళకు ఉన్నది. రెండవది మీరంతా మెజారిటీలో ఉంటారు, మీరు $\frac{2}{3}$ లో ఉంటే, మేము $\frac{1}{3}$ లో ఉంటాము, కాబట్టి మీరంతా కేవలం ఏ గోదావరి జిల్లాలో లేకపోతే రాయలసీమో, లేకపోతే శ్రీకాకుళమో develop చేసుకొంటారు, హైదరాబాదును ఉపేక్ష చేస్తారనే అనుమానం కూడా వాళ్ళకు ఉన్నది. ఈ రెండు అనుమానాలు వాళ్ళకు ఉన్నప్పుడు, వాటిని తీర్చడానికి ప్రయత్నం చేయవలసియుంటుంది. అక్కడ ప్రజాభిప్రాయాలకు అనుకూలంగా ప్రయత్నం చేయవలెనే గాని, ఇది కేవలం గవర్నమెంటు వారు బహిరంగంగాగాని, అసెంబ్లీలోగాని, లేక మరేదో విధంగా చేసేటటువంటి విషయం కాదు. కనుక ఈ ఒక్కమాసంలో మేము ఏమి చేయలేదనే అభిప్రాయం పెట్టుకోకూడదని కోరుతున్నాను. ఈ ఒకమాసంలో మేము ఏమి చేయవలెనని మీరు ఆశిస్తున్నారో నాకు తెలియదు. మా కర్తవ్యాన్ని మేము విస్మరించలేదు. అయితే ఇది కేవలం సునిశితమైన విషయం గనుక మనం కొంత చాకచక్యంగా పనిచేయవలసి యుంటుందని మనవి చేస్తున్నాను.

ఇక ప్రాజెక్టులవిషయం అన్నిటికన్న ఎక్కువగా ఈచర్చలో వచ్చింది. చాలా సంతోషమైన విషయం. ఎక్కడకు పోయినప్పటికికూడా స్కూళ్ళు కావాలని, కాలేజీలు కావాలని కాకుండా నీటికాలువల విషయం. చెరువులవిషయం రైతులు చెప్పతున్నారు. అది చాలా సంతోషకరమైనవిషయం. కొందరు పట్టణవాసులు కొందరు లాయర్లు, అయ్యా, Separation of Executive and Judiciary ఎప్పుడు అమలు జరుపుతారు, అని అడుగుతూ ఉంటారు. నాకు తెలిసినంతవరకు, నేను అన్ని జిల్లాలు చూచి ఉన్నాను. కనుక, రైతులైనటువంటివారు పల్లెటూళ్ళవారు Separation of Executive and Judiciary ఎప్పుడు అని అడగరు. ఎప్పుడు అడిగినప్పటికి కూడా వకీళ్ళు అయినవాళ్లే అడుగుతూ ఉంటారు. ఎవరైనా అయ్యా మా గుంటూరు జిల్లాలో ఎప్పుడు పెడతారు, మా కృష్ణా జిల్లాలో ఎప్పుడు అమలుపరుస్తారు అని అడిగితే, ఆయనను 'తమరు B.A.B.L., కదా' అని అడుగవలసిన అవసరము లేదు. ఆయన లాయరే అని మనము అనుకోవచ్చు. వాళ్ళకు దానిలో ఎక్కువ ఆసక్తి వున్నది. కాని రైతులైనటువంటివాళ్ళు మాకు నీరు కావాలి, మాకు ఎప్పుడూ కూడా క్షామ పరిస్థితులు ఉండవలసినదేనా? ఈ దారిద్ర్యం తాండవమాడవలసినదేనా, మాకు ఎప్పుడు ముక్తి అని చెప్పి—మన రామకృష్ణరాజుగారు 'అయ్యా మీరు తుంగభద్ర ఎగువకాలువ అంటారు. వంశధార అంటారు. మా చిత్తూరు సంగతి, మా కార్వేటినగరం సంస్థానం సంగతి ఏమిటి? పుత్తూరు తాలూకా సంగతి ఏమిటి? అని అడిగినట్లుగా—అడుగుతూ ఉంటారు.

Sri R. B. Ramakrishna Raju:—నేనూ ఒక B.A. B.L., నే నండి.

The Hon. Sri K. Venkata Rao:—అదే నేను కూడా మనవి చేస్తున్నాను.

27th April, 1955

The Hon. Sri B. Gopala Reddi:—మీరుకూడా ఇందాక ప్రశ్న వేశారని జ్ఞాపకం నాకు.

ఏమైనా ఈనాడు కాలువల విషయంలో పని చురుకుగా జరుగుతున్నందుకు చాలా సంతోషం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం మనకు సహాయం చేస్తున్నందులకు సంతోషం.

అయితే కేంద్రప్రభుత్వంవారు కొన్ని షరతులు పెడుతున్నారని, అందువల్ల మన ఆంధ్రదేశం యొక్క భవిష్యత్తునంతా వారికి అడుమానం పెడుతున్నారని, తణఖా పెడుతున్నారని కొందరు మిత్రులు విమర్శించారు. కేంద్రప్రభుత్వంవారు మనకు పరాయి వాళ్ళుకారు. వారు మనకు పెద్దలు. మనదేశ వమాన్ని ఆకాంక్షించేవారే కాని ఇంకెవరోకారు. ఈనాడు వారుకోరినది ఏమిటి? వారు ఆంధ్రదేశానికి ఏ ప్రమాదం కలుగజేశారు? వారు చెప్పినదేమిటి? "రు. 122 కోట్లు ఖర్చుపెట్టి నందికొండ ప్రాజెక్టు నిర్మించాలని కోరుతున్నారు; సరే, మేముకూడా సహాయము చేస్తాము" అన్నారు. ఇంత పెద్దమొత్తాన్ని ప్రజలదగ్గరనుంచి అప్పుతీసుకొని ఖర్చుపెడుతున్నప్పుడు కొంతశ్రద్ధ తీసుకొనడం అవసరం. రేపు ప్రొద్దున ఇంకొకరకమైన ప్రభుత్వంరావచ్చు. వచ్చే 5 సంవత్సరాలలో, 10 సంవత్సరాలలో, 15 సంవత్సరాలలో ఏపార్టీవారుకాని, ఏతత్వము కలవారుకాని ఇక్కడ అధికారములోనికి రావచ్చును. అటు శ్రేంటప్పుడు "మేము ఖర్చుపెట్టే రు. 122 కోట్ల వాయిదాలమీద మీరు తీరుస్తారా లేదా అనేవిషయం మేము తెలుసుకోవలసి ఉన్నది" అని అడగవచ్చు. ఎవరైనా అప్పిచ్చేవాళ్ళు అప్పుకోరినవాడు తీర్చ గలడా, లేదా అనేటటువంటి credit-worthiness గురించి తెలుసుకొనుటకు ప్రయత్నం చేయడం మంచిది. కాని ఏదో అడుగుతున్నారు కాబట్టి, ఆంధ్రులంతా మంచివాళ్ళు కాబట్టి, ఈ రు. 122 కోట్లు మేము ఇస్తున్నాము అనడానికి వీలులేదు. మన శాసనసభయొక్క వ్యక్తిత్వముగాని, ప్రభుత్వము యొక్క మర్యాదగాని కుంచించాలని, హ్రస్వపరచాలని వాళ్లు అడిగిన దేదీలేదు. వారు కోరినదేమిటి? "మీరు, మీ ప్రభుత్వంవారు, మీ శాసనసభ మీ ఆయవ్యయాలనన్నిటిని చూచుకొని ఈ ప్రాజెక్టు మాకు పంపించినప్పుడు మీరు ఏమిచెప్పారో దానిని పాటించ"మని చెప్పారు. క్రొత్తగా వాళ్ళు ఏమికోరలేదు. ఈ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం దగ్గరకు, Planning Commission వారి దగ్గరకు పంపించి నప్పుడు, మన ఇంజనీర్లు, మన administrator లు, మన Board of Revenue వారు కొన్నికొన్ని విషయాలను వారికి వ్రాసిపంపారు "బంజరుభూముల అమ్మకంవల్ల మేము రు. 17 కోట్లు సంపాదించబోతున్నాము, water rate వల్ల ఇంతలాభం రాబోతున్నది, లేకపోతే betterment levy వల్ల ఇంత ఆదాయం వస్తుంది. మా land revenue ఆదాయం ఈ మొత్తరుగా ఉంది. కాబట్టి మీరు ఇచ్చేఅప్పు 30, లేక 40 దీర్ఘవాయిదాలలో తీర్చుకోగలం" అని చెప్పి నందికొండ స్కీమును పంపారు. దానిని కేంద్రప్రభుత్వంవారు మంజూరు చేశారు. అక్కడకూడా కుబేరునివలె అపారంగా డబ్బుఉండి ఇస్తున్నటువంటిదికాదు. వాళ్ళుకూడా అప్పుతీసుకొని రావలసిఉన్నది. Deficit financing చేసుకోవలసి ఉన్నది. వాళ్ళుకూడా అనేక రకములైన పన్నులు విధించి ఆ వచ్చేడబ్బును Planning Commission వారికి ఇవ్వవలసి ఉన్నది. అటువంటి పరిస్థితులలో వారు కోరినటువంటి షరతులు మూడు. ఆ షరతులకు ఒప్పుకుని నందికొండ ప్రాజెక్టుకు ఆగస్టులోనో అక్టోబరులోనో శంఖుస్థాపన చేసుకొనివచ్చే 5 సంవత్సరములలో మొదటి ఘట్టం పూర్తిచేసుకోవడమో; లేదా "మీరు పెట్టిన షరతులు అవమర్యాదకరంగా ఉన్నవి, వాటిని అంగీకరించుటకు వీలులేదు; మీరు నందికొండ ప్రాజెక్టుకిస్తే ఇవ్వండి, లేకపోతే లేదు, మేము మీ షరతులను ఒప్పుకోవడానికి లేదు" అని చెప్పడమో?

27th April, 1955] (Sri B. Gopala Reddi)

అది ఈనాడు మనచేతులలో, మన శాసనసభ్యుల చేతులలో ఉన్నది మాకు నందికొండ వచ్చినా రాకపోయినా పరవాలేదు, ఈ షరతులను మేము ఒప్పుకోవడానికి లేదు అని చెప్పడానికి మనకు అధికారం ఉన్నది. ఆ మాదిరిగా చెప్పండి కావాలంటే.

Sri P V. R Gajapathi Raju·—Sir, I did not say that we did not want Nandikonda. I only meant that the Government should have thought it out I think I won't be wrong in saying, when the Assembly was prorogued in November last, there was no question of the conditions or the terms envisaged in the Governor's Address being accepted by our Government. By the time we met in April, these three are the major conditions. I am not against Nandikonda or any other project I want to be absolutely clear. In that connection, I referred to the fact that we had already a deficit budget and we had merely to add another one crore and a half. I regretted it in the case of exemption of ryots paying Rs. 10/- and less. The Hon. Mr. Venkata Rao said, "Other Congress Governments had accepted the position of being subservient to the Planning Commission and what is the harm in Andhra accepting the same situation." The Hon. Mr. Gopala Reddi now wants to state that I am against Nandikonda project. I am for Nandikonda. The only alternative is, because we want Nandikonda we have to sell ourselves, would it not have been Possible for the Government to rebel? After all, what is the worse to happen to the Congress party?

MR. SPEAKER:—The hon. Member has made his point quite clear.

Sri P. V. R. Gajapathi Raju.—Sir, I may be permitted to finish. If Congressmen are interested in maintaining the sovereignty of this House, let them rebel against the Congress party, get defeated in the coming elections, and then it would be good for democracy in this country.

The Hon. Sri K. Venkata Rao:—Sir, on a point of personal explanation. The hon. Member has misquoted me. Neither the Andhra State nor any other State in India is subservient to the Planning Commission. I repudiated that suggestion. As a matter of fact, he made the allegation and I repudiated it and I repudiate it further. We need not rebel. We and Delhi are one and we are going to have hundred Nandikondas and we are going to save democracy, not he nor his friends in the Opposition.

[27th April, 1955

The Hon. Sri B. Gopala Reddi:—కేంద్ర ప్రభుత్వం వారు పెట్టిన షరతులేవీ క్రొత్తవి కావు. ఈ స్కీమును మనము ఒప్పుకొని వారికి పంపించినపుడు ఉన్న విషయములే కాని క్రొత్తగా వారు అడిగిన వేవీ లేవు. మనము పంపిన estimates లో బంజరు భూముల అమ్మకము వల్ల మేము 17 కోట్ల రూపాయలు సంపాదించ గలమని, betterment levy వల్ల ఇంత water rates పెంచడం ద్వారా ఇంత, land revenue ఇంత వస్తుంది అని అంచనాలు వేయబడ్డాయి. ఈ నాడు మనము World Bank వారికి అప్పుకు application పెట్టుకుంటే కూడా వారు మన financial position గురించి అడుగుతారు.

Sri P. V. R. Gajapathi Raju:—Would the Government place the documents before the House? The other day I asked them to be placed on the table of the House I may read out the small note that I handed over to Mr. Gopala Reddi.

> "Can Government lay the papers on table of the House, dealing with the correspondence that took place between the Planning Commission and the Andhra Government in regard to the Nandikonda project which has led to the acceptance of terms, financial, etc."

This is very important as the terms extend to the whole State, not only to the project area. Mr. Sanjiva Reddi and Mr. Gopala Reddi said "it is not possible in the best interests of the Government to lay the papers on the table of the House." Therefore, when I said to Mr. N. Sanjiva Reddi that I would put a short notice question, he said that I might put the question, but even then he would answer that the papers could not be laid on the table of the House. Mr. Sanjiva Reddi opened the file twice and dramatically closed it when Mr. P. Venkateswarlu was talking. So, I want to know whether the Government would lay on the table of the House all the correspondence that took place between the Andhra Government and the Planning Commission and the Government of India

The Hon. Sri B. Gopala Reddi:—ఆ విషయం ఆలోచిస్తాము. ఎవరికి చెప్పకూడనటువంటి గూఢ రహస్యాలు, చిదంబర రహస్యాలేమీ లేవు అందులో. ఏమైనప్పటికిని నేను చెప్పేది మీరు విశ్వసించండి. మొదట స్కీమును పంపించినపుడు ఉన్నటువంటి విషయములే తప్ప, క్రొత్తగా వాళ్ళేమీ షరతులు పెట్టి మనయొక్క మర్యాదకు భంగము కలుగజేయలేదు. అంతే కాక ఈనాడు ఇతర ప్రాంతములలో కొన్ని కొన్ని ప్రాజెక్టులు నిర్వహించబడుతున్నాయి. ఇటీవల వచ్చినటువంటి ప్రాజెక్టులకు అన్నిటికి కూడా ఈ మాదిరిగా వాళ్ళు అడుగుతున్నారు. అందులో తప్పలేదు. ఇంత పెద్ద మొత్తము వాళ్ళు ప్రజలవద్దనుంచి అప్పుగా తెచ్చి మళ్ళీ చెల్లించవలసి ఉన్నప్పుడు వాళ్ళు ఎవరికైతే అప్పు ఇస్తున్నారో వాళ్ళుకూడా దీనిని సక్రమంగా చెల్లించవలెననే ఉద్దేశ్యంతో

27th April, 1955] (B. Gopala Reddi)

చేస్తున్నదే కాని, ఎవరియొక్క గౌరవాన్ని భంగము చేయుటకు వారు పూనుకోలేదు. మన భవిష్యత్తునకు అవరోధమని చెప్పి మనము అనుకోనవసరము లేదు. ఈ షరతులు మనయొక్క మర్యాదకుగాని మనయొక్క ప్రతిపత్తికిగాని ఏలాటి చెరుపు చేయవని మా ఉద్దేశ్యము.

ఈ సందర్భంలో రు. 10 ల లోపు శిస్తుమాఫీ విషయం కూడా ముఖ్యంగా వస్తున్నది. ఒక్క నందికొండ ప్రాజెక్టుకోసమని ఇంతకుముందు చేసినటువంటి ప్రకటనను మీరు ఉల్లంఘిస్తున్నారని కొందరు సభ్యులు అన్నారు. నిజమే. ఒక ప్రకటన జరిగింది. కాని ప్రకటన జరిగిన తరువాత మనము అనేకమంది పెద్దలతో, రెవిన్యూబోర్డుతో, కలెక్టర్లతో, ఢిల్లీలో Planning Commission వారితో, అప్పటి Finance Ministry మొదలైన వారందరితో సంప్రదించి, ఒకవేళ మనము తొందరపడి చేసినామేమో అనుకుంటే కూడా తప్పేమీలేదు. ప్రకాశంగారి ప్రభుత్వం ప్రకటన చేసింది కాబట్టి Planning Commission ఢిల్లీలోని Finance Ministry ఇక్కడ కలెక్టర్లు Board of Revenue అందరు చెప్పినప్పటికికూడా, మేము ప్రకటన చేసినాము కాబట్టి ఆ ప్రకటనమీదనే నిలబడతాము అని ఒక రకమైన మిథ్య అయినటువంటి పరువుమీద నిలబడడం అంత మంచిదికాదేమోనని నేను అనుకుంటున్నాము. అవసరమైతే అనేక విషయాలలో మీరు చెప్పినపుడు మేము మా అభిప్రాయాలను మార్చుకోవచ్చును. ఆ విధంగా మనము adjust చేసుకొని పోవాలిగాని, కేవలం మేము ఒక ప్రకటన చేసినాము కాబట్టి ఆ ప్రకటనమీదనే నిలబడ వలెనని అనుకోవడం న్యాయంకాదు. ప్రకాశంగారు చిన్న చిన్న రైతుల ఇబ్బందులుచూచి, ముఖ్యంగా ఈ non-delta తాలూకాలలో ఉన్నటువంటి చిన్న రైతుల ఇబ్బందులు చూచి ఈమాదిరిగా చేస్తే బాగుంటుందేమోననే ఉద్దేశ్యంతో వారు ప్రకటనచేసినమాట వాస్తవం. ముందు వెనుకలు చూడనటువంటి సర్వసేనానివారు, తరువాత ఏమవుతుంది, తన army ఏమవుతుంది, అనేటటువంటి విషయంకూడా అక్కరలేదు. ఏదో ఒక విషయం అనుకొన్నపుడు దాని ముందువెనుకలు చూడకుండా ముందుకుపోవాలనే ఉద్దేశంతో వారు కుతూహలంతో చేసి వుండవచ్చును. కాని నాబోటి వాళ్ళకు అంత సాహసము లేకపోవచ్చును. దాని ముందు వెనుకలు ఆలోచించి అది చేస్తే ఏమి, ఇది చేస్తే ఏమి! అని అనుకోవచ్చు. కావి ప్రకాశంగారు ఒక రకమైనటువంటి సాహసముతో, ఒక రకమైనటువంటి త్యాగముతో ఏమైనా సరే ఈ నస్నకారు రైతులకు సహాయముచేసి తీరవలయుననేటటువంటి ఉద్దేశముతో ఇది చేసిఉండవచ్చు. ఈ విధంగా శిస్తు మాఫీచేయడంవల్ల వచ్చేలోటు ఒకకోటి, ఒకటిన్నరకోట్లు అనేదికూడా speculative గానే ఉన్నది. అది ఒక estimate మాత్రమే. ఇంత మొత్తంలోటు వస్తుంది అని నికరంగా చెప్పటానికి వీలులేదు. ఈదినం రు. 20/—లు కట్టేటటువంటి వారుకూడా వచ్చేసంవత్సరం అదే మొత్తం చెల్లిస్తారని అనుకోడానికి వీలులేదు. రైతులలో శిస్తు తగ్గించుకోవాలనే psychology ఏర్పడుతుంది. ఏమైనాసరే ఏదో ఒక ఉపాయంచేసి గవర్నమెంటువారికి land revenue ఇవ్వనక్కర లేకుండా చేసుకోవాలనే ఉద్దేశం ఉంటుంది. శిస్తు రు. 10/—లకు లోపుగాఉంటే చెల్లించక్కరలేదు కాబట్టి ఏదో విధంగా పన్నును మాఫీచేసుకొనవలెననే ఉద్దేశ్యం రైతులకు, మన పల్లెటూళ్ళలో ఉండేటటువంటి వారికందరకు ఉండడం సహజం. అందువల్ల లోటు progressive గా ఈవాడు రు. 1½ కోట్లు వచ్చేసంవత్సరం రు. 2 కోట్లు కావచ్చును. కాబట్టి మూడుకోట్ల రూపాయలు లోటు ఉన్నటువంటి వారికి మరో రెండుకోట్లు రూపాయలు లోటుఉంటే నష్టమేమి, మనకు ఏమిపోయింది. ఏదో ఇంత దూరం మునిగిపోయినవానికి పైన జానెడునీళ్ళు ఉంటేనేమీ లేక మూరెడునీళ్ళు ఉంటేనేమి, చలి

(Sri B. Gopala Reddi) [27th April, 1955

పోయేవాడు ఏలాగా చచ్చిపోతాడు అనేఉద్దేశంతో మూడుకోట్లు లోటుఉండేవాళ్ళకు మరో ఒకటిన్నర కోట్లు లెక్క అని చెబితే న్యాయంకాదు. మూడుకోట్లు లోటుఉంటే దానికి ఒకటిన్నరకోట్లు చేర్చవలె నంటే నూటికి ఏభైవంతులు అధికమవుతుందనేది ఆలోచించండి.

Sri P. V. R. Gajapathi Raju:—May I say a word, Sir. The Government of India is very democratic and wants to maintain the myth of the Constitution. When the State Governments mortgage themselves to the Planning Commission, you will in spirit maintain the Constitution of India because the Government of India have not abrogated the State subjects. So, we only mortgaged ourselves to the Planning Commission, and not to the Central Government. If the Central Government gave us money, they wanted quid pro quo. They were giving us Rs. 3.5 crores and they could have given us. The whole land revenue of this State is not more than Rs. 3.0 crores.

The Hon. Sri B. Gopala Reddi:—It is Rs 5.0 crores.

Sri P. V. R. Gajapathi Raju:—I don't think Rs. 5.0 crores is the correct figure. But, when the Hon. Finance Minister says it is Rs. 5.0 crores it becomes difficult for me not to accept it. As far as I remember, it is about Rs. 3.0 crores. Anyway, what I want to say is that the Planning Commission is a new method; in other words, the State List can be handed over to the Planning Commission. That is the form in which the development is taking in this country.

The Hon. Sri B. Gopala Reddi:—The estimated income from land Revenue for the year 1955-56 is Rs. 4.96 crores. I suppose I am right when I say it is Rs. 5.00 crores.

అధ్యక్షా, ఈ పదిరూపాయల శిస్తుమాపే విషయం, మేము ఎన్నికలలో ప్రజలకు వాగ్దానముచేసి ఈనాడు ఆ వాగ్దానాన్ని భంగము చేస్తున్నామనేమాట సరికాదు. డిసెంబరు 12 వ తేదీనాడు, nominations దాఖలు చేయడానికి గడువు 18, 19 దినములు ఉన్నదనగా, ఈ నందికొండ ప్రాజెక్టు షరతులను Andhra Provincial Congress Working Committee లో ఒప్పుకొని దానిపై గవర్నరుగారికి కూడా వ్రాసినాము. గవర్నరుగారు ఢిల్లీనుంచి వచ్చిన తరువాతే డిసెంబరు 7 వ తేదీనాడు ఒక press interview లో "ఈ షరతులు అంగీకరించాలి, లేకపోతే మేము నందికొండ ప్రాజెక్టు విషయంలో ముందుకు పోవడానికి వీలులేదు" అని Government of India వారు నన్ను చెప్పమన్నారు అన్నటువంటి మాటగా వారు authorisation తీసుకొని వచ్చి చెప్పడం 12 వ తేదీనాడు Provincial Working Committee లో దానిని మేము అంగీకరించి ప్రజల కందరకు బహిరంగంగా తెలియజెప్పి ఈ మూడు షరతులు ఒప్పుకొనను

27th April, 1955] (Sri B. Gopala Reddi)

చెప్పాము. మేము మా U. C. P. Manifesto లో ఎక్కడా ఈ 10 రూపాయల శిస్తు మాఫీ విషయం ఉల్లేఖించలేదు. అందువల్ల ఇదేదో మేము ప్రజలకు చెప్పి వోట్లు సంపాదించుకొని ఇప్పుడు వాగ్దానం భంగము చేస్తున్నామనేమాట సరి కాదు. ప్రజలకు ముందుగానే,—elections కు ముందు, nominations కు ముందు,—ఈ షరతులు మేము ఒప్పుకుంటున్నాము అని, ఇప్పుడు ఉన్నటువంటి normal land revenue ను వసూలు చేస్తామని చెప్పాము. ఈనాడు ఈ పది రూపాయల శిస్తుమాఫీ విషయంలో చాలామంది మా పార్టీ సభ్యులు కూడా, చెబుతున్నారు. ఈనాడు ధరలు పడిపోయినా, వ్యవసాయ ఖర్చులు ఎక్కువవుతున్నప్పుడు ఈ సన్నకారు రైతులకు land revenue లేకుంటే బాగుంటుందేమోనని చెప్పారు. వాస్తవమే కావచ్చును. ఈనాడు ఆర్థికపరిస్థితి సరిగా ఉండి, మనకు deficit లేకుండా, మనము ప్రజలకు ఇవ్వవలసి నటువంటి compulsory education, communications, health మొదలైనటువంటి సౌకర్యాలు ఇవ్వగల స్థితిలో ఉంటే ఇటువంటి శిస్తుమాఫీలకు అంగీకరించవచ్చునేమో! అయితే మనము ప్రజలకు ఎన్నో సౌకర్యములు కలుగజేయవలసి ఉన్నప్పుడు, లోటు బడ్జెటులో ఉన్నప్పుడు, రు. 1¼ కోట్ల రూపాయలను పోగొట్టుకోవడం మంచిదికాదు. మనము ప్రజలకు అన్ని సౌకర్యాలను కలుగజేయవలెనంటే, agricultural income-tax వేసుకొందాము, sales tax ఎక్కువ చేసుకొందాము, ఇంకా ఎక్కువ చేసుకొని, compulsory elementary education పెట్టుకొని, health centres పెట్టుకొని, rural communications ఎక్కువ చేసుకొని కొంతవరకు ప్రజలకు normal standard of life ఇవ్వగలిగినట్లయితే అప్పుడు మనము ఇటువంటి reforms ఏమైనా చేయడానికి ఆలోచించడం బాగుంటుందేమోకాని ఏమీలేకుండా ఈనాడు ఉన్నటువంటి land revenue పోగొట్టుకొని ప్రజలకు ఏమి సేవచేస్తామో మీరే ఆలోచించండి. ఈనాడు ఉన్న ప్రశ్న అదే. ప్రజలకు ఎక్కువ సౌకర్యములు కలుగజేసి వారికి సంతృప్తి కలిగించడమా లేకపోతే మనకు ఉన్నటువంటి ఆదాయమును పోగొట్టుకొని వారియొక్క అసౌకర్యాలను, ఇబ్బందులను ఇంకా ఎక్కువ చేయడమా అని ఆలోచించుకోవాలి. ఈనాడు గవర్నమెంటుకు ఈ మూడుకోట్ల రూపాయల లోటు కాకుండా ఇంకా 1¼ కోట్ల రూపాయల లోటు వచ్చిన దనుకోండి. అప్పుడు జరిగేదేమిటో ఆలోచించుకోండి. ఈ చర్చలో అనేకమంది, శ్రీ చంగ్రలాయ నాయుడుగారు మొదలైనవారు "అయ్యా, ఈనాడు అనేక జిల్లాబోర్డు పాఠశాలలను మూసివేస్తున్నారు" అని చెప్పారు. ఈ schools ను close చేయడం వాళ్ళకు హృదయాలు లేకకాదు. పిల్లలు చదువుకుని బాగుపడతారని ఓర్వలేకకాదు. అక్కడ జిల్లాబోర్డులకు ద్రవ్యము లేక, ఇక్కడ గవర్నమెంటుకు డబ్బులేక జిల్లాబోర్డులకు గ్రాంట్లు ఇవ్వలేకపోవడంవల్ల ఒక్కొక్క సారి స్కూల్సును, ఆస్పత్రులను మూసివేయడం, retrenchment చేయవలసి రావడం జరుగుతూ ఉంటుంది. అంతేకాని ఇంకొక ఉద్దేశముతో కాదు. అయితే అది కూడా నేను చూస్తున్నాను. ఈ schools విషయం తరువాత నేను చెబుతాను.

ఏమైనప్పటికి మనము ఇంకొక 1¼ కోట్ల రూపాయలు పోగొట్టుకుంటే అనేకమైన ఆస్పత్రులు, కడమ Visakhapatnam hospital కూడా close చేయవలసి వస్తుందేమో. లేకుంటే M. R. College కి ఇస్తున్నటువంటి గ్రాంటును మానివేయవలసి ఉంటుందేమో! ఇటువంటి పరిస్థితులు రావడం, గవర్నమెంటుకు, ఎవరికి కూడా లాభం అయిన విషయం కాదు.

Sri P. V. R. Gajapathi Raju:—You are not giving any grants.

The Hon. Sri B. Gopala Reddi:—Under section 92 we do give poor boy's concession, you had better find it out from the Principal.

ఏమైనా గవర్నమెంటుకు అన్ని విధాల ఆర్థిక సౌకర్యాలను కలుగజేసి ఎక్కువ ఉత్సాహంతో ప్రజలకు అనేక సౌకర్యాలను కలుగ జేయడం ఈనాడు మా ఉద్దేశం కాని ఉన్నదానిని పోగొట్టుకొని మా చేతులు కడుగుకొని "అయ్యా మా దగ్గర డబ్బులేదు కాబట్టి మీకు schools ఇవ్వలేము, మీకు రోడ్లు ఇవ్వలేము" అని పదే పదే చెప్పడం ఎవ్వరికి కూడా సంతృప్తికరమైన విషయం కాదు. కాబట్టి రేపు బడ్జెటు చర్చల సందర్భంలోగాని, ఇతర సమయాలలోగాని, ఈ విషయాలను ఈ దృష్ట్యా చూడ వలసిందని ప్రతిపక్షమువారిని కోరుతున్నాను. అంతేకాని ప్రజల దుఃఖాన్ని వాళ్ళ కన్నీటిని ఎక్కువ చేసే విధానం అవలంభించవద్దని మనవి చేస్తున్నాను. ఈ భూమి శిస్తు అనేది ఎన్నాళ్ళనుంచో వున్నది. మొగలాయీల కాలంనుంచి ఉన్నది. అంతకు ముందు హిందూ రాజుల కాలంలోకూడా ఉన్నది. బహుశ మనకు చరిత్ర తెలిసినప్పటినుంచి ఉన్నది. ఇప్పుడిది కొత్తగా వేసినది కాదు. ఇటువంటి దానిని ఉంచుకొని మనము డబ్బు సంపాదించి ప్రజలకు కావలసినటువంటి సౌకర్యాలు కల్పించాలి, కాని ఉన్న ఆదాయాన్ని పోగొట్టుకొని, చేతులు కడిగికొని కూర్చోవడం న్యాయం కాదేమో. లేకపోతే ప్రజలయొక్క misery ని indirect గా ఎక్కువ చేస్తున్నామేమోనని కూడా అనిపిస్తుంది. కాబట్టి ఇది ఆవడి తీర్మానం ప్రకారమే, Socialistic Pattern Of Society క్రిందనే ఉన్నటువంటి ద్రవ్యాన్ని జాగ్రత్త చేసుకొని, ఆదాయాన్ని అభివృద్ధి చేసికొని, వచ్చే పంచవర్ష ప్రణాళికలోని పనులకు National Extention Blocks లోనో లేకుంటే compulsory elementary education క్రిందనో, లేక Health, Rural communications క్రిందనో ఖర్చుచేసి అయిదేళ్ళ తరువాత ఈమాదిరిగా అభివృద్ధి జరిగినదని చెప్పకొనడానికి వీలవుతుందికాని, ఉన్నటువంటి sales-tax పోగొట్టుకుంటాము land revenue పోగొట్టుకుంటాం అనడంలో న్యాయంలేదు.

Sri M. Nagi Reddi:—రు. 10/–ల లోపు శిస్తు రద్దుచేసినందువల్ల వచ్చే నష్టాన్ని graded taxation పద్ధతిని ఎక్కువఆదాయం వచ్చేవాళ్ళమీద పన్నువేయడంవల్ల వచ్చే ఆదాయంలో భర్తీ చేసుకొనవచ్చుననే దానినిగురించి ఏమి తెలియజేస్తారు?

The Hon. Sri B. Gopala Reddi:—నా ఉద్దేశం రు. 10/–లలోపు శిస్తు ఉంచి graded taxation వేయాలని, రు. 10/–లలోపు శిస్తు ఉంచి agricultural income tax వేయాలని, రు. 10/–లలోపు శిస్తు ఉంచి betterment levy వేయాలని దానిని ఉంచుకొని graded taxation ఎక్కువ ఎకరాలు ఉన్నటువంటి వారిమీద విధించి మన ఆదాయాన్ని పెంచుకోవాలని, ఎక్కువ సౌకర్యాలను కలుగజేసుకోవాలని నా ఉద్దేశం. ఎప్పుడైతే రు. 10/–ల లోపుశిస్తు ఉండదని అంటారో అప్పుడు ప్రతి రైతులోను శిస్తు ఏదోవిధంగా పది రూపాయలకు లోపున ఉంచుకొనవలెననే psychology ఏర్పడుతుంది. శిస్తు పదిరూపాయలకు తగ్గించుకొంటే భూమి శిస్తు ఇవ్వనక్కరలేదనే అభిప్రాయం కలుగుతుంది. ఆ మార్గాలను ప్రతివాడూ అన్వేషిస్తూ ఉంటాడు.

27th April, 1955] (Sri B. Gopala Reddi)

ఈనాడు tobacco విషయం చూడండి, అది చాలా పెద్దధరలలో ఉన్నది. ఇక్కడ గుంటూరుజిల్లా వారుకూడా ఉన్నారనుకొంటాను. వారికి ఈ విషయముగురించి తెలుసును. ఈ tobacco పండించేవారు ఆ భూమికిగాను ఎంత కడుతున్నారు? ఒంగోలు, బాపట్ల తాలూకాలలో బహుశా $1\frac{1}{2}$, $1\frac{3}{4}$ రూపాయ కడుతూ ఉంటారు. ఒకతనికి ఆరు ఎకరాలు మెట్టమాత్రమే ఉంటుంది. వేరే ఆస్తిలేదు అనుకోండి. అటువంటివాడు, ఒంగోలు తాలూకాలోనో లేక బాపట్ల తాలూకాలోనో పొగాకు పండించి ఎకరాకు వెయ్యిరూపాయలు సంపాదిస్తాడు. అటువంటి వానినిగురించి, అయ్యో పాపము, అతనికి 5,6 ఎకరాలే మెట్టఉన్నది. అతడు బీదవాడు అయనదగ్గర ఈ పదిరూపాయలు శిస్తు ఎందుకు వసూలు చేస్తారని మీరు చెప్పుతున్నారంటే, అది ఏవిధంగా సమంజసంగా ఉంటుంది. ఆవిధంగా ఇంకా కొందరుఉన్నారు. కొంతమంది లాయర్లు, డాక్టర్లు సరదాకోసం ఒకఎకరా చీనీతోటో మరేతోటో వేసుకొంటారు. మరేమి ఆస్థి ఉండదు. కాని మంచి beautiful bungalow ఉంటుంది. Income-tax కడుతారు, ఒక మంచికారు ఉంటుంది. సరదాకోసం ఒక ఎకరా భూమిలో చీనీతోటో plantain garden లేక ఒక పూలతోటో వేసుకొంటారు. ఆ భూమికి 7,8 రూపాయలుమాత్రం శిస్తు కడతారు. అటువంటివారుకూడ సన్నకారు రైతులక్రింద వస్తారు. వారిని కూడ exempt చేయండి అంటారు. అదెట్లా సరిపోతుంది. నేను చెప్పినట్లు ఆవిధంగా కూడ కొందరు ఉండవచ్చు. కనుక నాఉద్దేశం, ఉన్నదాన్ని ఉంచుకొందాము అని. మనకు ఉండేటటు వంటి అధారాలు land revenue, sales-tax వంటివే, అంతకంటె ఏమిలేదు. భూస్వాము లను, ధనవంతులను, పెద్ద industrialists ను tax చేయడానికి కేంద్రప్రభుత్వానికి అధికార మున్నది. Income-tax వేస్తారు. కాని మనకు ఉన్నదల్లా ఎంతసేపు ఈ land revenue, agricultural income tax లేకపోతే ఈ sales tax అనే కామధేనువు ఉన్నది. ఈ భూమి అంతా ప్రదక్షిణ చేసినప్పటికి, మనకు ఇంతకంటె మరొక మార్గంలేదు. కనుక, మనకు ఎంత సానుభూతి ఉన్నప్పటికికూడా, ఈనాడు ఈ పదిరూాయల శిస్తు విషయంలో మనం కొంత నిర్దాక్షిణ్య ముగా ఉండవలసి వస్తుంది. ఈ విషయంలో రామక్రిష్ణరాజుగారు కొంచెము తీవ్రంగా చెప్పారు కాని దీనిని సభ్యులు దీర్ఘదృష్టితోచూచి, ఉన్నటువంటి రెవిన్యూఅంతా తీసివేసి ప్రజలకేదో చేయబోతాం అనేదానికన్నా, ఉన్నదాన్ని ఉంచుకొని ఇంకా కావలసియుంటే ఇతర taxes కూడ, అనగా commercial crops మీద tax గాని, ఎక్కువ ఎకరాలమీద tax గాని మొదలైనటువంటివి ఆలోచించు కొన్నట్లయితే బాగుంటుంది. ఈ విధముగా మన ఆదాయము వృద్ధిచేసుకొని ప్రజానీకానికి కావలసినటువంటి సౌకర్యాలు కలుగజేయవచ్చును. కనుక ఉన్నదాన్ని తెగగొట్టుకొనే దానికంటే, graded tax, agricultural tax మొదలైనటువంటివి suggest చేయండి. ఆ విషయ ములో నేనుకూడ మీతో ఏకీభవిస్తూ ఉంటాను.

Sri R. B Ramakrishna Raju:—బెజవాడ గోపాలరెడ్డిగారు రాష్ట్రకాంగ్రెస్ కమిటి అధ్యక్షుల హోదాలో, వారు వేసిన manifesto లో ఉన్నదని చెప్పినందుకు మాకు ఈ బాధ వచ్చింది. ఆ విధంగా ఉన్నదని మేము papers లో ప్రత్యక్షంగా చూశాము. అందుచేతనే ప్రజలు 'అయ్యా ఈ పదిరూపాయలు శిస్తు సంగతి ఏమిటని' అడిగినపుడు, 'వారే వస్తున్నారు, దాని విషయం చెప్పగలరు, మీరు చెప్పక పోయినా, మేమే చెప్పి చేయిస్తామని' చెప్పాము. బహుశా, ప్రకాశంగారు ఉంటే, వారు తీసివేసి ఉందురేమో. కనుక మీరు ఆ విధంగా చేసినందువల్ల ఈ బాధ వచ్చింది.

The Hon Sri B. Gopala Reddi:—United Congress Party యొక్క election manifesto లో ఈ విషయమేమి చెప్పలేదు. తరువాత బంజర్ల విషయంలో ముఖ్యంగా రొంపేరు విషయం చాలా చర్చకు వచ్చింది. కోటయ్యగారుకూడ దీవి విషయం చెప్పారు. ఈ నాడు రొంపేరు drainage స్కీముకు revised estimate ప్రకారం బహుశా 1 కోటి 53 లక్షల రూపాయలు అవుతుంది. ఇది కేవలము ఇంతకుముందు మునిగిపోవుచున్న పొలాలకు ముంపులేకుండా చేయడమే కాకుండా, అక్కడ ఉన్నటువంటి ఎనిమిదివేల ఎకరాలను సాగుకు తీసుకొని రావడానికి చేసి నటువంటి స్కీమేగాని, ఇది కేవలం అక్కడ ఏదో కొన్ని ఎకరాలు మునిగిపోతున్నాయని, దానిని వముద్దరించడానికి చేసిందికాదు ఆ ప్రాజెక్టు sanction చేసినపుడు, దీని క్రింద వచ్చేటటువంటి 8 వేల ఎకరాల భూమిని అమ్మితే, ఇంత వస్తుందనే విషయం దాంట్లో ఉన్నది. ఏదైన మనము ఒక స్కీము తలపెట్టినపుడు, దానివల్ల ఖర్చు ఎంత, లాభ మెంత? దాని నుండి వచ్చే yield ఎంత? Direct return ఎంత, indirect return ఎంత? ఈ విధంగా అనేక calculations వేసు కొని, Board of Revenue వారు, ఇంజనీర్లు దానిని sanction చేస్తారేకాని ఏదో డబ్బు ఉన్న దని ప్రజలు దీనిని కోరుతున్నారు గనుక ఇస్తామనే మాట కాదు. ఈ రొంపేరు ప్రాజెక్టు sanction చేసినప్పుడు, తప్పకుండా దీనివల్ల 8 వేల ఎకరాలు సాగుకు వస్తుంది బహుశః ఈ 17 లక్షల డబ్బు వస్తుంది అని అనుకొన్నారు. దీని విషయమై కావలసివస్తే ఈ నాడు revised estimate చేసుకో వచ్చును. అంతేగాని ఈ రొంపేరువిషయంలో మేము ఒక నిర్ణయానికి రాలేదు. మొన్ననే రివిన్యూ మినిస్టరు బోర్డు సభ్యులతో ఒక conference పెట్టారు. దాంట్లో శ్రీ ప్రగడ కోటయ్య, శ్రీ మంతెన వెంకటరాజు, మొదలైన వాళ్ళంతా పాల్గొన్నారు. కాని గవర్నమెంటువారు ఆనాడు చేసినటువంటి సమా లోచనఫలితంగా ఇంతవరకు ఏ నిర్ణయానికి రాలేదు. కాని ఒకటిమాత్రం వాస్తవము. దానికయ్యే 153 లక్షల రూపాయలలో దాదాపు 16 లక్షలు మాత్రము కేంద్ర ప్రభుత్వం grow more food scheme కు subsidy క్రింద ఇచ్చారు, మిగతాదంతా అప్పుగా తెచ్చి ఖర్చుపెట్టారు. ఆ అప్పును మనము వాయిదాలమీద తీర్చుకోవలసి యున్నది, కాబట్టి, original scheme లో ఉన్న మాదిరిగా, అక్కడ lands కొంతవరకు ఏవరికైనా అంటే కేవలం P.V.G. రాజుగారికో లేక మరేభూస్వాము లకో ఇవ్వవలెనని కాదు,—భూమి లేనటువంటి వాళ్ళకే market value కు ఇస్తాము. వారికి ఆ విధంగా lands assign చేయండి అని మీరు చెప్పవచ్చును. మేముకూడ ఆ విధంగా తీర్మానం చేయ వచ్చు. అవన్నీ ఈ నాడు auction చేస్తున్నారని బ్రహ్మానందరెడ్డిగారు చెప్పారు. Auction చేయా లనే ఉద్దేశం మాకు లేదు. శివాయి జమాదార్లకే ఇచ్చి సరళమైన వాయిదాలమీద దాని value ఇవ్వండి అని చెప్పి ఆ విధంగా చేసుకోవచ్చును. ఈ విధంగా చేసినట్లయితే, ఇంకొకచోట ఏ చిత్తూరు జిల్లాలోనో విశాఖపట్నం జిల్లాలోనో, లేక శ్రీకాకుళం జిల్లాలోనో, ఒక స్కీము అమలు చేసుకోడానికి వీలు అవు తుంది. ఆ విధంగా అక్కడ ఉన్నటువంటి ప్రజల కష్టాలను తీర్చడానికి వీలవుతుంది. అంతేగాని ఉన్నదానిని తీసివేసి ఏదో ఔదార్యం చూపించి ప్రజలకు ఏమీ చేయలేకపోవడం ప్రజలయొక్క సౌకర్యం కొరకు కాదు. వారి దుఃఖాన్ని మరింత ఇనుమడింపజేయడానికే ఆ విధానం తోడ్పడు తుంది. ఆ ఔదార్యము ప్రజల సౌకర్యాలకు ఏమీ తోడ్పడదు. అందువల్ల ఈ రొంపేరు విషయంలో మేము ఇదివరకే ఏమో నిర్ణయించామని ప్రగడకోటయ్యగారు గాని, బ్రహ్మానందరెడ్డిగారు గాని, మరెవరు గాని ఆందోళనపడనక్కరలేదు. ఆ lands ను assign చేసే విషయంలో ఏ విధంగా చేద్దామనికూడ ఆలోచిస్తాము. అక్కడ ఉన్నటువంటి బీదలకు వ్యవసాయ కూలీలకే, కొద్ది మొత్తాలకు 200 రూపా

27th April, 1955] (Sri B. Gopala Reddi)

యల ప్రకారం ఇచ్చి 25 సంవత్సరాలలో తీర్చుకోండి, అని చెప్పవచ్చు. ఈనాడు వ్యవసాయ కూలీలు అక్కడ కొన్ని భూములను సాగుచేసుకుంటున్నారు. వాళ్ళ సౌకర్యాల గురించి కూడ మనము యోచించవలసి యున్నది. వాళ్ళతో పోల్చి చూసినప్పుడు, రెండు ఎకరాలుగల వాళ్ళే పెద్ద భూకామందులు కావచ్చు. భూమి లేనటువంటివారికి మనం ఏమి ఇవ్వలేనటువంటి పరిస్థితులలో ఉన్నాము. కనుక మన చేతిలో కొంత ద్రవ్యము ఉన్నప్పుడే మనం వారికి ఒక విద్య సౌకర్యంగాని, ఆస్పత్రుల సౌకర్యంగాని, ఇతర సౌకర్యాలు గాని చేయడానికి వీలు అవుతుంది. పి. వి. జి. రాజుగారు కేంద్ర ప్రభుత్వమును ధిక్కరించండి, పండిట్ నెహ్రూను ధిక్కరించండి అని చెప్పారు ధిక్కరిస్తాము. అవసరమైతే, నా దగ్గర డబ్బు ఉంటే నేను ధిక్కరిస్తాను. కాని నేను ప్రతిదానికి Planning Commission వారినో దేశ్‌ముఖ్ గారినో, లేక పండిట్ నెహ్రూనో ఆశ్రయించి, పదే పదే, ప్రతి నిముషము వారి దగ్గరకు పోవలసినటువంటి పరిస్థితులలో ఉండి, పోయిన సంవత్సరం 17 కోట్ల రూపాయలు అప్పు తీసుకొనివచ్చి పండిట్, నెహ్రూను ధిక్కరించమంటె ఎట్లా ధిక్కరించగలము.

Sri P. V. R. Gajapathi Raju:—This is precisely the point I wanted to make out. I said that Congress by a method of will should oppose Pandit Nehru, face an election, get defeated and let the opposition come there and we will show how to fight on behalf the people of Andhra against Pandit Nehru.

The Hon. Sri B. Gopala Reddi:—During this process, peoples misery will be accentuated. That is our fear.

అందువల్ల దేనికైనా వారియొక్క సహాయము మనకు కావాలి, వారియొక్క technical assistance మనకు కావాలి. వారు పరాయివారు కాదు. వారు గూడా మనవాళ్ళే. మనయొక్క దేశక్షేమాన్ని కోరేవారేగాని, మనకు నష్టము కలుగజేయాలనేవారు కాదు. అటువంటి విధంగా నష్టము కలుగజేయాలనే వుద్దేశ్యము ప్లానింగు కమిషనులోని వారికిగాని, కేంద్ర ప్రభుత్వంలో వున్న వారికిగాని, ఏమాత్రము లేదు. కాబట్టి వారు అడిగేటటువంటి షరతులు మన గౌరవానికి భంగము కలుగజేసేవికాదు కాబట్టి, మనము వాటిని ఒప్పుకోవలసి వుంటుంది. అందువల్ల బంజరు భూముల విషయములో ప్రభుత్వానికి ఏదో కొంత డబ్బు సంపాదించవచ్చుననే వుద్దేశ్యముతో ఈ విధానాన్ని అవలంభిస్తున్నాము. Betterment levy పద్ధతి యిప్పుడు కొత్తగా వచ్చింది కాదు. ఇది ఎప్పుడో 1923 వ సంవత్సరమునుంచి, మనము మద్రాసు గవర్నమెంటులో వున్నప్పటి నుంచీ గూడా వస్తూన్న విషయమే. చంద్రశేఖర అయ్యరు irrigation bill విషయములో రాజీనామా గూడా పెట్టవలసివచ్చింది. తరువాత ఆయన Executive Councillor గా appoint చేయబడ్డారు. అప్పటినుంచి, అంటే 1923 వ సంవత్సరము నుంచి యీ నాటివరకూ అనగా సుమారు 32 సంవత్సరాలుగా యీ betterment levy proposal మద్రాసు ప్రభుత్వములో వుంటూ వున్నది. అందువల్ల మనము కూడా యీ betterment levy వేయటానికి ఒప్పుకొని వేయబోతున్నాము. రాబోయే ఆగష్టు నెలలోనో, సెప్టెంబరు నెలలోనో యీ betterment levy కి ఒక Bill ను తేబోతున్నాము.

(Sri B. Gopala Reddi) [27th April, 1955

అందులో గూడా ఏ విధముగాను నిర్బంధించే షరతులు లేవు. అంతేకాకుండా నిన్ననో మొన్ననో, కొద్దిరోజుల క్రిందటనే, Taxation Enquiry Committee వారి report గూడా వచ్చింది. వారు గూడా ఈ land revenue విషయంలో చాలా దీర్ఘంగానే ఆలోచించారు. ఈ కమిటీ డాక్టరు జాన్‌మత్తాయి గారి అధ్యక్షత క్రిందవున్న కమిటీయే. వారు దేశమంతా తిరిగి, Local Bodies యొక్క taxation, State Government యొక్క taxation, Government of India యొక్క taxation, అన్నిరకాల taxation విషయాలున్నూ సాకల్యంగా పరిశీలించి ఒక పెద్దరిపోర్టు మూడు volumes లో మనకు పంపించారు. ఆ కమిటీవారు గూడా పన్నులు యింకను ఎక్కువ చేయమనే చెప్పారుగాని, తగ్గించమని ఎక్కడా చెప్పలేదు. అక్కడక్కడ జిల్లాలలో settlements గూడా జరిగాయి. మా నెల్లూరు జిల్లాలోగూడా యిదివరకెప్పుడో, నాకు తెలిసినంతవరకూ—చెబుతున్నాను. 1905 కు ముందు, ఎప్పుడో settlement జరిగింది. అయితే ఆనాటి పరిస్థితులకున్నూ యీనాటి పరిస్థితులకున్నూ ఎంత వ్యత్యాసము వున్నదో మీ కందరకు బాగా తెలుసు. మరల re-settlement, 1933–1934 లో రావలసివున్నది. అది అప్పుడు చేయవలసిన అవసరం వున్నది. అయితే ఆనాడు దేశంలో వున్న depression మూలంగా, రైతులు ఆందోళన చేయడమువల్ల, యీ re-settlement అపుదలచేశారు. Taxation Enquiry Committee వారు దేశంలో ఏయే సంవత్సరములో ఎక్కడెక్కడ settlement చేశారో విచారించారు. ఆయా జిల్లాలలో ఉన్న భూమిశిస్తు రేటులలో చాలా వ్యత్యాసాలు వుంటున్నాయి, కొన్ని జిల్లాలలో 1905 ముందు settlement జరిగింది, 1914 లో settlement జరిగిన జిల్లాలు కొన్ని. ఈ మాదిరిగా అనేక జిల్లాలలో, యీ land revenue విధానంలో వ్యత్యాసాలు చాలావుంటున్నవి కనుక, యీ land revenue విషయములో దేశము అంతటికి ఒకే కరమైన విధానాన్ని అమలు చేయాలనే వుద్దేశ్యముతో, Taxation Enquiry Committee వారు, standardisation చాలా అవసరమని చెప్పారు. Standardisation వల్ల land revenue 25 % ఎక్కువ అవుతుంది కాబట్టి యింకా అలా చేసుకోండి అని చెప్పారే కాని, అయ్యో పాపము, మీకు చాలామంది చిన్న రైతులున్నారు కాబట్టి, మీ land revenue అంతా తీసివేసుకోండి, ఈ పదిరూపాయలు శిస్తు కట్టలేనివాళ్ళు చాలామంది రాయలసీమలో వున్నారు. విశాఖపట్టణములో వున్నారు, యింకా అక్కడక్కడ వున్నారు కాబట్టి వారందరికి యీ పది రూపాయల శిస్తు తీసివెయ్యండి, మీ land revenue తగ్గించుకోండి, అని ఎక్కడా చెప్పలేదు. Taxation Enquiry Committee వారు వ్రాసిందేమిటో కొద్దిగా చదువుతాను వినండి.

"The Taxation Enquiry Commission has examined various alternative suggestions advanced from time to time for replacing the present system of Land Revenue, i.e., Agricultural Income-tax low flat rates of Land Revenue combined with Agricultural Income-tax, Sales-Tax from the producers etc. The Commission does not consider any of these alternatives suitable for adoption and has remarked; "particularly in view of the financial needs of State Governments in the context of the implementation of their development schemes, a majority of which are for the benefit of

27th April, 1955] (Sri B. Gopala Reddi)

the rural areas, it is difficult to envisage any real substitute for land revenue. No alternative method which has so far been suggested is likely to yield a revenue which even approximates from what is realised from this source. The Commission has expressed the view that the present levels of land revenue assessment do not represent an undue burden on the agriculturist."

This is not written by the Congressmen but this is written by Dr. John Mathai and others of the Taxation Enquiry Commission. రామకృష్ణరాజుగారు వారు యిచ్చిన amendment ను, నిన్న వారికి వున్న ఆవేశములో, pressచేస్తామని అన్నారు. వారు ఈ విషయమై దీర్ఘంగా ఆలోచించి, amendment ను press చేయరని నేను ఆశిస్తున్నాను.

Socialistic pattern of society అంటే, వున్న ఆదాయం అంతా పోగొట్టుకొమ్మని కాదు దాని అర్థము. ఉన్నదానిని వుంచుకొని, ప్రజల సౌకర్యాలు ఎక్కువగా వృద్ధిచేసుకోమని. యీ వ్యత్యాసాలన్ని తగ్గించుకోమని, సరిసమానంగా అన్నిటిని standardise చేసుకోమని, దానిఉద్దేశ్యము వున్నదాన్నిఅంతా పోగొట్టుకొమ్మని ఎవ్వరుగూడ చెప్పరు. ఉన్నదాన్ని పోగొట్టుకోటానికి నేనూ, మీరూ పనిలేదు, ఎవరైనా చేయవచ్చు.

ధరల స్థిరీకరణ విషయములో యీ ప్రభుత్వంవారు ఏమీచేయలేదు, దానినిగురించి గవర్నరుగారి ఉపన్యాసములో ఏమో కనబడలేదని కొందరు చెప్పారు. ఈ విషయము అందరినీ ఆందోళన చేస్తునేయున్నది. బహుశా మేనెల 6,7 వ తేదీలలో జరిగే National Development Council ముందు ఈ విషయం ఏదైనా వస్తుందేమోనని అనుకుంటున్నాము. పంచవర్ష ప్రణాళికకు సంబంధించిన estimates ధరలు fluctuation వల్ల కొంత తారుమారు అవుతాయేమోననిగూడ అనుకోవలసి వస్తున్నది. ధరలు ఎక్కువ అయితే, మరల ఈ estimates ను revise చేసుకోవలసి వస్తుంది, ధరలు తగ్గితేగూడా estimates గూడ తగ్గించటానికి revise చేసుకోవలసి వుంటుంది. ఈ సందర్భాలన్నియు రేపు జరగబోయే Development Council Meeting ఆలోచించవలసి వుంటుందనుకుంటున్నాము. మేము రేపు ఢిల్లీకి పోయినప్పుడు ఈ విషయాలన్నియూ ఎవరితో మాట్లాడవలెనో వారినిచూచి సంప్రదించటానికి సంసిద్ధులముగా వున్నాము.

తరువాత ధరలస్థిరీకరణ విషయమములో మన గవర్నమెంటువారు చేయదగినది అట్టేలేదు. ఈ విషయము ప్రపంచములోని అన్నిదేశాలను ఆందోళ పరుస్తున్నదేమోనని అనిపిస్తున్నది. తరువాత వ్యవసాయ పంటలయొక్క ఇతర వస్తువులయొక్క ధరలు ఎట్లావుండాలి అనే విషయంగురించి Bandung Conference లో ఒక తీర్మానము pass చేసినట్లు నాకు జ్ఞాపకము. ధరల తగ్గుదల విషయం, ప్రపంచము వంతేను, అన్ని దేశాలను కలవరపెట్టేటటువంటిదిగా వున్నప్పుడు, ఒక్క మన State Government యేమిచేయగలదు? ఏదైనా ఒక Press interview యివ్వమంటే యిస్తాము, లేకుంటే, కేంద్రప్రభుత్వము వారికి ఏదైనా ఒక Communication పంపమంటే పంపిస్తాముకాని, అంతకన్న ఈ State Government మాత్రము యేమిచేయగలదు? యేమీ చేయలేదు. ఈ ధరల తగ్గుదల విషయములో, కేంద్రప్రభుత్వమువారు చర్యలు తీసుకోవాలి. State Government ను ఇందుకు ఆక్షేపణ చేయడము న్యాయముకాదని అనుకుంటున్నాను.

(Sri B. Gopala Reddi) [27th April, 1955

తరువాత అడవుల విషయముగూడా చాలామంది సభ్యులు మాట్లాడారు. అడవులకు సంబంధించిన ఇబ్బందులు ఏమిటో నాకుగూడా తెలుసును. మా నెల్లూరుజిల్లాలోనేకాదు, గుంటూరు జిల్లాలో, యింకా ఎక్కడెక్కడైతే ఈ అడవులు వున్నవో, అక్కడంతా ఈ యిబ్బందులు వుంటూనే వున్నవి. మా జిల్లాలో కనిగిరి, రాపూరు, ఉదయగిరి తాలూకావాళ్ళు చాలామటుకు బాధపడడము నాకుకూడా తెలుసును. అయితే యిబ్బందులు నివారణచేయడము కొంతవరకు కష్టమేననుకుంటాను. Forest Department వారుగూడా మనకు యిప్పుడున్న అడవులు చాలవు, యింకా ఎక్కువగా వుండాలి, at least 20% of the land must be under forest అని అన్ని conferences లోను అనేకసార్లు చెబుతూ వస్తున్నారు. ఏదేశమైనా సురక్షితముగా వుండాలంటే, 20% of the land must be under forest అని forest experts చాలామంది చెబుతున్నారు. ఈనాడు మన దేశానికి సంబంధించినంత వరకు బహుశా 12½% భూమి మాత్రమే forest గా వున్నదని వారు చెబుతున్నారు. ఎట్లాగైనాసరే రాబోయ్యే 50, 60 సంవత్సరాలలో అడవుల విస్తీర్ణాన్ని increase చేయాలని experts అయిన వారు చెబుతున్నారు. అయితే రైతులు 'జమీందార్లు వున్నప్పుడు ఏదో కట్టె, కంప తెచ్చుకునేవాళ్ళము, పశువులను మేపుకునేవాళ్ళము, యిప్పుడు ఆ సౌకర్యములన్నీ పోయినవి, మేము అప్పుడు అడవులనుంచి ఆకు అలము తెచ్చుకుని ఎరువు వేసుకునేవాళ్ళము, ఇప్పుడు అదంతా లేకుండా పోయిందని' చెబుతున్నారు. Forest Department వారిని, రైతులను కొంత సమన్వయంచేసి యేదో ఒకరకంగా ఈ కష్టాలు తగ్గించటానికి ప్రయత్నము చేయాల్సివుంది. Forest Planning Scheme దృష్టిలో పెట్టుకొని forest acrege ని గూడా ఎట్లా increase చేయాలోగూడా ఆలోచించుకోవలసి వుంది. అందువల్ల Chief Conservator of Forests ను, యింకా ఈ శాఖకు సంబంధించిన వారందరిని పిలిచి, ఒకరోజు సమావేశము చేసి ఈ విషయములను వారిఎదుటపెట్టి, ఈ యిబ్బందులను ఏ విధంగా తొలిగించటానికి వీలవుతుందో కనుక్కొని ఏవైనా సౌకర్యాలు కలుగజేసేందుకు సహాయపడుతానని మీకు నేను వాగ్దానము చేస్తున్నాను.

చాలాచోట్ల స్కూళ్ళు close అవుతున్నాయన్న విషయము నేను యిదివరకే చెప్పాను. ఇటీవల Vasudevan అనే ఒక Deputy Inspector of Local Boards ను ఈ District Board యొక్క finances విషయము examine చేయమని నియమించాము. వారు చాలాకాలంగా కమీషనరుగా వున్నారు. జిల్లాలమీద చాలాకాలంగా Deputy Inspector గా పనిచేశారు. అన్ని జిల్లాలలోవున్న District Boards యొక్క financial position విషయముఅంతా వారికి బాగా తెలుసును కాబట్టి, వారు వాటి యొక్క financial position అంతా study చేసి, తనయొక్క recommendations తో సహా వారు ఒక రిపోర్టు తయారుచేసి గవర్నమెంటుకు పంపించారు. దాని ప్రకారంగా బహుశా కొన్నికొన్ని స్కూళ్ళయొక్క ఆర్థికపరిస్థితి బాగా లేదు గనుక వాటిని మూసివేయమని క్రిందటి ప్రభుత్వమువారు ఏమైనా వుత్తరువులు పంపించారేమో గాని, నేను వచ్చిన తరువాత ఆ విధముగా జరగలేదు; నాకు దాని విషయము తెలియదు. నేను వచ్చిన తరువాత కొన్ని కొన్ని జిల్లాలవారువచ్చి వున్న Secondary Schools ను కాస్తా మూయవద్దని చెబుతున్నారు. ఈ close చేయడముకూడా రెండు పద్ధతులుగా జరుగుతున్నది. District Board యొక్క financial position సరిగా లేనందువల్ల, Vasudevan Committee

27th April, 1955] (Sri B. Gopala Reddi)

వారి recommendation ప్రకారము మూసివేయబడేవి కొన్ని, స్థానికంగా వున్న ప్రముఖులు, పదివేలు యిస్తాం, పదిహేను వేలు యిస్తాం అని చెప్పినవి కొన్ని. ఏదో ఒక వెయ్యి రూపాయలు యిచ్చి స్కూలుమ ఏర్పాటు చేయించుకొని, తరువాత వాగ్దానము చేసిన తక్కిన సొమ్ము యివ్వకుండా జరుపుతూ, స్కూలు వచ్చిందిగదా' యిక తీసివెయ్యరులెండి, యిక మిగతా సొమ్మను యివ్వక పోయినా పరవాలేదు, ఏదో ప్రతివక్షములోనివారు మనకు అక్కడ వున్నారు, వారు ఈ స్కూలును మూసివెయ్యకుండా చేస్తారు అనే మనోధైర్యముతో కాలము జరుపుతూ, చేసిన వాగ్దానములు తీర్చుకో కుండా ప్రతిసంవత్సరము జరుపుతూ వస్తున్నారు. ఈ విధంగా ప్రతిసంవత్సరము వాయిదా కోరుతూ వున్నారు. నాకు తెలిసిన మా జిల్లాలోనే, 1947–1948 నుంచిగూడావాగ్దానము చేసిన కొద్దిమొత్తము అయినా వారు యివ్వలేకపోతున్నారు. అందువల్ల వాగ్దానాలు చెల్లించనిచోట్ల వున్నస్కూళ్ళు, అక్కడక్కడ కొన్ని మూసివేయమని నోటీసులు యిచ్చారనుకుంటాను. ఏమైనప్పటికీగూడా, ఈ విషయములో.........

Sri Vavilala Gopalakrishnayya:—ఇచ్చారు. ఇచ్చిన మొత్తాలన్నీ గూడా District Board యొక్క general fund లో కలుపుకొని మొత్తము అంతా ఖర్చు పెట్టుకొని యిప్పుడు స్కూలు విషయంలో ఏమి చేయలేమని చెప్పిన స్కూళ్ళు గుంటూరు జిల్లాలో చాలా ఉన్నవి.

The Hon. Sri B. Gopala Reddi:—ఏమైనప్పటికిన్నీ, ఈ స్కూళ్ళను మూసి వేసే విషయంలో వచ్చిన representations అన్నిటికి enquire చేసి రిపోర్టుపంపమని విద్యాశాఖకు పంపాను. Director of Public Instruction గూడా ఇక్కడనే వున్నారు. ఆ విషయము అన్నియు ఆలోచించి, ఈ స్కూళ్ళను మూయడమువల్ల ఆట్టే ఎక్కువ అసౌకర్యము కలిగించ కుండా ప్రయత్నము చేస్తాను. వాగ్దానాలు చేసి, యివ్వకుండా జరిపినవాళ్లు మాత్రం, యిప్పుడు కొద్దో గొప్పో యిచ్చి, తరువాత వాయిదా అడిగితే బాగుంటుంది. అప్పుడు దాని విషయములో ఏదైనా ఆలోచించవచ్చునే కాని, ఏమీ యివ్వకుండా వచ్చే సంవత్సరము యిస్తామని చెప్పితే వీలుకాదు. వచ్చే సంవత్సరము ఈ ధరలు ఉండకపోవచ్చు. అప్పుడు యింకా ఆర్థిక దుస్థితి ఏర్పడి, చేసిన వాగ్దానాలు వారు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడ వచ్చును. అటువంటి ప్రమాదము రాకుండా యిప్పుడైనా కొంత యిచ్చి తరువాత మిగతా సొమ్ముకు వాయిదా అడిగితే బాగుంటుందేమో అని అంటున్నాను. కాబట్టి ఏ ఏ స్కూల్సు మూసివేయబడుతున్నవో వాటిని ఎందుకు close చేయమంటున్నారో కారణములు అన్నియు పరిశీలించి, సాధ్యమయినంతవరకు closure లేకుండా ప్రయత్నము చేస్తాను. కాని విపరీత పరిస్థితులు, అంటే strength లేకుండా, ఉండే స్కూళ్ళను మూసివేయవలసి వస్తుందేమో నేను చెప్పలేను.

కొన్ని కొన్ని చోట్ల దాదాపు ఒక వెయ్యి single teacher schools స్కూళ్ళు పెట్టబోతున్నామంటే, ఏదో బ్రహ్మాండంగా చేయబోతున్నట్లు చెబుతున్నారే అని ఒకతట్టునుంచి ఆక్షేపణ చేస్తున్నారు. ఏమీ చెప్పకుండా చేస్తే, 'చూచారా, మీరు చెప్పనేలేదే, ఈ విషయమే మీరు ఉల్లేఖించనే లేదే, ఈ విధంగా చేయబోతున్నామని ఒకమాట అయినా మాకు చెప్పగూడదా' అని ఆక్షేపణ చేస్తారు. ఈ మాదిరిగా మేము వెయ్యి స్కూళ్ళు open చేయబోతున్నామని చెబుతున్నప్పుడు 'మీరు compulsory education scheme ఎప్పుడు ప్రవేశపెట్టుతారు? మీరు cent

(Sri B. Gopala Reddi) [27th April, 1955

percent literacy ని ఎప్పుడు తీసుకొని వస్తారు' అనే విధంగా ఆక్షేపణగా మాట్లాడారు. ఏమైనప్పటికిగూడా, ఈ education విషయంలోనూ, schools విషయంలోనూ మన మందరము కొంత శ్రద్ధవహించి పాఠశాలల సంఖ్యను పెంచుకోవటానికి ప్రయత్నము చేయవలసి యున్నది.

ఇక, మన ముదలియారుగారు, మా తిరుత్తని తాలూకాలో, పుత్తూరు తాలూకాలో, Tamilians కు ఏదో అన్యాయం జరిగిందని చెప్పినారు. తమిళులకు ఆంధ్రులకు ఏలాటి తగాదా రాకుండా, అందరు సోదర భావముతో ఉండడము చాలా సమంజసం. కాని లేనిపోని తగాదాలు పెట్టుకొని తమిళులు, తెలుగు, వోఢ్రులు, అని ఈ మాదిరిగా విబేధాలు, తగాదాలు కలిగించడం ప్రభుత్వముయొక్క ఉద్దేశంకాదు. కాబట్టి ఆ తాలూకాలో అన్యాయంగా ఏదైనా జరిగి ఉంటే, ప్రభుత్వానికి తెలుపండి. మేము తప్పకుండా ఆ విషయాన్ని సానుభూతి పూర్వకంగా చూచి Tamilians కు ఏలాటి అన్యాయం జరుగకుండా చేయుటకు ప్రయత్నం చేస్తాము. మీరు (రంగనాధ ముదలియారుగారు) ఈ శాసనసభలో ఉండడం నిజంగా మాకు ఒక రకంగా సంతోషము. మీరు మా స్నేహితుణ్ణి ఓడించి వచ్చినప్పటికి కూడ, మీరు ఇక్కడ ఉండడంవల్ల, అక్కడ ఉండే Tamilians యొక్క పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి వీలుంటుంది. అక్కడ వారికి ఏదైనా అన్యాయం జరిగితే, తప్పకుండా మీరు మా దృష్టికి తీసుకురండి. మేము వారికి ఏలాటి అన్యాయం జరుగకుండా జేయడానికి ప్రయత్నం చేస్తాము. మొన్ననే అనంతపురం Engineering College లో ఉన్నటువంటి Tamilian students కు ఏదో అక్రమం జరిగిందని మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రశ్నలు వచ్చాయి. అది తెలిసిన వెంటనే, ఆ విషయం గురించి, 'అక్కడ వారికి ఏమి జరిగిందో మాకేమి తెలియదు, దాన్నిగురించి మాకు తెలుపండి, మేము ఏలాటి అక్రమాలు లేకుండా చేస్తాము' అని నేను సుబ్రహ్మణ్యంగారికిని, కామరాజనాడార్‌గారికి ఉత్తరాలు వ్రాశాను. నా ఉత్తరాన్ని సుబ్రహ్మణ్యంగారు acknowledge చేస్తూ, ఈ విషయంలో కావలసివస్తే మనము మాట్లాడుకొందాము అని వ్రాశారు. తరువాత ఆ విషయమై ఇంతవరకు ఏమి వ్రాయలేదు. కనుక serious గా ఏమి జరిగి ఉండలేదని అనుకొంటాను. అక్కడ ఉండే students బహుశా, Guindy college కు పోవలెననే ఉద్దేశంతో ఉన్నట్లున్నది. 'ఆంధ్ర యూనివర్సిటీ degree మాకు అక్కరలేదు; మద్రాసు డిగ్రీకి చాలా విలువ ఉన్నది, కనుక మమ్మలను గిండీ కాలేజీలోనే పరీక్షలకు కూర్చోపెట్టండి' అని వ్రాసుకొన్నట్లున్నది. దానికి మద్రాసు యూనివర్సిటీ వాళ్ళు ఒప్పుకోవడంలేదు. ఏమైనప్పటికీ, వారికి ఏలాటి అక్రమం జరుగకుండా చూస్తామని హామీ మాత్రం మీకు ఇస్తున్నాము. వారికి ఏదైనా అక్రమం జరగాలనే ఉద్దేశం ఈ మంత్రులలో ఎవరికి లేదు. వారు మా దేశంలో ఉన్నంతకాలం,—ఫజలాలీ కమిషన్ రిపోర్టు వచ్చిన తరువాత ఏమి జరుగుతుందో చెప్పలేము—ఇక్కడ మేము ఉన్నంతకాలము Tamilians కు ఏలాటి ఇబ్బందులు లేకుండా చేయడానికి హామీ ఇస్తున్నాను. ఆ విధంగానే మద్రాసులోను, కొన్ని ఇతర ప్రాంతములలోను ఉన్న తెలుగువారికి కూడ అటువంటి సౌకర్యములు మద్రాసు ప్రభుత్వము ఇస్తారని నేను నమ్ముతున్నాను. వారు ఆ విధంగా చేసినా చేయకపోయినా మనం న్యాయమును కలుగచేసి వాళ్ళకు మార్గదర్శకులుగా ఉండడం మంచిదేమో అనుకొంటున్నాను.

An. hon. Member:—Elementary education మీద, కుప్పుస్వామి కమిటీ సూచనలు గురించి ఏమిచేశారో కాస్త వివరిస్తారా?

The Hon. Sri B. Gopala Reddi:—నిజంగా చెప్పాలంటే, ఆ కుప్పుస్వామి కమిటీ రిపోర్టును D.P.I. వగైరాలతో detailed గా చర్చించడానికి అవకాశం లేకుండాపోయింది.

తరువాత electricity విషయం గురించి చాలామంది చెప్పారు. ఆ విషయంలో మాకు చాలా representations కూడ వస్తున్నాయి. ఆ విషయంలో 15 సంవత్సరములనాడు ఏర్పరచినటువంటి tariff మొన్నటివరకు అమలులో ఉండినది ఏదో కొంత surcharge తప్ప, 15 సంవత్సరములనాడు, prices చాలా low గా ఉండినప్పుడు ఏర్పాటు చేసినటువంటి tariff మొన్నటివరకు అమలులో ఉండినది. ఆంధ్రదేశములో ఇంతవరకు hydro-electric projects, మాచ్‌ఖండ్ వగైరా ప్రాజెక్టులు, ఇంకా ఉపయోగములోనికి రాలేదు. మనము మైసూరునుంచో, మెట్టూరునుంచో విద్యుచ్ఛక్తి తెచ్చుకొంటున్నాము. కనుక మనము కోయంబత్తూరుతోగాని, మద్రాసుతో గాని పోల్చుకొని 'అయ్యా మాకు ఇక్కడ రేటు ఎక్కువ అయిపోయినది, అక్కడ కోయంబత్తూరులో ఈ మాదిరిగా ఉన్నది. మాకు ఈ మాదిరిగా new tariff వేసినారు' అని చెప్పతున్నారు. అది ఏమైనప్పటికీ, ఇది మేము ప్రభుత్వానికి రాకముందే జరిగినటువంటి విషయము. అట్లని మేము బాధ్యత వహించము అని కాదు. గవర్నరుమీద బాధ్యతవేసి తప్పించుకుంటాం అనికాదు. అయినా ఇది మేము రాకముందే జరిగింది. కాని చాలా దీర్ఘంగా ఆలోచించి చేయబడింది. దీని విషయంలో కొంత అనుభవం వచ్చిన తరువాత, ఏదైనా చేయడానికి వీలుంటుందేమో పరీక్షచేసి, ఆ విధంగా అనుకూలంగా చేయడానికి పూనుకొంటామని మేము హామీ ఇస్తున్నాము. ఈనాడు మనము 118 లక్షల రూపాయలు electricity undertakings మీద, మనం తెచ్చుకొన్నటువంటి అప్పుక్రింద, వడ్డీక్రింద ఇస్తున్నాము. మనము ఈ electricity undertakings కుగాను, 24 కోట్లు ఖర్చుపెట్టాము. అప్పువాయిదాక్రింద, వడ్డీక్రింద ఈ సంవత్సరం బడ్జెటులో 118 లక్షల రూపాయలు ఇస్తున్నాము. మనం అంత పెద్దమొత్తాన్ని ఇస్తున్నప్పుడు దానివలన మనకు నష్టంలేకుండా, కొంతడబ్బు వసూలుచేసుకోవలసిన అవసరమున్నది. ఏమైనప్పటికినీ ఈ విషయంలో representations అన్నీకూడా ఆలోచన చేసి 1,2 మాసాలు అనుభవం గడించిన తరువాత ఏమైనా చేయడానికి వీలుఅవుతుందేమో చూస్తాము.

ఈ మాదిరిగానే ఇంకా handloom weavers విషయం ఉన్నది. Ex-toddy tappers విషయం ఉన్నది. ఇంకా చాలా విషయాలు మనవాళ్ళు చెప్పారు. ఈ ex-toddy tappers విషయంలో ఈనాడు వెంకటయ్యగారితో కూడ చర్చించడం కూడ జరిగింది. ఆంధ్ర యూనివర్సిటీలోని ఇద్దరు professors కూడ ఈ ex-toddy tappers విషయంలో కొంత సర్వే చేసినారు. నిన్ననే ఈ విషయం గురించి Vice-Chancellor దగ్గరనుంచి జాబు వచ్చినది. Mr. K. Nagabhushanam, Professor and Head of the Department of Statistics, and Mr. B. Sarveswara Rao, Reader and Head of the Department of Economics and Sociology అనే ఇద్దరు కలిసి, ఈ ex-toddy tappers విషయంలో ఒక సర్వేచేసి నివేదిక పంపించినారు. అది నిన్ననే చేరింది. అవసరమైతే, ఆంధ్ర యూనివర్సిటీవాళ్ళకు, ఈ విషయంలో మనం కొంత ఖోగట్టా అందజేసి, మనము కొంత ఖోగట్టా తెలుసుకోడానికి ప్రయత్నంచేసి నీరాకు సంబంధించినటువంటి విషయంలో ఏదైనా తగినచర్య తీసుకోవడానికి వీలుంటుందేమో చూస్తాము.

Handloom weavers విషయం గురించి కొందరు సభ్యులు చెప్పారు. చేనేత కార్మికుల పరిస్థితులు దారుణంగా ఉంటున్నాయి. పాపము చాలా కష్టపడుతున్నారు. నేను స్వయముగా చూచాను. వాళ్ళ కుటుంబాలలో, 5, 6 మంది కలిసి దినమంతా పనిచేస్తే ఒకరూపాయ గిట్టుబాటు అయ్యేది కష్టము. వాళ్ళునేసినగుడ్డ విడుదల కావడం లేదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వంవారు ధరలు ఎక్కువగా ఉన్నాయని subsidy scheme క్రింద co-operative societies ద్వారా వారికి కొంత సహాయము చేయుచున్నారు. ఆ స్కీము ఎట్లా పనిచేస్తుందో చూసి, తరువాత కావలసివస్తే ఏదైనా చేస్తామని అక్కడ Industries and Commerce శాఖ Minister కూడా చెప్పారు. ఈ విషయంలో మీరు శ్రద్ధవహించవలెనని ఆయనతో చెప్పితే మేము ఏదో ఒక scheme introduce చేశాము, అది ఏ విధంగా జరుగుతుందో చూచిన తరువాత కావలసివస్తే ఏదైనా చేస్తాము' అనేమాట క్రిష్ణమాచారిగారు కూడ చెప్పారు. ఈ నాడు చేనేతపరిశ్రమవారు నిజంగా చాలా అవస్థలు పడుతున్నారు. అది వాస్తవమే. ఈ విషయంలో మన ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేయడానికి వీలవుతుందో అంత చేస్తాము. కేవలం కేంద్ర ప్రభుత్వంవారు చేయగలిగింది చాలా తక్కువగా ఉంటుంది. అయినప్పటికి ఈ co-opeartive societies కు మద్దత్తు ఇచ్చి marketing facilities కలుగజేయడానికి ఈ ప్రభుత్వము పూనుకొంటుంది. చేనేత వస్త్రాల వాడకాన్ని విరివిగా ప్రజలలో ప్రచారం చేయవలసి యున్నది. అది కొంచెము ధర ఎక్కువైనప్పటికి మనం కొనగలిగితే చాలా బాగుంటుంది. ఆవిషయములో మన సత్యనారాయణగారు కొంత ప్రచారం చేయవలసి ఉంటుంది. చేనేత గుడ్డ, వారి పార్టీ (కమ్యూనిస్టు పార్టీ) వారందరిచేతగూడా కట్టిస్తే చాలా గుడ్డ విడుదల అవుతుంది. వారు దానివి support చేయడం లేదేమో అనిపిస్తూన్నది. చేనేతవాళ్ళనుగురించి వారుకూడ పాటుపడడం నాకు తెలుసును. అయినప్పటికి, ఎక్కువమంది చేనేతగుడ్డను కట్టకుండా మిల్లుగుడ్డనే కడుతున్నారేమో అనిపిస్తున్నది. వారి పార్టీయందుకూడా ఈ విషయమై కృషి చేస్తున్నటువంటి ప్రముఖులున్నారు. అది నాకు తెలుసును. అది ఏ విధంగా ఉన్నప్పటికి కూడ, సత్యనారాయణగారు మేము అంతా కలిసి చేనేతగుడ్డకు దేశంలో ఎక్కువ ప్రచారం కలుగచేయవలసి నటువంటి బాధ్యత మనమీద ఉన్నది. ఆ విధంగా చేనేత కార్మికులకు కొంతవరకు సహాయం చేయడానికి వీలున్నది.

హరిజనుల విషయములో మన అచ్చన్నగారు మంత్రిగావచ్చి రావడంతోనే, ఈ అసెంబ్లీలో ఉన్నటువంటి హరిజన M.L.A. ల నందరినీకూడ ఒక conference కు పిలిచి, హరిజనుల కష్టసుఖాలను మనకష్టసుఖాలను అన్నీకూడఒకసారి చర్చించుకొంటెమంచిదనే ఉద్దేశ్యంతో, వారిని సమావేశపరుస్తున్నారు. రేపు, 28వ తేదీనే ఒక సమావేశము జరుగుతుంది, తరువాత ఎల్లుండి, tribal people గురించి, ఇక్కడ వారికి సంబంధించి ఉన్న 5 మంది సభ్యులను సమావేశపరచి, వాళ్ళ యొక్క కష్టసుఖాలనుకూడ చర్చించి, వాళ్ళకు ఈ five years లో, development programmes ఏమేమి చేయవలసియుంటుందో అవన్నీ చర్చించుకోవడం జరుగుతుంది. కనుక హరిజనుల విషయంగురించి tribal people గురించి రేపు, ఎల్లుండి conferences పెడుతున్నాము. తప్పకుండా ఈ విషయంలో చర్య తీసుకొంటాము. తరువాత వారికి house sites ఇచ్చే విషయంలో Revenue Board తోను, Revenue Department వాళ్ళతోను మాట్లాడి, ఎక్కువశ్రద్ధ తీసుకోవలసియున్నది. House sites ఇచ్చేవిషయానికి సంబంధించి ఒక

ప్రత్యేక fund ఉన్నది. అందులో ఇప్పటికే 10 లక్షలు రూపాయలున్నవి. ఈ సంవత్సరం బడ్జెటులో $2\frac{1}{2}$ లక్షలు దానికి కలుపబడినది. ఇప్పుడు ఆ ఫండులో 11,12 లక్షల రూపాయలు ఉంటుంది. ఈ విషయములో acquisition proceedings శీఘ్రంగా జరిపించి హరిజనులకు చేయవలసిన సౌకర్యాలన్నీ చేయడానికి పూనుకొంటాము.

Sri Vavilala Gopalakrishnayya —Acquisition Act ను మార్పుచేస్తే తప్ప హరిజనులకు house sites తొందరగా ఇవ్వడం జరుగదు.

The Hon Sri G Latchanna·—కేంద్రప్రభుత్వమువారు ఇప్పుడు ప్రతిపాదించిన Constitution Amendment Bill పాస్ అయితే ఈ సమస్య చాలా తేలికగా అవుతుందని నా అభిప్రాయము.

The Hon. Sri B. Gopala Reddi:—ఈ విషయాలన్నిటిని రేపు, ఎల్లుండి సమావేశాలలో చర్చించుకోవచ్చు. Revenue Department వాళ్ళుకూడ ఆ సమావేశములలో ఉంటారు. హరిజనులకోసం గత సంవత్సరం మద్రాసు గవర్నమెంటు 90 లక్షలున్నూ ఈ గవర్నమెంటు 76 లక్షలు ఖర్చుపెట్టినారు. అయినప్పటికికూడ, "మాకు ఏమిసహాయం జరగడం లేదు. ఎవరో కొంతమంది hostels లో ఉంటున్నారు. కొంతమంది చదువుకొంటున్నారు తప్ప మాకేమి చేస్తున్నారు. మాకేమి సహాయంచేయడంలేదు" అనే విమర్శ హరిజనులనుండి ఉదయిస్తున్నది. కనుక ఈ విషయములో ఏమిచేస్తే బాగుంటుందో, వారికి కేటాయించిన మొత్తాన్ని ఎట్లా ఉపయోగించితే బాగుంటుందో హరిజన సభ్యులనే అడిగి, వారి అభిప్రాయాలను తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము. ఈ విషయాలన్నీ రేపు, ఎల్లుండి సమావేశములలో వారితో చర్చిస్తాము.

ఇంతమంది ఉత్సాహంగా ఈ చర్చలో పాల్గొన్నందుకు చాలా సంతోషము. ఈ తొలి సమావేశములో, తొలి చర్చలో ఇంత ఉత్సాహం చూపించినారంటే ఏ ఆంధ్రుడైనా, ఎవరైనా సరే, గర్వించదగినటువంటి విషయమేకాని నిరుత్సాహ పడవలసిన విషయం కాదు. మనము సక్రమమైనటువంటి పద్ధతులలో మాచ్‌ఖండ్, నందికొండ Tungabhadra High Level Channel మొదలైన ఇవన్నీకూడ ఈ అయిదు సంవత్సరములలో పూర్తి చేసుకోకలిగినట్లయితే నిజంగా ఆంధ్రదేశముయొక్క భవిష్యత్తు ఎంతో ఉజ్వలమవుతుంది. ఆర్థికంగా కూడ ఎంతో ముందుకు పోవడానికి వీలవుతుంది. మనయొక్క భవిష్యత్తు అంతా కూడ ఈ మాచ్‌ఖండ్, నందికొండ మొదలగు ప్రాజెక్టుల మీదనే ఉన్నది. మనము కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదీ తోయము లన్నికూడ ఉపయోగించుకొని దేశాన్నంతా సస్యశ్యామలం చేసుకొని ఆర్థికంగా, నైతికంగా, సాంఘికంగా మనం ముందుకు పోవాలని నేను ఆశిస్తూ ఇక్కడ సవరణలు ఉపపాదించిన సోదర సభ్యులందరికి ఒక విషయం విన్నవించుకొంటున్నాను. మీరు దయచేసి మీ సవరణలు press చేయకూడదని, ఒకవేళ press చేస్తేకూడ వాటిని

(Sri B. Gopala Reddi) [27th April, 1955

voice vote కే వదలివేయండి గాని, poll కోరవద్దు అని వారిని వినయ పూర్వకంగా కోరుతూ ఈ చర్చలో పాల్గొన్న వారందరిని హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను.

Mr. Speaker :—Now the discussion on the Governor's Address is closed. There are some identical amendments:

| | | | |
|---|---|---|---|
| Amendment No. | 4 | is identical with amendment No. | 118 |
| | 2 | ,, | 19 & 50 |
| | 14 C | ,, | 120 |
| | 14 A | ,, | 44 |
| | 6 | ,, | 53 |
| | 101 | ,, | 109 |
| | 46 | ,, | 140 |

In all these amendments, I will put one of the two to the vote of the House.

Sri. R. B. Ramakrishna Raju :—I am withdrawing all amendments excepting the one pertaining to land revenue exemption (No. 19)

Mr. Speaker :—The amendment of Sri R. B. Ramakrishna Raju is identical with that of Sri P. Sundarayya. So, I will put the amendment of Sri P. Sundarayya to the vote of the House.

The question is:

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

కాని పదిరూపాయల లోపు భూమి శిస్తు చెల్లిస్తూయున్న రైతు కుటుంబాల నుండి ఇక ముందు శిస్తును వసూలు చేయమని ప్రభుత్వము తాము ఇదివరకు చేసిన ప్రకటనను బుట్టదాఖలు చేసి, పన్నులు యథాతథంగా వసూలు చేయ నిర్ణయించు కొన్నందులకు ఈ సభ విచారము తెలియజేస్తున్నది.

The amendment was declared lost. A poll was demanded and the House divided thus:—

27th April, 1955] (Mr. Speaker)

AYES

1 Sri K.V.S. Padmanabha Raju
2 Sri G. Jaganatha Raju
3 Sri B. Audinarayana
4 Sri G. Suryanarayana
5 Sri D. Sreeramamurthy
6 Sri M. Satyanarayana Raju
7 Sri C. V. Somayajulu
8 Sri A. Yeruku Naidu
9 Sri Vavilala Gopalakrishnayya
10 Sri P. Sunadarayya
11 Sri Pillalamarri Venkateswarlu
12 Sri P. V. G. Raju
13 Sri B. Ratnasabhapathi Setty
14 Sri S Vemayya
15 Sri A Venkatrama Raju
16 Sri G Yellamanda Reddy
17 Srimathi Kusum Gajapathi Raju
18 Sri B Sankaraiah
19 Sri G. Nageswara Rao
20 Sri V Visweswara Rao
21 Sri P Satyanarayana
22 Sri G. Bussanna
23 Sri S. Kasi Reddy
24 Sri S Seetharamayya
25 Sri Mahammad Tahseel
26 Sri M. Nagi Reddy
27 Sri G Ramunaidu

NOES

1 The Hon. Sri B. Gopala Reddi
2 The Hon. Sri N Sanjeeva Reddi
3 The Hon. Sri K Chandramouli
4 The Hon Sri Kala Venkata Rao
5 Mrs. C. Ammanna Raja
6 Sri Bojja Appalaswamy
7 Sri Anthony Reddy
8 Sri M. R Appa Rao Bahadur
9 Sri B. Appa Rao
10 Sri Y. Audinarayana Reddy
11 Sri Ayyapu Reddy
12 Sri Balanarayana Reddy
13 Sri G. Bapaiah
14 Sri P. Bapayya
15 Sri P. Basi Reddy
16 Sri A. Baghavantha Rao
17 The Hon. Sri G. Latchanna
18 The Hon. Sri D. Sanjivayya
19 The Hon. Sri A.B. Nagesawara Rao
20 Sri K. Brahmananda Reddi
21 Sri S. Brahmayya
22 Sri J. Chandramouli
23 Sri Y Channiah
24 Sri N Chenchurama Naidu
25 Sri N. P Chengalroya Naidu
26 Sri Chitambara Reddy
27 Sri Chitti, Marupilla alias Appalaswamy
28 Sri V. Gopalakrishna
29 Sri P Gopalakrishna Reddy
30 Sri K. Koti Reddy
31 Sri V Kurmayya
32 Raja of Challapalli
33 Sri Gopalu Reddy
34 Sri N. Govinda Rajulu
35 Sri P. Gunnayya
36 Sri P. Guru Raju
37 Sri T. Jalayya
38 Sri T. Jiyyar Dass
39 Sri P. Kothanda Ramaiah
40 Sri Pragada Kotaiah
41 Sri M. Koti Reddy
42 Sri L. Lakshmana Dass
43 Sri T. Lakshminarayana Reddi

(Mr. Speaker) [27th April, 1955

NOES (contd.)

44 Sri Mahammad Rahamathullah Shaik
45 Sri Ch S.R V P. Murty Raju
46 Sri E. Nagayya
47 Sri M Nageswara Rao
48 Sri Sanda Narayanappa
49 Sri R. Nathamuni Reddi
50 Sri M. Pallam Raju
51 Sri G. Paramdhamayya
52 Sri P. Parthasarathi
53 Sri M. Pothuraju
54 Sri K. Punnayya
55 Sri M. Pydayya Naidu
56 Sri P. Rajagopal Naidu
57 Sri B. Rajayya
58 Sri M Rajeswara Rao
59 Sri Rajaram
60 Sri D. Ramabrahmam
61 Sri T. Ramachandra Reddy
62 Sri P. Ramacharlu
63 Sri Kundah Ramaiah
64 Sri B. Ramakrishna Reddi
65 Sri P. Ramaswamy Naidu
66 Sri G. Ramaswami Reddi
67 Sri M. Ramayya
68 Sri N. Ramulu
69 Sri P Ranga Reddi
70 Sri U. Rangababu
71 Sri Rathnam
72 Sri Reddi Kamayya
73 Sri N Sambhu Reddi
74 Sri C. Satyanarayana
75 Sri K Seetharamaswamy
76 Sri K. Subba Rao
77 Sri Raja Sagi Suryanarayana Raju
78 Sri N. C. Seshadri
79 Sri P. Sreeramulu
80 Sri N. Srinivasa Rao
81 Sri C. Sriranganaikulu
82 Sri A. C. Subba Reddi
83 Sri Sheik Moula Saheb
84 Sri C Subbarayudu
85 Sri C P. Thimma Reddy
86 Sri T. G. Thimmaiah Setty
87 Sri T. Veeraraghavulu
88 Sri Nagineni Venkaiah
89 Sri Nakka Venkataiah
90 Sri B. P. Sesha Reddi
91 Sri D. Venkata Rama Reddy
92 Sri M. Venkataraju
93 Sri B V Subba Reddi
94 Sri G. Venkata Reddi
95 Sri R Venkataratnam
96 Sri P. Venkatasubbayya
97 Sri B Venkatasivayya
98 Sri P. Venkataswami Reddy
99 Sri K. Venkata Reddi
100 Sri M. Matcharaju
101 Sri N Venkatramaiya
102 Sri Vijaya Bhaskara Reddi

NEUTRAL

1 Sri R. Latchapatrudu
2 Sri Reddi Jagannatham
3 Sri R. B Ramakrishna Raju
4 Sri C. V. Suryanarayana Raju
5 Sri S. Ranganatha Mudaliar
6 Sri G. Narasimhamurthy
7 Sri B. Rama Reddy

Ayes 27, Noes 102, Neutral 7. The motion was lost.

Sri P. Sundarayya:—Sir, I beg leave of the House to withdraw the amendment (Amendment No. 1) standing in my name regarding banjar lands.

The amendment was, by leave of the House, withdrawn.

27th April, 1955]

Mr. Speaker:—I will now put the amendment (Amendment No. 16) moved by Sri K V.S. Padmanabha Raju, to the vote of the House.

The question is:

"Add the following at the end:

'but regret to note—

the failure of the Government to indicate the urgency of land reforms:

(a) by fixing a definite date for the abolition of inams:

(b) by allowing concentration of land holdings in Nandikonda Project area and sale of waste lands thus negativing the proposal for the restriction of land holdings:

(c) to implement the decision of the previous Assembly to distribute the banjar lands throughout the Andhra'."

The amendment was declared lost.

A poll was demanded and the House divided thus:

AYES

1 Sri Vavilala Gopalakrishnayya
2 Sri K V S.Padmanabha Raju
3 Sri G. Jaganadha Raju
4 Sri B Audinarayana
5 Sri G. Suryanarayana
6 Sri D. Sreeramamurthy
7 Sri M. Satyanarayana Raju
8 Sri C. V. Somayajulu
9 Sri A. Yeruku Naidu
10 Sri P. Sundarayya
11 Sri Pillalamarri Venkateswarlu
12 Sri P. V. R. Gajapathi Raju
13 Sri B. Ratnasabhapathi Setty
14 Sri S. Vemayya
15 Sri A. Venkatrama Raju
16 Sri G Yellamanda Reddy
17 Srimathi Kusum Gajathi Raju
18 Sri B. Sankaraiah
19 Sri G. Nageswara Rao
20 Sri V. Visweswara Rao
21 Sri P. Satyanarayana
22 Sri G. Bussanna
23 Sri S. Kasi Reddy
24 Sri S. Seetharamayya
25 Sri Mahammad Tahseel
26 Sri M. Nagi Reddy
27 Sri G. Ramunaidu

15

[27th April, 1955

NOES

1 The Hon Sri B. Gopala Reddi
2 The Hon. Sri N Sanjeeva Reddi
3 The Hon. Sri K Chandramouli
4 The Hon. Sri Kala Venkata Rao
5 Sri Bojja Appalasamy
6 Sri Anthony Reddy
7 Sri M.R. Appa Rao Bahadur
8 Sri B. Appa Rao
9 Sri Y. Audinarayana Reddy
10 Sri Ayyapu Reddy
11 Sri Balanarayana Reddy
12 Sri G. Bapaiah
13 Sri P. Bapayya
14 Sri P. Basi Reddy
15 Sri A. Baghavantha Rao
16 The Hon. Sri G. Latchanna
17 The Hon. Sri D Sanjivayya
18 The Hon. Sri A. Nagesawara Rao
19 Sri K. Brahmananda Reddi
20 Sri S Brahmayya
21 Sri J. Chandramouli
22 Sri Y. Channiah
23 Sri N. Chenchurama Naidu
24 Sri N.P. Chengalroya Naidu
25 Sri Chitambara Reddy
26 Sri Chitti, Murupilla alias Appalaswamy
27 Sri P. Gopalakrishna Reddy
28 Sri T Gopalakrishnayya Gupta
29 Sri K. Koti Reddy
30 Sri V. Kurmayya
31 Rajah of Challapalli
32 Sri Gopalu Reddy
33 Sri N. Govinda Rajulu
34 Sri P. Gunnayya
35 Sri P. Guru Raju
36 Sri T. Jiyyar Dass
37 Sri P. Kothanda Ramaiah
38 Sri Pragada Kotaiah
39 Sri M. Koti Reddy
40 Sri Rajah Krishnam Raju Bahadur
41 Sri L. Lakshmana Dass
42 Sri T. Lakshminarayana Reddi
43 Sri Mahammad Rahamathullah Shaik
44 Sri Ch S.R.V.P. Murty Raju
45 Sri E. Nagayya
46 Sri M. Nageswara Rao
47 Sri Sanda Narayanappa
48 Sri R. Nathamuni Reddi
49 Sri G. Paramdhamayya
50 Sri P. Parthasarathi
51 Sri M. Pothuraju
52 Sri K. Punnayya
53 Sri M Pydayya Naidu
54 Sri P. Rajagopal Naidu
55 Sri B. Rajayya
56 Sri M Rajeswara Rao
57 Sri Rajaram
58 Sri D. Ramabrahmam
59 Sri T. Ramachandra Reddi
60 Sri P. Ramacharlu
61 Sri Kundah Ramaiah
62 Sri B. Ramakrisnna Reddi
63 Sri P. Ramaswamy Naidu
64 Sri G. Ramaswami Reddi
65 Sri M. Ramayya
66 Sri N. Ramulu
67 Sri P. Ranga Reddi
68 Sri U. Rangababu
69 Sri Rathnam
70 Sri Reddi Kamayya
71 Sri N. Sambhu Reddi
72 Sri C. Satyanarayana

NOES (contd.)

73 Sri K. Seetharamaswamy
74 Sri K Subba Rao
75 Sri Raja Sagi Suryanarayana Raju
76 Sri N C. Seshadri
77 Sri N. Srinivasa Rao
78 Sri C Sriranganaikulu
79 Sri A C Subba Reddi
80 Sri Sheik Moula Saheb
81 Sri C. Subbarayudu
82 Sri C P. Thimma Reddy
83 Sri T. G. Thimmaiah Setty
84 Sri T. Veeraraghavulu
85 Sri Nagineni Venkaiah
86 Sri Nakka Venkataiah
87 Sri B. P. Sesha Reddi
88 Sri D. Venkata Rama Reddy
89 Sri M Venkataraju
90 Sri B V. Subba Reddi
91 Sri G Venkata Reddi
92 Sri R Venkataratnam
93 Sri P. Venkatasubbaya
94 Sri R. Latchapatrudu
95 Sri B. Venkatasivayya
96 Sri P. Venkataswami Reddy
97 Sri Reddi Jagannatham
98 Sri K. Venkata Reddi
99 Sri M. Matcharaju
100 Sri N. Venkatramaiya
101 Sri Vijaya Bhaskara Reddy
102 Sri R. B. Ramakrishna Raju
103 Sri C.V. Suryanarayana Raju
104 Sri S. Ranganatha Mudaliar
105 Sri G. Narasimhamurthy
106 Sri B Rama Reddy

AYES: 27 NOES : 106.

The amendment was lost

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ప్రభుత్వము అదనపు నీటితీరువను, అభివృద్ధిపన్నును వేయడానికి బీద మధ్యతరగతి రైతులకుటుంబాల మీదకూడ మినహాయింపు లేకుండా ఈ పన్నులు వేయడానికి నిశ్చయించుకొన్నందులకు ఈ సభ విచారము తెలియజేస్తూయున్నది'."

The amendment was lost

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని రైతులు పండించే పంటల ధరలు ముఖ్యంగా వ్యాపారపంటలధరలు విపరీతంగా పడిపోతూ ఉన్నందున రైతాంగం ఎదుర్కొంటున్న ప్రమాదమునుండి వారిని రక్షించడానికి, రైతుకు గిట్టుబాటయ్యే ధరను గ్యారంటీ చేయడానికి ప్రభుత్వము ఇదివరకే ఏమిచర్యలు తీసుకోదలచినది వివరించనందులకు ఈ సభ విచారము తెలియజేస్తూయున్నది'."

The amendment was lost

Mr. Speaker:—The question is

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ప్రభుత్వము ప్రజల జీవితస్థాయిని పెంపొందించలేకపోవడమేగాక తన క్రిందనున్న చిన్న ఉద్యోగస్థులకు ఇస్తూవచ్చిన ఇంటి అలవెన్సు ఆపివేయడము, అధిక ధరల అలవన్సు తగ్గించడానికి ఆలోచిస్తూ ఉండడము, మరోవైపు పెద్ద ఉద్యోగస్థుల జీతాలను తగ్గించడానికిగాని, ఒక కుటుంబము యొక్క గరిష్ఠ ఆదాయ పరిమితిని లేదా గరిష్ఠ భూపరిమితిని నిర్ణయింపడానికిగాని ఎట్టి చర్యలు తీసుకొనక పోవడముచేత ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker —The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇంకా నిర్ణయించక పోవడమేగాక, నిర్ణయించిన వేతనాలుకూడ ఖచ్చితంగా అమలు జరిపించడానికి తగిన ఏర్పాట్లుచేయకపోవడం చేతనూ, వ్యవసాయ కూలీలకు అసలు కనీస వేతనాలే నిర్ణయించడము ఇంతవరకూ జరగకపోవడముచేతనూ ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది' "

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'చేనేత పారిశ్రామికులు, గీత పారిశ్రామికులు, ఇతర చేతివృత్తిదారుల పరిస్థితి బాగుచేయలేక కాలయాపనజేస్తూ ఉండడంచేత ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ఆంధ్రుల జాతీయ వాంఛ అయిన విశాలాంధ్ర నిర్మాణానికి ప్రభుత్వము ఏమి చర్యలు ఇంతవరకు తీసుకున్నది ఇకముందు తీసుకోదలచినది వివరించనందులకు ఈ సభ విచారాన్ని తెలియజేస్తూ ఉంది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయములను చేర్చాలి.

'కాని, నేటికీ పోలీసుదళాల ఉద్యోగస్థుల మనోప్రవృత్తిని, ప్రవర్తనను ప్రభుత్వము మార్చ లేనందులకు; నేటికీ ఉత్సవ సందర్భాలలోను గౌరవ కార్యకలాపాలలో పైతము స్వాతంత్ర్య పూర్వదినాలలో

వలె పోలీసు పటాటోప ప్రదర్శనము జరిపి ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగజేస్తున్నందుంకు ఈ సభ విచారాన్ని తెలియజేస్తూ ఉంది'.''

The amendment was lost

Mr. Speaker.—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'రూటు బస్సులు, లారీలు ఉపయోగించి ఓటర్లను చేరవేస్తూ వుండడము నేటికి తాము చెప్పిన అభ్యర్థులకు ఓటు చేయలేదని అనేక గ్రామాలలో ఓటర్లమీద భూస్వాములు, పెత్తందారులు అనేక దౌర్జన్యాలు సాగిస్తూ ఉన్నవారిని ఆపుచేయలేక పోయినందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ ఉంది'.''

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

కాని రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చడానికి పంపిన స్కీములు చాల అసంతృప్తికరంగా వుండుటచేతను ఈ సభ విచారము తెలియజేస్తూ ఉన్నది' ''

The amendment was lost

Mr. Speaker:—The question is

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని రెండవ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి, ముఖ్యముగా-విద్యుచ్ఛక్తిని, బొగ్గును, మైకా, మాంగనీసు, వివిధ రంగుల పరిశ్రమలను; వస్త్రాలు, సోపు, చెప్పులు, సిగరెట్లు, వీనికి కావలసిన ముడిసరకులున్నూ, అభివృద్ధిచేయుటకు తగిన స్కీములు సూచించకపోవుట చేతను ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'.''

The amendment was lost

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని రెండవ పంచవర్ష ప్రణాళికలో రైలు, తదితర రవాణా సౌకర్యాలు విరివిగా అభివృద్ధి చేయడానికి స్కీములు సూచించకపోవుటచేతను ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'.''

The amendment was lost

[27th April, 1955

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

కాని రెండవ పంచవర్ష ప్రణాళికలో ముఖ్యముగా నీటికొరత ప్రాంతాలకు కావలసిన నీటివసతులకు ప్రత్యేకించిన డబ్బు చాల కొద్దిగా వున్నందుకు, ముంపు నివారణ స్కీములను అసలు సూచించనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr Speaker.—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని మద్రాసులోనున్న ఆంధ్ర ప్రభుత్వపు ఆఫీసులను మన రాష్ట్రములోనికి తరలించు విషయము పేర్కొననందుకు ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

కాని రాష్ట్ర వ్యవహారములలో ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ, గెజెట్, రిపోర్టు మొదలగు ప్రచురణములు తెగులుభాషలో జరుగునట్లు సూచనలు చేయనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.

The amendment was lost.

Mr. Speaker.—The question is:

'తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

కాని మన రాష్ట్రములో వ్యవసాయక పారిశ్రామిక అవసరాలకై వుపయోగించు విద్యుచ్ఛక్తిపై రేట్లు పెంచుటవలన కలిగిన యిబ్బందులను తొలగించుటకు సదరు రేట్లను తగ్గించు సూచనలను పేర్కొననందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker:—The question is:

Add the following at the end:

"but regret to note—

the failure of the Government to indicate what they propose to do in regard to the steep fall of agricultural prices and the consequent hardships caused to the agriculturists.

The amendment was lost.

[27th April, 1955

Mr. Speaker:—The question is:

Add the following at the end:

"but regret to note—

'the failure of the Government to implement the decisions of the previous Government regarding exemption of uneconomic land holdings from land revenue'."

The amendment was lost.

Mr Speaker: The question is:

"Add the following at the end:

'but regret to note that no date has been fixed when District Board elections would take place and to note that alternative agencies are still being contemplated'."

The amendment was lost.

Mr Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention about the declaration of moratorium'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention about the implementation of land reforms'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government about the cancellation of heavy penalties levied on Sivaijama lands and distribution of banjar lands to the poor as resolved by the last Assembly'."

The amendment was lost.

[27th April, 1955

Mr. Speaker.—The question is.

"Add the following at the end·

'but regret to note the failure of the Government to mention about the implementation of Kuppuswami Committee recommendations'."

The amendment was lost

Mr. Speaker:—The question is

"Add the following at the end

'but regret to note the failure of the Government to mention about the immediate relief for widespread unemployment'"

The amendment was lost.

Mr Speaker:—The question is:

"Add the following at the end.

'but regret to note the failure of the Government to mention about the fixation of minimum prices for oil seeds and other agricultural produce'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention about the starting of a Cement Factory at Macherla by Government itself'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end.

'but regret to note the failure of the Government to mention about the publication of the Reports of the Committees on Ayurveda and Homoeopathy systems'."

The amendment was lost.

27th April, 1955]

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention about the publication of Report of the Committee on the Hindu Religious Endowment Act'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention about the publication of the Report of the Committee on Telugu Shorthand and Typewriting'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention about expediting the inclusion of houses in Grama-kanthams and allotting the house-sites to poor by acquisition as resolved by the last Assembly'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note the failure of the Government to mention for the opening of an Archaeological Museum in Andhra'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note for the trying for an alternative instead of conducting elections to the District Boards'."

The amendment was lost.

[27th April, 1955

Mr. Speaker:—The question is

"Add the following at the end:

'but regret to note for the enhancement of the rates of consumption and installation charges of electricity'."

The amendment was lost.

Mr. Speaker:—Is Sri S. Ranganatha Mudaliar withdrawing his amendment?

Sri S. Ranganathe Mudaliar:—Yes, Sit......

Sri P. V. R. Gajapathi Raju:—I do not give permission to withdraw the amendment. I want a vote on that.

Mr. Speaker:—The question is

"Add the following at the end:

'but regret to find that no indication is given in the address for the protection of the interests of the minority Tamil community particularly in the Chittoor District in the matter of language, education, culture and trade'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"Add the following at the end:

'but regret to note that there is no mention of steps that are being taken to prevent sea-sand drifting rapidly into the Harijan colony and other portions of Bhimunipatnam and tor emove existing sand dumes covering some portions in that colony and nearabouts'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని చిన్న ఉద్యోగస్థుల జీతాలు హెచ్చుచేయు విషయము, వారి యిండ్ల వసతుల గూర్చి, వారి సెలవులు కూడపెట్టుకొనుట, 3 నెలల కాలపరిమితి చేయడము, రహస్య వ్యక్తిగత రికార్డు వుంచుట గూర్చి చెప్పనందుకు విచారిస్తున్నాము'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని అనారోగ్య నివారణోపాయకరములైన మురికికూపముల గూర్చి, మంచినీళ్ళ వసతుల గూర్చి, ఆసుపత్రుల వసతులగూర్చి, అంటువ్యాధులైన క్షయ, కుష్టు, కలరా, మశూచి, మలేరియా, టైఫాయిడ్, నెమోనియా అరికట్టు విధానము తెల్పనందున ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The questicn is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని హరిజన, గిరిజన, వెనుకబడిన జాతుల అభివృద్ధికొరకు నిజమైన పథకాలు, తెల్ప నందుకు, అంటరానితనమును పూర్తిగా బాపుట, వారికి న్యాయవాది సహాయము గూర్చి, వారిని శివాయి కేవుళ్ళ, మక్తాభూములనుండి తరుముటగూర్చి తెల్పనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని, ప్రభుత్వ కార్యకలాపాలు త్వరగా జరుగుటకు ఏపాటి పద్ధతి కనిపెట్టుట గూర్చి చెప్ప వందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'పరపతి సంఘముల శాఖ, ఇతర శాఖలతో అన్యోన్య సహకారముల పథకాలు లేనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని, ప్రభుత్వమువారు కౌలుదార్ల రక్షణ సమస్యయొక్క సత్వరావశ్యకతను గుర్తించక అందునిమిత్తము వెంటనే శాసనము ప్రవేశపెట్టు ఉద్దేశ్యము కనుపరచనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

[27th April, 1955

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ప్లానింగు ప్రణాళికలో గ్రామముల అభివృద్ధి అనే ఆశయము సిద్ధించుటకు తగినట్టియు దోహదము యిచ్చునట్టియు షరతులు పొందుపరుపబడనందున ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'6–14 సంవత్సరముల మధ్య బాలబాలికలకు ఉచిత ప్రాథమిక విద్యగరపు విధానము ప్రభుత్వము ప్రవేశపెట్టనందులకున్నూ, విద్యావ్యాప్తి కొరకు ఉన్నత పాఠశాలల సంఖ్య వృద్ధిపరచుటకు బదులు తగ్గించుట, మూసివేయుట చేయుచున్నందులకును, కళాశాలల్లో విద్యాబోధన మాతృభాషలో జరుపనందున విద్యార్థులకు కలిగే కష్టము ప్రభుత్వము గుర్తించనందునను ఉపాధ్యాయులకు, ఆచార్యులకు తగినంత జీవనభృతి యివ్వనందులకును, ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'రెండవ పంచవర్ష ప్రణాళికకు స్కీములు తయారుచేయుటకు జమాబందీ జరిపించడం రెండు నెలలు వాయిదా వేయగా జమాబందీ జరిగేవరకు పెనాల్టీలు వసూలు చేయడం ఆపమని రైతాంగం, శాసనసభ్యులు పంపిన విజ్ఞప్తులను పాటించి పెనాల్టీలు వసూలు చేయడం ఆపమని చెప్పనందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'టెక్నికల్ కమిషన్ పంపిన సిఫార్సులను పాటించక ఆరువేల క్యూసెక్కుల నీటికి బదులుగా మూడువేల క్యూసెక్కుల నీరు పారుదలయేటట్టు కె. సి. కెనాల్‌ను రిమోడల్ చేయించుచున్నందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'లక్ష ఎకరాలకు పారుదలయిచ్చే కనిగిరి రిజర్వాయరు సన్నయి ఛానలు వెడల్పు చేయాలనీ, రిజర్వాయరు క్రిందనున్న తూములు ఆయకట్టు ననుసరించి రీమోడల్ చేయాలని నెల్లూరుజిల్లా

ప్లానింగు బోర్డు ఏకగ్రీవంగా తీర్మానము చేసినప్పటికి సదరు తీర్మానాన్ని అమలు జరుపుతామని చెప్ప నందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr Speaker.—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'రద్దుచేయక మిగిలియున్న ఇనాము శ్రోత్రియందారీ విధానాన్ని రద్దుచేయుటకు కాలపరిమితిని నిర్ణయించనందులకున్నూ ఆ గ్రామాలలోని ఇనాం శ్రోత్రియం రైతులు చెరువు మరమ్మతులు లేక పండకపోయినా శిస్తు రెమిషన్లు లేక రైతాంగం పడే అవస్థలను తొలగించుటకైనా నిర్దిష్ట ప్రతిపాదనలు తెలుపనందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'నెల్లూరు జిల్లాలో లక్షమందికి జీవనాధారము చూపుచుండిన మైకా పరిశ్రమ నానాటికి క్షీణించి నేడు ఇరువది అయిదువేల మందికి కూడ పని చూపలేని స్థితి యేర్పడినప్పటికి సదరు మైకా పరిశ్రమకు రక్షణ కల్పించే ప్రతిపాదనలను తెలుపనందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'చదువుకొని డిగ్రీలు సంపాదించి నిరుద్యోగములో బాధపడేవారి విషయముగాని, శరీర కష్టము చేయుటకు సిద్ధమై పనిదొరక్క అవస్థపడే నిరుద్యోగుల విషయముగాని ఈ నిరుద్యోగ సమస్య రోజు రోజుకు విషమపరిస్థితికి పోతున్నదన్న వాస్తవాన్ని గుర్తించి ఇందుకు నివారణోపాయములను సూచించ నందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని గోదావరిపై నిర్మించాల్సిన ఉప్పూరు డామును పేర్కొననందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది.' "

The amendment was lost.

Mr. Speaker:—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని, ఏలేరు, ఎర్రకాల్వ రిజర్వాయరులను పేర్కొననందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని, 20 సంవత్సరములకు పూర్వం తయారుచేయబడ్డ బోర్డు స్టాండింగు ఆర్డర్లలో చాలా భాగం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణ్యంగా లేనందున అవి తిరిగి వ్రాయుటకు పూనికను పేర్కొననందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని మద్యపాన నిషేధ చట్టం పూర్తిగా విఫలమైనప్పటికిన్నీ యీ విషయాన్ని పరిశీలించి రామమూర్తి కమిటీ కొన్ని సూచనలు చేసినప్పటికిన్నీ సదరు చట్టాన్ని పూర్తిగా రద్దుచేయాలనే సూచనను చేయనందులకు సభ విచారము తెలియజేస్తున్నది'."

The amendment was lost

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని రేషనలైజేషన్ ద్వారా వేలాది మిల్లు కార్మికులను, అచిరకాలంలో చేమగ్గ పరిశ్రమను అంతమొందించవలెననే వైఖరి వల్ల లక్షలాది చేనేత కార్మికులను నిరుద్యోగంకు గురిచేసే వస్త్ర విచారణ కమిటీ సిఫారసుల 1954ను ఆంధ్ర ప్రభుత్వం ప్రతిఘటిస్తుందని ప్రకటించనందుకు ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'మిల్లుబట్టలోనున్న ధర పోటీవల్ల వెనకటికన్న ఎక్కువ గంటలు చేమగ్గంమీద పనిచేసి అప్పటికన్న తక్కువ మజూరితో క్రుంగుతున్న లక్షలాది ఆంధ్ర చేనేత పనివారికి మిల్లులకు గిట్టే రేటుకి నూలు సప్లయిచేసి వారి స్థితిని కొంచెమైనా బాగుపర్చే చర్య తీసికొనగలమనే ప్రకటన లేనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker :—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'మిలు చీరెలు మిల్లు ధోవతులు మీద చేనేత పరిశ్రమ రక్షణార్థం అదనపు అమ్మకపు పన్ను వేసే ప్రమేయమే లేసందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker :—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'బుడమేరు గుండేరులకు ముంపు నివారణ స్కీములను పేర్కొన నందులకు ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది' "

The amendment was lost.

Mr. Speaker :—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'10 రూపాయలు అంతకు లోపు శిస్తును మినహాయించుతూ గత ప్రభుత్వం చేసిన నిర్ణయములను అమలు జరపక దానిని తిరిగి పునరుద్ధరించి వసూలు చేయుంచుటకు నిర్ణయించినందులకు ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది".'

The amendment was lost.

Mr Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'హరిజనులకు కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా అప్పుల సౌకర్యం కలుగచేయు సూచనలు చేయనందులకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr Speaker.—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ప్రభుత్వము వారు వెనుకబడిన జాతుల అభివృద్ధికై మలయప్పన్ కమిటీ శిఫార్సులను జరిపే సూచనలు చేయనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker.—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని, మద్రాసు ఎస్టేటుల రద్దుచట్టం, ఏజెన్సీ ప్రదేశములోని అన్ని ఎస్టేటులకు వర్తింపచేయనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker :—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని, ఖోస్లా కమిటీ సూచనల ప్రకారం నందికొండ ప్రాజెక్టు కుడి కాలువ నిర్మాణం జరిపే సూచనలు లేనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

Th mendment was lost.

[27th April, 1955

Mr. Speaker —The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'బంజరు భూముల అమ్మకం మొదలగు షరతులు లేకుండా నందికొండ ప్రాజెక్టు నిర్మాణం జరుపుటకు హామీ యివ్వనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr Speaker:—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'వెనుకబడిన ప్రాంతాలలోని ఎల్. ఎఫ్ అస్పత్రులను గవర్నమెంటు, అస్పత్రులుగా మార్చే సూచన లేనందుకు ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker.—The question is;

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును జేర్చాలి

'నెల్లూరు జిల్లాలోని మెట్టప్రాంతాల రైతుకూలీల కష్టాలను గుర్తించి వారు ప్రభుత్వానికి చెల్లించవలసిన జీవనభృతి, తక్కావి, వ్యవసాయక ఋణాలను వాయిదావేసే విషయం ప్రస్తావించనందుకు ఈ సభ విచారముతెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker.—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'అడవులను రిజర్వుఫారెస్టుగా మార్చేటప్పుడు ప్రజల కష్టాలను సాగు భూములను వదలుట, సర్వే చేయించుట, గ్రామానికి దూరంగా లైన్లు వేయుట పనికిరాని చిట్టడవులను వదలుట— దృష్టిలో పెట్టుకోనందుకు ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది'."

The amen lment was lost

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'ప్లానింగు పథకాలకు అయ్యే ఖర్చులో గ్రామప్రజలు సగభాగం విరాళంగా యివ్వాలనే షరతు మెట్ట ప్రాంతాలకు వుపయోగకారి కానందున దానిని తగిన విధంగా మార్పుచేయనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'మెట్టప్రాంతాల అభివృద్ధికి తగిన మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టు పొదిలి తాలూకా మేకలేరు ప్రోజెక్టు దర్శి గుండ్లకమ్మ. ప్రాజెక్టులకుతగిన ప్రాధాన్యత యిచ్చే సూచనలు లేనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

27th April, 1955]

Mr. Speaker:—The question is:

" తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

''నందికొండ మొదలైన ప్రాజెక్టులకు సంబంధించిన బంజరు భూములను పేదలకు వుచితంగా పంపకము చేయకుండా వేలమువేసే పద్ధతిని పెట్టుటవల్ల ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker —The question is

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'గత ఆంధ్ర అసెంబ్లి ఆమోదించిన బంజరు తీర్మానాన్ని అనుసరించి గతమునుండి పేదలు సాగుచేసుకుంటూన్న బంజర్లపై విధించబడుతూన్న పెనాల్టీలను రద్దుచేయక పోవుటచేతను ఈ సభ విచారమును తెలియజేస్తూ యున్నది' "

The amendment was lost

Mr. Speaker —The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'సర్వే కాలేదనే పేరుతో పంపకము చేయకుండా ఆపు చేయబడిన అన్నిరకాల బంజర్లను వెంటనే పంపకము చేసే ఏర్పాటు చేయకపోవుట చేతను ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker·—The question is:

" తీర్మానమునకు చివర ఈ క్రింది విషయము చేర్చాలి

'శివాయి జమాదార్లను తొలగించి రాజకీయ బాధితులకు యిచ్చిన పట్టాలను రద్దుచేసి అసలు శివాయి జమాదార్లకే పట్టాలు యివ్వకపోవుటచేత ఈ నభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

" తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'గోదావరి కృష్ణ లంకభూములను బంజరు భూముల పథకములో చేర్చి ఎఫ్. ఎల్. సి. సొసైటీలకు, టెనెంట్సు కో-ఆపరేటివ్ సొసైటీలకు పంపకము చేయుటను గురించి, పంపకము చేసేలోపున ఎకరానికి 25 రూపాయలకు మించకుండా భూసారాన్నిబట్టి రేటు కట్టి ఎఫ్ ఎల్. సి. సొసైటీలకు, టెనెంట్సు కోఆపరేటివ్ సొసైటీలకు లీజ్‌కు యిచ్చుటను గురించి, 1364 ఫసలీలో ఏర్పడిన లంక పంటల నష్టాలకు రిమిషన్లు యిచ్చుటను గురించి, నదరు ఫసలీలో రిమిషన్లకు సంబంధించి ప్రభుత్వము జారీచేసిన జి. ఓ ను 1364 వ ఫసలీ పంటనష్టాలకు కూడా అనువర్తింపచేసి రిమిషన్లు పిటీషన్ల విచారణ జరిగేవరకు జప్తులు ఆపుచేయుటను గురించి, ఎఫ్. ఎల్. పి. సొసైటీలకు లీజ్‌కు యిచ్చే లంకలలో పొగాకు మొదలైన వ్యాపార పంటలను పండిస్తే పెనాల్టీ విధిస్తామనే షరతును రద్దు చేయుటను గురించి ప్రస్తావించనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The qnestion is:

" తీర్మానము చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'చిరకాలమునుండి ప్రభుత్వ పోరంబోకులలో యిండ్లు కట్టుకొని నివసిస్తూ వున్న పేద ప్రజలపై విధిస్తున్న అధిక పెనాల్టీలను రద్దుచేసి వారికి పట్టాలు యివ్వకపోవుటచేతను, గత 3 సంవత్సరముల

(Mr. Speaker) [27th April, 1955

లోను పేదప్రజలు పంపుకొన్న యిండ్ల దరఖాస్తుల నన్నింటినీ వెంటనే ఎంక్వైరీచేసి సదరు స్థలాలను ఎంక్వైరుచేసి వారికి యివ్వకపోవుటచేతను ఈ సభ విచారము తెలియచేస్తూ యున్నది'.''

The amendment was lost.

Mr. Speaker:—The question is:

''తీర్మానము చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'ఆర్థిక సాంఘిక విద్యా విషయాలలో ప్రభుత్వము హరిజనులకు కలుగజేస్తూన్న ప్రత్యేక సౌకర్యాలను హరిజన క్రైస్తవులకు కూడా అనువర్తింపచేయకపోవుటచేతను ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'''

The amendment was lost.

Mr. Speaker:—The question is:

''తీర్మానమునకు చివర ఈ క్రింది విషయను చేర్చాలి.

'కాని-ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్రదేశంలో తగినంతగా పారిశ్రామికంగా అభివృద్ధి పరచు సూచనలు చేయనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'.''

The amendment was lost.

Mr. Speaker:—The question is:

''తీర్మానము చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ఎన్నో సంవత్సరాలుగా సాగుచేసుకున్నటువంటి లేదా సాగుకు లాయక్కైనటువంటి ఫారెస్టు బంజరు భూములను భూమిలేని నిరుపేదలకు ఉచితంగా పంచు విషయమై ప్రస్తావించనందులకు ఈ సభ విచారం తెలియజేస్తూ యున్నది' ''

The amendment was lost.

Mr. Speaker:—The question is;

''తీర్మానము చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'జాతీయ మంచినీటి సప్లయి, పారిశుద్ధ్యం (National Water Supply and sanitation scheme for Rural Areas) అభివృద్ధిచేయుటకు ఆంధ్రదేశంలో నిర్ణయించబడిన నాలుగు యూనిట్లలోను 1954–55 సంవత్సరంలోనే పని ప్రారంభించుటకు ఆర్డర్లు జారీ చేయబడినప్పటికీ 1955–56 సంవత్సరం జరుగుచున్నప్పటికి యింతవరకు కార్యక్రమం ప్రారంభించుటకు తగు సూచనలు లేనందుకు ఈ సభ విచారం తెలియజేస్తూ యున్నది'.''

The amendment was lost.

Mr. Speaker:—The question is:

''తీర్మానము చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలలో గ్రామాభివృద్ధి పనులకుగాను కొంత విరాళం కోరకుండానే ప్రభుత్వమే పూర్తిగ్రాంటు నిస్తూ గ్రామాభివృద్ధి పనులు చేయించు విషయం ప్రస్తావించనందులకు ఈ సభ విచారం తెలియజేస్తూ యున్నది'.''

The amendment was lost.

27th April, 1955]

Mr Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని 1950 సంవత్సర నూతన పంచాయితీ చట్టం ప్రకారం పంచాయతీ బోర్డులకు రావలసిన హక్కులను పొందు విషయంలో రివిన్యూ తదితర శాఖాధికారులవల్ల కలుగుచున్న యిబ్బందులను తొలగించుటకు చట్టాన్ని సవరణ చేయనందులకుగాను ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది' "

The amendment was lost.

Mr Speaker.—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి

'కాని ప్రభుత్వము ఎస్టేట్లునుండి తీసుకున్న ఫారెస్టులను వెంటనే సెటిల్‌మెంట్‌చేసి గ్రామాలకు అనువైన విధంగా, చిన్న పనికిరాని అడవులను వదలి, రిజర్వులైనులు వేయించనందున ప్రజలకు గలిగిన యిబ్బందులను గురించి ప్రస్తావించనందున ఈ సభ విచారం తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is:

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ప్రభుత్వము ఆర్థిక సంబంధమైన ఏ షరతులు లేకుండాను ఖోస్లాకమిటీ సూచించిన ప్లాను ప్రకారము మెట్టప్రాంతాలకు సంపూర్ణ ప్రయోజనము కలుగునట్లు నందికొండ ప్రాజెక్టును పంచవర్ష ప్రణాళికలో చేర్పించజాలని విషయము ప్రస్తావించనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూయున్నది'."

The amendment was lost.

Mr. Speaker:—The question is.

"తీర్మానమునకు చివర ఈ క్రింది విషయమును చేర్చాలి.

'కాని ప్రభుత్వము తక్కావి అప్పులను వాయిదా వేయని విషయము, జమాబంది ఆపి పెనాల్టీల వసూళ్ళు అపుచేయనందువల్ల కలిగిన యిబ్బందులను ప్రస్తావించనందుకు ఈ సభ విచారము తెలియజేస్తూ యున్నది'."

The amendment was lost

Mr. Speaker:—I will now put the main resolution to the vote of the House.

The question is:

"That the Members of the Andhra Legislative Assembly assembled in this session are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to this House on the 23rd April, 1955."

The motion was carried.

Mr. Speaker:—I now adjourn the House *sine die.*

The House then adjourned *sine die.*

# ANDHRA STATE LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

WEDNESDAY, the 6th JULY 1955

VOLUME I—No. 6

PRINTED BY
THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS
KURNOOL
1955

PRICE, 6 *annas*

# CONTENTS.

PAGES

I. Oath or Affirmation by a Member .. ..

II Condolence Resolution Re: Death of Sri N. V. Rama Rao .. .. .. .. .. .

# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY.

## WEDNESDAY, THE 6TH JULY 1955.

The House met in the Assembly Chamber, Kurnool, at eleven of the clock. Mr. SPEAKER (THE HON. SRI R. LAKSHMINARASIMHAM DORA) in the Chaii

## I. OATH OR AFFIRMATION BY A MEMBER.

SRI M. HARISCHANDRAPRASAD took the prescribed oath.

## II. CONDOLENCE RESOLUTION RE: DEATH OF SRI N. V. RAMA RAO.

MR. SPEAKER:—It is now my painful duty to announce to the House the death of Sri N. V. Rama Rao, Member for Burugupudi Constituency of East Godavari and Minister in charge of Agriculture. I now request the Hon. Leader of the House to move the condolence resolution.

THE HON SRI B. GOPALA REDDI: Mr. Speaker, Sir, I move that—

'This House places on record its deep sense of sorrow at the demise of Sri Nirukonda Venkata Rama Rao, late Member from Burugupudi and Minister in charge of Agriculture, and conveys its deep sense of sympathy to the members of his bereaved family.'

Sir, he was sworn in as Minister on the 28th March and when we met here last in April in the Assembly we thought he would recover from his illness and come and take his oath here as a Member of the Assembly, but as ill luck would have it, to the sorrow of his friends and relations, he passed away on the 4th May in the General Hospital, Madras, even without taking his oath as a Member here. Hardly for 38 days he was Minister, and it must be a great shock to all those people who expected many things from him, both as a Member and as Minister to see that he passed away so early in life in his early forties without doing what little he could to the community and the nation. He roused great expectations, but even without fulfilling them he passed away very prematurely, all too suddenly. For myself I did not expect that his illness

was so serious as to cause death. We were all expecting him to recover and come back and take his place in this Assembly. I knew him when we were together in jail in 1930. Even as a student he participated in the Civil Disobedience Movement, and since then, as a student of the Law College, as a Member of the Senate, as a Congress worker and as one keenly interested in the welfare of the agriculturists I knew how interested he was in public affairs, and he was greatly devoted to his work. Lastly, the amount of very good work and sincere work he did during the Godavari floods will always be remembered by the people whom he served in those parts. I voice the feelings of everybody there, that they lost in him a very trusted friend and guide. He was hardly 41 years of age, having been born on March 23rd, 1914. Nobody expected that he would leave his friends and fellow-workers in great sorrow and he would depart from us. It is really a painful duty, Sir, for me to move this motion before the House, and I do want the House to convey its deep sense of sympathy to his bereaved family. I move, Sir.

SRI. P. SUNDARAYYA :— అధ్యక్షా, శ్రీ నీరుకొండ రామరావు గారి మరణానికి ఈ శాసన సభయొక్క సంతాపాన్ని తెలియజేస్తూ శాసన సభానాయకులు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. రాజకీయంగా నీరుకొండ రామరావుగారు వేరే పార్టీకి చెందినప్పటికీ వారిదేశసేవ, విద్యాదశనుంచి కూడా వారు జాతీయస్వాతంత్ర పోరాటములో పాల్గొనడమూ, బ్రిటిష్ సామ్రాజ్య వాదులతో అనేక పోరాటాలలో తనశక్తి కొలది పనిచేయడమూ దాని తరువాత కూడా, తన శక్తికొలది ప్రజాసేవచేస్తూ ఉండడమూ, ఇదంతాకూడ ప్రతిఒక్కరు హర్షించి ఆదర్శప్రాయంగా తీసుకోవలసియున్నది. జాతీయ స్వతంత్ర పోరాటంలో పాల్గొనినటువంటి వారు నేను ఈశాసనసభకు సభ్యునిగా ఎన్నుకోబడుటకు మునుపే వారు యీ శాసనసభకు సభ్యుడుగా ఎన్నుకోబడి ఒక పార్టీలో ముఖ్యులుగా ఉంటూ పనిచేస్తూ వచ్చారు. తరువాత తిరిగి ఎన్నికలలో ఎన్నుకోబడి మంత్రిపదవిని స్వీకరించి ఆంధ్రప్రజలకు, ముఖ్యంగా వ్యవసాయ రంగంలోసేవ చేయడానికి ఉత్సాహంతో ముందుకు వస్తున్న రోజులలో వారి అకాల మరణము ఒక రకంగా అన్ని పార్టీల వారికికూడ నష్టకరమని చెప్పవలసి యుంటుంది. వారితో నాకు వ్యక్తిగతంగా ఎక్కువ పరిచయము లేకపోయినప్పటికీ, వారు యీ శాసనసభలోను ఇతరత్రా ప్రజలకు సేవ చేస్తున్న కార్య క్రమాన్ని గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొంటూనే వచ్చాను. అందుచేత వారి మరణానికి యీ శాసన సభ యొక్క అన్ని పార్టీల సంతాపాన్ని వారికుటుంబానికి అందజేసే అవకాశము

కలిగించి వందుకు సంతోషిస్తూ యీ తీర్మానాన్ని మరొకసారి బలపరుస్తూ విరమిస్తున్నాను.

SRI K. V. S. PADMANABHA RAJU:— అధ్యక్షా, శ్రీ నీరుకొండ రామరావు గారి అకాల మరణానికి నాయొక్క సంతాపాన్ని తెలియపరస్తూ వారిని గురించి కొద్దిగా చెప్పదలచు కొన్నాను. వారితో నాకు గత మద్రాసు Assembly లో ఉండి నప్పటినుంచి కూడా పరిచయమున్నది. వారు చాలా ఉత్సాహముతో చాలాపట్టుదలతో ఉండేవారు. వారు ప్రజల సమస్యలగురించి, అందులో ముఖ్యంగా రైతుల సమస్యలగురించి, ప్రధానంగా మాట్లాడుతూ ఉండె వారు. అటువంటివారు యీ రోజున ఆంధ్ర దేశములో మంత్రిగా అందులో ముఖ్యంగా వ్యవసాయ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినారంటే రైతులకెంతో సహాయం జరుగుతుందని వారి అభి వృద్ధికెంతో పాటుపడుతారని రైతులంతా చాలా ఆశతో ఉండినారు. వారికి రైతులమీద ఉన్న అభిమానం బట్టి చూస్తే తప్పనిసరిగా వారు రైతుల అభివృద్ధికి ఎంతో పాటుపడే వారని చెప్పక తప్పదు. అటువంటివారు యీ శాసన సభలోనికి వచ్చి, సభ్యుడుగా ప్రమాణ స్వీకారం కూడ తీసుకొనక మునుపే చనిపోయినందుకు ప్రజా సోషలిష్టు పార్టీ తరఫున మా విచారాన్ని వారి కుటుంబానికి తెలియసరుస్తూ విరమిస్తున్నాను.

SRI R. B. RAMAKRISHNA RAJU :-Mr. Speaker, Sir, on my own behalf and on behalf of my party in the House I join in paying my tribute to the memory of the departed Sri Rama Rao. Sir, it is not a pleasing thing at all to lose a Minister so young in the life of this House as well as so young in his own life. From all we heard about him from every quarter, Sir, the country expected a lot from him, and he looked very hearty and healthy and strong. His past record was so good that this House and the country expected many things from him in the advancement of the interest of our dear country. It was a shock to me when I heard in the Radio that he passed away. Nobody knew that he was really seriously ill. When I expressed my hopes last time in this Assembly that he would soon recover and be back at his desk. I never for a moment dreamt that he would not fulfil my expectation. It is really a very sorrowful incident in the life of this House. I, with great sorrow, join my tribute to his memory. He was one of the earliest fighters in the cause of the country; he has suffered for the sake of the country, and such persons our country can ill

[SRI R. B. RAMAKRISHNA RAJU] [6th July 1955

afford to lose, and we can only say 'Providence knows best'. He is lost to us to the great sorrow not only of his own family but also of the country. I am sure the entire House will be one in this matter in conveying to his bereaved family our deep sense of sorrow and sympathy for the family.

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—అధ్యక్షా, శ్రీ రామారావుగారిని నేను మొట్టమొదటిసారిగా 1932 వ సంవత్సరములో డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రమణ్యం గారితో జైలులో వున్నప్పుడు కలుసుకోవడం జరిగింది. అటు తరువాత మరల కడలూరుకు కూడా వచ్చాము. అప్పటినుంచి కూడా వారిని నేను ఎరుగుదును. అంతేకాకుండ వారి తండ్రిగారు ఒక బ్రహ్మ ప్రళయమైన ఉద్యమము నడిపారు. ఆనాడు రైతులు నడిపిన శీతానగరం పోరాటం చరిత్రలో చాలా ప్రఖ్యాతి చెందినది. అటువంటి వుద్యమములో వారు పాల్గొన్నారు. No-Tax Campaign నడిపంచారు. అట్టి యోధులుగల కుటుంబానికి చెందినవారు రామారావుగారు. అంతేకాకుండా రామారావుగారు కూడా జాతీయ వుద్యమములో పాల్గొనే సందర్భములో, విద్యార్థి వుద్యమములో ముఖ్యంగా చివరి రోజులలో రైతు సమస్యల విషయములో నిరంతరముగా కృషి చేశారు. అసలు ఆయన మంత్రిగా వచ్చారనేటప్పటికల్లా, అనేక ముఖ్యమైన సమస్యలను గురించి వారితో చెబుతామని అనుకున్నాను. కాని మా దురదృష్టమేనని అనుకుంటాను, నేను కొన్ని గ్రామాలలో పర్యటన చేసే టైములో శ్రీ రామారావుగారు చనిపోయినారు అని రేడియోలో వినబడ్డది. ఆ వార్త వినేటప్పటికి నాకు వ్యక్తిగతంగా చాలా బాధ కలిగింది. కారణమేమిటంటే, వారికి నాకు వున్న సన్నిహిత సంబంధము అటువంటిది. మా యిద్దరిది ఒకే జిల్లా కాదు అనుకోండి. అయినప్పటికి వారికి, నాకు యీ వుద్యమములలో కలిగిన సంబంధమును బట్టి, మేము చాలా దగ్గరగా వున్నట్లుగా వున్నాము కాబట్టి వారి మరణవార్తను వినేటప్పటికి మాకు వున్న personal attachment ను బట్టి నేను ఎంతో బాధ పడ్డాను. ఆయన యువకుడు ఎంతో అభివృద్ధిలోనికి రాతగినవాడు. అటువంటి రైతు నాయకుడు సహ శాసన సభ్యుడు, మరణించినందుకు, వారి కుటుంబానికి మన యొక్క సానుభూతిని తెలియపరచటానికి మీ అందరితోబాటు నేనుగూడ పాల్గొంటున్నానని చెబుతూ, విరమిస్తున్నాను

6th July 1955]

Sri M. MAHABOOB ALI KHAN :—

صدر محترم۔ و معزز ایوان ۔ کہ ہمارے ایوان میں
ایک وزیر ین۔ وی۔ رام راو کی جدائی کی وجہہ ایوان
مین رنج و غم کی لہر داوڑ گئی ہے ہمارے منسٹر صاحب مرحوم
نے ہزارون آرزوئیں، لاکھون تمنائیں لیکر ممبر و منسٹر بنے
تھے۔ بہت افسوس ہے کہ آپ نے ایک وقت بھی
ایوان کا جائزہ نہ لے سکے۔ آپکی موت پر یہہ مصداق
بہت موزونیت رکھتی ہے

"پھول تو دو دن بہارِ جانفزاں دیکھلا گئے
حسرت ان غنچوں پہ ہے جو بن کھلے مرجھا گئے۔

شاید قدرت کو یہہ منظور تھا۔ موت نے بہت جلد اپنے
آغوش مین لیا۔ مین صدر صاحب سے ادیباً گذارش
کرون کہ یہہ تعزیت نامہ کی نقل انکے پسماندگان کو روانہ
فرمانی چاہئے۔

[6th July 1955

SRI NAGINENI VENKAIAH:— అధ్యక్షా, శ్రీ రామారావుగారు ఎంతో కాలమునుంచి రైతు సేవ చేస్తూ వచ్చారు. వారితో ఎన్నో విధములుగా సహచర్యం సన్నిహిత సంబంధము వున్న సందర్భములో మాబోటి వారికి వారియొక్క మరణ వార్తను విన్నప్పుడు నిజంగా హృదయము ఆగి పోవలసిన పరిస్థితి ఏర్పడ్డది. వారు రైతు సమస్యలలోను, యింకను ఎన్నో సమస్యలలోను, సమగ్రమైన అంగములు ఆకళింపు చేసుకోవడమేగాక, ఆ సమస్యలు అన్నియు తీర్చటానికి తగిన పథకాలు వేసుకొనినారు. వారి యొక్క సర్వీసు మన రాష్ట్రానికి ఉపయోగకరంగా అర్పించటానికి తయారుగా వున్న సమయములో, ఆ సేవ మన రాష్ట్రానికి అందకుండా పోవడమనేది చాలా దురదృష్టమని అంటున్నాను. నిజంగా అలాంటి మహనీయుల స్థానమును ఎప్పుడు ఎవరు పూరిస్తారో అని కూడా ఆలోచించుకో లేకుండా పోతున్నాము. అలాంటి వారి సేవ మనకు అందక పోవటానికి గూడా చాలా విచారిస్తున్నాము. వారి కుటుంబానికి నా పరిపూర్ణ సానుభూతిని అందజేస్తున్నాను.

MR. SPEAKER: I associate myself with the fine sentiments expressed by hon. Members of the House on the death of Sri N. V. Rama Rao, our Ex-Minister for Agriculture. I Join offering my sincere condolences to the bereaved family of Sri Rama Rao. Sri Rama Rao played a very important and successful role in several fields of activity and earned a good record of service. His was a life which promised very well for the future with the rich experience he had gained both in sacrifice and in service. At a time when it was on its way to greater and fuller expression it is very unfortunate that it was cut short by the cruel hand of death. Sri Rama Rao will be remembered by all his associates and his friends and members of his family as an enthusiastic worker, as a man with a stout heart and as a man who made great sacrifices for the cause of the country. His memory will be cherished very dearly by one and all in this State. I once again ex-

press my deep sorrow. I pray that God may grant his soul peace. I request hon. Members to stand up and observe silence for two minutes.

The resolution was passed *nem con*, all members standing.

THE HON. SRI B. GOPALA REDDI: Sir, as a mark of respect to the deceased I suggest we adjourn the House till 11 a.m. to-morrow.

MR. SPEAKER: As a mark of respect for the departed soul I adjourn the House till 11 a.m. to-morrow. Before we disperse I just want to make the announcement that the work in the agenda of to-day will be carried on to-morrow. So hon. Members will bring with them to-morrow the list of questions given to them to-day.

The House then adjourned.